UNIVERSAL
LIBRARY
OU_206033
UNIVERSAL
LIBRARY

JP—730—28-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

all No. 181 P5 V Accession No. 72492

Author

Title

This book should be returned on or before the date last marked below

శ్రీ రస్తు.

విజయాశ్వచరిత్రము

పద్యకావ్యము.

కృతి.

బ్రహ్మశ్రీ, పురాణం - పిచ్చయ్యశాస్త్రిచే

పీఠికాపరిశోధితము

మద్రాసు చాకలపేట

వీరభారతీ అండు కంపెనివారిచే

ప్రకటితము.

రిజిస్టర్డ్ కాపీరైట్. 1928. వెల 1-8-0.

ప్రకటన.

ఈ గ్రంథము [illegible] మొగుసావారిచేఁబట్టబ్రాహ్మణాగ్రహారము రిజిస్టరుచేయఁబడినది
[illegible] వీని సహకులు అచ్చువేయఁజూచిరి.

గూడెమొద్ద యింకను [illegible] సంస్కృతాంధ్రగ్రంథములు కొన్నిని [illegible] చలఁగు
వాఁ నీక్షింద కనుపరచిన విజ్ఞాపన వ్రాసి పెట్టించుకొనఁగలఁ [illegible]

వీరభారతీ అండు కంపెని,
చాకలపేట్ట. మదరాసు.

ప్రకటన.

ఈ గ్రంథమును ముద్రింపుటకై అసలుప్రతిఁ జూచి దొ త్తి వ్రాసి యిచ్చినవారిలోపములనను, అచ్చువేయునపుడు పరిష్కరించినవారి పొరబాటులనను గొన్ని వ్యాకరణలోపములు కలిగినవి. వానిని పునర్ముద్రణమున సవరించి ముద్రింపించుచున్నాఁడను, కావున పాఠక మహాశయులు పున్నింపనలయు నని ప్రార్థించెద.

ఇట్లు గ్రంథకర్త.

పు రా ణం - పి చ్చ య్య.

విజ్ఞప్తి.

మహాశయులారా!

విజయాశ్వచరిత్ర మనెడి యీగ్రంథమును గీర్వాణాంధ్రములు రెండవసారి వ్రాసితి. ఇది మదీయస్వతంత్రగ్రంథము. సంస్కృతగ్రంథమునకు వ్రాయబడినది కాదు. భక్తివలననే వ్రాసినాఁడ. మానవశేముషీ వికాసకుఁ బూర్వము కవులుండిరి కాని, కావ్యములురచించినది కాని లేదు. ఈ భాగ్యము మొక్కింతే నాయం దంకురించినది. శ్రీమద్వేంకటేశ్వరునియనుగ్రహముసం గలిగిన కవితాధారనడంపఁజాలక ప్రబంధరచనకుం గల సామర్థ్యము నాకు లేకపోయినను, దేవునికరుణచేఁ గలిగిన యూహయే యూతగాఁ గొని సాహసించి విచిత్రమైన యీ ప్రబంధమును రచియించి శ్రీయఃపతి యైన వేంకటేశ్వరున కర్పణముఁ జేసితి. ఇది పూర్వకవులమార్గము ననుసరించి వ్రాయఁబడిన ప్రబంధము. ఇందుఁ జదువుటకింపుగా నుండు నూతనవిషయములు పెక్కులు కల్పించి క్రొత్తదారిం ద్రొక్కియున్నాఁడ. ఇందలి గుణావగుణంబులు చక్కఁగా విమర్శించు భారమును బాఠకులమీఁదనే యుంచితి. భయయుంచి తప్పుల నెత్తిఁగించినవారికిఁ గృతజ్ఞుఁడనై భక్తితోఁ గైకొని పునర్ముద్రణమున సవరించి యచ్చొత్తించెద. కొంతకాలము క్రిందట వ్రాయఁబడినను ముద్రించుటకు ద్రవ్యోపపత్తి లేమిచే నిలిచియున్న యీగ్రంథమును, నిటీవలఁ జెన్నపురి వీరభారతీ అండు కంపెనీవారికి నామనఃపూర్తిగా ముద్రించుటకు నిచ్చితిని. ఇంతియగాక రిజస్టర్డ్ కాపీరైట్ హక్కుగూడా వీరి కొసంగితిని. వీరు నాయాశీర్వాదమునకును శ్రీమద్వేంకటేశ్వరుని యనుగ్రహమునకును బాత్రులైరి. వీరికి దేవుఁడాయురారోగ్యభాగ్యముల నొసంగుగాత! నే నీగ్రంథమును బండితాభిప్రాయము నభిలషించి చూపఁగా నయ్యోధ్యఁ గడవఱికిని జదివించి నిని యిందలి నెఱనులను దిద్ది నన్నుఁ గృతార్థునిగాఁజేసిన మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ, వేదము వేంకటరాయశాస్త్రులుగారికిని గ్రంథమును బఠించి యచ్చుటచ్చుటఁ గనిన మాన్పులను సూచించి మహోపకారము నొనర్చిన, నెల్లూరు నివాసు లగు బ్ర. శ్రీ. దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారికిని సదా కృతజ్ఞుఁడనై హృదయపూర్వకవందనములను సమర్పించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు గ్రంథకర్త.

విజ్ఞప్తి.

బుధజనవిధేయా!

తమచేఁ బండితపామరుల పఠనమునకెంతయు ననుగుణంబుగ నుండునట్లు తేట తెనుఁగున మృదుమధురశైలిని వ్రాయఁబడిన "విజయార్కచరిత్ర" మనెడి గ్రంథము నా మూలాగ్రముగాఁ జదివి యందలి సారాంశముంగ్రోలి యానందాబ్ధిని దేలినాఁడ. కథాంశము మిక్కిలి వినోదకరమై చదువుఁ దదువుఁ జవులూరు చుండెడిని. మతియు నయ్యది, కవి దిగ్గజములని కీర్తిగడించిన కవులలో నొక్కరుఁడగు నల్లసాని, పెద్దనామాత్యులచే రచింపఁబడిన "స్వారోచిషమనుసంభవ"మను మహాప్రబంధమునకుఁ జాటియగు నని తలంచెద. తమపఁగల లోకజ్ఞానమును, భాషావైదుష్యమును, గల్పనాచాతుర్యమును నే తద్గ్రంథమే తెలియఁజేయుచున్నది. కావున భాషాలోకము నుద్ధరింపుటకై తమరట్లే కొన్నికబ్బముల రచింపఁ గలరని ప్రార్థితుఁడను.

విన్నవించు.

బుధజనవిధేయుఁడు.

జక్కుల. స్వామినాథుఁడు.

ప్రభుత్వాలపేట హైస్కూల్. ఆంధ్రోపాధ్యాయుఁడు, నుద్రాసు.

ఆర్యా!

నేను దమ విజయార్కచరిత్రమును బోలంగాంచి యానందలహరిందేలితి. ప్రౌఢ్మి దాశ్వాసముల ప్రబంధమును గేవలకల్పనాకథగా రచించిన నిరాఘాటమగు నీయూహను నిర్ణింపవలెనని యొంచిన నొకవేళ సవాసక్తుల్గుఁడగు శేషునకగునేమో తిక్కన వారికిఁ దరంబుకానేరదు. పూర్వభాగ మెంతయు నవరసాలంకారభూయిష్ఠ మై యుప్పొంగుఁ జదువరుల డెందముల కెంతయు నానందమును గలిగించెడిని. ఉత్తర భాగము భక్తిరసాలవాలమై పామరుల మనంబున భక్తిలతనంపరింపఁ జేయుచున్నది. రచన మృదుమధురముగా నుండుటయేగాక పూర్వకవులదారి ననుసరించియున్నది "ప్రమాదోధీపతామపి" అనునట్లచ్చటఁ గొన్ని లక్ష్యవిరుద్ధములు తెట్టస్థించెడిని. ఐనను నే తత్ప్రబంధము మహాకవులు రచించిన లక్ష్యగ్రంథములలో నొకటి యగునని, పండితమండలిచేఁ బొగడొంద గలదని యూహించెద.

ఇట్లు తమమిత్రుఁడు,

చం - మల్ల య్య.

శ్రీరస్తు

విజయాశ్వ చరిత్రము.

పూర్వ భాగము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీకల్యాణ గుణావళీకలితుఁడై - శేషాద్రివైఁడేరి ప
ద్మాకాంతామణి సంతతంబునలమే - ల్మంగాఖ్యతోఁగొల్వ న
స్తోకానంద మెలర్పఁగా నుజనసం - దోహంబుఁ బాలించు నా
శ్రీకాంతుండగు వేంకటేశ్వరుఁడు మే - ల్చేకూర్చు మాకుంగృపన్. 1

సీ. క్షీరసాగరమయే - చెలువమొఁగుట్టిని - ల్లంబుజంబేరామ - కాటపట్టు
కలువలరాయఁడే - కాంతమ సోదరుం - డఖిలసంపదలకే - యతివనోటు
పుష్పాస్త్రుఁడేమించు - బోణికినూనుండు - భక్తులకేకొమ్మ - పట్టుగొమ్మ
యుర్వారామణియే - యువతిసపత్నియా - దైత్యారియే యువి - దకువిభుండు

గీ. అట్టిపద్మావరాకృతి - నైనయంబు । జాక్షి యలమేలు మంగద - యాంతరంగ
పుణ్యగుణ నికరోపేత - భువనమాత । సిద్ధనిఖ్యాత మమ్మర - క్షించుఁగాత. 2

ఉ. తోయరుహాక్షియైన తన - తొయ్యలిభారతి పల్కుతోడుగా
శ్రేయమెలర్పలోకములు - సృష్టిమొనర్చుచు నేర్పుమీఱనా
మ్నాయ చతుష్టయంబుఁ దన - నాలుగుమోములఁ దాల్చుధాత దీ
ర్ఘాయురభీష్ట సౌఖ్యముల - నాదుమూకు ఘటించుఁగావుత. 3

చ. చెలువలరారఁగావిభుని - చెంగటఁజేరి శుభాకృణాంగుఁడీ
కలనవిపంచి మీటుచుఁ బ్ర - గాఢమనోహర లీలగానముఁ
సలిపిని జేసుమెప్పుఁగొను - సన్నుతబంధురవేణి వాణితా
వెలయ నొసంగుమాకు సుక - విత్వమహత్త్వము వాక్పటుత్వముఁ. 4

ఉ. పాయని కూర్మిపెంపున స - పత్నికి మేనసగంబొసంగుటఁ
మాయెడ నీమనెంగలుగు - మక్కువనేటికిఁ గాననయ్యె మే
లాయెనటంచు నీర్ష్యతోలు - కాడఁగఁబల్కెడు గంగనాదలం
గాయువు మీఱఁ జేర్చిన జ - గత్పతి శర్వుఁడు ప్రోచుమమ్మిగిఁ. 5

చ. పతినెడఁబాయులేమి సగ - పాలు శరీరముసఁ నసించి యం
చితగతి లోకరక్షణము - నేయఁగఁ దోడ్పడి తానిజేకు స
మ్మతిభజియించు భూగగకు - మారిబలారి ముఖాదితేయ వం
దిత దయనేయుమాకు సము - దీర్ణనుతిఁ సతతంబభీష్టముల్. 6

మ. గిరిజాంకస్థలీఁడేరి బాల్యమున రా - గిల్లంగఁ దాఁదొండముఁ
నురవంద్యుండగు చంద్రశేఖరు జటా - జూటంబుపైఁజాఁచి యు
బ్బురమూభంగిని నీరుఁ బీల్చికొని తా - భూతాక్రమంజేసి తుం
పరముత్తెంబులురాల్చు విఘ్నపతివే - వాకించు విఘ్నంబులఁ. 7

క. అనయంబును సద్భక్తిఁ / వినుతించెద నేలటూరి - వేంకటరామా
ర్యుని మద్గురునార్యుని చా। వనునిఁ విద్యావిశాలు - వరగుణజాలుఁ. 8

చ. వెలయఁగ నామమిందొలుత - వేంకటనాథుని మంత్రబీజముఁ
మెలఁకువ నాటిభక్తియను - నీరిఁబోసి మొనర్చి వ్రేల్మిడిఁ
మెలకజనింపఁజేసి ఫల - ముంగొను లాగెఁగించినట్టి స
ద్విలసితలోక సన్నుత వి - వేకను నుజ్జననిఁ స్మరించెదఁ. 9

సీ. ప్రాకటవిలసద్వి - వేకివాల్మీకిని - సఖిలశాస్త్రార్థవి - న్యానవ్యాను
విరచితశబ్దప్ర - వీణనిబాణాని - కాకవివ్యాళశి - ఖండిదండి
సజ్జనస్తోమవ - శంకరుశంకరు - కావ్యరసోల్లాసుఁ - గాళిదాసుఁ
బ్రతిపక్షపండిత - వనహేతిభసభూతి - లలిత్రప్రసంగావ - లంబుసాంబు

గీ. మఱియు భారవిమల్లాణ - మాఘముఖ్యు / లైన సంస్కృతకవులన - త్యంతఘనుల
నతులితంబైన భక్తిమై-నభినుతింతు। మత్కవిత్వంబు నిరతంబు-మహినివెలయ. 10

క. వినుతింతు నిలఁగవిత్రయ। మనికీర్తి వహించినట్టి - యమలమతుల నో
లిని నన్నయతెొట్టనవి। క్కసలఁ సరిలేని గరిమ - నందినఘనులఁ. 11

ఉ. సన్నుతిఁ జేసెదఁ నుకవి - చంద్రులసఁ భువిఁబేరుగొన్నపె
ద్దన్ననువెమ్మనార్యునిస - నంతునిమూర్తిని రామభద్రు సూ
రన్ను సోముభాస్కరుని - నయ్యన మంత్రిని రామకృష్ణు జ
క్కన్ను భట్టుభూర్జటిమ - హోత్ములకే తనమల్లయాద్యులన్. 12

చ. తమకు కడిందియైనయది - తప్పనిచెప్పదు రుర్విఁగాకవుల్
నుమతులు సద్గుణోజ్వల వి - శుద్ధమహో మధురార్థభావము
ల్క్రిమముగఁ గాంచి చాలమది - రక్తివహింతురు కుక్కుటంబు ర
త్నముగని గింజగాదనుచు - తాఁచినదాని ఘనుల్ధరింపరే. 13

ఉ. క్షీరము నీరముంగలిపి - చెంగటనుంచిన నందుహంసము
క్షీరములం గ్రహించుఁ బరి - కించు బకంబులు నీచున త్తలా
తీరునఁ గావ్యముల్గని ను - ధీమణులొప్పులు గొండ్రుకాకవు
ల్నేరిమిగల్గమిఁ బరిగ - ణింతురు తప్పుల నెల్ల వేళలఁ. 14

గీ. పరగసందర్భ సముచిత - భావరగు | ణాదు లెఱిఁగి సంతోషింతు-రలఘుమతులు
కాకపులుగానఁగాఁజాల-రాకుమీఁద| తేనెయనివ్రాసి రుచిచూచి- తెలియవలయు మె.15

ప్రబంధ ప్రశంస

ఉ. ఉత్తమ కావ్యకల్పనకు - యోగ్యత చాలఁటంచు నిస్పృహా
యత్తమతిం దలంకఁ బగు - నాయిది భాగదియోగటంచు దా
జిత్తమునం దలంపక గ - చింపఁబగుం గృతియెట్టిదైన నౌ
నిత్తడినంటకుండుదురె - హేమముగల్గిన వారలిద్ధఁ. 16

ఉ. ఎక్కుడు తత్సమోక్తులైన - యింపక దీర్ఘసమాస కల్పనల్
దక్కి విశేష వర్ణనల - దవ్వొనరించి నిగూఢశబ్దము
ల్పిక్కటిలంగనీయ కన - వీనముగాఁగను పట్టుభంగి నే
నిక్కృతిసల్పి వేంకట గి - రీశ్వరునిం దదధీశుఁడే సెదఁ. 17

ఉ. నీచుల నల్పులఁ ఖిలుల - నిచ్చలుదీనత నాశ్రయించియుఁ
యాచనచేసియుం బొగడి - యర్థితముం బడయంగలేక వాం
ఛాచలితాత్ములైన మదివి - పాదము నొందుట కన్న నచ్యుతుఁ
దోఁచిన భంగినెంచి పరి - తోషము గాంచుట యెప్పుడేఁగుదిఁ. 18

పీ. పరులకావ్యములశ-బ్దంబులుదొంగిలి - నేర్పుఁజూపఁగవానిఁ-గూర్చలేదు
ప్రజలకునాప్రౌఢిఁ-బ్రకటించికీర్తిన - హింపఁగామదిని భా-వింపలేదు
కవిమండలంబునఁ-గడుమేటియనుఖ్యాతిఁ - గొనఁటకునేఁగోర్కిఁ-గొనఁగలేదు
ప్రతిఫలాపేక్షచేఁ-బ్రబలులౌవి త్తవం - తులకంకితమునేయఁ-దలఁపలేదు

గీ. సత్యమిది పూనివేంకటే - శ్వరవరప్ర | సాదలబ్ధనిరాఘాట-సమాజశ క్తిఁ
దనర రచియించి యీకృతి-సునతమీఅ | నర్ఘణం బొనరింతున-య్యచ్యుతునకు. 19

చ. కలవు మహాకవీంద్రకృత - కావ్యము లెన్నియొయైన నన్నియుఁ
సలలితభంగి మున్నగల - సంస్కృతమాతృకలం గ్రహించి యిం
పలరఁ దెలుంగు చేయఁబడి - నట్టివికావున నిష్టపూర్వకై
సలుపుదునే స్వతంత్రమగు - సన్నుత హృద్యనవప్రబంధముఁ. 20

చ. ఇలను మహాప్రవీణులన - నెన్నిక కెక్కినకాళిదాసము
ఖ్యులు సయితంబు దాము జన - కోటికి నెల్లమనఃప్రియంబుగాఁ
బలుకఁగ లేకపోయి రట - పండిత సంతతి తృప్తిఁ జెందఁగాఁ
బలుకుట కింక నాతరమె ? - పామరుడన్ రహితావధానుఁడన్. 21

ఉ. ఏనను వేంకటేశ్వర ద - యాపరి లబ్ధకవిత్వధార నా
లోననడంపలేక కవి - లోకము మెచ్చిన మెచ్చకున్న నే
మైనను నవ్యోనంచిటు మ - హాకవియుంబలె యీప్రబంధముఁ
బూని రచించినాఁడను న - పూర్వ మనోగతచాపలంబునన్. 22

గీ. సూతుఁడిదిశౌనకాది ఋ-షులకుఁ జెప్పె ।నని యు నెందోపురాణంబు-నందుఁగలుగు
నని యుఁగొంటీ కథఁ జెప్ప-నిన్ననకుఁ। బూనిరదియయథారంబు-దీనికరయ.

ఉ. ఇదిగని యీకవిత్వమున - నెంతని చుల్కనఁ జేసి నాపయిన్
బదరి నిరాకరింపకుఁడు - పండితులార ! కవీంద్రులార ! స
మ్మదమున నిందుమీరు గుణ - ముల్గొని రప్పలు దిద్దిచాలనిం
పాదనఁగఁ జేయుఁడయ్య ఁదయ - యుంచి మిముఁ · వినుతించి మ్రొక్కదన్. 23

క. ఇదిచదివిన మఱియొక కథ । మదికింపుగఁ దోఁపఁజెట్టి - మనుజున్కైనన్
ముదమున లేలుంబనఁబులు। నదలక యిదెరలఁచుచుండ - వలయుంజుండీ. 24

వ. అని యిట్లదేనతాప్రార్థనంబును సుకవిజన నమస్కారంబును కుకవినికర తిరస్కారంబునుంగావించి సమంచిత నవీనకావ్య కల్పనానూన కుతూహలాయత్తచిత్తుండనై, యలమేలుమంగాధినాథకరుణాకటాక్షవీక్షాసమాసాదిత కవిత్వమహత్త్వంబు విలసిల్ల సల్లలితపల్లవారుణ చరణారవిందుండగునమ్మకందున కశీవందనముగావించి మించిన భక్తిఁబ్రస్తుతంబులువివరించెద. 25

పద్యములు.

క. అబ్జారి ధరునకున్ ద్రహి। ణాబ్జారి నుతాంఘ్రి నిర్మ - లాంభోజునకున్
కుబ్జాలం పటునకునుగ । కుబ్జాల నిరాశ్రయునకుఁ గుబ్జాకృతికిన్. 26

క. పరునకు మురహరునకు శుభ। కరునకు ధరధరున కళ్యఁ - కరునకుభక్తా
దరునకు సుధరునకును । స్థిరునకు సుందిరునకప్ర - తిప్రవరునకున్. 27

క. రఘ్వీవర శిక్షాపర। దీక్షానిరతునకు సత్కృ-తిశ్రేయమునకున్
సాక్షాన్ముద మొక్కప్రద । సాక్షిపదస్థలున కార్య-జనపాలునకున్ 28

క. పరిశుద్ధ చరిత్రునకున్। గిరిశిఖరాగ్ర ప్రదేశ - గేహునకుదయా
శరధి కపర్దమార్గ। స్ఫుణోదయ సత్త్వభావ - శోభాకృతికిన్. 29

క. సమరాహవాతామరాహిత। సమరహిత మహాప్రసిద్ధ - శౌర్యనకులస
ద్రమణీయ వేషునకు భూ । రమణునకుఁ బావనునకు - రాజ ముఖునకుఁ. 30

క. ధీరునకుఁ భీకరకుం । భీరవారునకుఁ జలధిగ - భీరునకఖిలా
ధారునకుఁ సజ్జనమం। దారునకు ననర్ఘరమ్య - తరహారునకుఁ. 31

క. మతిమంతునకుఁ శాంతున। కతులితునకు దాంతునకుగు - ణానఁతునకుఁ
చ్యుతదోషునకు సమంచిత । యతిపోషునకు స్మణీమ - యవిభూషునకుఁ. 32

క. అంగజితాంగజునకు మా । తంగాధిప నందనునకుఁ బ - తంగ నిభునకుఁ
సంగవిదూరున కలమే। ల్మంగాపతి కఖిలలోక - మాన్యోన్నతికిఁ. 33

క. ప్రతిరహిత మహితనుతికిఁ । సతతాహితకార్య కర్తృ - జనధిక్కృతికిఁ
శ్రితనుత భవ్యాకృతికిఁ। వాతకిబ్బిష గతికివేంక - టా చలపతికిఁ. 34

వ. అఁటితంబుగానా యొనర్పంబోనిన విజయాశ్వ చరిత్రంబను నవీన విచిత్రకావ్య కల్పనంబునకు ప్రారంభంబున మదీయవంశక్రమం బెఱింగించెద నెట్లనిన. 35

కవివంశ క్రమము

క. అజముఖ సంభవులై భువి । ద్విజులున్నతిఁ గాంచిరతివి - వేకస్ఫురణఁ
యజనాదిక షట్కర్మల । నుజనిం బ్రాపించి నిత్య - శుభవర్తనులై. 36

క. వారలు తమలోన సదా । చారంబుల ధర్మములను - సఁబగ్గములఁ
వేరై నానాటికి వి । స్ఫారంబగు భేదములను - దనరిరిధాత్రిఁ. 37

ఆ. అటుల భిన్నజాతు - లైనట్టి విప్రుల । యంగు వైదిక క్రి - యాభిరతిని
మించి పన్నెకెక్కి - రంచిత సుజ్ఞాన । విభవ మమరఁగాద్ర - విడులుమహిని. 38

క. వెలయుం ద్రావిడులగు వి । ప్రులునుం దమలోన భేద - ములఁజెందిరి వా
రలలోనఁ గండ్రమాణి । క్యులను బ్రవాచ్చరణ వంశ - మున్నతిఁజెందెఁ. 39

గీ. కండ్రమాణిక్యులం దొక్క-కాలమందు । ఘనతనొందిన పదియు నొ-క్కండుగోత్ర
ముల కుటుంబులు తమదేశ-ముద్యజించి । సిరికి నెలవగు నెల్లూరు-సీమఁజేరి. 40

క. అప్పటి కాలపు నృపులఁ । విప్పగు శాస్త్రప్రసంగ - విద్యామహిమఁ
మెప్పించి యొక్కగ్రామము । నొప్పగఁ గొనియందు నిలిచి-రున్నతిదనరఁ. 41

క. అదినూతనముగఁ గొనుటఁ । విదితముగఁ బదూరటంచు - వేరిడిరి జనుల్
పుదుశబ్దము నూతనమను । పదమై ద్రావిడుల పల్కు - బడివర్తిలుటఁ. 42

క. ఆవిద్యాధికులు పుదూ । ర్ద్రావిడులను పేరునొంది - తగనది మొదలెం
తేనై భవంబు మీఱుం । గా విఖ్యాతిని గడించి - కనిరూర్జితముఁ. 43

సీ. అసమానవేదశా-స్త్రాభ్యసనానంద - ధారేయమతులు పు-దూరువారు
రమ్యేతిహాసపు-రాణసుసాహిత్య - పారగులుర్వీబు-దూరువారు
వేదవేదాంగస-ద్విషయ ప్రసంగాది - యోగ్యతాధనులు పు-దూరువారు
సంతతభూవరా-స్థానసమ్మానము - హోత్సవాస్పదులు పు-దూరువారు

గీ. స్నానసంధ్యాద్యనుష్ఠాన-నత్రిక్రియాంచి । తో త్తమోద్యోగ రతులు పు-దూరువారు
సహజ సత్యాభిమాన ప్ర-శాంతధగ్మ । గౌరవోదార గృతులు పు- దూరువారు. 44

క. భావింపఁగ నసమాన । శ్రీవైభవ కలితులగుచుఁ - జెన్నొంది బుధా
ర్ధావిడులు వృద్ధిఁ జెందిరి । వావిరి సమ్మోద మెసఁగ - వాగలలోనన్. 45

సీ. శ్రీవత్సగోత్రవ-ర్ధిష్ణుఁడాపస్తంబ - సూత్రుఁడంచితకీర్తి-నుగుణమూర్తి
ధాత్రీసురాన్వయో-త్తముఁడు సుస్థిర కరు - ణాకరుండు చిత-గుణాశ్రయుండు
ప్రకట సదాచార-వర్తనానూన ప్ర - తిష్ఠాపరుండును-ఛీగురుండు
సన్నుత శాస్త్రప్రసంగ నిరాఘాట - చాతుర్యయుతుఁడున-జ్జనవినుతుఁడు

గీ. అభినవ వరేణ్యుఁడన్నప్ప-త్తాగ్రగణ్యుఁడధిక గాంభీర్యప్రియుండు పు-ణ్యాశ్రయుండు
సంతతో దారుఁడనఘుఁడు-సద్విచారుఁ। డర్థి జనపోషకుఁడు కృష్ణ-యార్యఘనుఁడు.

క. రాణన్ రాజులకడఁ బొ । రాణికుఁ డైయుండి యాఢ్య - రానూమణి యు
ర్వీణోన్నత దశనొంది బు । రాణము కృష్ణయయనంగఁ - బ్రస్తుతిఁబడసెన్. 47

ఉ. ప్రాకటభోగశాలి మృదు - భాషి పురాణము కృష్ణయాఖ్యుఁడ
స్తోకవివేక శీల పరి - శుద్ధగుణాదులఁ జాలమించిని
ష్టాకరులైన విప్రులని - రంతరముం బసయింటనిల్పి తా
వీకున నాదరించు నయ - వేదులకార్యను లిట్టివేకదా. 48

క. దానంబు నిదానంబభి । మానంబ సమానబుద్ధి - మహిమయుఁ దనరం
గా నిఖిలజనులు వొగడం । గా నతఁడుర్వీసురాగ్ర - గణ్యుండయ్యెన్. 49

శా. నిర్జించెన్ ధనపాండితీ మహిమలన్ - ణింపఁ విపశ్చిత్తతిన్
వర్జించెన్ మదినిందిత క్రియలపై - వాంఛన్; జనుల్మెచ్చఁగా
నార్జించెన్ విలసద్దిగంతగతవి - ఖ్యాతిన్ ముదంబొప్పఁగాఁ
బర్జన్యాభుని కృష్ణయార్యుని నుతిం - పం జెల్లదేనిచ్చలున్. 50

శా. ఆదోషజ్ఞవరుండు దాబరిణయం - బయ్యెన్ వివేకించి సా
మ్యాదిశ్రేష్ఠ గుణప్రయుక్తయగు మం - గాంబన్ దయాలంబ స
మ్మోదాలంబను భానురాననజితాం - భో జారిబింబన్ మహా
వైదగ్ధ్యాన్వితఁ బోషితార్థినికరం - బన్ సత్కుటుంబోద్భవన్. 51

ఉ. ఆలుడియున్ వివేకమును – సంచితకార్యచ యాభిలాషయుం
దాలిమి సత్యముం బ్రియము – దైవతభక్తియు విప్రపూజనం
బేలిద మొందనట్టి మతి – యిట్టజనాదరణంబుఁ దృప్తియున్
జాలియు లక్షణంబులు ని – జంబుగ మంగమకుందలంపఁగన్. 52

క. పతిభక్తి గలిగి తనరి । సతు "ఁహారా" యనుచు మెచ్చి – సంస్తుతిసేయన్
ప్రతిలేని సౌఖ్యముల స । మ్మతి నున్నతిఁ జెందిమించె – మంగాంబుధివిన్. 53

క. ఆజంపతులకు మురహర । పూజాఫల సిద్ధికతన – పూర్ణేందు సము
ద్భాజిత యశుఁడై చాలఁబ్ర । యోజకుఁ డగుకేశవాఖ్యుఁ – డుద్భవమయ్యెన్. 54

క. ఆకేశవార్యుఁ డభినవ । లోకేశుఁడటంచు సుజన – లోకము పొగడన్
శ్రీకరమై విఖ్యాతిం । జేకొనియెన్ బ్రాకటముగఁ – జిరతరలీలన్. 55

ఉ. రాజితకీర్తిశాలి గుణ – రాశి పురాణము కేశవార్యుఁ డ
వ్యాజ కటాక్షదృష్టుల ని – గంతరమంగని యూర్ధ్వయించు కృ
ష్ణాజిన ధారులౌద్విజుల – హాటక సన్స్రుఁలఁజేయునొగ పం
కేజభళాక్షుఁడై వెలయు – కేశవుఁతత్కృప కడ్డుగల్గునే ? 56

సీ. తనధాటికేనాటి-కినిసాటిగాలేక – విప్రులబ్బురమంది-వినుతిఁజేయ
తనతీర్పు నుడినేర్పు-దయయోర్పుఁ – జర్చించి సజ్జనుల్చాలఁగా-సంతసింప
తనధైర్యమాదార్య-మునుకార్యనైపుణి – వింతగాఁ గనిఘను-ల్సంతసింపఁ
దనభక్తి సుభక్తి-యనుగక్తి – యునుజూచి-శిష్టులుసంతృప్తిఁ-జెందిమెచ్చ.

గీ. ధాత్రినెంతయు నున్నతిఁ-దానహించె । సతతధర్మాను వర్తియ-శ్కయనుకీర్తి
పుణ్యలక్షణ వనమాలి-భోగశాలి । యర్థి జనజీవనుఁడు కేశ – వార్యఘనుఁడు. 57

మ. వనజాతాక్షుఁడు దీనపోషకుఁడు స – ర్వజ్ఞుండుఁ బీతాంబరుం
డును లక్ష్మీనిలయుండు నుత్తమగుణా – ధ్యుండుఁ దయాశాలియున్
వినుతుండున్ నరమిత్రుఁడున్ ఘనుఁడును – ర్వీదేవతారాధ్యుఁడౌ
టనుదాఁ గేశవుభంగిఁ గేశవుఁడు వే – డ్కన్ రాజిలెన్ సుస్థితిన్. 58

క. ఆకీర్తిమంతుఁ డతివిభ । వాకరుఁడై వన్నెకెక్కి – యార్యానుమతిం
జేకొనెఁ దనకిల్లాలుగ । నాకాంక్షన్ గుణకదంబ – యగు లక్ష్మాంబన్. 59

చ. పలుకదుకల్ల నెన్నఁడును – బంధువులన్ నిగసింపదన్యులన్
జులకగఁజూడ దర్థులను – జోకదుకోపముఁ బూనదెప్పుడున్
సలుపదు దుష్క్రియల్వెతలు – సంధిలినన్ మదిలోనొకింతయున్
గలఁగదు కేశవార్యకుల – కాంతకులక్ష్మమ కన్యలుద్ధియే ? 60

మ. వితతానూన పరోపకార మతిసా - ధ్వీముఖ్య లక్ష్మాంబకుం
బ్రతిలేరెందును నన్నదానమున సం - భావించియభ్యాగత
ప్రతతిక్ మన్న నఁ జేసె వల్లభునకుం - బ్రఖ్యాతిఁ జేకూర్చుటే
వ్రతమాసద్గుణ పూర్ణకుక్ సతులమా - ర్గం బిట్టిదౌనేకదా. 61

క. అతులితు లాదంపతులకు । సుతులుద్భవమైరి సకల - శుభలక్షణ శో
భితులై మున్నారు మూ ర్తి । త్రితయంబును బోలె నధిక - తేజమునిఁజుఁ. 62

ఉ. ఆనయశాలులౌ మగురి - యుమను నగ్రజుఁడైనయట్టి ల
క్ష్మీనగసింహ నామఁడు ప్ర - సిద్ధిసహించి సమంచితస్థితిన్
బూనియనూన భావ హిత - భోగ సమన్వితుఁడై ధరూపరి
జ్ఞానము లుల్లసిల్ల సువి - చారనుతిన్ ప్రతిలోకవర్ధిలెన్. 63

శా. సర్వజ్ఞుండు పరోపకార మతిదు - ష్ప్రద్వేషి యవ్యాహతా
పూర్వానేక విభూషణుండు గుణ ం - పూర్ణుండునై సంతతా
ఖర్వానంద సముద్రుఁడీతఁడనఁ బ్ర - ఖ్యాతిన్ గొనెన్ ధాత్రిలో
గీర్వాణాశ్రయుఁడైన కేశవుని ల - క్ష్మీనారసింహుండిలన్. 64

క. అతనికి సముఁడతఁడే యని । మతిమంతులు వినుతినేయ - మన్నించి యభీ
ప్సితముల నొసఁగున్ యాచక । తతులకు నిరవంబు నరుదుఁ-ధారాళముఁగాన్. 65

సీ. విద్యాసమృద్ధివి-వేకవిస్ఫూర్తుల-నజపుత్తు నజపుత్తి- నపహసించు
సదమలలక్షణ-సౌందర్యమహిమల-మూగసుమాగవు - మగపుగొలుపు
చాతుర్యకలనఁ దే-జంబుపెంపునను - భాస్క-రుభాస్క-రుఁ-బ్రతిసుటించు
తులలేనిశుభభోగ-ములఁగల్మిచెలువున - రాజరాజును రాజ - రాజుఁదెగడు

గీ. దొరసునుఁడంచు జనులన-యంబుఁబొగడ । వాసికెక్కెను మిగుల వి-లాస లీల
సత్రియా వర్తిభూసుర-నక్రనర్తి । స్థిరవినుతకీర్తి లక్ష్మీన్న - సింహమూర్తి. 66

సీ. అతఁడు భూసురభర్త-యితఁడు భూసురభర్త - యగుట నిర్వురసముల-నఁగవచ్చు
నతఁడుమాసంయుక్తుఁ-డితఁడుమాసంయుక్తుఁ - డగుటనిర్వురు సము-లనఁగవచ్చు
నతఁడుభాపాప్రియుం-డితఁడుభాపాప్రియుం - డగుటనిర్వురసము-లనఁగవచ్చు
నతఁడభ్రవాహనుం-డితఁడభ్రవాహనుం-డగుట నిర్వురసము - లనఁగవచ్చు

గీ. ననుచు తనలక్షణంబుల-నరసిలోకు । లబ్జజాబ్జగరాబ్జగ-రాద్రిపుల
సాటిగాఁబోల్చి వర్ణింపఁ-జాలనొప్పె । శ్రితజనోద్ధారి లక్ష్మీన్న - సింహమూరి.67

సీ. ఆశ్రితజనచకో-రానీకసమ్మోద - కరపూర్ణిమానుధా-కరుఁడనంగ
నర్థిజనప్రక-రాభీష్టదాయక - శ్మాతలమందార-శాఖియనఁగ

ప్రాకటవిద్యా వి-వేకవాక్చాతుర్య - సంశీలనిర్జరా-చార్యుడనఁగ
నిత్యాన్నదానాది-కృత్యానువాదవి - న్యూర్జితకుంతీసం-పుత్రుడనఁగ

గీ. సర్వవిగమములఁ జేరొందె - సార్థకముగ। భవ్యగుణపాళి భాంధవా - భ్జవనహోళి
సమయసముచిత నుతవేషి-సత్యభాషి। యంగజ నిభుండు లక్ష్మీనృ-హారిఘనుండు.68

క. ఆవిమలాత్ముఁడు ముదమునఁ। దావరియించెను జగన్ను-తంబుగ సతిగా
సావిత్రీ సన్నిభయగు సావిత్రిక బుణ్యవతిని - సదమలగాత్రిక. 69

సీ. పతిమేనిలోసగ - బాలుగైకొనిగౌరి - నలుగురినోళ్లలో-నానివాణి
నిలిచినచోటఁదా-నిలువనేరకలక్ష్మి - యస్థిరభోగంబు-లమరిళాచియు
భర్తృపంచకముఁజేఁ-బట్టిపాంచాలియు - నన్యఁగంతిఁ(బ్రియుఁ-బందితార
కాయలాకులుదిని-కరఁగియురుంగతి - ప్రియుఁబాసివెతనొంది-భీమపుత్రి)

గీ. తనకుసరిగాక యుండఁగాఁ-తయును మించి। యఖిలశుభలక్షణాన్వీత - యై చెలంగె
నుభయవంశప్రకీర్తిత-యుచితచరిత । యైనసావిత్రి నుబ్బారా-యార్యపుత్రి). 70

క. సత్యంబు వీడఁదెన్నఁడు । వ్యత్యస్తంబైనమాట - పలుకదు పతితోఁ
బ్రత్యహమును ముఖవదు స । త్కృత్యంబుల మీఁదివూన్కి-గినియదుపరులక. 71

క. వేదలకుఁ గాంక్షితార్థము । నాదరమున నొసఁగితుష్టి - నందఁగఁజేయు
న్మోదమున నన్నదానము.। లేదనకొనరించు నర్మి-లిక నిరతంబుక. 72

మ. విమలానూన గుణావళీకలిత సా - విత్ర్యంబసద్భక్తిఁ జి
త్తమునక నించి నిదేశునట్లు నయమక - దానుక భంజంగాచలా
గ్రమనోజ్ఞాలయ వాసునేవకడు ము - ష్యంబంచు భావించి ని
త్యముఁబూజించు నుతించు సమ్మదము నిం - డారంగ నిచ్చావిధిక. 73

క. ఆపాద్వి వేంకటాచల । వానుని భజియింపకున్న - వత్సరమునొగిక
మాసమ్మును బక్షమ్మును । వాసరమును జూముగడియ - వాటిలదరయక. 74

క. ఆమిధునమునకు ఫణిగిరి । ధాముని విలత్కృపా ను - ధాపరిపూర్ణ
శ్రీమహిమను జన్మించితిఁ । దామర స దళాతుభక్తి - దనరినవాఁడక. 75

చ. కలిమిఘటిల్లియుక నుతులు - గల్గుమిఁ దల్లియుఁదండ్రియుక ప్రతం
బుల నొనరించి తత్ఫలముఁ - బొంది ననుంగని లేక లేకసేఁ
గలుగుటఁజేసి యొండళి ధ - గాదని పిచ్చయయంచుఁ గూరిమిక
బిలువఁ దొడంగిరయ్యది య - పేరుగ నేర్పడె వాకునిత్యమై. 76

క. తలిదండ్రులు కూరిమినిడి । పిలిచినదే ముఖ్యమైన - పేరనుమదిలోఁ
దలపోసి నాదుకృతులను । నలువొప్పఁగనదియనిలిపి - వాఁడనుచెలయక. 77

ఉ. అదఁదలంగినే జనన - మైనది యాదిగనాలుగేండ్లకుఁ
గాదిలిమద్దురుండిహ నుఁ - ఖంబులపైఁదమి నుజ్జగించి స
మ్మోదమె లర్పఁగాదివికిఁ - బోయిన నర్భకుఁడైననన్ను సెం
తో దయమీఱ మజ్జనని - దుఃఖములొందఁగ నీకపెంచెతాఁక. 78

మ. కరుణఁ నాదగుపంచమాబ్దమునయో - గ్యంబైన శ్రీవేంకటే
శ్వర మంత్రంబును జెప్పివత్స! యదిక - ష్టంబు ల్దొలంచున్ యళ
స్కరమానీకు జపంబుఁ జేయుమని యాజ్ఞాపించె నాసాధ్వి ; ను
స్థిరబుద్ధిఁ జపియించితిఁ ముదము సం - ధిల్లంగ నాకంతటఁ. 79

చ. పరువడి వేంకటేశ్వరు కృ - పామహిమఁ జనియించె నాత్మలో
విరివిగ నద్భుతంబగు గ - విత్వపుధోరణి యంతసత్వ
త్సరములు నిండనున్నతఱిఁ - జయ్యననంబ ననుం బ్రియంబుతో
గురువులయొద్దకుం జదువు - కొమ్మని పంచెవివేకి నాటకుఁ. 80

క. ఆదిరోఁ ప్రభావమోఁ దో | పదు నామదిమిగులవింత - పరికింపంగాఁ
గొదుకఁ బడికిందీరిన | తదనంతర మెదవెపెక్కు - తలఁపులు నూహల్. 81

సీ. ఒకదినంబునసెత-ప్పకనేర్చితినిసంస్కృ-యములేకయాంధ్రభా - షాక్షరములు
రెన్నాళ్లలోనెగు-ర్తించిలిఖించితిఁ - గొదలేకచెప్పిన - గుణితమెల్ల
పైదారుప్రొద్దుల-కధ్యసించితినల్ప - వాక్యములక్కఁగా - వ్రాయఁజదువ
వారంబునకునల-వాటుఁగావించితి - నెక్కములల్పులకఁగా-లెక్కవేయ

గీ. చూచువారబ్బురమున-సంస్తుతి యొనర్చ | బఠనఁజేసితినెలలోన - భాగతమును
పిదపనొకపత్సరమునకిం-పొదననొక్క | నాటకంబును రచియించి-నాఁడఁదొలుత.

క. అదిమొదలుగ నానేర్చిన | పదములు గదియించి పెక్కు - పద్యంబులు నిం
పొదవఁగఁ బాటలు హితులుం | జదువరు లౌనన రచించి-సంస్తుతిఁ గొంటిక్. 83

చ. అనయము వేంకటేశ్వరు ప - దాంబుజ ముల్మదిలోన నమ్మినే
దినదినముక్ ముదంబయుప - దేశముచేఁ గడుభక్తిమీఱఁగా
వినుతియొనర్చుచుంటినిగ - విత్వవిచార చనాచమత్కృతిక్
వినిన గుణజ్ఞులందఱు వి - వేకివిగాఁగల వింకపైనన. 84

క. ఎత్తిన వేడుకచే నా | చిత్తము నిలువమి నిసేర - చించుచునుంటిక్
గ్రొత్తలగు చాటువులఁ బలు | వృత్తంబులు చదివివాని - విధమున నెఱుఁగక్. 85

ఉ. అంతటఁ గొంతకాలమున - కార్యులు కొందఱు మత్కవిత్వముక్
వింతగ నాలకించి విన - వేడుక నీరచనంబుకాని యొ

శ్రీ-కంతయు శాస్త్రపక్రియ-రచితయిం-పవు ఛందములం బఠించివి
శ్రాంతులు ప్రాసలుం దెలిసి - సల్పుటమేలని పల్కి-రేర్పడఁ. 86

క. ఆదిమొదలుగ ఛందంబులఁ । జదువుటకును వ్యాకరణముఁ - జదువుటకును నా
మదివాంఛ గలిగి గురువుల్ । వెదకితిఁ గొన్నాళ్లుపూని - వేసటఁగొనకఁ. 87

క. తుదకెవ్వారును "రా" తె । ల్పెదమని యనకుండి రెంత - వేడిన నదయుల్
తదనంతర కర్తవ్యం । బెదఁదోఁపక నేనువగచి-యెవ్విధిసేతుఁ. 88

చ. కడఁకఫలింపదయ్యె నిఁకఁ - గావ్యము లెట్లురచింప నేర్తునే
నడుమునునింక నాకెఱుఁగ - వచ్చుఁ దదీయ విశేషముల్ కనం
బడఁడొకఁడేని ఛందమును - బల్కి-డి యోగ్యుఁడటంచు బుద్ధినె
క్కు-డువగఁ జెందియుండు తఱిఁ - గొన్నిదినంబులు చెల్లినంతటఁ. 89

వ. ఒక్క-నాఁడే తద్విచారంబు మనంబున ఘనఁబుగాఁ బెనంగ నాత్మీయ గేహబహి
ర్ద్వారపార్శ్వనిర్మిత వితర్ది కోపరిసేకతంబయుపవిష్టుండనై నిరంతరమున స్మన్నామ
సాంభోజ పీఠంబున నిలిపి సంస్మరించు వేంకటాచల నివాసుండగు వానుదేవుని
మదీయవాంఛావా స్తిగావింపుమని వేడుచుంటి నప్పుడు. 90

క. పగలది మూడవయా మం । బగుఁ గావున నపుడు తరణి - యపరాంబుధికిఁ
దిగుచుండె మెల్ల మెల్లన । నొగిఁ దనకిరణములవేఁడి - యుడుపఁడి మాయఁ. 91

ఉ. అత్తఱిఁ గర్ణరంధ్రముల - యందున "హో"యని యొక్క-నాదము
ద్వ్యత్తిజనించె బాహ్యరవ - వేగము లెల్ల నడంగెనంతలోఁ
జిత్తము నిశ్చలత్వమును - జెందెను వేముకుళించెఁ గన్నులు
వ్వెత్తుగ నింద్రియంబుల జ - యించిన యోగివిధంబువాటిలెఁ. 92

క. అదిజాగర్య యొకలయో । నిదురయొ మఱియెద్ది యొక్కొ - నేనెఱుఁగనులో
నొదవెఁ విభ్రమమంతనె । పాదలెన కారణమేమనఁ - బులకాంకురములు. 93

వ. ఆ సమయంబున. 94

సీ. నీలమేఘచ్ఛాయ-నెగడుదేహపుమిన - మినలఁగన్నులు-మిఱుమిట్లుగొనఁగ
బూర్ణేందుబింబంబుఁ-బోలుసౌమ్యమునఁ - జిఱునవ్వువెన్నెల-ల్చెంగలింప
చెలువంబు మీఱరా-జిలునట్టి గాంగేయ - వసనంబఱితలె-వాటుఁగాఁగ
పంకేజదళసన్ని-భంబులై మెఱయుసే - త్రంబులఁగరుణార-సంబుదొలుక

గీ. విమల నవరత్న భూషణ-వితతివెలుఁగ । కరములందొగి శంఖచ - క్రములుతనరి
నఖిలశుభలక్షణాన్వితుఁ-డైనయొక్క-।పుణ్యపూరుషుఁ డపుడునా-ముందుదోఁచె. 95

గీ. అటులఁబ్రత్యక్షమైన మ-హానుభావుఁ । డెవ్వఁడోయని కడుసంశ-యంబు భయము
హర్ష మాశ్చర్యమును భ క్తి - యాత్మఁబెనఁగ । మ్రొక్కినిల్చితఁజీదోయి - మో
[డ్చియంత. 96

క. గడగడమై వడఁకఁగనే । వెడగురు పడినోటమాట - వెడలకధృతిఁబో
విడిచి పరికించుటంగని । కడుదయ నయ్యనఘుఁడింపు - గానిట్లనియెన్. 97

చ. వలదు భయంబు శేషగిరి - వానుఁడ నేనుకుమార ! నీకుమే
ల్దలఁచి వరంబొసంగఁగ ము - ద్దంబునవచ్చితి; నన్ను నెప్పుడుం
దలఁచు మదీయ భక్తులకుఁ - దారొక్కను చింతలు మాన్చివాంఛితం
బులు సమకూర్చుచుండుదును - భూరికటాక్ష నిరీక్షణంబులన్. 98

క. నీవును మద్భక్తుండవు । కావున నీకును శుభంబుఁ - గావింతును నీ
భావంబున సమ్మోదము । తావుకొనఁ సంకటములు - తలఁగును వత్సా. 99

చ. అనుపమ దివ్యసౌరభ స - మన్విత వస్తువితాన మేళనం
బున నిలనన్యవస్తువులు - పొల్చువిధంబున మత్కృపార్ద్రదృ
ష్టినిజనియించినట్టి పటు - చిత్రకవిత్వ మహత్త్వసిద్ధిచే
ఘనతవహించి మించెదవు - కావుతమీవనిపల్కి యర్మిలిన్. 100

గీ. ప్రమద మెసఁగించి యతఁడు నా-భయముమాన్చి । భవ్యరేఖాకలిత పల్ల-వసమ రమ్య
మృదులమగు హస్తమున నాదు - మేను నిమిరి । హితవుగెట్టింప వెండియు - నిట్టు
[లనియె. 101

క. ఛందో వ్యాకరణంబుల । యందును గావ్యములఁ బరిచ - యము లేదనిలో
సందియ మెందకు; నీకృతి । ఛందోబద్ధంబుగాఁగ - జరుపుదు నెపుడుఁన్. 102

ఆ. శబ్దసంధు లెఱుఁగ-సాహిత్య మెదవదు । శాస్త్రమరయ ననుచు - జడియవలదు ;
నీవు పల్కుకవిత-నిర్మలమై యుండు । నటులుచేయుచుందు - ననయ మేను. 103

క. ఆకలంకుఁడ వైతివి బా । లకనిను రక్షింతుననుచు - లలితములగు వా
క్ప్రకరంబులఁదనియఁగ వే । డుకనానతియిచ్చుటయుఁగ-డుఁకముదమొదవఁన్. 104

క. మతివపుడు నాతుఁదోఁచిన । గతిసన్నుతిఁ జేసినీవ - గతియనుచు నమ
స్కృతి సల్పితిఁజల్లని మా । రుత మెలసె జనార్దనుఁడుతి-రోహితుఁడయ్యెన్. 105

ఉ. వీడెను కన్నదోయి వెస - వీనులకుఁ వినవచ్చెవారు వా
రాడెడి మాటలంతఁబుల - కాంకుర కోటియడంగె నంతనేఁ
గూడిన మైపడంకుడిగె - గొబ్బున ధైర్యము సంగటిల్లెదో
త్తోడన బల్కలొప్పటి వ - టుత్వముఁ గాంచెను డింభ్రాంతియున్. 106

ఉ. చిత్రముగాఁగ సేనపుడు - చేకురినట్టి న వీనమైన చా
రిత్రము సెంచి లోఁగనిక - రించి జగత్పతియైన భోగిరా
ట్పుత్రోత్ర చవిత్రధాముఁడు ము - కుందుఁడె పోపాడనూపినక్ గృపా
పాత్రునిఁజేసె నానిధిసు - భంబని భక్తియు మోదమొప్పఁగన్. 107

క. సారెకు నుతిఁజేసిన మ । స్కారంబు లొనర్చి గతవి - చారుఁడ్నై నే
ధారాళంబుగ సత్కవి । తారచనకుఁబూనియు గణి - తంబగు కడఁకన్. 108

ఉ. ఈమహిలోన మత్కవిత - నెవ్వరు మెచ్చిన మెచ్చకున్న నా
కేమి కొఱంత లోకముల - కెల్ల విభుండగు వేంకటేశ్వర
స్వామికి భక్తిసంకిత మొ - సంగెద నంతియ చాలులోపమిం
కేమిటఁ గల్గమేలుగడి - యించి వహించితి నుత్తమత్వముక్. 109

క. అని నిశ్చయించి హృదయం।బునఁ దలాఁకలమున మించు - పూనికిని వాఁ
శన వరగిరివానునిపా । వనచరణద్వయము సెంచి - భక్తిదలిర్పన్. 110

ఉ. సంతసమొప్పఁగా కృతులు - చాలరచించియుఁ దృప్తిగల్గమి
న్వింతల కాస్పదంబయిన - వీనముగాఁ గనుపట్టుగాథనే
వెంతయు భక్తిమీఱఁ గృతి-నేర్పడఁజేసి వృషాద్రివాసి క
ర్పింతు నటంచుసెంచి వివ - రింపఁగఁ బూనితి నీప్రబంధముక్. 111

వ. ఇంక నేతత్కథావిధానంబు సెఱింగించెద నది యెట్లని న. 112

కథాప్రారంభము.

క. పుణ్యాముకునుమఫలవ్రజ । పణ్యాము సకలావనీజ - భాానురము మరు
ద్ధణ్యాము తాపసలోక శ। రణ్యాము భువినైమి శంబ - రణ్యంబులలోక్ర. 113

క. ఆవనము సకల ఖగమృగ । జీవనమన పరతసాధు - సేవనము మహా
పావనము దేవతాసం। భావనము సదానుఖ్రప - వర్ధన మరయక్ర. 114

ఉ. అచ్చటి సత్రయాగ సమ - యాగతమాని వరప్రతానమిం
పెచ్చగ నూతునిందటీసి - హృద్యముగా నొకపుణ్యగాథ మా
కచ్చుపడంగఁ దెల్పుమన - ఘాత్మ వినంగఁ దలంపుగర్లెడిక్ర
సచ్చరితంబులం బలుకఁ - జాలరునీవలె నన్యులెవ్వరుక్ర. 115

క. అనియడిగిన మునివరులం। గని సంతోషమున రమ్య - గాథాతటి నీ
వనధియగు నూతుఁడపు డి । ట్లనియె మహోరచన వెలయ-నందఱు వినఁగక్ర. 116

క. అడుగదగు విషయమును మీ । రడిగితిరౌఁగాకఁ దెలిసి - నట్టిది మీకుక్ర
నుడివెద నొకచిత్రంబును । కడుఁబుణ్యకరంబునైన - కథవినుఁడుతగక్ర 117

వ. అని పలికి పుణ్యచరిత్ర శ్రవణ కుతూహలాయత్తచిత్తులై తనవైఁజూడ్కులు నిలిపి శ్రద్ధావధానంబులెసంగనిరీక్షించు నిరుపమాగణ్య పుణ్యక్రియాశరణ్యులగు తాపస వరేణ్యులకు సన్నుతవిచిత్ర గాథాశతాంగనూతుండగు నూతుండిట్లనియె. 118

పురవర్ణనము.

ఉ. సారవిచిత్ర రత్నమయ - సౌధశిరోగృహా భర్మహర్మ్యశ్రేం
గార తరాంబరాంత పరి - కల్పిత గోపురకేత నాంచిత
శ్రీరమణీయమై కడుఁబ్ర - సిద్ధిని మాళవదేశమందుఁ జె
న్నారుచునుండు శ్రీపురము - హర్షకరంబుగ రాజధానియై. 119

క. ఆపురము రమారమణికిఁ । గాపురము తిరస్కృతాల - కాపురముధరా
నూపురము పుణ్యములకుం । దాపురము నురేంద్రపురముఁ-దాఁబురణించుక్ర. 120

మ. తతనిష్ఠాపరు లుత్తమవ్రతసము - త్సాహో న్వితాత్మల్సమా
ర్జిత పుణ్యుల్నిరతాహితాగ్నులును వి - చ్ఛేదాగ్రులధ్యాపకుల్
సుతయాగ ప్రచయార్చితామరుల గ - ణ్యుల్పుణ్య లార్తావనుల్
చతురాస్యోపములప్పురిక్ర శ్రుతియుతుల్ - ప్రమ్మదేవతాసత్తములో. 121

మ. అసమోద్దండ భుజాబలా న్వితులు ధై - ర్యశ్మాధరుల్ శౌర్యసా
హసగాంభీర్య విశేకమూ ర్తులు బలమో - దాత్మల్వదాన్యుల్మనో
జసమానాంగులు సత్యవంతు లరిశి - క్షాదక్షులాపన్న సా
ధ్వసదూరీ కరణప్రవీణుల నఘుల్ - ధాత్రీశ్వరుల్ తత్పురిక. 122

చ. తమ కులధర్మవ ర్తనముఁ - దప్పక గోపరి పోషణంబు బే
రము కృషిఁజేసి నేర్పునఁ గ - రంబు ధనంబును నేకరించి మో
దమునఁగుబేరునింద మకుఁ - దక్కువ వాఁడనిపించు నుర్వితిం
దమసరితామయై జనహి - తంబుగ నొప్పుదురప్పురిక ద్విజుల్. 123

క. గురుదేవతా ధరిత్రీ । నుగభ క్తి సమర్చలందు - నుస్థిరబుద్ధిక
బరఁగుదు రాపట్టణమునఁ । జరణజు లనవరత విభవ - సన్నుత మహిమన్. 124

మ. పురినుత్తుంగ మతంగ జావళులు సం - భోగంబులం జాచియం
బరగంగా జలమీఁచి కాంతరచల - త్పుంకేజ సందోహముం
గరముత్సాహ మెలర్పఁ ద్రుంచి తనరం - గా మావటిల్మెచ్చనా
దరలీలంబయివై చుఁ ద్రోవసలిలా - ర్థంబేగుచో నిచ్చలున్. 125

చ. జవమున వాయువుంగెలువఁ - జాలిమహా నుగుణాన్వితంబలై
ప్రవిమల అశ్వఖణంబులను - భాసిలి మేల్గతులెల్ల నేర్చుటక
భువనజయావహంబులు న - పూర్వములంచురిపుల్దలంక సై ం
ధవములు వేనవేలు వివి - ధంబులు సంతత మొప్పునప్పురిక. 126

చ నగర బహిఃప్రదేశమున - నాలుగుదిక్కుల గోగణంబులిం
పుగఁ గనుపట్టు మేపునకుఁ - బోవక మున్ను దయంపువేళలక
బగతురు చేరకుండుగతిఁ - బాల్కడలింజలదుర్గమైతగఁ
మగఁటిమిఁ జేసె భూపుఁడన - మందలుమందలుగాన సంఖ్యముల్. 127

చ. విరహిణులప్పురిక నిళల - వేఁగుచు వెన్నెల యేనిఁజూచియు
ప్పరిగల మీఁద నిల్చి చల - పట్టకు కావుమటంచు వేఁడిప
ల్మరునతనిక స్పృసించి కను - లందమచేతుల నద్దుకొంట నా
తరుణుల కజ్జలంబు మయిఁ - దాఁకిన నయ్యది చిన్హమండ్రిలక. 128

చ. చెలువము మించు తత్పురికిఁ - జేరువనింపగు జొన్నచేలఁ గం
కులు దినవచ్చు పతులను - గూతలుపెట్టుచుఁ బోపిపోనిచో
వెలు పటురాల నేతికొని - ప్రేయటచేఁ దడవైనటంచు రం
భలు మణిభూషలుంచి యొడి - సెల్లను వైతురు శాలిపాలికల్. 129

ఉ. మెండగు నెండలుంబనుల - మేపరిబాలకు లుద్దియుద్దిగాఁ
గొండొకనేపు పల్వలశ్రఁ - గూలములంగల చెట్లనీడలం
దుండి మహావినోదముగ - నూదెడి పిల్లనగ్రోవినాదము
ల్పండితగానమై సెవ్రల - వండుపసేయును బాంధవోటికిఁ. 130

ఉ. మేలగునట్టి యాపురిని - మేడలపైఁగల పాలధంజ కా
జాలముఁగాంచి నిర్జరభు - జంగ వరుద్దమయప్పరోవి నీ
లాలక లల్కఁదమ్ముఁవిడి - యాయెడఁజేరి రటంచు భ్రాంతిచేఁ
బాలికిఁబోయి బొమ్మల ని - పాయదురెంతయు విస్మితాత్ములై. 131

ఉ. పోటికిమించు వీటివెల - బోటులు ధాటిగ నాట పాటలక్
బాటవముం గడించి యల - వాటు తొలంగు నటంచు వీణియల్
మీటుచు నాడుచుఁ శ్రుతికి - మేళనమై రహిమించరాగముల్
సూటిగఁ బాడుచుండ విని - సొక్కుదు రబ్బుర మెప్పఁగాఁ బ్రియముల్. 132

చ. అలరులపై పయిస్మెలఁగి - యంబురుహాకరశీతవారిచేఁ
జలువలు తేరి పౌరజన - సంతతి కింపుగ సెల్ల వేళలక్
జిలుజిలుమంచువీచి రమ - ణీయ మణిస్థగితోరుసౌధ ని
ర్మలిన గవాక్షసంతతుల - మార్గ మునంబురిఁబిల్ల తెమ్మెరల్. 133

శా. ఆకుందోటలు పుష్పవాటికలు ను - ద్యానంబు లారామముల్
లేకల్గాఁదగు నారికేళములు మే - ల్మిక్కిమించు చాపళ్లున
స్తోకాబ్జాకరపంక్తి గొప్పకృతకా - ద్రుల్ రమ్యమైనట్టిశో
శాకూళు ల్గదళీవనంబులును జ - ల్వల్గార్చు జాలక్ బురిక్. 134

గ. అమరభుజంగసంగమ ను - ద్ధార్థినులౌ నురవారకామినుల్
గమదరతి క్రియావిధులు - సల్పఁగనేగుపు చాలలేమినే
స్తమున శిరోగృహంబుల స - దావిట సంగతినుండువేళ్యలక్
గ్రమముగఁగాంచి నేరుతురు - రాత్రులు పొంచుచునుండి యప్పురిక్. 135

చ. వరుణపురంబు తన్నగర - వైభవముం గనవచ్చిలోకసుం
దరమనునంచుఁ గర్ణ్లొనుచు - శాలుగుదిక్కులఁ జుట్టినెల్చె నా
నరుదుగఁ దోఁచుచుండంనట - వార్మ్ధివితాన మహోట్టసౌధగో
పురవరణాది బింబముల - భూరిరుచుల్పరి భాజలంబులక్. 136

చ. జలజసమూహ మధ్యమున - సంతతమక్ విహరించుచుండు హం
లసఁ బెనుతమ్ములంచుఁ గర - శాఖలచేఁ దిదుమంగఁబోయి యు

వ్వలఁ జనువానిఁగాంచి తమ - వారునగంగనిలజ్జగొందుచే
లలఁగడుఁగేలిఁ గొందురు గొ – లంకుల దండమెలంగుచేయుచుల్. 137

సీ. కైదండయొసఁగెదేఁ-కంజాతదళనేత్ర – కైదండఁగొనఁగ రొఁక్కంబుగలదె?
మరువము వెలఁదెల్పు-మత్తేభగామి నీ – మరువమ్ముమాటయుఁమానుమింక
తావులున్నవెపజ్ఞఁ - దరుణీశిరోమణీ! - తలపుగల్గినవే-తావులిచట
నీయెత్తువైకంబు-నిచ్చెదఁగొనుమింక - నీయెత్తుసమ్మసేఁ నేలయాస

గీ. యనుచుఁ దనుఁగాంచి విటజను-లాడునర్మ,మర్మగర్భోక్తులకుఁదను-మాఁడ్కి వేడ్క-
సరసముగ మారువల్కుఁ-సంతతంబు । విరులు విలుతురు పుష్పలా-వికలువీట.138

ఉ. సుందరమై మహావిభవ - శోభ నెసంగెడి తత్పురంబువా
రందఱు విష్ణుభక్తియుతు - లందఱు సద్గుణపూర్ణులందఱుఁ
వందితశీలురందఱును - వర్జితదుర్జన సంగులందఱా
నంద సమగ్రులందఱు న - నాగతధర్మపథప్రవృత్తమల్. 139

ఉ. అనగరంబునేలు రుచి - రాస్య సమాఖ్యవహించినట్టి భూ
జానియనూనధీవి భవ - సత్త్వనిరాకృత పద్మయోని స
ర్వానతవీరవైరి మను - జాధిప వర్గనిరంతరార్హ్వా స
మ్మానికొఱంతలేని గరి - మందగ నాత్మజ నాభిమానియై. 140

క. అతఁడాదృతి నాశ్రితులుఁ । హితులుఁ బురోహితులు ధారుణీశ్వరతతులుఁ
యతులుఁ ఘనమతులు జన। ప్రతతియు సంతోషమొందు - భంగిమెలంగుఁ. 141

చ. పలుకులు తేనియల్చిలుకు - భావము చందన శీతలంబు చూ
పులుకిరణా సమగ్రములు - మూర్తి మనోజ్ఞతలోకమోహనం
బలఘుగుణంబు విశ్వజన-తాదృతమా రుచిరాస్య నుద్దియా
బలియెు నలుండొ ధర్మజుఁడొ - వజ్రియొగావలె పాటిగారులే. 142

గీ. స్వర్గమునఁ గల్పకంబువాం-ఛలనొఁగు । సంద్రజనులదియెంత సత్యంబొ తెలియ
దవనిఁబత్యక్షముగఁగోర్కు-లందఁజేయుఁ । బూడమివిలసిల్లుమందారభూజమతఁడు.

క. అతని నుతింపని వాఁడును । నతని దయాపాత్రు లగుట - కాపింపని వా
రతనిం గొలుపనివారును । క్షితినొకరునులేరు వేయుఁ - జెప్పగనేలా. 144

వ. కరుణించెనాయుపకారినైననుశంక - నర్జించితనయంత-వానిఁజేయుఁ
గోపించెనావైరి-కోటినిభీకర - శైలగహ్వారముల-పాలొనర్చు
వచియించెనామాట-పట్టుదప్పక కార్య - మెట్టిదైనసునిర్వ-హింపుఁబూని
తిలకించెనాయాచ-కులమానసంబులు - సంతృప్తినొందువాఁ - ఛలనొసంగు

గీ. సద్గుణగణాభి రాముఁడు-సత్యధాముఁ । డధిక కారుణ్యమూర్తిశి - ష్టానుపర్తి
కీర్తిపూర్ణుండు ధర్మ్మప - వర్తనుండు। రాజమాత్రుండెరుచిరాస్య - రాజమౌళి.145

సీ. తనయుకోలెమ్మగో-త్రధ్వంసిమేలెంచి - కాదనకొసఁగిన-యాదధీచి
యఖిలసంపదలుమా-యావటువునకిచ్చి - ఘనతఁ జెందినవిరో-చననుతుండు
కపటాండజమునకా-కలిదీర్పమేని మాం - సంబుఁ బెట్టినశిబి-చక్రవర్తి
కీడెతెంగియుహరి-కింగవచంబుఁ గుం - డలములిచ్చిననూత-నందనుండు

గీ. ఇతనిఁ బోలఁగటంచుర్వి-నెల్లవారుఁ । బొగడఁగొఱలేని సంపద - ల్భాసగిమించి
విజయలక్ష్మి నివానుఁడై-వేడ్కమీఱ। నతఁడు రాజ్యంబుఁబాలించు-నధికశక్తి 146

క. అతనికిఁగల డొకపుత్త్రిఁడు । మతిమంతుఁడు నీతిశాలి - మానితవిద్యా
చతురుండు ధైర్యనిధినుత । వితరణ దక్షుండు ఘనుఁడు-విజయుఁడుళక్తిఁ. 147

వ. అతఁడు జననమైనకాలంబున నభ్రవాణి రుచిరాన్యునుద్దేశించి యోనృపాలా ! నీకు జన్మించిన కుమారుని సామాన్యునింగాఁ దలఁపకుము. మహాతేజోవంతుఁడగు నొక్క మహాత్ముండు కారణవంశంబున నీకుం బుత్త్రుండై పుట్టినవాఁడు. ఇతఁ డశ్వం బారోహించిన నెట్టివారికిని నజేయ్యుండై యుండఁగలవాఁడు. కావున విజయాశ్వుం డని నామకరణం బొనర్పుమని యానతిచ్చుటయు, సంతసించి యాభరావరుండట్లు కావించె నాబాలకుండంత దినదినప్రవర్ధమానుండై. 148

చ. అతులిత ధైర్యమూర్తి విజ - యాశ్వుఁడు యౌవనశోభితుఁడై నిజో
ద్ధతియును శౌర్యసంపదయు - ధాత్రిజనంబులు మెచ్చనైరి భూ
పతుల జయించిమించి బల - వంతుఁడనఁ బ్రతిఁగాంచి తండ్రియా
నతి యువరాజ పట్టదవి - నర్మిలిఁ దాపహియించెఁ బేరిమిఁ. 149

ఆ. అతని సొబగుమెచ్చ - నట్టికోమలియును । నతని యీవిఁబొగడ - నట్టియర్థి
యతని నాశ్రయింప-నట్టిభూభర్తయు । నతనిచేతఁ జెడని - యరియులేఁడు. 150

సీ. సత్యవాగ్జితహరి-శ్చంద్రుండు చంద్రుండు - తతదిశాంతవ్యాప్త-ధవళకీర్తి
మహితోగ్రశౌర్యకు-మారుండు మారుండు - సన్నతలలితాంగ-సౌష్ఠవమున
ఖలశుష్కతరుపనా-నలుఁడు నలుండుఁ - ధర్మ్మప్రవర్తనో-త్సాహగరిమఁ
బృథువివేకవిశేష-భీష్ముండుభీష్ముండు - నతజనప్రియకరు-ణాసమృద్ధి

గీ. గతవిచారుండు చతురుండు-సతతభోగి। ప్రణుతవేషుఁడు మృదుతర-భాషణుండు
వినయశీలుండువితరణి-జనహితుండు।హితమదారిచయుఁడురుచి-రాస్యనుతుఁడు. 151

సీ. తనకుమావల్లభుఁ-డెనయంచు జనులెన్న - నిరతమాశితులను-న్నించుఁబ్రోచుఁ
ధనకుమాగ్రపౌఢి-ధాత్రినిలసిల్ల - వెతఁబెట్టువైరుల-హతముఁజేయుఁ

దనకార్యరంజక-త్వమునుఁ బ్రతంబుగా - బుధులఁబోషించుపెం-పునుపహించుఁ
దనకుమిత్రాస క్తిఁ-జలఁగించుటగునంచుఁ - దగినపనుల్జేయుఁ-దలఁపుదీర్చు

గీ. సర్వసర్వం సహాచక్ర-చటులభూరి । భారధౌరేయ పరిశోయ - బాహుయుగళుఁడ
డనఁగనుతికెక్కి-రుచిరాన్య-ననుఁగుపట్టి।యుఁచితలక్షణములకెల్ల-నునికియయ్యె. 152

క. రూపమున వానిమించిన । చూపరి మఱియొకఁడు లేడు - చూచినవారల్
శ్రీపుత్రాదులకైనను । నీపాంకము గలుగదనుచు - నెన్నుదురవనిక్. 153

ఆ. వానిసొబగుఁజూచి - వనితలు కామింతు । రనుట విఁతగాదు - తనివిలేక
యట్లెచూచి పురుష-లైననుతనిపైఁ । గలుగు చూపుమరల-కలయుఁచుండ్రు. 154

ఏ. అమ్మహీకాంతాత్మజుం డొక్కనాఁటికేయి సాంద్రతరచంద్రికావిలాస భానురం
బగువినిర్మలభర్మనిర్మితరమ్యహర్మ్యపరిభాగంబుననతులితవిచిత్రశిల్పకల్పనా నల్పం
బగుమృదులతల్పంబుపై శయనించిసమంచితవైభవంబుననితాంతశాంతిసంకలితస్వాం
తుండై పరిపూర్ణ శశాంకబింబంబు డంబువిడంబించు విమలాస్య రుచిప్రసరణంబున
నోయననంబుజ దళసన్నిభంబులైన నయనంబులు ముకుళింప తనులి ప్తస్రల్లితాంగ
రాగ పరిమళిమిళితంబులగు నూర్పువాయువులంగలిసి యలసతేంబ్రసరించు చిఱు
గాలి సోకునంజలించు తరళింబులగు కురుళింబుల చెలువంబు ముఖంబునకుఁగ్రొ త్త
యగు సొంపు నెనయింప నింపుమీఱి నిద్దురఁగూరియున్న సమయంబున. 155

చ. వెసనపు డిచ్చమైగగన - వీధినిఁ బోవుచునుండియొక్క రా
క్షసుఁడు భయంకరుండ లఘు - కాయుఁడు దావిజయాశ్వమైరుచు
ల్దెసలనలంకరింపఁగని - దిగ్భ్రమమొంది బళీ! యటంచుసం
తసమున మేడపైడిగి మ - నంబున నబ్బురపాటుసంధిలక్. 156

వ. విజయాశ్వుని డాయంజని యప్పుడు. 157

గీ. అట్టెనిశ్చలుఁడై నిల్చి-యతనిఁగాంచి । కాంచి తలయూఁచి మెచ్చిను-తించి జగతి
నసముఁడితఁడంచుఁ దలపోసి - యచ్చోటువాసి । మరలిపోవంగఁ దొడఁగెనం -
బరపథమున. 158

క. పోవఁగఁ బోవఁగఁ దనకెదు । రైవచ్చు నిశాటునొకని - నలఘునిఁగని "యో
వో! వక్రదేహ కులమె ? । యీవెచ్చటనుండి రాఁచటి-కేఁగెద" వనుఁడుక్. 159

క. "వినవోయి వ్రజనఖ! నే । ననుదిన మొకచోటికేగి-యందొకవింతక్
గనివచ్చుచుండుదుం దగ । వినుపించెదదాని నీకు-వినఁదగు నీవుక్." 160

క. అనిన, "నదియంత వింతయె ? । వినినది కనినదియుఁగాదో?-వివరింపుము నే
వినవలతు" ననుఁడు; రెండవ । దనుఁజుం "డదిపీదపఁడెల్ల - దనుఁగాని సఖా ! 161

క. ఎందుండి వచ్చెదవు? యిపు । డెందరిగేద ! నేమి వింత-లీక్షించితివో
ముందెతీఁగింపుము; వినియా । నందించెద'' ననియెవ్రజ - నఖుఁడంతటతాఁ. 162

ఉ. వ్రక్రదేహుఁండు-చి తొలుత నాకు నీవు చెప్పవలసిన వాఁడపయ్యానను జెప్పుమను
మున్నవాఁడ విదియక్రమఁబు నుమీ రైనను నపేక్షించితివి గావున నాయెఁతింగిన
యది నేనవచియించెద. ముందుగ నెవ్వరుచెప్పిన నేమి లోటువాటిల్లె? మదీయ
విలోకితంబగు విశేషంబొకటి కలదు దానిని వినుమని యిట్లనియె. 163

క. ఏనొక్క జగన్మోహనుఁ । డైన నృపాత్మజునిఁ గంటి - నతనికి సదృశుం
డొనిమ్మహిసనఁ గాఁదగు । వానినిఁ గనివినియు నేఁటి - వఱకెఱుఁగఁజుమీ. 164

ఉ. కాంచితి మున్న నేకులను - గామజయంతుల సోయగంబునఁ
మించిన వారివారి నీక - మెచ్చుటదోసముధాతయెట్లుని
ర్మించెనొకాని నేనిపుడు - మెచ్చిన రాజకుమారు నెంతన
ర్ణించినఁ జెల్లునింతయును - నిక్కమువాఁడ సమానుఁడిద్ధరఁ. 165

క. శ్రీపట్టణ నాధుండగు । భూపతికిం బసయుఁడతఁడ - పూర్వాయోల
త్కీర్తిపరిశోతనుఁనీ సం । ప్రాపిత శుభలక్షణాభి - రాముఁడు చూడఁ. 166

శా. ఆలావణ్యము సౌకుమార్య విభవం - బాయంగ శోభావిశే
షాలంకారము జవ్వినంబుఁగనన - త్యాశ్చర్యమా నింకవే
యేలాపల్కఁగనంచుఁ జెప్పవిని యె - ట్లైట్లూ? యిదావింతమే
ల్మీలేమోనని యుంటినంచునగి ప - లెఁక వ్రక్రదేహుండుతాఁ. 167

ఆ. వ్రజనఖరుఁడపుడు - వ్రక్రదేహుఁడుతన । మాట మెచ్చుకున్న - మతమెతేంగి
యింత కంటెమించు-వింతగావలయునే ? । యనుఁడు నతనిఁజూచి-యపహసించి.

క. నగియా రెండవ వాఁడనుఁ । దగుఁ దగదనకీటుల నీవు - ధారాళముగా
జగతీ వరనందనుని । బొగడుటయే చాలవింత - బుద్ధిదలంపఁ. 169

ద. వినుమొకమాట నీమదికి - వింతగఁ దోఁచినఁ దోఁచుఁగాని నే
వినిని నిజమంచు మెచ్చుటకు - సెల్లనిగానిటుబట్టువోలెవ
ర్ణన మొనరించె దేమిటికి - రాజకుమారునిఁ బోలువాఁడులే
ఁడని; భువిసెందతో గలర - నల్పశుభాకృతు లాస్పచూపరుల్. 170

గీ. అరయ నీవల్పసంతోషి - వగటఁజేసి । యిట్లుపల్కెద వెఱుఁగక - యింకనేను
దీని వినఁజాల నేబల్కు - దానివిన్న । సెంచినీమాట నీవనిం-దించు కొనవె ?

క. అనినఁ బ్రథముఁడు వానిం । గనుఁగొని తలయూఁచినవ్వి-శంకలొనపుడి
ల్లనియె బలీ ! నిరసించెద । వసుపమశుభగాత్రుఁడా నృ - పాత్మజుఁడెన్నఁ. 172

గీ. ఉరకనుతియింతు ననుశంక-యొదవెనేని । రమ్మనావెంటఁజూతువు - రాజనుతునిఁ
గాంచి నీవేమిచెప్పినఁ - గానివిందు । నిజమెు గల్లయెు యప్పుడు - నీకుఁదెలియు.

క. దేవతలకు సయితంబా । భూవరనందనుని సాభగు - పాసఁగదు నుమియే
లా వేయిమాట లిచ్చట । నీవటకరుదెంచి కనుము - నిజమో కాదో. 174

గీ. ముఖము నద్దంబునుండగా-ముదముదేలి? । చూడఁగారాదె నచ్చి-యిచ్చోటనుండి
యీనుకాదనరాదు గ - మ్మచటికినిన । వక్రదేహుఁ డిట్లనియెను వానితోడ. 175

వ. వజ్రనఖా! నీవును నేను నొక్క కులంబువార మంతియకాక యెండొరులము మైత్రిఁ
బాటించు వార మగుటంజేసి తాలిమిమహించి యింతపట్టు భవద్వికటాలాపంబు
లాలించితిం గాని యన్యు లివ్విధంబునంబలికిన సైరించువాఁడంగాను జుమీ! యది
యట్లుండె. మఱియొక్క విశేషంబెఱింగించెద సానధానమానసుండవై యాకర్ణిం
పుము. దానివలన యుష్మన్మనోవైకల్యంబు తొలంగు. నది యెయ్యదియంటివేని
సకలసంపత్పరిపూర్ణంబగుపాండ్యదేశంబునందుదీయరాజధానియైకనకపురంబను పట్ట
ణంబు విరాజిల్లుచుండు. నా నగరంబునందు. 176

క. ఘనుఁడగు శశిబిందుండను । మనుజేంద్రుఁడు గర్మమెఱిఁగి - మమతఁబ్రజాకా
జనుఁడై శాత్రవకులభం । జనుఁడై పాలించుచుండుఁ-సమ్మదమొప్పన్. 177

గీ. అతని సుకుమారి సుకుమారి - యాత్మభవుని । చిగురుటాకు కటారివి - చిత్రహారి
భూరిలావణ్య సత్కళా-పూర్ణయౌవ । నంబు నిండారియున్న దె-న్నగనొయారి.178

గీ. అటులయీడెఱియున్నయా - యబలనిపుడు । జనకుఁడొకరవ్యమణిగణ-స్థగితమైన
వార్మ్యమునసుంచిపెండ్లిసే-యంగనెంచి।కన్నియకుఁదగువరుఁగానఁ-కున్న వాఁడు.179

క. మానక యచ్చోటికిఁజని । యానారీమణి మనోహ - రాకృతిఁగనిలో
నానందమొంది మఱియెం । దేనియు నటుమీఁదఁగాని - యేఁజననునుమీ. 180

క. ఇదిసంతత వ్రతముగా । మదిసెంచియు నారతంబు - మగువనుగనిస
మ్ముదమొంది పోవుచుండుదు । నదిపనిగా నరిగియంటి - నచ్చటికిపుడుఁ. 181

ఆ. కనకపురమునుండి - చనుదెంచుచున్నాఁడ । నుండరాంగిసాభగుఁ - జూచిచూచి
నేనెచింతుననిన - యావింతయిదియను । మ్మఱిగికనుము సంశ - యంబుతొలఁగు.

క. ఇంతకు మిక్కిలి మఱియొక । వింతభువింగలదె ? నీదు - వెట్టితలంపుల్
కాంతను గనఁగనె విడివ । ర్ణింతువు సంతసము మీఱ - నీవునువింటే. 183

క. రానుతుని చక్కఁదనమును । వేసరకగ్గించితివి యు - విదసోయగమున్
వాసియఁజూడుము డానికి । దాసుం డగుటకును వాఁడు - తగఁడనిపింతున్. 184

వ. ఇపు డా నారీమణి హర్మ్యోపరిని వెన్నెలబైట పుష్పతల్పంబుపై శయనించి

సుఖంబుగా నిడురించుచున్నయది నాయుపదేశంబువినిచని దానిం గనుఁగొంటివేని
నృపాత్మజుని లావణ్యం బధికంబను తలంపుదోలంగు నొక్కచిత్రంబు సెప్పెద
నాకర్ణింపుము. 185

చ. వెలయుఁగ సుందరాంగి యట - వెన్నెలలో శయనించియుండ యీ
చెలువపుకాముదీప్రభలు - చేడియమోమునసుండికల్గెనో
కలువల తోనిసుండి మఱి - గల్గెనొయంచుఁ దలంచుచుండఁగా
జలదము మాటుఁజేసె నల- చంద్రుని నామదిశంకవీడఁగన్. 186

క. ఆచెలువ చెలువమెన్నఁగ । వాచస్పతి కైనదుర్ల - భమ్మటమనమా
చూచియుఁకఁ బొగడనేర్తుము । నీచుండగు రాచకొమరు - నిం బొగడకుమీ. 187

ఆ. పెక్కుమాటలేల - బృగ్వ్యిబూర్వ్వమునిపు । డింక మీఁదదాని - కెనయనంగ
వనితలెందుఁ గలుగ-రనినఁజాలును; మెచ్చుకొందువేని మెచ్చుకొనుము దాని.188

సీ. రంభయూరువులసొ - రభ్యంబుఁగనిమెచ్చుఁ - దనువెల్ల వర్ణింపఁ - దరముగాక
యలతిలో త్తమనాస - యందంబుఁగనిమెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక
కుందపల్వరుసబా - గును కోరికినిమెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక
హరిణికందోయిసొం - పమరఁగాఁగనిమెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక.

గీ. ఇటుల నచ్చరలయ్యింతి - పటువిలాస । లలితలావణ్య సంపద-కలరికొంత
కొంతఁదిలకించి వర్ణించి-సంతసించి । యరుగుదురు కాంతనిద్రించు-నపుడుదేలు. 189

వ. నేనా పాలంతి యుదంతంబంతయు నెఱింగియుండియు, నది యొక మాటగాఁ
బాటించి నీతోడ నింతకుమున్నెప్పుడునుం జెప్పినవాఁడంగాను నుమీ ! ఇపుడు
ప్రస్తాపంబుగలుగుటంచేసి యింతదూరంబు బలుకవలసివచ్చినది. నీమాటలకడ్డంబుగా
విరోధవాదంబుఁగావించితినని యెగ్గుగాఁ దెంచక మైత్రినడపుట శ్రేయంబు. ఇంక
నీదురభిప్రాయంబు విడిచి రాజపుత్త్రునిఁ బొగడుటం జాలింపుము. 190

ఆ. రమణి సొగసునుడి - రాజపుత్త్రినకంఠె । వలదువాదమనిన - వ్రజనభుఁడు
వినయనాదరమున - వెడనవ్వునవ్వియి । ట్లనియె వక్రదేహుఁ - గనలిచూచి. 191

ఉ. ఆంగజ శక్రనందనవ - లావనినాథవ సంతసోములె
న్నంగనతుల్య లామనుజ - నాయక పుత్త్రినకేమిలాభమీ
వెంగలి మాటలాడిన వి - వేకము గల్గినవారు మెత్తురే
బంగరువీడి యిత్తడినిఁ - బట్టి పెనంగెదవేల ? మానుమీ. 192

ఉ. ఎన్నఁడుఁగాని చూపరుల - నెందును జూడని వాఁడవౌటచే
గన్నియ రూపమింత యధి - కంబుగ నెంచెద వంతెకానినీ

కన్నులఁగన్న నిట్లనవు - గట్టిగ నింకొకమారు జెప్పెదక్
మన్నియ మేటిపుత్త్రిని స - మానముగాదు లతాంగినింతయుక్. 193

క. ఆనుఁడుక్ ద్వితీయపలలా । కనుఁడాద్య నిశాటుఁజూచి - చాలుంజాలుక్
మనుజేంద్ర నందనుఁడు నే । వినిపించిన లేమకెనయె? - విడుమీమాటక్. 194

క. కోరిక గలిగినచో నో । రారంగానీకు నీవ - యగ్గించుకొనం
గారాదె రాజసుతునకు । ధారుణి సరిలేరనంగఁ - దగునే నీకుక్. 195

వ. అని తిరస్కారంబుగాఁ బలికి యొక్కింత యోచించి వ్రజనఖుం జూచి. 196

ఆ. నీవు చెప్పినట్టి - నృపపుత్త్రి వేరేమి? । తెలుపు మనుచు నాద్వి - తీయుఁడడిగె
వినుమువాని పేరు-విజయాశ్వుఁ డంద్రుఁడని। పలికె మొదటివాఁడు-ప్రమదమొప్ప.197

క. ఆలించి వ్రజదేహుఁడు । హేళనఁ గావించినవ్వి - యిట్లను తెలిసెక్
జాలఁగఁ బొగడితి వతఁడొక । మేలగువాఁడనుచు తగునె-మెచ్చఁగవానిక్. 198

ఆ. అనిన వ్రజనఖుఁడు - కినిసివానినడల్చి । నీవుచెప్పినట్టి - నెలఁతపేరుఁ
దెలుపుమనియెనాద్వి-తీయా సురుఁడుయశో। వతియటందురనిన-వ్రజనఖుఁడు. 199

క. అదివిని పకపకనగి నె । మ్మదిఁ బొమ్మిఁకఁ జాలుఁజాలు – మచ్చరమీవే
రొదవిన వారు కురూపలు । ముదితను వర్ణించివాద - ముండేయకుమీ. 200

గీ. తారతమ్యం బెఱుంగక - తలఁచినట్టి । మాటగెలువఁగ నెంచిపో - రాటమునకుఁ
బూనితివి రిత్తచనువాఁడఁ - గానునేను । విడువు మిఁకనోరి నీకోఁతి - పిడికిలింత. 201

వ. అని యుగ్రుండై పలికిన వ్రజనఖునకు వెఱపక వ్రకదేహుం డిట్లనియె. 202

క. మదవతి లావణ్యంబునఁ । బదియవ పాలై నఁగాని - పలుకుటకుంగ
ల్గదు నేర్పునన్ను బోంట్లకుఁ । బదరి వచించెదవు నేను - భయమొందుదునే.? 203

వ. అని యివ్విధంబున రాజపుత్త్రిక లావణ్యంబెక్కుడని యొకఁడును రాజపుత్త్రిని సౌందర్యంబెక్కుడని యొకండునుఁ బలికి వివాదంబునకుం జొచ్చి మచ్చరించి పోరునకుం దొడరి యంబరతలంబునం బెనంగుచుండి రాసమయంబున 204

క. భీకర దంష్ట్రిలు నుగ్రా । లోకనములు పల్లమీస - లుక్ వికృతంబౌ
నాకారముఁగల రాక్షసుఁ । డాకస్మికముగ నొకండ - హాంయువుపచ్చెక్. 205

గీ. వచ్చిఘోరంబుగాఁ బోరఁ-జొచ్చియున్న। రాక్షసులఁ జేరి నిల్చికా - రణమెఱుంగ
నెంచివారల నపుడువా - రించి తగవి। దేలయని, వారు చెప్పఁగా-నెల్లఁదెలిసి. 206

ఉ. మిక్కిలి నవ్వివాఁడనియె - మీవలె బుద్ధివిహీను లెందులే
రెక్కడఁజూచి నేనెఱుఁగ - నింతకుమున్ని ది చాలవింతసాం

పెక్కు-వయంచు నొండ్లనుతి - యించుటకుఁ జగడించుటొప్పనే ?
పక్కు-న నవ్వలే కనిన - వారలు మీకిదిదోఁచ దాయెనే ? 207

క. ఒకఁడొక్కఁటిఁ జెప్పినమతి । యొకఁడదివిని యిచ్చలేక - యుండినమూరా
డకబోవుట యుక్తముకో । రికపడి చెప్పిన యెటెంగి ధృతిఁజెప్పఁదగుఁ. 208

క. పరులనుతిఁ జేసిమీరి । ర్వురుమైత్రిని వీడియిట్లు-రోషించి భయం
కరముగఁ గలహించుట మీ । పరువునకుఁ హానియెఱుఁగఁ-బల్కితినుండీ 209

క. ఈరీతి నైకమత్యవి । దూరులమై యుంటఁగాదె - దుర్మతులమరు
ల్గోరిన మనవారికి సుఖ । గోరం తేనియను నిశిత - గ్రోలిరిసరసఁ. 210

క. మనకసురాశ్య్రి పొసంగుట । మనము సురావశులచేత - మందాత్ములమై
దినదినము నోటువడులయ । నునుకూలత లేమిచేఁ - నైనది కాదే ? 211

గీ. ఎల్లదైత్యుల పూనిక - యేకమైన । నైకమత్యంబు మనలోన - నమరియున్న
మిమ్ముఁవలెబుద్ధిగోల్పోయి-మెలఁగకున్న । విబుధులను గెల్వఁజాలమే వెఱపుదక్కి-.

ఉ. ఆకులలంబులుందిని మ - హోటప్రలఁ నసియించుమానులం
దేకుపమైసలంచుట ప - త్రిప్రకరం జెఱుఁబట్టుటం తెకా
కేకమతంబుగాఁ బసుల - నెన్నఁడొనర్చి సుఖింపఁగంటివీ
పోకలు మీకుఁజెల్లవిఁకఁ - బొండు వివాదముమాని యిర్వురుఁ. 213

క. వైరము మీలోమీకుం । గారాదు వివేకయుతులు - గారామీర
లొనరింపఁగ నంతటి । నేరుపుగలదేని సురల - నిర్జింపుఁడనిఁ. 214

వ. అనిచెప్పి వాగలశాంతచిత్తులంజేసి పుటోదరుండను పేరుగల యాతృతీయాదనుజుం డిట్లనియె. నేనొక యుపాయంబుఁ జెప్పెద నాకర్ణించి యవ్విగ్రంబునఁ గావిం పుఁడు. మీకిపుడు పొసంగిన వివాదంబు నివారణంబు గాఁగలదు. ఎట్లంటికేని యింతటి తగవునకుం గారణులయిన యాయువతీ యువకుల నాకుంజూపుఁడు. ఆలాగొనరించితికేని. 215

క. మీలో నెవ్వండనినది । మేలోపరికించి వేఱె - మినివిడితగనే
నాలోచించి పచించెద । నాలస్యముఁ జేయనలవ - దది యెట్లన్నఁ. 216

ఆ. రాజతనయు నిపుడు-రయమునఁ గొనిచని । పల్ల వోష్ఠియున్న-పాన్పుమీఁదఁ
జేర్చిమాయనిద్రఁ - జెందింత మొకరికి । యొకరి మేలుకొలుపు - టొప్పఁదొలుత.

క. తెలిసిన వారికి దేహముఁ । దెలియని లాగుననొనర్చి - తెలియని వారిం
దెలివిని బొందింతము మును । వలె; నందున భేదమెఱుఁగ-వచ్చుఁ మనకుఁ. 218

వ. వారియం దెవ్వరెక్కు-వగా వలచి వర్ణించెదరో వారు సౌందర్యమునం దక్కు-వయని యెఱుంగవలసినది. నాకిప్పటికిది మంచియుపాయంబుగాఁ దోఁచెం గావున. 219

క. తడయకచని కొనితెండి । ప్పుడ రాజకుమారుననుఁడు - మూఁడవదనుఁజుం
గడుమెచ్చి వారలిరువురు । నడుగులఁ బడిలేచిచరంత - నయ్యనుగులలోక్. 220

గీ. పద్మజనఖుఁడేగి యూధరా - వరుని నుతుని । మాయనిద్దురచే మేను - మఱవఁజేసి
వేగిరంబున నంబర-వీధిఁదెచ్చెఁ । గదలిరంతట మువ్వురుఁ - గనకపురికి. 221

క. చనిమేడ మీదిభాగం । బున భూవర-పుత్త్రియున్న - పూఁబాన్పుపయిక్
తనుదానేయొఁగని నృపనం । దనుడించి విలాససంప - దను గనిగంటక్. 222

ఆ. వారిలో ద్వితీయుఁడా గక్కనుండప్పు । డాతృతీయుదనుజు-నాజ్ఞవడసి
మాయనిదురఁబూన్చె-మగునకుఁ దొలుతరా।కొమరు నిపుడు మేలు-కొలుపుఁడనుచు.

వ. పద్మజనఖాహ్వయుండునునట్లు యనుంగాక యనిపచియించియించుకసేపు మేల్కొలు పందగు నుపాయంబుఁజింతించి తత్ప్రకారంబు నిశ్చయించి నిజాకారంబుపసంహరించి మత్కుణరూపంబుధరించి. 224

క. త్వరితముగఁ గుఱచకాళులుఁ । గురువిందపుఁ జాయమేను - గొంచెపు నోరుక్
బరగఁ గడుసేర్పు మీఱఁగ । గురగురఁజనిరాజ పుత్త్రి-కునిమై గఱచెక్. 225

చ. కఱచిన మాయవీడిపెను - గర్గురుపాటు జనింపలేచి యా
యొఱపరి మించుమేని నవ - కోర్వఁగ లేక నఖాగ్రసంహతిక్
బఱటుచు నావులించి నిజ - భర్మమయోన్నత రవ్యహస్త్యమం
దఱమఱలేని శయ్యపయి - నప్పుడు నుండుటఁ గాఁదలంచుచుక్. 226

క. కనువిచ్చి నాల్గువైపులఁ । గని తనయున్నట్టిచోటు - కడునూతనమై
కనుపట్టిన నబ్బురపడి । యనుమానము గదురలేచి - యటునిటు నచటక్. 227

వ. నలువంకలం బరికించు తలంపున వెడలి యప్పటి విభ్రమంబువలనఁ జెంగటశయ్యపైఁ బరుండి యుండెడుం సుందరాంగిఁజూడక యవ్వేటి విశేషంబుల వీక్షించుచున్న యతనికిఁదత్సౌధాంతరాళంబున యనూనతరచంద్రోపలనికరనిర్మితానల్పశిల్పికల్పనాభానురంబులగు కక్ష్యాంతరంబులును, నచ్చటచ్చట నిలిచి మచ్చరంబునఁ బ్రమ్మచ్చులం గనిపట్టి ప్రవృత్తమకరంబునవిచ్చుకత్తులంబూనికాచికాచి హెచ్చిన బడలికనచ్చలంబు డిగి బడిబడింబరుండి యెడలెఱుంగక గుఱుకలిడుచునిదురించు వర్షధరశ్రేష్ఠులును, లలితంపుఁ బలుకుఱుడిగి నయనంబులు ముకుళించి చలింపకఁదలంప్రవేలవైచి తులలేనిచెలువంపుమణి పంజరంబులయంతరంబుననిలిచి తూఁగాడుకలకంఠకీరశారికానికరంబును, నురుచిరమణిభూషణాలంకృతశరీరులై మురజమర్దళడమరుడిండిమవిపంచీ ప్రముఖబహుతరవాద్యనికరంబులు కరంబులవహించి పాటవంబునసాటిపాటలంబొద్దుగడపి పొలుచుసలసటపెంపునవిపశాంతరంగలై యంధంధుఁడు బవళించి

కూయకుఁజెందియున్న సభాజనంబులును, నానావిధచిత్ర విచిత్రవర్ణంబులుగలికినుల పండువుఁగావించుచు జ్వాజ్వల్యమానంబుగాఁ బ్రకాశించుచున్న దీపకళికా సముదయంబును, నలుసంకల వాసనలఁ బ్రకటించుచు రమణీయస్ఫటికశిలాకీలితంబులగు గవాక్షమార్గంబులం బహిర్గతంబులై యెగసి యంబరంబున నలుగడలం బ్రసరించుగుగ్గిలాగరు చందనాది ధూపంబులును, ప్రవిమలమణిగణపరికల్పితంబులై యచ్చరల కెనయని మెచ్చదగు సజీవంబుల కరణిఁ జెలువొందు సాలభంజికా జాలంబును, నసమంబులగుమిసిమిగలపసిఁడిచట్టంబులపై మునుఁగువైచి నవసనంబులమీఁది పసమించు జలతారుమిసమిస కాంతులు పార్శ్వంబులందాపిన నిద్దంపుటద్దంబులకు సోఁకి ప్రాకటంబుగాఁ బ్రతిఫలించి వింతసొబగు నాపాదించుదంతంపు కోళ్ళ దోమతెర కీలుమంచంబులును, సుగంధవస్తుసముదయకరండంబులును, కుసుమతాంబూలభరితంబులగు రత్నపుఁబల్లెరంబులును, నిత్యాదివిశేషంబులు దృగ్గోచరంబైన నాశ్చర్యంబుఁజెంది తన మనంబున. 228

క. ఇదియేమి మాయ మొక్కో । సదమలమణి సౌధమందు - శయనించితినే
నిదురించి లేచికాంచిన । నదియంతనె చంద్రకాంత - హర్మ్యంబయ్యెన్. 229

క. కలఁగాంచెదనో నిక్కమె । తలకించెద నొక్కొనిదుర - తెలిసెనొలేదో
యలవిజ యాశ్వుఁడఁగానో । వలతికడుం గ్రొత్తయెందు - వసియించెదనో. 230

క. శ్రీపురమో కాదోయిది । యేపగిదిని భేదమెంచె - నింతటిలోనేఁ
జేపాటి గాలిసోఁకెనొ । రూపింపఁ దరంబుగాదు - రూఢముగాఁగన్. 231

సీ. శారికాకీరపం - జరయుక్తమగుటచే - హర్మ్యంబునాదిగా - దనుచుఁదోఁచె
ప్రసవంబులను మీఁదఁ - బఱచియుండుటఁజేసి-యూపాన్నునాదిగా - దనుచుఁదోఁచె
నెలఁతలు పెక్కండ్రు - గలుగుటఁదలపోయ-యంతఃపురంబిది - యనుచుఁదోఁచె
నివియెల్ల నామది - కెఱుఁగవచ్చుటనెంచ - మునుపటివాఁడనే-యనుచుఁదోఁచె

గీ. నిదురకాదిది కలగాదు - నిక్కువంబు । చూచుచున్నాఁడ నింతయు-నురలమాయ
యొక్కొగాకున్న జాలమో - యొకమహాత్ర । మాత్రమున నన్నియును నెట్లు-
[మాఱునిట్లు. 232

ఉ. ఈహయెకింతలేదు కని - యెన్నఁడె డెఱుంగను మున్నదెట్లునే
నీహరువైన హర్మ్యమున - నింతటిలో మృదుపుష్పశయ్యపై
లాహిరి గ్రమ్మిచేరితిద - లంపగ నెట్లనుదోఁపదయ్యెనా
హా ! హరుఁడే యెఱుంగవలె - నన్యు లెఱుంగఁగఁ జాలరీవిధిన్. 233

క. అనిపెక్కువగలనపుడా । మనసరియోజించుకొనుచు - మరలనటగిళ
య్యనుజేరి యచటఁజెంగటఁ । గనియెన్ నరపాలపుత్రిఁగాంచనగాత్రిన్. 234

ఆ. వనజముఖియొక్క - తనయున్నశయ్యపైఁ । బవ్వళించియున్న - భంగిఁగాంచి
నంతవింతమించి - యతఁడు నిర్విణ్ణుఁడై । కొంతపడికిబుద్ధిఁ - గుదురుకొలిపి. 235

ఆ. ధైర్యశాలిగాన - తలఁకకయిట్లని । తలఁచెనెవ్వరీను - తన్వియిచటి
కెవ్విధమున వచ్చె - నింతలోవింతపై । వింతయొకటి యుద్భ - వించెనిపుడు. 236

చ. అనితలయూఁచియట్టి పల - లాశన కల్పితమైన నిద్రపెం
పునఁ బవళించియున్ననన - బోణి విలాసము మాటిమాటికిం
గనుఁగొనిమెచ్చిబుద్ధిఁదమ - కంబు జనింపనపూర్వమోహన
ర్ధనమతినంగసంభవుఁ - డప్రకరానలతాపతప్తుఁడై. 237

క. ఇదియేమి యెన్నఁడును నా । మదిఁ గలిగి యెఱుంగనట్టి - మక్కువ నేఁడీ
మదిరాక్షిపైనిఁ బొడమెఁడు । నెదియోకర్తవ్యమింక - నెట్లించుఁగడుక్. 238

క. తహతహపడి యతఁడంతనె । సహజంబగు ధృతియునోర్పు - సమసినపుడా
యహివేణి కభిముఖుండై । యహహా! యనియిట్లుదలఁచె-నాశ్చర్యముతోక్. 239

క. వనజారికరస్పర్శన । మున పద్మములట్లు కనులు - ముకుళించియు నీ
కనకాంగి యొప్పెడుక్ సాబ । గున నొక్కింతయును నెందుఁ - గొఱలేకబళీ! 240

మ. తలమేవర్ణనఁజేయదీని? రతియో - దైత్యారి రాట్కాంతయో
యలకానాధకుమారు నెచ్చెలియొ? స - త్యంబట్టివారేమొ గా
వలయుక్; మానవకామినీ మణులకీ - భవ్యాంగసౌందర్య మీ
విలసత్తేజము నీవిలాసమును నీ - విన్నాణముంగల్గునే? 241

శా. ఈవాలుంగనుదోయి సొంపు బటువౌ - నీగుబ్బచన్దోయి సొ
రీవిప్పానను మేనికాంతి చెలువం - బీలేతచెక్కిళ్ళబా
గీవక్రాలక పంక్తియందమును నీ - యింపైన కెమ్మోవిగో
మీవేణీరుచి యీముఖంబుకళనే - నెందుక్ గనక్ ధారుణిక్. 242

ఉ. కారుమెఱుంగునిగ్గుఁగొని - కంజదళంబుల మూసనుంచిచె
ల్వారఁగ మన్మథాగ్నినిడి - యట్టి బ్రవాళపుఁగ్రోవిఁబట్టి తాఁ
గోరికరంగనూది యది - గొబ్బునఁ బుత్తడికర్వునందునక్
తీరుగఁబోసి యీమదవ - తిక్ సృజియించె విధాతనేర్పునక్. 243

క. ఇదిమూర్తము శృంగారమె । జదలుక్ భువిలోఁగొనియెఁడు - సమ్మోహనమో
మృదుజంగమ వల్లరియో । గదలని రుచిమించుమించు - కాఁతియొతలఁపక్. 244

చ. హరిభణి తారకేళ కమ - లాబ్జ శుభాకృతు లొందుఁబెంతమా
కరయఁగనంచు నీచెలువ - యల్పపు మధ్యము వేణిపోము నుం

దరమగు కన్నులుం గళిముఁ - దత్సమతక్ వహియించెనోయనక్
హరి ఫణి తారకేళ కమ - లాబ్జ శుభాకృతు లొప్పభాసిలుక్. 245

క. ఆందంబులైన లనదర । విందంబులు పదములీయు - విదయూరువులిం
పొందఁగఁగదళులఁగేరుక్ । కుందనపుం బొమ్మవేని - కుదిరికఁగన్నక్. 246

గీ. ఆరుచీమలబారు వి - య్యంబుగోరు । గోరులలతారకంబుల - సారుగేరు
చారుముఖిమోము - జందురుఁ జేరఁజీరు । సారసాక్షికి సరిబోలు- వారులేరు. 247

చ. జలరుహగంధి నెమ్మొగము - సారును, దుమ్మెదగుంపు వోలుకుం
తలముల యందముంగనిన - తాపసుఁడైనను జంచలాత్ముఁడై
వలపును జెంది కుంది తుద - వారిజ బాణునిచారి గొత్తిగా
కెలమిఁ జరింపనేర్చునె ? మ - హీస్థలినిట్టి లతాంగిగల్లునే ? 248

సీ. తరుణిబాహువ్రలతో - సరిగాకకాఁబోలుఁ - జిక్కులఁబడిలత - ల్చెట్లఁబ్రాకె
తరుణిపిఱుఁదులతో - సరిగాకకాఁబోలు - నడిఁజక్రములుతిరు - గుడులవడియె
తరుణిపెంజడతోడ - సరిగాకకాఁబోలు - పన్నగంబులునేలఁ - బ్రాకఁదొడఁగె
తరుణిజంఘలతోడ - సరిగాకకాఁబోలు - వెఱపునఁగలమంబు - వెన్నుఁజూపె

గీ. చానపదముల సాటిగా - లేనికతన । పంకజంబులు కుత్తుక - బంటినీట
నిలిచి తపమునిఁగూర్చిరా - త్రులుఁబవల్లు। వినుగుఁ జెందక తపముఁగా-వింపఁదొడఁగె. 249

చ. పవలుచరింపనోడె విష - పానముఁజేసె శిరంబువాంచెఁబెక్
గవ్వలనుమూఁ కలఁబడెఁ - గాకలఁజిక్కితపించెనోలినీ
యువిదముఖాళీ నాసలకు - నొప్పగు మధ్యకుచాంగశోభకుక్
సవతుగలేకసోమ రుషు - చంపక సింహమహీగ్రహేమముల్. 250

గీ. వాయుభక్షణంబుఁ - గావించి నీటిలో । మునిఁగి తపముఁజేసి - కనకగాత్రి
జడకుఁగుత్తుకకును - సరియయ్యె నొక్కింత । యురగమును దరంబు-నుర్వీతలోన. 251

క. వరహా క్తికములు రదములు । సరసీరుహ కాండయుగము - చానభుజంబుల్
తెరలువళులొల్మివి నుధా । పరిపూర్ణము పక్విబింబ - ఫలముంబోలుక్. 252

క. కిసలయముల కెనపాణుల । పసఁ; కరశాఖలుదగుఁబ్ర - వాళములనఁగా
కునుమనిభంబు శరీరము । మిసిమిం దగనద్దములను - మించుం జెక్కులో. 253

శా. ఈకాంతామణి యీమృగాంకముఖి యీ - హేమాంగి నాచెంతన
స్తోకాలంకృత రత్న విగ్రహము నా - జ్యోద్యంబుగాయెట్లకో
జోకందాఁ బవళించి గాఢతరమా - నుప్రిక్ ఏహించెంబలా !
యేకైలాటములోనఁ జిక్కునడి నే - నెవ్వోటనున్నాఁడనో. 254

వ. దీనింగనినది మొదలు సామనంబున సపూర్వంబగు మోహాంబుజనించి వన్నలయించు చున్న యది. ఇదివై పతంత్రంబుగావలయుననియయ్యిందుముఖిసౌందర్యంబభిపర్శించుచుఁ గంధర్వశరసందోహసంజనితామందకీలికీలాదంధ్యమానమానసమండై యొక్కింత విచారించి మించిన తమకంబున యానీలవేణిని మేలుకొలిపి తదీయవృత్తాంతంబు సాంతంబుగా నెఱింగి యనంతరంబునఁగర్తవ్యంబుయోజింతుంగాక యని నిశ్చయించి కోరికలూరం బలుమాఱయ్యఁగనం దట్టితట్టి యట్టిట్టుఁగదలించియు, నట సమీపంబునం బవళించి నిద్దురించుచున్న వన్నెలాడులు మేల్కొన కుండునటులఁ దిన్నని యెలుఁగునంజీరియు, మక్కువపెంపునఁ జెక్కులఁగీటియు, గాఢనిద్రాపరవశయై మేల్కొనకున్న విన్నంబోయి చిత్తంబు త్తలపడ మెల్ల మెల్లగా నిట్లనియె. 255

ఉ. ఎక్కడినిద్ర నీకొదవె - నివ్విధిఁగాఁతరొ! చాలులెమ్ము; నా
దిక్కిటుచూడు మింక; చర - దేశిని పూర్వమెఱుంగనట్టి నే
నిక్కడికీ నిశీథమున - నెవ్విధినోచనుదెంచినాఁడ; నీ
చక్కదనంబుఁగాంచి మదిఁ - జాలవిరాళినిఁగొంటిని త్తజేఁ. 256

క. నీతల్పమునైఁ జెంగటఁ । జేతోజాతప్రసూన - సాయకనికరో
ద్ధూతానల పరితప్తుఁడ । నైతల్లడమెందుననుద - యంగనవేలా? 257

ఆ. కనులువిచ్చిచన్న-గనుఁగొని నీకథ । నెఱుకఁజేసి యిచటి - కిటులనేను
జేరినాఁడ నొక్కొ-యారీతిఁ దెలిపినా । మమత దీర్పుమబల! - మానఁజాల. 258

క. నిక్కంపు నిదురయోయిది । విక్కుననాచార్య లెల్ల - వీక్షించుటకై
టక్కుండే నెదవో మది । నొక్కటియును నాకుఁదోఁచ - కున్నది నమ్మా! 259

ఉ. చేడెరొ! నోటిముత్తెములు - చిందునె కన్నులువిచ్చిచూచిమా
టాడిన? వేగమోహపరి - హారముగా నధరామృతంబునే
వేడుకఁ గ్రోలకున్న మది - వీడదు తాపము; నైపఁజాల ; నీ
తోడిది నిశ్చయంబు; పరి - తోషముఁ జెందఁగఁజేయుమంగనా! 260

క. అలుకానీకిది మరువపు । మెలకా! కపురంపుఁబలుక! - ముద్దుల చిలుకా!
నెలకాత కోర్వకేనిటఁ । బలుకాటేయ పడఁగ జాలి - పడవతటుకటా! 261

క. కలికీ! వలరాయునిపూ । ములికీ! నైరింపజాల - మోహము; నిలచా
నలకీ తటుకీబెడుకీ । చెలువంబును గలదె? వినుతిఁ - జేయందగదే? 262

చ. చెలువము మీఱఁగానిను సృ - ష్టించిన పద్మభవుండునీకుఁగ
న్నులనిడి చూపొసంగడఁటె? - నోరిడి పల్కఁడొ క్తిఁ గూర్చఁడొ? 263

తెలియదుకానిచో నిటుల - తేటికనుంగొని వేడ్క-మీఱఁగాఁ
బలుకకయుండెదేల ? పగ - వాఁడనె ? యీతడవేల ? కామినీ ! 263

క. నినుము న్నెన్నఁడు గానియుఁ । గనియెఱుఁగని వాఁడనయ్యుఁ-గడువలచితిఁజూ
చినయంతనె ; యిదియే నీ । ధనమైతిననంగఁ దగుని - దర్శన మబలా ! 264

మ. అకటా ! సైఁపదు నామనంబు నిమిషం - బైనం ; దలంపంగదు
ర్ఘటమీమోహము ; సత్కృపన్నిభవదపాం - గ శ్రీవిలాసేక్షణ
ప్రకరంబుం బ్రసరింపఁజేసి ననుసం - భావించి పంచాస్త్రహ
ల్లకబాణానల కీలలార్పు మికరో - లంబాలకా ! వేఁడెదఁ. 265

క. నీరూపుఁ గనిన నెంతటి । ధీరుండై ననుఁ గలంగి - ధృతిచెడిబాళిం
దారున శైరవబాణుని । బారింబడు; నీకుసాటి - పడఁతులు గలరే ? 266

ఉ. చెంగటనీవు గల్గుతఱిఁ - జిత్తజుఁడుత్తలపెట్టఁబూని యి
భ్భంగినురంబునం బ్రసవ - బాణచయంబును నాటుచుండె నా
యంగద మాన్పకివ్విధిని - హాయిగ గాఢనుషఁ్తిఁ జెంది యుం
డంగనదేమి ధర్మ్మిక - టా ! యిక మేల్కొనరాదె ? జవ్వనీ ! 267

క. వాదా దయలేదా నను । నోదార్పఁగరాద యోప - యోదాభకచా !
నాదాహము మానఁగఁగన । రాదా కినువిచ్చి యోర్వ - రాదాయెఁగదే. 268

ఉ. చెంతకుఁ జేర్చరాదో ? నను - జెక్కులముద్దు లొసంగరాదో ? వి
భ్రాంతునిఁ జేయరాదో ? సర - సంబుగఁ బల్కఁగరాదో ? మోహవి
భ్రాంతిని మాన్పరాదో ? యల - పంచశిలీముఖుకేళిఁదేల్చినా
చింతనడంపరాదో ? ననుఁ - జేకొన నీతడవేల ? నుందురీ ! 269

సీ. కనువిచ్చిచూడవే - కాంతాశిరోమణీ ! - తలఁగిపోవునుమోహ - తాపమెల్ల
పలుకవేనోరార - బంకేజదళనేత్ర ! - సమసిపోవునునావి - చారమెల్ల
కాఁగిలింపవెవేగఁ - గనకసన్నిభగాత్రి ! - విడిచిపోవునునను - నిడుమలెల్ల
మన్నింపవేదయ - మధులిట్సమాలక ! - యుడఁగిపోవునుమనో - వ్యాధులెల్ల

గీ. మాయుఁరే ! యిట్టినిద్రయే-మాడ్కి-బొసఁగఁగ।నేర్పడఁగనామనంబునీ-కెఱుఁగఁదలఁచి
మాటలాడకచూడక - మాయుఁజేయు । చున్నదాన పటంచుసే-సెన్నుకొందు. 270

ద. అనియిటు పెక్కురీతులఁ బ్రి - యంబునఁ బల్కుచుమేలుకొల్పస
ల్పిన తనచర్యలెల్లన వి - వేకికిఁజేసిన బోధరీతినా
టనుఁగని రాజపుత్త్రిఁ డక - టా ! యిక తాళఁగఁజాల నరచుదాఁ
గనక నిభాంగినింబొదివి - కాఁగిటఁజేర్చి విరాళమించఁగఁ. 271

ఉ. మోమున మోముఁజేర్చు, నను - మోవినుగల్చివిఁజూచిమెచ్చు, గా
రామునసెందుఁ బోయెదిటు - రమ్మని యెత్తునురంబురంబునక్
జీమచిటుక్కు మన్ననటఁ - జీడెలు మేల్కొనిరంచునుల్కు, నే
మేమొవచించు, ముద్దుఁగొను, - నింపుగఁ జెక్కులగీటుమాటికిక్. 272

చ. అసమునఁ బ్రైకొనందలఁచు; - నంతట నేమికొసంగునాయెడం
బొసఁగునొ కాదటంచుడుగుఁ ; - గామిని దీమసునన్ను బోంట్లకీ
బిసరహగంధి నిక్కమని - చెక్కువిగంబుల మెచ్చునాత్మలో
గుసగుసమాటలాడుఁ జెవిఁ - గోరికలీరికలెత్తనత్తఱిక్. 273

మ. ఉడురాజాస్యను కొగిటంబొదివి పై - నొత్తిల్లిచేరంగమో
మిడిముద్దాడుచు కోర్కిదీఱ కతఁడెం - తే వేడ్కనిం కొక్కము
ద్దిడు మింకొక్కటి యింకనొక్కఁడొకమా - టిం కొక్కమాటీనిచో
విడనింకొక్కటి యొక్కమాఅనుచుఁ జుం - బించుందమిక్ జెక్కులక్. 274

చ. అతనివిరాళి యెట్టిదియొ - హాలియదెట్టిదొయంతలోనయా
ధృతిగలవానినంతటికిఁ - దెచ్చినమారునిసేర్వదెట్టిదో
గతిమతి యెట్లొకాని యటు - గాటపు నిద్దుగదెందియున్న రా
నుతతనతోడఁబల్కమికిఁ - జూడమికిక్ మదిశంక దెందకక్. 275

క. రమ్మను గదియంగాఁ జను । విమ్మను నాతమికినీవ - యిమ్మనునిఁక నా
సామ్మైతివి కరుణంజే । కొమ్మను సమయమ్మటనును - కొమ్మనుగనితాక్. 276

క. ఈవిగమున కేవలమో । హావిభ్రాంతుడై శుభాంగుఁ - డావిజయాశ్వం
డావెలఁదిపై విరాళిక్ । భావజతాపముననుదిల - పడుచున్నతఱిక్. 277

క. అతులిత పలాశనక । ల్పితగాఢ సుషుప్తి తన్ను-వెసఁబ్రైకొనఁగా
నతఁడటఁ దల్పమునినిమి । లితనయనుండగుచుఁ బవ్వ - ళించెను బిదపక్. 278

ఉ. వారలలోన లేమదెస - వాఁడొక మత్కుణరూపమొందియా
సారసలోచనంగఅచి - చయ్యనమాయపు నిద్రమాన్పెఁదా
నోరపలేకయయ్యువిద - యుల్కుచు దిగ్గునలేచికాంచెఁజె
ల్వారఁగఁ జెంతఁబాన్పపయి - నంగజగాత్రుని రాజపుత్త్రినిక్. 279

వ. అనిచెప్పిన నవ్వల వృత్తాంతంబెట్లని యడుగుటయు. 280

శా. స్వర్ణాద్రీంద్రప పంచవక్త్ర ! భృతవి - శ్వస్తోమ ! నీలాంబుము
గ్వర్ణశ్రీభితదేహ ! మోహహర ! భోక - స్తుత్య ! సత్యప్రియా !

పూర్ణాశ్వాస్య! విముక్తకిల్బిష! మరు - ద్భుభైర్వరిగంధర్వ! దు
ర్వర్ణశ్మాగరవాసమిత్ర! బలిగ - ర్వధ్వంస! కంసాంతకా! 281

క. సురనేవ్య! సర్వ! సర్వే । శ్వర! మురహర! భక్తపోష! - శైలనిలయ! సు
స్థిర! సద్గుణశీల! హరీ! । హరనుత! లీలావిశేష! - హరిసువేషా! 282

మాలిని. ద్విజనిచయవిహారా! - దివ్యమాణిక్యహారా!
ద్విజవరసుకుమారా! - దీనమందార! శూరా!
విజయకరకృపాణా! - వేదవాక్యప్రమాణా!
విజయసఖ! ధురీణా! - వేణుగానప్రవీణా! 283

గద్య

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధాసగ్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల తీర్థపారావారపర్వళర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీ లక్ష్మీనృసింహార్యపుత్ర్రి,
సుకవిజనవిధేయ పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ బ్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణ మస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమదలమేలుమంగా । కోమలకుచకుంభలీ భ - కుంకుమ ఘనసా
రామోదాన్విత శుభవ । క్షో! మదనవిలాస - శేషశైలనివాసా! 1

వ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు నిరుపమానసన్నుతసత్కథాశతాంగసూతుండగు సూతుండిట్లనియె. నవ్విధంబునఁ దల్పంబుపై గాఢనిద్రాపరవశుండైశయనించియున్న మన్ను తేనికుమారునిఁగన్నులారంగని యానన్నుతాంగిస్వాంతంబునసంతోషాశ్చర్యసాధ్వసంబులుపెనంగఁ గర్తవ్యంబుదోఁపక కొంతపడినిర్విణ్ణయైయుండి యనంతరంబునఁ బ్రయత్నమ్మున హృదయంబుఁ బదిలపఱచికొని మరల నతని నీక్షించి తనమనంబున. 2

క. ఇదినిజమో విభ్రమమో । నిదురయొ మెలకువయొ దేవ - నిర్మితమాయా
భ్యుదయమొ కలయో యెన్నఁడు । నొదవనిదగు క్రొత్తవింత-యొక్కటిగలిగెఁ. 3

క. తరమా నామేడకునిసి । నొరుఁడన్యులకెఱుకపడక - యుండఁగ జొరఁగా
నిరతంబును మజ్జనకుఁడు । పరఁగభటులఁ గాపుఁబెట్టి - పాలింపఁగఁ. 4

మ. అనిసం దేమామనొంది కోమలిమనో - జ్ఞాకారనారాజనం
దనునింగన్గొని యాత్మనిట్లుతలఁచెఁ - దానెవ్వఁడో యీతఁడిం
దనుమానింపకభీతిలేకనడుఁ కే-యంతఃపురింజొచ్చె, చో
చ్చిన యీమాత్రమె కాక చెంత శయనిం-చెఁ నాదుపూఁబాన్పుపై. 5

క. కామలివారల నింతుల । నేనుగఁ గికురించెనొక్కొ - యిది చిత్రంబిం
జేవారునితఁడు వచ్చుట । నీవేళయెఱుంగకుంట - కేమనవచ్చుఁ. 6

మ. అకలంకాంగ విలాససంపదల మే - లై యున్నవాఁడెన్న వీఁ
డొకరాజాత్మజు నట్లుతోఁచె మనినా-నోకాదొ యేపోతుటీ
గకుపైనం జొరరానిచోటిదిచమ - త్కారంబుగా మేడమీఁ
దికిఁ దానెట్లొధివచ్చెనో యిచట ని - ద్రింపంగతం బెట్టిదో. 7

ఉ. వచ్చిరెయెఱుంగనట్టి నను - వంటి నృపాత్మజ చెంతఁగొంకులే
కచ్చెరువేది శయ్యపయి - హాయిగఁ దాఁబళించుటెట్లు ? వీఁ
డెచ్చటివాఁడొ ? నేఁడిచటి - కేమికతంబున నేగుదెంచెనో ?
మెచ్చఁగవచ్చు నీతెగువ; - మిక్కిలి శేర్పతిలోతలంపఁగన్. 8

చ. అదియటులుండ వీనిఁగని - సంతస మామదిలో నపూర్వస
మ్మదమును మోహముం గృపయు - భుక్కువయుం జనియించె; నేమిసే
యుదునిఁక; నెచ్చెలుల్గనిన - నొప్పమివుట్టుట నిక్కువంబు; యీ
పదనున నేయుపాయమును - బన్నుట మేలగునో తలంపఁగన్. 9

ఆ. నిదుర మేల్కొల్పి - నేవీనివృత్తాంత । మడిగి తెలిసికొనుట - యగునొలేక
చెలులఁజేరఁజేరి - తులలేని యీవింత । నెఱుక నేయుట్లగునో - యేదిల్లగ్గో ? 10

చ. గొనబున మారుమైన నల - బారుమైన జయంతుమైన మిం
చినసుషుమారుఁడీతనికిఁ - జేటొడఁగూర్చుట కొల్ల ధాత్మ; నే
గొనలోని విభ్రమాన్వి యిట - కుంజమునందెంచిన కారణంబుఁ బే
రునవ్యక్తల నున్నివాసమును - తూఁచిగఁ దో స్తెఱుంగ టొప్పుగన్. 11

క. అటుపిమ్మటఁ గాఁగలయది । యెటులైనను నగుగాక - యిప్పటికిదిరోయీ
దిటవగుయోజనయని యూ । కుటిలాలక యెంచిచిత్తనిఁగొనియాడెదిగన్. 12

ఉ. ఎక్కడిదేహసౌష్ఠవము - దెక్కడిచెల్వమయూరె మూఁడగా
నెక్కడిసౌభాగ్యము - హేస్థలినందరిలోనవీనే
యెక్కడిపూనికయెంచి సృజి - యించిన కాంచనగర్భు నేర్పున
మ్మక్కడనుండిపఁగాఁ దరమె - యందమునక్ సరిలేరువీనిక్. 13

సీ. పరిపూర్ణచంద్రబిం - బంబునుహసియించు - మురుపుమించినమోమి - రుద్దువెన్నెల
ప్రాకటాభ్రంకార - భరితమై యొప్పుది - ర్ఘాళసూత్రనివ - ర్తస్థలంబు
హస్తిశుండసమాన - మైనచెలువొందుమ్మ - పరికింపఁగానీని - కాళాయుగము
కిసలయచ్ఛవిఁగినం - కిలియెఱ్ఱఁగాఁజాలు - తీరుమించినవీని - మీఁదుకోవి 14

సీ. బలిబలీ! యిట్టిసౌందర్య - భాగ్యలేఖ । పాసఁగలవదె భూరుహాంత్రాంత్యవేది
వీనిఁగాంక్షించు మోచాన - విదుషనేర్చు । భామినీజనహృదయాభిరాముఁడితఁడు. 15

చ. అమరఁగవీనిఁగూఁకి మును - మ్ముంటకయుండిన జన్మమేల ? నూ
పమును నుఱుంబులేల ? లెఁక - ప్రాణములేల ? నిరర్థకంబుతో !
ప్రమదమెసఁగ పూర్వకృత - భాగ్యతరప్రభ భూర్యవిద్ధిస
త్వమున నితండు నక్కఁ; బుట్టకం బృథాజగదుద్భవకోటికిన్. 16

గీ. అనుచుమేటలతోసి సర్వత్ర - యాత్మ్నబలము | మేలుకొల్పి రయశీలతయను - మెలకువతతము
చెలఁగుకొండిన కామిని - చిన్న బోయిం | విసికికడపటి సాహస - వృత్తిబూని. 17

క. తత్క్షణము సరదియరుబును | నూత్నలపాటును విరాళి - యుంకి మదిఁబెనఁగఁగ
జిత్తజుఁడు వేసితూపుల | మొత్తమ్ములు పటుంపతాప - మునసాపేక్ష. 18

ఆ. ఎపుడుఁ గనియు వినియు-నెఱుఁగని పురుషునిఁ | తగునుగూడ దనెడి-తలఁపుమాని
కాఁగిలించె నార! - కామా ర్తులగుకాంత | లదనుకులము గోత్ర-మరయరొక్కొ! 19

చ. కరమనురాగ మెష్టమిగి - కాఁగిటఁజేర్చు టెఱుంగుఁగాని, యా
సరసిజగంధియై పరవ - శత్వము చెందుటఁజేసి యెంతనే
పురుడుగనుండెనో యాటుల - నాత్మ నెఱుంగదు; మోహమెంతని
ఙ్ఞరమెంకొ! మన్మథవ్యథకు - పాలగు కామిని సైఁపఁగల్గునే? 20

ఆ. తరుణి యవ్విధమునఁ - దనుఁదా నెఱుంగక | కాఁగిలించి యుండి - కడకుఁదెలిసి
యాకట విడువఁజాల - నరనిమిషంబైన | నెట్టిచెట్టపాసఁగి -యేమిరోయన. 21

క. అనినిశ్చయించి కామిని | తనచిత్తము నతనికంకి - తంబొనరించెక్
మనసిజుఁడది దెలిసి "శభా" | యనినగినెఱవాఁడి పూవు - టమ్ములఁబఱపెక్. 22

క. ఆఁగుమారుఁడేసిన | వాలుంచూపులకుమై వి - వశమైబాళిక్
సోలిధృతిదూలి యానర | పాలాత్మజున్బ్రే పొదివి - పట్టిపలుమరుక్. 23

ఉ. ముద్దిడి మోవినొక్కి, తన - మోమును మోమునఁజేర్చి గుబ్బలం
దద్దయు వానిపేరురము - దాఁకఁగనొత్తుచు, లేతచెక్కులక్
బద్దునగోటిగీటుచుఁ బె - నంగి పెనంగి, యతండు లేమముక్
నిద్దురమీఁకకున్న, రమ - ణీమణి యబ్బురమంది యిట్లనుక్. 24

ఉ. ఔరా! యెక్కుడి గాఢనిద్ర యిదిరా - గాయెంజు మీలెమ్మ; శ్రీం
గారాకారుఁడవౌట నిన్నలచితిక్; - నాపైచలంబేల? నా
యారాటంబు నహంపఁగాఁ దగదె నె - య్యంబొప్పఁగాఁ బల్కి? యీ
క్రూరత్వంబునుమాని నన్నిపుడుంచే - కొమ్మార్తి నొందింపకక్. 25

ఉ. ఇక్కుటిలత్వమేల? నిను - నెన్నివిధంబుల వేఁడుకొన్ననీ
చక్కనికన్నులం దెఱచి - సంతసమొప్పఁగ నన్నుఁగాంచినా
మక్కువదీఱు భంగినొక్క - మాటయుఁబల్కవు నిర్దయాత్మ; నన్
బ్రక్కకుఁజేర్చరాదొ? తమిఁ - బాయఁగ నేలుకొనంగరాదొకో! 26

క. నురసిద్ధ సాధ్యవిద్యా | ధరగంధర్వాహి యక్ష - దోనవఖగకే
న్నరనరులలోన నీవె | వ్వరిపాఁడవొ యదిరియుంగ - బరాకుమానాకుక్. 27

క. ఘనుఁడగు మజ్జనమునికా । సనమున నన్యులకుఁ జొరన - సాధ్యంబగునా
ఘనహర్మ్యాంతరమునకే । యనుపునఁ జనుదెంచి నాఁడ - వదియుం జెపుమా. 28

క. భూచరులఁ గొదలుసేతగ । యోచించిన యిట్టిశక్తి - యనుపైర్యంబుక్,
భూచరుఁడవొ ఖేచరుడవొ । లేచికనుల్విచ్చి కనితె - లియబల్కు మొగిక్. 29

ఉ. వచ్చినవాఁడ వెగ్గనక - వాసిఁదలంపక సాహసించినీ
యిచ్ఛమదీయ భయ్యపయి - నెక్కి, యెఱుంగని కన్యనైనక్
ముచ్చటఁదీరనంటి, భయ - మున్విడిచేరికఁ బవ్వళింపఁగా
వచ్చునె? యెట్టికీడు పయి - వచ్చునొ యంచుదలంపవేమిదిక్. 30

క. మున్నెన్నఁడు నెఱుఁగను నిను । నన్నును నీవెఱుఁగవెపుడు - నాకచరుఁడవై
యున్నమటి భూచరుఁడవై । యున్నను సంతఁపురంబు - నొప్పునె చోరగాక్. 31

క. ఇలజనులకుఁ బొసఁగుఫలా । ఫలములఁ దెలియంగరావు - పడి సెడిదనుకక్;
తెలిసికొని యనుభవింపఁగ । వలసినతటి వానికియ- శ్రాప్తించునొగిక్. 32

క. కానతలంపని తలఁపుగ । నేనినుఁగన భాగ్యమెట్లనె - నేడిట; పూర్వం
బేనోములు నోచితినో । వానిఫలం బిపుడుకూడి - వచ్చెనునాకక్. 33

గీ. వలపుఁజెందినదాని నా - వంటిదాని । మేలుకొనిచూచి మాటాడి - మేనులేని
వానిబారినిఁ బడినట్టి - పడఁతిగనక । గాఢనిద్రనుండుట మేలు-కార్యమగునె? 34

వ. అని యనేకప్రకారంబులఁ బలుకుచు తనవలనగానైనంతవట్టు నతని మేలుకొలుపంబ్రయత్నించి విఫలమనోరథయైన కర్తవ్యం బెఱుంగనేరకే యిది దైవమాయగావలయుఁ, గాదేని యర్ధరాత్రంబున నిట్టివిచిత్రకార్యంబు తటస్థంబగుటయు నితని కింతటి గాఢనుషుప్తి గలిగి యెన్నివిధంబుల మేల్కొలిపినను మేలుకొనకుండుటయుం గలుగునే? యిది స్వప్నంబని తలంతునేని యింద్రియవ్యాపారంబుకొఱంత పడకుండుటంజేసి యటుల నెంచుట పొసఁగదు. సత్యంబుగ నేజూచుచున్నదాన. నిందు కుంగల నిమిత్తంబు మాత్రమెఱుంగరాక యున్నయది. యేమిసేయుదునని చింతాక్రాంతయై కొంతవడియోఁచించి మఱతనంబున నొకయు క్తిదోఁచుటయు నావింత నెఱుంగుట కదియొక యూధారంబుగానుండుంగాకయని నిశ్చయించి యాసమయంబున.

ఉ. ఆననబోణి వానిమెడ - నంచముగా విలసిల్లుహారముక్
దానుఘరించి యర్ఘ్యమునఁ - దత్సమమానిజ కంఠహారముక్
వానిగళంబునం బొసఁగ - వైచి ముదంబున లేతచెక్కులక్
మానినికూర్మిముద్దుఁగొని - మారునిబారికిఁ జిక్కి వేదనక్. 36

ఆ. సైఁపలేకకెలన - శయనించిమిక్కిలి । తల్లడిల్లుచున్న - తక్షణంబ
కాంచనాంగి కసుర-కల్పితంబగుమాయ । బొసఁగుటయును-నిదురబోడమెనంత. 37

న. యశోవతీవిజయాశ్వులునిద్రాపరవశులై తల్పంబునశయనించియున్నఁగాంచి రాక్షస త్రయంబువారిండేరఁ జనుదెంచివిలోకించి తారతమ్యంబు విమర్శింపఁదొడంగి రప్పుడందుఁ దృతీయదనుజుండు తక్కుంగల నిశాచరద్వయముంజూచి తలయూఁచియిట్లనియె. 38

క. కంటిరె మీకొకనికివా । ల్గంటియు నొక్కనికి మనుజ - కాంతాత్మజుఁడుం
గంటికి నింపుగఁదోఁచెఁ । రంటిరిగద యిపుడు తెలియ - నయ్యెనె? మీకున్. 39

క. పోలఁగఁగని యిరువురిలో । మేలెవరో బలుకు-మనిన, మేమది తెలుపం
జాలము, మమ్మడుగగని । కేలా? యుతుకుట కొకఁడు - నీలకొకఁడునే ? 40

ఆ. నీవుచక్కఁజూచి - నిజమునూహించిమో । మోటలేక జెప్పు - మున్నమాట
నొక్కకంట నున్న - మొకకంట నెన్నయు । వలదునీకు; పక్ష - పాతమేల? 41

వ. అనిన విని ఘటోదరుండు వారింజూచి. 42

చ. వినుఁడెఱిగింతు మీకిపుడు; - వీరలలోపలఁ దారతమ్యముఁ
గనవలెనన్ననించుకయుఁ - గానఁగరాదు; శుభాంగులిర్వుఁడఁ ;
గొనబునమాటలంబమినిఁ - గూర్మిని నీటున హెచ్చుతక్కువల్
గనఁబడకున్న వెవ్విధినిఁ - గాంచిన; మీరునుఁ జూడుఁడెఱ్ఱుడఁ. 43

క. తగుమగునయితనికన్నటఁ । దగుమగునకితండుతారు - తమ్ముములేదీ
జగడమిఁకమాని చనుఁడెం । చఁగదగువీరొకరికొకరు - సరియగువారల్. 44

ఆ. అనిన సంతసించి - యాతని యిరువురు । నతనిఁజాలమెచ్చి - నుతియొనర్చి
యచటనుండి కదలి-రపుడు నజ్రనఖుండు । స్వపురమునకుఁజేర్చె - నృపతినుతుని.

క. ఈరీతిని నడుచేయి । న్వారలుకడువింతయైన - వాదాడినిజం
బారసియంతటఁ దమతమ । దారింజనిరంబగమున - ధారాళగతిక్. 46

వ. అంత వేగుఁజామగుటయు. 47

గీ. ప్రణయకలహంబు కతమునఁ - బతులరతులఁ । దేల్పకున్నట్టిచెలుల సం-ధింపుఁడింక
వేగుతతియయ్యె ననిచాటు - విగమముఁగాఁగ । గుక్కుటంబులు పెల్లుగాఁ - గూ
[యఁదొడఁగె. 48

ఆ. ఇనుఁడుపచ్చనింక - జనులార ! మీరుమీ । పనులమిగుల మెలఁకు-మనువహించి
మెలఁగుఁడనుచుమున్ను-దెలుపవచ్చినమాత । ఫక్కి-నపుడుఁవేగుఁ-జొక్కఁదోఁచె. 49

చ. కలయిక పెంపునంబడలి - కాంతరో ! నీయుపకాంతుచెంతమై
దెలియక గూర్కిదొర ! మదిఁ-దేకువ యేమనవచ్చు ? లెమ్ము ర
చ్చలుఁబడెదంచుదూతి యుభి - సారికయాచెలిఁబిల్వ, దానికి
స్వాలవెలఁబోయె మోమునఁగ - వెల్వెలనయ్యెను తూర్పుచాలఁగక్. 50

క. తరణిమణులును తరుణులు । నురతశ్రమనొందియున్న - సాలయికఁదొలఁగక్
విరివీనలను విసరెడి । పరిచరులును వోలెశీత - పవనములూలసెక్. 51

గీ. ఇరులడంగెను రవియుద - యించుననిద । లంచివేగసంకేత స్థ-లములువెడలి
చెలులవిడిపోవు తతినివి-టులముఖముల । కరణిగృహదీపసంతతి-కాంతిఁదోఁఁగె. 52

చ. కువలయసేతనై మనుజ - కోటికి మెచ్చగురాజనయ్యనే
నవమతినొందఁ గావలసె - నయ్యినుఁడేపున నాదుతేజముక్
జనమునఁ గైకొనంగలఁడు - సాగుటమేలెట కేనినంచని
క్కువవిడిపోయిడాఁగె ననఁ - గ్రుంకె విధుండపురార్ణవంబునక్. 53

క. అలమారన్యపతి గృతిఁబొం । గలపేరిటి శత్రుకోటి - తోఁబోరిజయం
బెలమిఁగొని రాఁగసేనల । గలకలమన విహగతతుల -కలకలమెసఁగెక్. 54

ఉ. సాహసమెప్ప భాస్కరుఁడు - చయ్యనరాఁగల పింకనంచు మిం
దేహముఖానుఁదుల్లడఁగి - ధీరతనోలిని దారిఁగట్టియు
త్సాహము మీఱఁ జిల్చినసె - సంగెనుపారలక్తమాల్యము
ఖ్యాహవవేషకాంతి యన - న్తత్తటిశోణిమ మొప్పెఁబ్రాగ్దిశక్. 55

క. పతియాస్థ దేశమునకుక్ । జతసంబునఁ బోవుటయువి - షాదాత్మికరై
యతఁడరుదెంచిన నలరెడు । సతివలె వికసించె పంక - జాతలతధృతిక్. 56

క. పరభూభృతి రాజ్యంబును । హరియించిన భీతిఁగొనిని - జూత్మోశుఁడో తోఁ
బరువిడిపోయినఁ గుందెడి । తరుణియువలెక్రైరవ ప్ర - తతియుచీఁకటులఁగెక్. 57

చ. [షట్పది]:—తరణినిలుండు సాంధ్యకలి - తంత్రమునందగులొంది సోమపు
ష్కరునకు రాజ్యమొటుపడి - గాటపుచీఁకటి కాననబ్దినీ
తరుణిని నిద్రలోవిడిచి - తారజనీ ఘనిదస్తాఁడైయొగిక్
పరిమిత యామకాల ఋతు - పర్ణనిఁగొల్చుచుఁ బ్రౌఢ్వివర్ధిలో
సిరియునిజాకృతింబడసి - చేరెనువేయుద యాద్రిదేశముక్. 58

క. ఈచెడుఁరాజు వచ్చెవిధిఁ - డిచ్చటలేఁడిపుడన్యపూరుషక్
జూచుట దోసమందు తన - సొంపగు కన్నులు మూసిభర్తదా

వేచనుదేఁగాఁగనులు - విచ్చికనుంగొను పద్మినీ ప్రప
న్నోచితదృష్టులట్లు కమ - లోదగములెవ్వడలెక్ ద్విరేఫకులో. 59

వ. ఇట్లు సూర్యోదయంబగుటయు యశోవతిసముచితప్రకారంబునమేల్కొనిలేచి పరి
కించి రాత్రిఁదనచెంతఁబరుండియుండిన సుందరాంగుఁడగుయూవనపురుషునింగానక
వెఱఁగంది కుంది సందిఱుంబుగదుగనందున్నమందగమనలనందఱుంజేరఁజీరి తమకంబు
మీఱి వారితో నిట్లనియె. 60

క. ఓతరుణులారా! నాళ । యాశ్చర్యతలమున రాత్రియుండి-నట్టిశుభాంగుం
డీతఁడి చెటకేఁగెను? వాఁ । డీతత్సాగంబులోన- నెవ్విధిఁజొచ్చెక్? 61

ఉ. వానిమనోహరాకృతియు - వానివిలాసము నేమిచెప్పనా
మానసముక్ హరించెఁదుటి - మాత్రములోన నతండు; వేను పె
ల్లూనిన నిద్రమైమఱచి - యుండుతఱిం గరుణావిదూరుఁడై
చాఁటకేఁగెనో యిపుడు - తద్విధమెయ్యనఁ దెల్పుఁడేర్పడక్. 62

క. మీకెల్ల నెఱుఁగవచ్చుం । గాకుండిన నెవఁడుచేఁగ - గాఁగలఁడిటకుక్
భీకరతలను వర్షధరుల్ । కైకొనిరక్షించుచుండ - గావదిచెపుడా. 63

ఆ. అర్ధరాత్రివేళ - నతఁడునామేడలో । నెటులఁజొచ్చెనొక్కొ - యెఱుఁగరాదు
వచ్చియంతఁజోక - వాంఛించియంటినా । పజ్జళియ్యమీఁదఁ - బవ్వళించె. 64

ఆ. చెలియలార! యేమి - సెప్పుదు మేల్కొని । వానిఁజూచినపుడు - మానసమునఁ
బట్టరానివలపు - బుట్టినఁగొఁగిట । నట్టేచేర్చిముద్దుఁ - బెట్టుకొంటి. 65

క. చయ్యన నత్తఱిలగ్నం । బయ్యెను నామనమువాని - యందుననిఁకమా
యయ్యపరునరయనేలా? । వయ్యము, తగునితఁడెనాకుఁ - బతియనుకొంటిక్. 66

ఆ. అట్టివానిచెట్టఁ - బట్టలేకున్నచో । పుట్టువేల? పూర్వ - పుణ్యఫలము
కతననాకుదక్కెఁ;-గాంతకుపుణ్యంబు । కొలఁదిఁబురుషుఁడనుచుఁ-బలుకవినమె. 67

క. తలఁపఁగ మీరలునాపైఁ । గలకూరిమి కతనమేలు - గావింపంగాఁ
దలఁచితగునఁచు పరులకుఁ । దెలియంగానీకయతనిఁ - దెచ్చితిరొక్కో. 68

ఉ. అనవుఁడు గుండెయల్ పదర - నంగన లొండొరులాననంబులక్
గనుకొనిఁజూచుకొంచు వెఱఁ - గాంచవ గాత్రినిఁగాంచిపల్కిరే
మనియెదవమ్మ! నీవడుపు - లద్భుతముల్లలపోసిచూడ మా
ననిరో! యిదేమి నీవనుట - నీవయెఱుంగని చాడ్పుతోచెడిక్. 69

ఉ. ఎక్కడిమోహనాంగుఁడతఁ - డెవ్విధివచ్చెను రాత్రి? యెవ్వఁడా
చక్కనివాఁడు? వాఁడెటుల - శయ్యసయిం బవళించె? నెట్టిదా

మక్కువ ? నీవువల్కునది - మాకెఱుఁగంబడనట్టి వింత; యా
మ్మక్క-మతిభ్రమంబొయిది- మాయమై వెఱ్ఱితనంబో కోమలీ ! 70

ఉ. పూరుమమాత్రుఁ డీస్థలముఁ - బూని చొరందరమా ? సదాభటుల్
ద్వారముఁగాచియుండ సత - తంబును మేమును నప్రమత్తతక్
జేరువనుండ నెవ్వఁడొని - సిక్ బరుఁడొక్కఁడు వచ్చెనన్న నె
వ్వారలుగాని నమ్మదురె? - వంచన మాటలు గాక నుందరీ! 71

వ. అని పలికి వారొక్కింత సంకోచంబడర యోచించి మరల నిట్లనిరి 72

చ. సరిసరి! యింకనీవనెడి - చందము మాకెఱుఁగంగవచ్చె; రా
తిరికలఁగంటి వాభ్రమము - దీరకయున్నదినీకు ; నిక్కమి
ద్ధరఁగలవారికెల్లగకుఁ - దారొక్కనుచుండు నిజంబువోలె ; వి
ద్రురగొదయైనఁ దోఁచునవి; - తోయజపత్ర విశాలలోచనా ! 73

క. అనయము నృపనందనులం । గని లిఖియించిన పటములఁ - గనుచుండుమపం
దుననొక రూపము కలలో । నొనరంగా నీకుఁదోఁచె - నోభింబోష్ఠీ! 74

క. ఈవఱకు నొకఁడు వచ్చుట । పోవుట మేమెఱుఁగమిటకుఁ - పొలతిరో! మమ్ము
న్నూహపరుఁడు నమ్మినీకుం । గావలిగా నుని చెనిచ్చుటఁ - గలుగునెతప్పుల్. 75

క. మమ్ముడుగుచేల? యనినా । కొమ్మమనంబునమించు - కోపంబున్మై
జెమ్మటలూరఁగవారల । నమ్మకనదలించివెఱవఁ - నరనిట్లనియెన్. 76

శా. ఓనానే యిఁకనేమనందగును మి - మ్మారితిరేయెల్లనా
తోనున్నట్టి శుభాంగు డాఁచి యిపుడెం - దుఁ నిష్కళంకంబుగా
మీనే ర్పేర్పడ మాటలాడెదరు మే - ల్మేలాయెఁజాల్చాలునెం
తైనంజేయరె? యింతకుందెగిన వా - రారాసఖుల్మీరలే ? 77

ఉ. ఖ్యాతిగ నేకొఱంతయును - గానకచాలసుఖించు మర్త్యమో
దాతిళయంబుగాంచి హృద - యంబుల నోర్వఁగలేకయేపఁగా
నీలెఱుఁగొప్పనించు నను - నివ్విధిఁజింతపహింపఁజేయఁగాఁ
నైతపముఁ రచించితిరి - కానము మేమని నంతబోవునే? 78

క. కలతెఱుఁగును దెలుపకయిది । కలయని సాధింపఁదగునె? - కటకట ! మిమ్ముఁ
జెలులుగదాయని నమ్మితిఁ । పాలుపొందిన మేకవన్నె - పులులని యెఱుఁగక. 79

ఉ. నాతొగిఁగూర్చువారలని - నామదిఁనెంచితిఁ గానలేకమీ
రేకముఖంబుగా నెఱుఁగ - మీవిషయంబని పల్కినేఁడున
న్నేకడవెట్టిఁజేయుటకు - నెంచితిరేమనవచ్చునింక మం
భూకరవాహులార ! యెవఁ - డుంజనుదేరఁగలేదె పల్కుఁడా. 80

ఆ. అనియదల్పఁజెలుల - కందఱికిఁబెద్ద। యైనచంద్రికాఖ్య - యనియెనిట్లు :
వెలఁది, నీవుపల్కు - వృత్తాంతమిందెవ్వ । రెఱుఁగరమ్మ, కోప - మేలనమ్మ? 81

క. కలగంటి వనినఁగాదని । యలిగిమముఁ దూలనాడి - యదలించెదవే
వలనికిఁ జనియెయ్యదియుం । దెలియని మే మెవనిఁనింక - నెత్తుముచెపుమా? 82

గీ. పడతిరో! వినవమ్మ, నీ - పాదమాన । మాకుఁదెలియదు, నిక్కు-మీ - మాటనిజము;
గాలిసోఁకెనో లేకున్నఁ - గలయొకాని । యెండుగాదిసి వింతగా-యున్నదోర! 83

క. అనవుఁడునుడురాజానన । కనలును వెఱ పగపు శంక - గదురఁగఁదనలోఁ
దనరఁగయోజించినిజం । బునుదెలియగఁలేక మిగులఁ - బొలుపతియంతక్. 84

ఆ. నిజగళోష్ఠమైన - నేనళింబుఁదలంచి । మరలభృతి వహించి - మగువపఖుల
డాయఁజీరిపలికె - మాయకత్తెలుమీరు । నన్ను మోసగింప - నాయమగునె? 85

చ. కలయని గాలియంచుఁ బలు - కందగునే? యిదె, రాత్రివాడునా
కెలనళయించియున్న పుడు - గెటనికూరిమి వానిహారముఁ
గళమునసేఁగరించితిని - గంటిరె? నాదగురత్నహారముఁ
దెలయఁగవాని కంఠమున - వేసితిఁ; గూరుకుపచ్చెనంతలోఁ. 86

మ ఇనియుఁ స్వప్నములో లభించెనో నిజం - బేయూనో యోజింపఁగా
మదికిందోఁపదె? మీరెఱుంగకతఁడే - మాఁడ్కిన్న నుంబేరెనో
నిదురం జెందినవేళ నెందుఁజనెనో - నిక్కంబుగాఁదెల్పుఁడీ
నుదతీరత్నములార! యిట్లదయతఁ - ద్రుక్కింపఁగానేటికిఁ. 87

చ. సరగున నేవరించిన ర-సాధగపుత్రి సమాంగుఁడెచ్చినా
సరసనుజేర్వరమ్మ, మిము - సన్నుతిఁజేసి బహూకరించెదఁ;
బరవళబుద్ధినైతిని గృ - పారహితుండగు మీనకేతనుం
డరమరమానినన్నుఁగనును - మాంబక సంహతిచేనలంచెడిఁ. 88

క. అనియిట్లు సైపఁజాలక । వనటమెయిఁ వేఁడుమన్న - వనితవెతఁగ
న్గొనివెల్ల బోయి చంద్రిక । యయుమానము మనినిఁగదుర - నపుడిట్లనియెఁ. 89

చ. చిలుకలకొల్కి! నీవిపుడు - చెప్పినచొప్పు దలంచిమాడఁగాఁ
గలయనిచెప్పఁగా తగదు; - కంటిమినీ మెడనుండుహారముఁ
గలవిధమెట్టిదోఁ దెలియఁ-గాఁబడదీశ్వరుఁడే యెఱుంగుఁబో
తెలియఁగలేరు దక్కొరులు; - దీనిని మేము వచింపనేర్తుమే? 90

క. కలయైనఁగాలిసోఁకినఁ । దలఁపున విభ్రమమెసంగఁ - దగుఁగానిమహో
జ్జ్వలరత్నహారమెవ్విధిఁ । గలుగుఁ? గలగాదు నిజమె - కావలయుఁజుమీ. 91

క. ఎన్నఁడునుఁ వినవింతను । విన్నారము నేడుమేము - వెలఁదిరొ! నీచేఁ ;
గన్నారమొక నిదర్శన । మిన్నియు నెట్లొదవెనొక్కొ - యేమాయంబో. 92

క. ఇంతటిలో నబ్బురముగ । నింతటి చిత్రంబుపొసఁగె - నేమనవచ్చున్
నుంతైన నమ్మరీవ్య । త్తాంతమ్మును నెవరువిన్న - నంబుజవదనా. 93

క. ఎన్నఁడునుగల్లలాడక । యున్నది యున్నట్లుపలుకు - చుండుదు, మీకనీ
కన్ననుగలరే యాప్తులు । కన్నెరొ! మేమెఱిఁగిదాఁపఁ - గాఁగలమటవే. 94

ఆ. అనినవారిమాట - లాదరింపకఁదన । వలపుకానిమోఁద - వాంఛమీఱి
భోగరక్తిమాని - పొలఁతితానది మొదల్ । పెంపుఁదక్కిపరిత - పింపదొడఁగె. 95

చ. పలుకదు కామినీమణులు - పల్మఱుఁజెంగటఁజేరి వేడినన్
నిలిచినచోట నిల్వదు గు - ణింపదు నూతనగీత, మెవ్వరి
న్బిలువను చేరదన్యులను - బెంచినముద్దుల చిన్నిచిల్కకుం
జెలువచెలంగిపద్యమును - జెప్పదు త్రిప్పదులోనిభావముఁ. 96

చ. కుడుచదు షడ్రసోదనముఁ - గోమలివేణి ఘటింప, దింపుగా
ముడుచదు పూవు లెత్తులను - భూషణముల్ధరియింపఁదెప్పడున్
విడుచదుయోజనఁ జెలుల - వేడినురమ్మనియాటలాడఁగా ;
నడుచనుకోరికఁ బగఁగ - నుంగొను నూఱుటఁజెందదాత్మలోన్. 97

క. జలకంబాడదు మేలగు । వలువను ధరియింప దట్టి - వదనముఖమునం
దిలకముదిద్దదు ముకురము । దిలకింపదు కజ్జలమును - దీర్పదుకనులఁ. 98

క. మధునలఁగనినను నలుగుఁ । దిగులొందును వెగటుఁజెందు - దెగడుహసించుఁ
బగచును సోలుఁ దెలవెల । నగువిభ్రాంతిస్వహించి - యలయుఁగలంగుఁ. 99

సీ. శ్రుతిఁగూర్చివీణియ - నతివయుండిచ్చిన - నదియేలనిపుడంచు - నవలయుంచుఁ
పరిహాసముగఁజెలు - ల్పలుకరించినఁజాలు - నేమిమాటలటంచు - నీసడించు
వెలఁదిపెంచినముద్దు - చిలుక పైవ్రాలిన - విసుకునదప్పుగా - విసరివేయు
వేళకుభుజియింప - వేగరమ్మనిబిల్వ - వెగటుగాఁగనిమాఱు - మొగముపెట్టు

ఆ. తలఁపులోనసేమె - తలపోసితలయూఁచుఁ । కనులనీరునించుఁగలతనొందు
దిక్కులరయునట్టె - చెక్కిటఁజెయిసేర్చు । మదివికాళిమించి - మందగమన. 100

సీ. చేడెయొక్కతెసెరుల్ - చిక్కడలించికీ - ల్జడసంఘటింపనొ - చ్చంబులకు
బోటియొక్కతెమంచి - పూవులుదెచ్చిన - నిపుడొల్లనవియని - యెడసిపోవుఁ
జానయొక్కతెమేనఁ - జందనంబునలంద - వచ్చినతోపించి - వాదులాడు
కాంతయొక్కతెరత్న - ఖచితభూషలనిడ - ముదుకసొమ్ములటంచు-మోమ్మిద్దిప్పు

తే-గీ. కసరునదలించు బెదరించుఁ - గామినులను । దిట్టుఁ బెనురట్టుఁ బెట్టుఁ గ్రోధించు మోహ
భరముసై రింపఁగాఁదన - తరముగాక । పంచశరశరపంచక - ప్రహతిఁదూలు. 101

వ. ఇవ్విధంబుననవ్విరిబోణిపువ్వువిలుతునినుశితంబులగునలరు టమ్ములకుఁగురియై యూరా
టంబుఁ జెంది పరితపింపుచుండ నయ్యవసరంబున. 102

క. కనిచంద్రికాది యువతులు । కనుఁగొలఁకుల శోకభాష్ప - కణములు తొరఁగఁ
బనిదోఁపక కడుఁద త్తర । మునసింకెట్లనుచు భీతిఁ - బొందికడువడిఁ. 103

క. నెమ్మనముననీకివ్విధి । నుమ్మలికంబేల ? బేల ! - యోజింపఁగనేఁ
డెమ్మయినోదుష్టపిశా । చమ్మునినుఁ సోఁకియుండు - చందముతోచెఁ. 104

ఉ. దానికతంబునందొడరెఁ - దాపము, చిత్తవికారమేర్పడెఁ
బూనికనద్దియే యటులఁ - బూరుషునిఁబలె దోఁచెనికు గాం
తా ! నిజమింతయుఁ వయను - దానపుగావున నిన్నుసోఁకెనే
మోనడురేయి; నిట్లువిన-మో కనమెక్కొ పిశాచచేష్టలఁ. 105

క. వినుమదియే యొకహారం । బునుఁగైకొనివచ్చి కంఠ-మునఁదాఁదగిలిం
చెనుగాఁబోలును కాదన । మనమేడకు సెవఁడువచ్చు - మగువరొ చెపుమా ? 106

చ. అదితెలియంగలేక మన - మందఱముఁ భ్రమయెందితోఁచిన
ట్లైదియొఁదలంచి నారమిది-యేనిజమేటికిశంక యింకనీ
మదివెఱఁగందకమ్మ తగు - మార్గము యోజనఁజేసిరైన, ని
య్యాదిచని తీనికిం దెలిపి - రైనను మాచ్చెదమీవికారముఁ. 107

వ. అనిపలికిన చెలులపలుకులు సెవులకుములుకులపగిదిఁదోఁచిన నాదరింపక యాచెలువ
వారిమాటలఁ బెడఁచెవినిడి తనమనోహరునిపయిఁదగిలినమనంబు మరల్వఁజాలక మించిన
విరాళినతనిందలంచి యిట్లనియె. 108

ఉ. ఏవగఁదాళియుండు నిఁక - నెవ్వరునాచెతమాన్చువారు నే
నేవిధిఁగాంతు నాప్రియుని - సెన్నఁడునామదికాంతిఁబొందు హా !
దైవమ ! దిక్కునీవ పరి-తాపముఁబాపి సముద్ధరింపు మె
ట్లోవిరహాబ్ధినీఁదఁగల - నెట్లుతరింతును తోఁచ దక్కటా ! 109

క. ఇరుపురము నేకళయ్యెఁ । బరుండియున్న పుడదేమి - పాపమొచెడు ని
ద్దురబొసఁగిమేను మఱిచితి । వెరఁగది; గాకున్నఁబోవ - విడుతుసె వానిఁ. 110

వ. అని తనకుఁదాన మాటలాడుకొనుచు, కలంగినతలఁపు నిలుపుకొనఁజాలక యావరా
రోహమోహావేశంబునఁజిత్రప్రియునిస్మరణంబుదక్కఁదక్కినవిషయంబులఁ బ్రియంబు
విడిచి విరక్తివహించి యప్పుడు. 111

సీ. జలతారుపేటంచు - చలువచేలముచ్చి - చినిగినమలినంపుఁ-జీరగట్టి
సారుగల్గినకుతి - నీరైకవిడఁదీసి - వికృతంపుముదుకకం - చుకముదొడిగి
దిద్దినమృగమద - తిలకంబుదుడిచివే - పచ్చకప్పరమును - బట్టువెట్టి
తలగఱించినపుష్ప - ములనూడ్చివెదచల్లి - నిడుకురుల్వెగటుగా - ముడిసుటించి

గీ. తొడవులూకకొన్ని విడఁదీసి - విడెమునుమిసి | పజ్జఁగలయూటనస్తు-ల్వాగవైచి
కలపమునునీటఁగడిగి య-గ్గలపుఁదమిని | బట్టుజిలుగంచు తెరచాటు - పాన్పుఁజేరి.112

ఆ. తరుణిచిత్త హారుని - దలఁచితలంచియో | ర్వఁగఁదగంబుగాని - బాళినలయు
టరసియచటికాంత - లత్తఱిశైత్యోప | చారముల నొనర్ప - సాగిరపుడు. 113

సీ. కడుఁజల్లనైయుండు - గంధంబుఁబూసిన - పెటిలిపెళ్లలుగాఁగఁ - బేటులెత్తె
పల్లవంబులుదెచ్చి - పాన్పుగావించిన - తోఁపనేవేఁడిచే - వాడిపోయె
పన్నీరుఁగొనిమేని - పైఁదిల్కరించిన - భుగభుగమనిసెగ - లెగయుఁదొడఁగె
విరులవీసినలచే - విసరినముండటి - యంతకన్నుతాప - మతిశయించె

గీ. మున్నెపూక్తికహారంబు - సున్నపయ్యె | సొంపుడిందెఁగనుంగవఁ - గెంపుదోఁచె
జిడిముడియెసంగె మేనఁబె - న్నెమటవొడమె | గమణికావేళ మదనజ్వ-రంబుకతన. 114

క. ఆవెగనిచెలులు భయంబున | నిదియేమి విచిత్రమనుచు - నెంచఁగనపుడా
మదనతియూర్పులు నిగుడఁగ | మదినింద్రియముఁ దలఁచివిభ్ర-మంబుగదురఁగఁ. 115

ఉ. రా! యనుఁజిక్కవేమి పగ-రా! యను, నోసుకుమారి! నైపలే
రా! యను, నెందుడాఁగితివి-రా! యను, నీహృదయంబు నెన్నఁగా
రా యను, నన్ను నేలుకొన-రా! యను, నానెతఁబాపకుంటమే
రా! యను, నమ్మియుంటిఁగద-రా! యను, నార! మనోహరా! యనుఁ. 116

ఉ. హా! యను, నేమిచింతయహ-హా! యను, నన్నలయించుచేల? మే
లా! యను, మోసపోయితిబి-లా! యను, మారునిబారిద్రోయనా
నా! యను, నన్నలంచనద-నా! యను, నోర్వఁగజాలరామరా
మా! యను, నీకుదక్కితి ను-మా! యను, నక్కట! దైవమా యనుఁ. 117

ఉ. ఇట్లక్కాంతామణి విభ్రమంపులుపలుపలుపచు విగళావేదనంబరాయత్తచి త్తరయై
యుత్తలపడుచున్నఁగనిత త్తఱపాటుగదుర చెలులాపృత్తాంతంబు సత్వరంజని భూపాలున
కుఁదెలుపుట కర్తవ్యంబనిలఁచియు, నది యన్యపురుషసంబంధజనితంబగు మనఃక్లేశంబగుటఁ
బ్రియవ్రతట్టిదివినిసపుడది తమయజ్ఞాత్తవలనబుట్టినసేరమనియెంచి యతండు కో
పంబువహించెనేని యెప్పుమిగులుగుట తప్పదనుశంక దమలోముప్పిరిఁగొనఁదెప్ప
నోడియింకనుదమవలనసైనపట్టుఁ బరితాపనివారణోపాయంబునఅయుట్రశేయంబనియు,

నప్పటికినిఁ దెప్పిరిలకున్న రాజునకుఁ జెప్పదమనియు, నటమీఁదటి వసంకల్పప్రకారం బుగా యెట్లుజరుగవలసియుండిననట్లుజరుగఁగలదనియు నిశ్చయించివారావిషయంబు బయల్పడనీయక పలువిధంబులనుపచారంబులుగావించుచుండ కొలఁదిదివసంబులు గడ చుటయును. 118

వసంతఋతువర్ణన.

ఉ. అంతదినాంతకాంతికలీ-తాంతననాంతరకాంతసంతతి
ప్రాంతనితాంత సౌరభల-తాంతరజః పటలీనిరంతరా
క్రాంతదిశాంత, మక్షయజ-గత్ప్రియశాంతము, పాంథనర్గవి
భ్రాంత, మనంగసైన్యబల-నంతము పొల్చెవసంతమింపుగన్. 119

క. కొమ్మలకున్ ఒల్లవరా । గమ్మెదవెన్ద్విజవితతికిఁ - గూతుక మెసఁగన్
తుమ్మెదలఝంకృతికిఁదల । దిమ్మఱఁగొనుపాంథులకుఁ గ-దిరొవిరితావుల్. 120

వ. మఱియు నవ్వసంతసమయంబు, సులయు సమీరపరంపరాసమాగమ నిమిత్తసముద్భూత కదళీకరూపరపరాగపటలపరిచ్ఛాదితవ్యోమభాగంబును, భానుకరవిలాసావాసిత కేసరకు సుమధూళీధూసరితదిగంతరంబును, బాలరసాలారుణకిసాలయళాదినకాతూహలకలిత కల కంఠజాలకోలాహలంబును, ననంగరాజాంగీకృతధ్వంగీగణసంగీతనాడిశ్రవణవివశాంత రంగ భుజంగపుంగవసమూహయంబును, కీరశారికానఖముఖక్షతపరిపక్వఫలవిగళితమధుర రసబిందుసందోహపతనపంకిలతరుగణపరిసరప్రదేశంబునునైవిలసిల్లెనాసమయంబున. 121

ఉ. ఓరిమిలేకచాలవెత-నోఁదు నృపాత్మజఁజూచిసెచ్చెలుల్
కూరిమిజాలియున్మిగులఁ - గోమలితాపముఁ బాయులాగునో
ప్పారఁగనించివేఁవనవి-హారము సేయుట లగ్గటంచులోఁ
గోరికలూరసేగిరిని - గూఢపథంబున వారలంపిరిన్. 122

క. తామరసనయనలతనుని । దీమంబుల పగిదిఁగామ - దేవతలగతిన్
భూమీశసుతనుదోడ్కొని । సోమరినడలెనయసనముఁ -జొచ్చెడివేళన్. 123

ఉ. వారలగారవించికొని - వచ్చుటకామనిపేరిరత్నగ
ర్భాగరమణుండు మున్నెదురఁ-బంపినయట్టి భటుండువోలెళ్ళం
గారవనాంతరప్రసవ - గంధగ్రుమంగ్రుమితానుకూలవి
స్ఫారమనోజ్ఞమారుతము - చానలపైనోలసెన్ బ్రియంబుగన్. 124

క. ఆనుతపరిమళయుతశీ । తానిలమంద ప్రచార-హారితఁబొగడం
గాసేరకఁ బొగడుచువా । రానందము మీఱఁజనివ - నాంతరసీమన్. 125

క. విహరింపఁదొడఁగి రామని । మహిమఁగని మెచ్చినిరుప-మానప్రమదా
పహమివ్వనమనితమకుఁ । సహజంబగు కులుకునడల - సొరిదవంగఁ. 126

వ. అప్పుడావనంబునవీనవిలాసభానురంబై, నూతనకాంతాసమాగంబునుంబోలె, సరాగ స్ఫుల్లలితపల్లవోల్లాసభరితంబును, సరోవరంబునుంబోలె, కలకంఠప్లవంగసారంగ జీవ నాధారంబును, కైలాసంబునుంబోలె, విమారీనీలకంఠవినాయకశుకధరద్వాజనారదాది సంయుతంబును, నింద్రసదనంబునుంబోలె, రంభానుమంజరీ కుందహేమాభిరామం బును; సుజనవచనంబునుంబోలె, నతులితమధుర సరసఫలప్రదార్థంబును, వేశ్యా గృహంబునుంబోలె, బహుతరకుసుమసుగంధ బంధురమనోజ్ఞాలంకార సహితంబును, సుకవికావ్యంబునుంబోలె, ప్రవిమలశబ్దలక్షణప్రసిద్ధంబును, నైయొప్పుచున్నంగని వినితా మణులు స్వేచ్ఛావిహారంబునకుంగడంగి రట్టియెడ. 127

సీ. బోటియొక్కతెవేడ్కఁ - బూవులుకోసిన - నతివయొక్కతెవాని - నపహరించె
భామయొక్కతెకోరి - బంతులుగూర్చిన - నింతియొక్కతెకొని - యెగరవైచె
కాంతయొక్కతెలీల - గానంబొనర్చిన - గరితయొక్కతెదాని-బరిహసించె
చానయొక్కతెయంచ - జతలరఁజీరిన - మగువయొక్కతెవాని - నెగిచిపోలఁగె

గీ. మందయాన యొకర్తుపం-డ్లందికోయు । టెఱఁగియొకలేమ గిలిగింత - నిడినగించెఁ
బూవుటేరంబులో నొక్క-పొలఁతిడాఁగ।వెదకికనిపట్టెనందొక్క-విద్రుమోష్ఠి. 128

సీ. ఈసత్ప్రసూనంబు - లేకదావాఁడియా - శంబరాంతకునిభూ - రాంబకంబు
లీపల్లవంబుల - నేకదాభక్షించి - గర్వంబునొందుపి - కవ్రజంబు
లీసుగంధానిల - మేకదాకామినీ - తతికిసంతాపంబుఁ - దనరఁజేయు
నీసరోజాతంబు - లేకదామత్తభృం - గావళులకుఁగేళి - కొలయములు

గీ. ఇచటిపూఁదేనెవాకల - కిరుగెలఁకుల । పాదపచ్ఛాయలేకదా - బర్హితతికి
కాతుకప్రదనాట్యరం-గస్థలములు । వర్ణనాతీతమీవన - వైభవంబు. 129

క. రమణీయసుమనోవి - రాజితంబీలత - యామోదసంపద - నలరుటరుదె
మధురఫలాపాప్తి - మడఁగెనీశాఖలు - వేడ్కఁజిల్కలువిట్టి - వీఁగుటరుదె
విరితేనెవర్షంబు - కురియునీపాదరింట - ముదముమీఱఁగనళుల్ - మూఁగుటరుదె
కర్పూరపరిమళా - కరములీకదళులు - పాలివోనివిఖ్యాతిఁ - బొదలుటరుదె

క. ప్రవిమలాంభోజ నికరవి-రాజమాన । మీసరోవరమింపెన-యించుటరుదె
యీవనశ్రీమనోజ్ఞత్వ-మెఱఁగిపలుక।మాధవుండొక్కఁడనేర్చు-మనకుదరమే? 130

క. అనుచుఁ బలుకుకొనుచు - పనితలవ్వనమున । విరుల పొదల వాక-దరులతరుల
నీడలందుఁజాల - వేడుకఁజరియించు । చున్నయవసరమున - వన్నెఁదలఁగి. 131

క. రాజాత్మజ తానొక్కఁ డ | హీజముకడనిలిచి మనిని - మోచ్చినచింతక్
దాజడతనుండగన్గొని । రాజాననయొకతె సామ-రస్యంబొప్పన్. 132

క. ఇందుండుఁబేలరమ్మట । కుందరలుదమనుచుఁదోడు-కొనిచనివనమం
దందందుఁగలవిశేషము । లందెలుపుట కపుడుదాఁద-లచియిట్లనియెన్. 133

సీ. అబ్జాకరముఁజేర - నరుగఁజేకోమలి ! - మోముదామరనకు - ల్మసరునేమొ
క్రీపలయంబులఁద్రుంపఁ - గేల్సాపకేలేమ! - కోకిలయలరంచుఁ - గొఱుకునేమొ
హృద్యబింబఫలంబు - లీక్షింపకేచెలీ ! - మొఱకుకీరముమోవిఁ - గఱచునేమొ
చనుదోయిఁబయ్యెద - సవరింపవేబేల ! - కలికిజక్కవ లట్టె - కదియునేమొ

గీ. మెల్లనడుగుల నిడఁగదే - మీననేత్ర ! । యందియల నప్పుడై నరా-యంచపిండు
వెంటఁబడునేమొ ననుఁబాసి-యెంటినపులఁ । బోవకేబాల ! యేచెట్ల-పాసఁగునేమొ.

ఉ. పువ్వులనెల్ల గోసిరని - బోటులపైఁ గనలొందకమ్మ ! నీ
కివ్వనమందుమంచి విరు - లింకలభింపనె? వాంఛయున్నచో
నవ్వఁగరాదొ గానమునొ-నర్వఁగరాదొకొ యంటరాదొయీ
మవ్వపుఁబొన్న మోగటియు - మావియు వేననలొత్తు నట్లుగన్? 135

చ. పొలఁతిరొ ! చూడుమీలతల - పొంకము, నీవెనుకప్పురంపుది
న్నెలచెలువంబు, నీతరుల - నిగ్గును, నీపొదరిండ్లయంద, మీ
యలరులబాగు, నీచిగురు-టాకులరంగు పసందుఁ, దేనెవా
కలపడిఁ, జూడనెంతయును - గన్నులపండువు సేయునిచ్చటన్. 136

క. మునుచెలువపుఁ గొమ్మలతోఁ । బెనఁగిన మాధవవిలాస - విభవముఁగంటే?
మునుచెలువపుఁ గొమ్మలతోఁ । బెనఁగిన మాధవవిలాస - విభవముఁజూచున్. 137

చ. హరికమలాఖగేశ్వర శు-కార్యనీలగళాబ్జచక్రభా
నురమునినాగరంభలను-జూచితె? విష్ణుపురంబునాఁదగున్.
హరికమలాఖగేశ్వర శు-కార్యన నీలగళాబ్జచక్రభా
సురమునినాగరంభలకుఁ - జోటగుటన్ వన మబ్జలోచనా! 138

గీ. ప్రోదిఁబన్నిటి సెలయేటి - పొంతనుండు । కోరకాన్వితమునపొన్న-గున్నఁగంటె?
మెఱయు ననలక్ష్మిమొత్యాల-మేడయనఁగ । నంగజునికొల్వుకూటంబ- నంగనొప్పు.

గీ. కొమరుదీపించు పన్నీటి - కొలనుదరిని । వెలయుపొదరింటి చెంగట - నిలిచియున్న
యాఁచగమిదండువెడలెడి-పంచశరుని । వెలిగుడారపుమడుపుల-ట్లలరుఁగనుము. 140

క. వనితరొ! యదెపద్మభ్రాం । తినిగేదఁగియందుఁజొచ్చి - తేటిపరాగం
బునఁజూపుచెడియలయుటను । గనుమీ; మత్స్యులకు నుఖము-గలుగుటయున్నే? 141

గీ. ఇందుముఖి! తిలకింపుమా- యిటనంగ । విజయసహకార సహకార - కుజముపైనిఁ
దేటిగములు, వసంతమాం-త్రికుఁడుమావి। యందునేరేర్లు పండించె-ననఁగమాఁగె.

ఉ. ఈవిరజాజి పుష్పలత-లిచ్చటసంపెఁగతీవెతోడనిం
పావహిలంబెనంగు టగ - యంగడు నబ్బుర మింతిరో! ద్వికే
ఫావళిమాఁగి గర్వమున - నచ్చెసుమంబుల నీరసత్వముఁ
మోవఁగఁజేయునంచళికి - పోయిముఱుంగునుజొచ్చెనేమొరో. 143

గీ. విరహిణులమారుఁడేచెడి - వేళఁగొనెడి । కఱుపుటంచులకత్తుల - యొఱలనంగ
నుంతమొనవిచ్చిబంగారు - కాంతిమించి । వరుఁగనుపట్టుగేదంగి-విరులుగనుము. 144

సీ. సితపద్మనికరరా - జితసరోవరముల - విహరించుకలహంస - వితతిఁజూడు.
పూవుగుత్తులమాఁగి-పొదలుతేనియఁగ్రోలి-మొదనేయుకొదమతు - మ్మెదలఁజూడు.
మటునిటుఁబొదలచెం - గటగంతులిడుచుండు-కొమ్మరై నమృగశాబ-కములఁజూడు.
పరిపక్వమనుర స - త్ఫలవర్గములమెక్కి - వెలయఁబల్కెడిశుకం - బులనుజూడు.

గీ. సొంపుమీఱంగఁ జిఱుగా లి- సోఁకిరాలి । నట్టిపుప్పొడిదన్నెల - వారుపఁజూడు.
మల్లచెంగల్వ కొలనికి - నవలిదరినిఁ । దనరఁబూచిన పున్నాగ-తరుపఁజూడు. 145

మ. కొమరారఁగ రసాలమండపమున-న్గోల్వున్న వాసంతభూ
రమణిఁ గొల్చెడి గాయకాదిపరివా-రంబోయనఁ దుమ్మెదల్
రమణిఁ గానమొనర్చె, నాఁడెశిఖి, కీ-రంబుల్పికశంసానులా
పములంబల్కెఁ, బరాబరుల్ సలిపెనే-వఁ శారికల్ జూచితే? 146

శా. ఎంతేవేడుకమీఱి రాజనుతనే - డేతెంచె మర్యాదఁగా
వింతున్నక్తినటించునెంచి వెరసి - స్వేషించినీకైనికుం
జాంతరాగ్ధమునఁ వనేందిరలతాం - తాలంకృతిండేసితా
వింతోపుప్పొడి గద్దెవెట్టెఁ; గనుమా-విన్నాణముఁభామినీ! 147

ఆ. అనియనేకగతుల - నతులవనాంతర । వైభవంబుఁగాంచి - వర్ణనంబు
సలిపితెలిపి కొంత - సైరణఁబొసఁగించి । లలనరాజనుతను - చెలులఁజేర్చె. 148

క. అట్టిరెండవారు తమలోఁ । దొట్టిన మోదమున మురు - తుమ్మెదగమిఁబోఁ
దట్టుమమిట్టుచుఁజెట్టుచు । తెట్టువగాఁగూడి యచటఁ - దిరిగెడువేళఁ. 149

రగడ

కొమ్మకొమ్మను వంపకేలత - కూనకూనము మీఁదిక్రొన్నెను
నిమ్మనిమ్మది రాతీవీడదు - నీడనీడనె యునిచెమ్మల్లెను
తావితావిది నిల్వమిటకొం - తా! వితావితఁదిరుగనేటికి

మావిమావిడి గున్న లెక్కఁ - మానుమా ! నుడివితినిమాటికిఁ
బొగడఁబొగడఁగ వచ్చినీవటు - పోకపోఁకలలోననుంటివి
పగటుపగటుచు వచ్చెశిఖియఁదె-పట్టు పట్టుము వేడ్కఁగొంటివి
పొదలుపొదలురుపడినిఁజొచ్చుక - పోతపోతము సాంపుఁజూడుము
కదియకదియఁచ్చెలువ కిరము - గానఁగానవదేమొ వీడుము
కప్పుఁగప్పుర ములందుమారము - కదలుకదలలఁజేరినిలువకు
గుప్పగుప్పున పుష్పఁజమా - గోరగోరట నెక్కఁటిలువకు
దాఁగెఁదాఁగెడ వీడియాఁచెలి - దానిదానిమ్మలనువంచకు
వీఁగవీగరు వంపునెమ్మలు - వీటివీటికిఁ దెమ్మలంచకు
తేఁకుఁదేకువనెక్కఁ మదిభీ - తిలకతిలకము వీడియుండగ
మాఁకుమాఁకునుఁ జుట్టితమినే - మగలమగలను మెాఁటంగన
కదుపుకదుపుగఁగలుగునళులిటఁ - గలికి ! కలికిమృగంబఁజూతము
పదనుపదదర్పకునిపాటలు - పాడి పాడిగఁబూజనేతము. 150

క. రావేలోమలి నీవిటు । రావేకలహాంగమన - రావేతరుణీ !
రావేయని వారొండొరు । లావనమునఁ జీరికొనుచు - నందరుగుమిరై. 151

సీ. ఒకచోటమధురమా - పికకూజితంబును, నొకచోటనింపైన - శుకరవంబు
నొకచోటశారికా - నికగనిస్వనమును, నొకచోట సెమళుల - యొక్కనినద
మొకచోటరోలంబ - నికురంబఝంకృతి, యొకచోటసారస - ప్రకరశబ్ద
మొకచోటరాజహం - సికలక్రేంకారంబు, నొకచోటచక్రవా - కికలయులివు

గీ. లలగనలరులతావులు - గలయఁబర్వఁ । బర్వమైకన్నులకుఁదోచు-ప్రవిమలస్థ
లములజొంపగుపూవుటే-రములగుములఁ । జేరిచెలరేగి కోరిన - తీరుగాఁగ. 152

క. ఆడుచుఁబాడుచునుద్దిని । వీడుచు వెనఁగూడుకొనుచు - వేమఱుమరుఁగొం
డాడుచుఁ బోఁడిమిఁదమలో । వేడుకనిండారఁదిరిగి - వేసరియంతన్. 153

గీ. కోరినవమల్లికాకుంద - పారిజాత । జాతిపున్నాగ చంపక - సరళనకుళ
పాటలములంది యొక్కొ క్కొ త్త - నీటుదనర । విరులుగోసిరిచెలువుగా-సరులఁగూర్చ. 154

క. వారవలనవలఁగలచె । ల్వారుసరోవరముఁజేర - నరిగిమహోత్సా
హారూఢలగుచునచ్చట । వారిక్రీడానుకూల - వసనాన్వితలై. 155

ఏ. హ్రదంబుఁబ్రవేశించిరాసమయంబునఁదత్సరోనరంబుకరంబువినోదాకరంబై, నిరంతరా
నిమిషసంతానవాసంబగుటంజేసినాకపురంబును, ననంతశంఖచక్రపద్మాన్వితంబగుట
వలనవైకుంఠంబును, కలకంఠిప్లవంగసారంగ జీవసంఘటఘట్టి కాననంబును, విలసిత

కువలయానందంబగు కథంబున నుత్తమకావ్యంబును, బాలతరంగవిభ్రాజితంబగుటచేత కృష్ణలీలాకథనంబును, బురణించుచున్నఁగని సంతసమునిమిఱి యొక్కనాఁడోణి రాజ పుత్త్రికఁజూచి యిట్లనియె. 156

సీ. శైవాలకేశయు - శకులలోచనయును - హల్లకపాణీయు - నబ్జముఖియుఁ
గంబుకంధరయును - కలహంసగమనయుఁ - జక్రస్తనియునుగిం - జల్కరదయు
బిసబాహుయుగళయు - వీచికావళిసమ - స్వీతయుమధుకర - నికరదృశయు
గంభీరనాభయు - ఘనపులినశ్రోణి - యమునశాంతరసపూర్ణ - యమునవిమలయు

గీ. నైనయోవసవతివోలె - హ్రదముపొల్చు । చున్నయదిగనుఁగొంటివే - వన్నెలాఁడి!
యన్నిలక్షణములునిందు - నమరుకతన । వర్ణనాతీతమగుదీని - వైభవంబు. 157

క. ఒకచక్రవాకియదినా । యకుఁగానక వెదకుతతిజ - లాంతరవిదిత
స్వకబింబముపతియనిచెం । తకుఁజనఁగానెగసినీటఁ - దాఁబడిలేచెఁ. 158

గీ. పరగవికసించియున్నట్టి - పంకజాత । మందుఁదేఁటులుమూఁగియు - న్నట్టివిధము
నరయ జలదేవతా విమ - లాస్యవిలసి । తాలకప్రకరమువ్రాలె - నమరుఁగంటె. 159

చం. ఉడుగకనేకచక్రవిభ - వోన్నతి మాన్చుచుదావసక్తిఁ
విడువకవేచియుండి తన - వీకుఁగనుంగొని యంతనంతనే
యడలు వహించి వేయనిమి - షావళిపర్వెడజంతుకోటిఁజ
క్కడఁచిభుజించుచుండెడు బ-కానురన ర్తన మార! జూచితే? 160

మ. ఒకఁడాత్మక్ దనధర్మపత్నిరతియం - దుత్సాహముఁ బీడిబా
యకఁదావేఁతొకపద్మినీ మహితసౌ - ఖ్యానందుఁడైనట్టినా
యకునింగానకఁ జాలరోసికముద - వ్యాసంగయైయున్న యిం
తికిసామ్యంబుగ నొక్కతేఁటియదె వ-ర్ణించుఁ విలోకించితే? 161

క. అనివర్ణించుచు మెచ్చుచు । వనజాకరమందుఁ జొచ్చి - వారందఱునో
లినినొండొరులు కరంబుల । ననువొందఁగఁగూర్చి మునుఁగు - లాడిరి వీళిఁ. 162

ఉ. చేడెయొకర్తవేడ్క సర - సీరుహముంగొని యొక్కలేమవైఁ
గోడిగమాడుచుఁ విసరి - కొట్టినఁదప్పఁగ మున్గిలేచియా
ప్రోడతటాలునఁ సలిల - ముం బయిజల్లెను తక్కుకామిను
ల్వీడకుపీడకింతినని - వేమరుకేకిసఁగొట్టినవ్వఁగఁ. 163

గ. చెలువుగ జలములలోనొక । కలకంధర చెలఁగియాఁదెఁగనిదానిసఖుల్
చెల్లువా! కుంభద్వయమం । గలవారీదుటయుదేమి - కట్టఁబనఁగఁ. 164

గీ. వారిలోనొక్క- చంద్రాస్య - వారిలోన । మునిఁగినంతఁ జెంగటి - వనితదాని
నిడుదకురులందు శైవల - మొడిసితిగిచె । నంతలోఁదేచి యాకాంత - యుపహసించె. 165

చ. నెలఁతలు రెండుబంతులుగ - నిల్చి తొలంగకొక్కొ ల్లొకళ్లపై
సలిలములట్టె చల్లుకొన - సారసపత్రములదుతఁజ్జలం
బులుపడి పాల్చెభూవిభుని - పుత్త్రికిఁ బచ్చనిపల్లేరంబులక్
వెలయఁగ వారిదేవతలు - వెట్టినము త్తెపుకాన్క-యోయనఁగ. 166

వ. ఇవ్విధంబున జలక్రీడఁగావించి తృప్తిపహించి సరోవరంబువెలుపడి ప్రవిమలవస్త్రాభర
ణంబులుధరియించి స్రక్చందనాదులనలంకరించుకొని యాసమయంబున. 167

క. ఏరీతినైనరాజకు । మారికిఁ గలచింత తొలఁగి - మదినెమ్మదిగా
మారునిఁ దగఁబూజింతము । మారామనుగాప్రమనుచు - మనమిటభక్తిఁ. 168

మ. అనియాబోటులు నీటుమీఱఁజనిర - మ్యంబైన పూఁదోటయం
దునిరూఢిందగు తేనెవాకదటీజా - దుల్ ప్రాకిలేమర్వపుం
గొనలఁ సోకినతావి తెమ్మెరలుఘుం - ఘుమ్మంచు వీతెంచుచ
ల్లనిదట్టంపు నికుంజమధ్యమునను-ల్లాసంబు నిండారఁగఁ. 169

క. వావిరిఁబుప్పొడివేదికఁ । గావించి సరోజళరునిఁ - గడుభక్తినిదా
మావేదిక పైనిల్పియ । థావిధిఁబూజావిశేష - తత్పరఁగుచుఁ. 170

గీ. ధ్యానమొనరించి గంధపు - ష్పాక్షతాఁబ । రాభరణములచేఁ దగు-నట్టిరీతి
గానలంకృతుఁజేసి సం - కల్పసిద్ధి । మాకుసమకూర్పుమనుచుస - మ్ముదమెలర్పఁ. 171

క. సమ్మతిఁగంకోళీకును । మమ్ములఁ గెందమ్ములనుగ్ర - మంబొప్పఁగఁగుం
ఁమ్ముల మల్లెలఁబలుచం । దమ్ములఁ బూజించి రపుడు - తెరుణులువేడ్కఁ. 172

వ. తదనంతరంబున ధూపదీపనైవేద్యతాంబూలాదులుసమర్పించి నీరాజనంబునివాళించిదండ
ప్రణామంబులాచరించికించిన్నిమీలితలోచనలైయభీష్టవరాపేక్షావిశేషసంకలితస్వాంతు
లగుచు కరకమలంబులు ముకుళించి. 173

సీ. శ్రీధరపుత్త్రీయ - శృంగారగాత్రాయ - యరవిందలోచనా - యాంగజాయ
ఇక్షుకోదండాయ-హిమధామమిత్రాయ - హారివిభూషణా - యాంగజాయ
నురుచిరవేషాయ - శుకరాజవాహాయ-భృంగమార్వీయుతా - యాంగజాయ
ప్రవిమలతేజాయ - పంచేషుహస్తాయ - యధికమోహప్రదా - యాంగజాయ

ఆ. శంబరాంతకాయ - సన్నుతశరీరాయ । మత్స్యకేతనాయ - మన్మథాయ
తేనమో స్తవటంచు - చానలొయ్యనరాజ । పుత్త్రిఁగూడిమ్రొక్కి-పొగడిరప్రభుఁ. 174

ఆ. అటులబ్రమొక్కి వార-లందఱుఁ జేతులు । మోడ్చి వరుసగాఁగ - ముందునిలిచి
మరల సంస్మరించి - శరణుశరణుమార । శరణుశరణనంగ - శరణుశరణు. 175

క. మాకుఁబ్రసన్నుఁడ వగుమింక । లోకస్తుత రాజతనయ - లోఁదొడరినయా
వ్యాకులముఁ దొలఁచికావుము । నీకుందాసీలమనుచు - నిశ్చలమతులై. 176

క. శిరములును నురోజంబులు । ధరసోఁక నమస్కరించి-తగనఁదఱు న
త్తరుణులు మంగళగీతము । లరుసమునఁ బఠించిరోలి - నగణితఫణితక్. 177

వ. ఇట్లప్పద్మగంధులు తమతమమనోవృత్తుల కనుగుణంబులైన నర్థంబులఁ బ్రసాదింపుమని ప్రార్థించి, యథావిధింబునఁపూజనంబు నిర్వర్తించి రాసమయంబున యశోవతితార్క్ష్యంబులపలన నుంతయేనిశాంతివహింపక మేరలేనివిరాళింజిక్కి మిక్కిలియడలునబడలు వడి పడతులిరువంకలఁ దమక్రైదండయెసంగియు నడుగిడలేక తడఁబాటుగదుర, తమ్మియని విభ్రమమ్మున జుమ్మనినెమ్మోమునముసరుతుమ్మెదతుటుమును గసటుననటునిటుఁజోపుచు, వికీర్ణంబులైనకుంతలంబులనఖాంతంబులచేఁ దొలంగఁద్రోసికొనుచుఁ, గలకంఠప్రముఖవిహంగంబులకిలకిలం జెలఁగిపలుకుపలుకులు చెవ్రలకుములుకులక్రియఁదోఁచిన నులికిపడిరోసంబున నీసడించుచు, ద్వేషరాగితాపంబున వెలవెలంబోయి, సొమ్మసిల్లి మెల్లనఁదెలివినొంది, మందగమనంబుననసంబువెలునడి పొలతులుపరివేష్టించి చను దేర నిజహర్మ్యంబునకుంబోవుచుండు సమయంబున. 178

సీ. వెలయఁబూచినయట్టి - విరులనుగనుఁగొని - మరునితూపులటంచు - మదిఁదలంకుఁ
గలకంఠశుకశారి - కాగ్వనులాలించి - స్మరభటార్భటులంచు - సంచలించుఁ
బూవుటీరంబులు - పొంతఁదోఁచినయవి - యతనునివేశ్మంబు - లనుచుతోఁగుఁ
జెలువైనలేమావి - చిగురుటాకులు చూచి - యలరువిల్తునిబాకు - లంచుఁదెదరు

గీ. నిలుచుఁగూర్చుండుఁదలయూఁచు-నలుగునవ్వు।నున్సురనిలేచియటునిటు-నుగకఁజూచు
నీశ్వరాయను సోలునే-మే మెఱఁగుచు।నడువఁజాలకఁ దడఁబడుఁ-బడఁతివడఁకు. 179

వ. ఇవ్విధంబునఁ బ్రయాసమించి సఖులసహాయంబున మెల్లగాఁజనుచు నతిశయించినబాళికతంబున నప్పుడు. 180

గీ. ఆశులరుంకారమునువిని - యళికియళికి । చిలుకలగవంబు నాలించి - యులికియులికి
లలితపికకూజితమునకుఁ - దలఁకితలఁకి । కలికిపలరాజు విరిములు-కులకుజళికి. 181

వ. శుకపికాదులపై నలుకవహించి వానినుద్దేశించి యిట్లనియె. 182

మ. ఒనరంగా నవరత్నపంజరములం-చున్నించి రేలుంబవ
ళ్లనువౌసత్ఫలశర్క-రాదు లిడిసె - య్యాంబొప్పవిమాజాతివా
రినిమన్నించెడి నన్నలంచెదరు - ధాత్రిక్ మెత్తురేమిమ్మ్ ప్రగ
ర్ధనవెన్నంగొని వైచువారలను రా-తక్ వైతురే ? కీరామా! 183

క. ఓరువఁజాలక వెతపడు । నారిగదా, యనకకలని - నాదంబులచేఁ
గారించుట గారమెసహా । కారములఁ జిగుళ్లుదినిన - గర్వమె? పికమా! 184

క. నుగుణంబులుదుర్గుణములు । జగతిని సహవాసమునఁబొ - సఁగునండ్రిపుడె
చ్చగు శుకపికముల చెలిమిం । దగిలెనె చెడుబుద్ధినీకుఁ - దప్పకబర్హీ! 185

మ. విరహోగ్రాగ్ని శిఖాపరంపరలనా - విర్భూతమైనట్టి దు
స్తరసంతాపము మించికుందుతఱిఁ జెం - తంబేరినీవారినె
ల్లరినింగూడి మదంబుమీఱఁగడుసు - ల్లాసంబుతోనిట్లు ని
ర్భరఝుంకార వికారగానమొనరిం - పంబాడియే? షట్పదా! 186

వ. అనితూలనాడి యాయె మ్మెలాఁడి మెల్ల మెల్లఁగాఁజను నవసరంబున. 187

చ. ఒకవకుళద్రుమూలమున - కొయ్యనఁబోయి తదీయశాఖనూ
నికఁగొనియట్టె కొంతవడి - నిస్పృహనోఁచిన నిల్చె; నంతలో
నికటనికుంజపుష్పచయ - నిర్గతగంధయుతానిలంబటక్
సకిపయివీఁచె మోహశిఖిఁ - జక్కఁగులల్కొలిపెఁ మరుండనఁ. 188

ఉ. హల్లకపాణిమీఁద నపు - డాపవనాహతిచేతనింపుగా
జల్లునరాలె నవ్వకుళ - సత్ప్రసవప్రవ్రజమక్కటా! మరుం
డెల్లదెవచ్చె నేసెకును - మాంబకముల్ పయినంచువిభ్రమఁ
దల్లడమంది మూర్ఛిలెని - తంబిని చయ్యనఁబట్టిరంగనల్. 189

గీ. పట్టియింకెట్టులమ్మ యీ - చెట్టుచెంత । కేలవచ్చితి మెట్టిదు - ష్కా లమెకొక్కొ
న్యసనమెఱుఁగని దెపుడునీ - పరుమొగ్గ । కెంతకష్టంబు వాటిల్లె-నింతలోన. 190

క. అనిదైన్యంబును నెఱియఁ । గనికరమును చింతయపరఁ - గాఁబలుకుచునే
ర్చిన యుపచారంబులఁజ । య్యనఁజేయఁగఁ గొంతవడికి - నంగనతేఱెఁ. 191

ఉ. ఆవడియయ్యె నీవనవి - హారసుఖంబిఁకఁ జాలుఁజాలునా
రా! విరహానలంబునఁగ - రంబుఁ గఱుంగెనుబోలతాంగియి
చ్ఛోవలవంతమించుఁ జెడు - చోటిదియుండఁగరాదు పోదమం
చావిరిబోణులప్పుడు ర - యంబున రానుతఁగూడిపోవఁగఁ. 192

క. ఇరువంకల నెచ్చెలులా । దరమునఁ జేయూఁతయొసఁగఁ - దరళాక్షీమద
ద్విగదగతి నున్నతములగు । మురుపుపిఱుందులు చలింప - మోముచమర్వక్. 193

క. తాలిమిచెడివగ మీఱఁగఁ । బాలార్చకఁగూర్మిచెలులు - పలుకుహితోక్తుల్
చాలవెగ్గైన వినకొక । లీలదనమేడకరిగె - లేమవిర క్తిఁ. 194

వ. ఇట్లప్పల్లవాధరయుల్లంబుతల్లడిల్ల మెల్లనినిజమందిరంబుజేరుటయు. 195

సూర్యాస్తమాన వర్ణనము.

ఆ. వనితపద్మవదన - నారిజాప్తుఁడుతాను । గానతోడునుకొంత - గలుగుకతన
నడలుఁజూడలేక - యరిగెమాటునకిన । నపరవార్ధిగ్రుంకె - నపుడుతరణి. 196

సీ. అంతసంధ్యారాగ - కాంతులుసమకూరె - నమగఁబక్షులుకులా - యములఁడేరెఁ
గలువలకధికవి - కాసంబునిండారె-నీరజాతంబుల - సొరుమాసెఁ
జక్రవాకములకుఁ - జాలఁగానగగూరె-గృహదీపకళికల - కాంతిమాసెఁ
దారొక్కన్నజంతుసం - తతులతాపముతీ సె-వెపఁడీకటులుగుహ - ల్వెడలఁబాసె

గీ. జారచోరుల వెఱయువి - చారమాసె । నులుకుచాతకవితతులు - కలఁకరఁదీసెఁ
గాముకులమానసంబులఁ - గాంక్షలూరెఁ । బంచబాణుఁడు పాంథులఁ-గాంచికేరె. 197

గీ. అంధకారాంబు పరిపూర్ణ - మైనయట్టి । వ్యోమకాసారమునఁబూచి-యొప్పుతెల్ల
గలువలననంబరమున న-క్షత్రసమితి । పొలిచెనంతట నెంతయు-పొలుపుమీఱఁ. 198

గీ. విరహిణీస్త్రీలు రాతిరి - వేళమరుని । ప్రొక్కుఁదీర్చుటకై వన - మునకుఁదరలి
పరగఁగొనిపోవు పిండిదీ-పములనంగ।మిడుగురులు మంజరులమాఁద-మెఱయఁదొడఁగ.

చ. బలిమిఁబరాంగనామణులపైఁ - బడిదుష్టులుమోవి తేనియల్
దొలఁగకఁగ్రోలి నారసెడు - దోషముఁబూనిచి రాజుశిక్షగా
శిలుగుపడంగనొక్క- నిశి - చీకటియింట వసింపఁజేసెనా
నలితతిచిక్కఁజేరిమధు - వానుచుఁబంకరుహోదరంబులక్. 200

ఉ. రాజిటు రాగలండనుచు - రాతిరిపేరిటి నేస్తకాఁడుదా
రాజిలఁజాల నెత్తయిన - రమ్యపుఁబందిరివెట్టెదానికిక్
బాజుగసంగకారమను - నల్లనియుల్లడఁగట్టివెండిపూ
లోజడగిల్చికుట్టైనన - నుప్పర మొప్పెనుఁబ్రయుక్తమై. 201

వ. అంత. 202

చంద్రోదయ వర్ణనము.

గీ. చంద్రుఁడుదయింప సమయమా-సన్నమైన । తూర్పుదిక్కునఁ బాండురద్యుతిబనించి
యంతకంతకుఁనది యపు-డతిశయించె । గర్భవతియగుయువతి ము-ఖంబువోలె. 203

మ. సీరితోఁబుట్టువు కైరవప్రియుఁడు రా-జీవారి శీతాంశుఁడీ
శ్వర్యస్థాపితజెణువొందుపుష్పము నుప - ర్వ్రకేణికింగూడు సా
గరపుంజాతుఁడు తారకాధిపుఁడు లో - కత్రయ్యాఁడబ్బుండు భా
నురలీలంబొడిచెక్ స్వకీయసితతో - చుల్ దిక్కులక్ బర్వఁగక్. 204

గీ. అటుల చంద్రోదయంబైన - యబ్బురంబు । పొసఁగనంతటఁ బిండారఁబోసినటుల
నప్పటప్పటికినిఁ గాంతు - లలిఖయించి । వెల్లనై కనుపట్టెను - విశ్వమెల్ల. 205

క. వెఱఁగించె జారచోరుల । కతిముతఁ బడఁబొచ్చిరపుడు - హర్షంబతని
వ్వెఱపడివిరహిణులు కడుం । జుఱుఁజుఱు వెన్నెలలుమీఱ - సోఁకుటకతనఁ. 206

క. ఆసమయమున యశోవతి । వేసటమించిన కతమున - వెలవెలనైయు
ల్లాసంబుడింది యుష్ణో । చ్ఛ్వాసంబులుపొదలఁ గడు వి-షాదాత్మకయై. 207

క. విరిశరములు హృదయంబున । నిరతంబును నాటుచుండ - నివ్వెఱపడియా
సరసీరుహాక్షీయతనుని । దురునునకుంగలఁగియిట్లు-దూషించెఁగడుఁక. 208

క. అదనాగని పదనారిన । తుదనావిరి పొగలువెడలు - తోయజశరముల్
యెదనాఁ బెదవోగ! మదా । స్పద! నాయమెనీకు దోష-సదనా! మదనా! 209

మ. కరుణాదూరుఁడ వీవుగానఁజెపుదుఁక - గాంతాజనశ్రేణిన
ద్దిర! మోహవ్యధనొందఁబోయుటకు సం-దేహింపవబ్జాస్త్ర! దు
ష్కరకార్యంబిది; చచ్చిపుట్టితివిముఁక - జర్చింపుమీసారియె
వ్వరిచే నెట్టిదొసంగు చేకుఱునొ గ - ర్వంబేలరా దుర్మతీ! 210

శా. ఘోరప్రక్రియఁగాముకీ హృదయసం - క్షోభావహోపాయసం
చారానర్గళబుద్ధివీడవెపుదుఁక - చాల్చాలుఁ బోనాఁడుని
న్నారుద్రుండుదహింప నీతరుణి పు - ణ్యస్వాంత ప్రార్థించియో
మారా! నిఁకబడఁజెఁ గుమీ! మరల భ - స్మంబొందువిశ్లేచినఁక. 211

ఉ. ఆర్తజనావనాది సుగు - ణాశ్రయుఁ డెన్నభవద్గురుండు సం
కీర్తితమంగళప్రదగ - ణింపఁగ నీదగుమాత సత్కళా
కర్తదలంప మాతులుఁడు - గౌరవహాని ఘటిల్లునీదు దు
ర్వర్తనచేత వారలక-వశ్యము దౌష్ట్యము మానుమంగజా! 212

ఉ. మోహలతానిబద్ధలగు - ముద్దియలక ముదమేదఁబూనిసం
దేహముమాని యొక్కమొగిఁ-దీవ్రతర ప్రసవాంబకాహతిఁక
దాహమునొందఁ జేసెదవు - దర్పక ! దుర్బలులందెకాని నీ
సాహసమంధకారి కడ - సాగునె? నీవటు బోవసేర్తువే?

మ. ప్రమథాధీశ్వరు ఫాలలోచన మహో - గ్రజ్వాలకీలా సమూ
హమునఁక డింది పునర్భవుండవగుటఁక - హా ! తద్గుణంబిట్లునీ
కమరెఁ గావునినిర్దయఁక సతులఁబు - ష్పాస్త్రాస్త్రిర్భులఁక ముంచెద
క్రమమీకార్యము పంచబాణ! చెడుసం - కల్పంబు నీకేటికిఁక. 214

ఉ. అంచితులైన దంపతుల - కాత్మభవుండవటంచు లోకుల
గ్గించెదరంతె కాని పరి - కింపఁగ వారలకీర్తి దప్పవ
ర్తించు ఖలుండవీవు భువి - దేవర పీఠముపైఁ బిశాచివా
సించిన భంగినీవిధ మి-నీ! నినుమెచ్చఁగరాదు మన్మథా! 215

ఉ. ముత్తెపుపంట విల్లు నలి - మూఁకలనారియుఁ బూవుటమ్ములుఁ
మెత్తగఁబల్కు బంట్లుఁగల - మేనజిపోయినయట్టి యోధుఁడీ
చిత్తజుఁడేమి సేయునని - చెప్పఁగరాదధికంబుసుమ్ము నీ
యొత్తడిసైఁపరాదు విష - మూరకఁబోవుసె సుంతరాయనగోక? 216

క. వలదన్న నబలనగున । న్నలమటఁ బెట్టెదవుతగునె? - యకటా! నాపైఁ
జలమేల విరహిణీజన । ములనేఁచినఁ గిల్బిషంబు-పొసఁగదె? కామా! 217

వ. అని దూరనాడి యామించుఁబోఁడి మిగులవేఁడిరోతోఁచు సాంద్రచంద్రికలఁగలయ
వెదజల్లుమంగుమదంబులకుఁ బ్రమదంబొదవనుదయించిచనుదెంచుతుహినకిరణునింగాంచి
సంచలించి మించినతాపంబునఁ గోపంబువహించి యిట్లనియె. 218

ఉ. ఓరి! శశాంక! సంకటము - నొందు మహావిరహార్తలైనపం
కేరుహపత్రలోచనలు - ఖేదమునం దపియింపఁగౌముదీ
ఘోరతరాగ్నికీలలను - గొబ్బునఁబైఁ బ్రసరింపఁజేసెదో
కార! యిదేమి గొప్పతన - మంచుఁదలంచితి వక్కటక్కటా! 219

ఆ. చందమామనీదు - చందమామరునిపెం । పెఱుఁగనట్టివార - లెందుగలరు?
గోని భూదనులకుఁ - గులవేల్పువగుదీవు । కామినీజనాప - కారియశఁడు. 220

శా. నీవద్ధిక్ జనియించువేళ బడబా - గ్నిజ్వాలికామాలికో
ష్ణావాప్తిక్ జెడఁగాలవైతివియే - యాశ్చర్యమెన్నంగ; రా
జీవామిత్ర! యటంజనించిన సుధా - సిద్ధప్రభావంబదే
మో! వహ్నిజుమిమంచికాలమునబా - ముల్వోయి వాటిల్లినక్. 221

గీ. ఆడువారల విరహమ-హోగ్నికోల । లాడువారలఁ బ్రాగింపఁ - గూడదవక
వేడివెన్నెలలనుగాసి - వెతలుగుడుపు । వాఁడవాలింతుపేహిత - వాడసోమ! 222

ఉ. ఈహజనించి మ్రింగుటకు - నేడ్తెఱవచ్చినవేళఁ దాగురు
ద్రోహియితండు వీనిఁదిన - దోసమటంచుఁ దలంగిపోవుచో
రాహువుఘోరదంతనిక - రక్షితదేహునిఁజేసి పెంపును
వ్యాహము మాన్చుచుండినను - దొష్ట్యము మానవుగాసుధాకరా! 223

వ. అని చంద్రమామను నిందించి మందానిలునుద్దేశించి యిట్లనియె. 224

మ. ప్రభవామోద పరంపరానహుఁడవై - వ్యాపించు నీవిప్పుడీ
యసమాస్త్రీంబక సంభవానలముహో - ప్లాపాదనోద్యోగివై
ప్రభరింపందలకొంటి వెగ! నినుసం - భావింపఁగారాదునా
దెసకుఁ వీనకుమింకఁజాలుఁ గడుఁగం - దెఁ మేను మందానిఁ! 225

ఊ. రూపవిహీనునిఁగొలుప - రూపవిహీనుఁడ నేర్చుఁగాని యు
ల్లోపుదుగన్యు? లామునిఁ - యోగ్యతకుం బసువాఁడవెన్నఁగ
వ్యాపనచాలుమాను ముగ - గాశనశేషముగానసిపు ఁం
తాపము నొందుఁడే దెదవు - తస్వీసనుర్గుణసిద్ధినాశుగా! 226

ము. అనిమారాబ్జ సమీరులు దెగడి దై-స్యంబొప్పనంతకుఁ
దనలోమించు మనోవ్యధానలము సం - తాపంబుఁజేకూర్పవే
దనకుఁ సై ఁపఁగలేక దానపుముక - ర్తవ్యంబు యోజించి యి
ట్లని నిర్ధారణసేయనేర క కటా! - యం చార్తి నర్ధిల్ల ఁగఁ. 227

సీ. మెప్పుగాఁబనులలో - మెలఁగెడియుడిగఁపు - టింతులనందఱి - నిండ్లకనిచి
సోవాక మెప్పఁగా - హితవాక్యములువల్క - లలనలతోడన - ల్లాపముడిగి
వీణియల్ మీటుచు - వేడ్క గానముసేయు - పాలఁతులమన్నించు - బుద్ధిమాని
కడుభక్తిఁదనమాటఁ - గాచిచెంగటనుండు - వనితలనిఁకజనుం - డనుచుపలికి

గీ. మన్ననకు నర్హులై న కో-ములులుదెలుపు । కొనెడి మనవులఁజెవియొగ్గి-వినుటమాని
యన్నపానాదులప్రియం-బగుటవాని । విడిచికై నేయుటుడిగి ని-గ్వ్రతిని మఱచి. 228

చ. జిగిఁగడుమించు బంగరపుఁ - జిల్కలుచెక్కిన జీవదంతపుం
బిగువగు కోళ్లపై మణులు - విప్పుగఁదాపిన సాలభంజికల్
దగపగడాల పట్టెలకుఁ - దార్చిన పూసమెఱుంగుకుచ్చులక్
మిగులఁహించు శయ్యపయి - మేనటువైచి లతాంగివేడుక. 229

క. పాగముఁగానకఁ దొలఁగని । ఘోరవికారంబు మించి - పుందుచు నిజహృ
చ్ఛోరునిఁ దలఁచుచు మారుని । క్రూరత్వంబునకు వెఱపుఁ - గొని పొరలుతఱిక. 230

మ. ప్రమదంబేదియు నిర్ని మిత్తముగ సం - ప్రాప్తించి యున్నట్టిహా
రముఁగంఠంబుననుండిచేతఁగొనిగా - రా మెప్పఁజిత్తేశుఁడం
గమభాగ్యంబు గుటిల్లినట్లపుడు సం - కల్పించి వర్ణించి వి
భ్రమమాటంతనె యాత్మలో నెఱిఁగి యో-రా ! యంచు దైన్యంబునక. 231

క. ఆహారముఁ గనియిట్లను । నాహా! రమణీయరత్న హారమ! నేని
ట్లాహారనిద్రలుడిగి మ । నోహరునిఁ గానకలయ - నుడుపఁగరాదే ? 232

ఉ. గ్రీవమునందునక్ నినుగ - రించి పాసంగనుగోష్ఠలాపలే
పావిరతప్రమోద విభ - వాతిశయస్థితి నాదరించుచే
భావజతుల్యుడైన పతిఁ - బాసియిటక్ ననుదేరుటొప్పనే?
నేపళమా! వచింపుమిఁక - నిక్కముగా నతఁడెవ్వఁడొటయుక్. 233

క. అనియామణి హారగ మచే । తనవస్త్రనటంచు మనినిఁ - దలఁపకయెంతో
వినయమున వేమచుండఁగ । మనసిజుఁడై దమ్ములేసి - ప్రాణాపఁడే సెక్. 234

వ. ఈప్రకారంబున నాచిలుకలొలికి యలుగువిల్తుని యలుగులకులుకుచు, నిలుపోపకగ్రహమసి కలపరించుచు, నిమిషంబొకయుగంబుగాఁ గడపుచుండెనని చెప్పుటయును. 235

శా. శ్రీరాంభోనిధి పుత్త్రికాహృదయ రా - జీవాక్ష! జీవాక్షమా
రారిశ్వేతగరుత్తురంగనుత! మా - యామోహసంమోహ! వి
స్ఫారస్వాంత! యనంత! వ్యాపినిజరా - ట్సంతాన సంతాన! సం
సారక్లేశ వినాశ! కిల్బిషతమ - స్సారంగ! సారాంగదా! 236

క. ధరణీధరధర! ధరణీ । ధరణ! ధరణ! గుణాభరణ! నిర్వ్య! - పాపసగుణా
వరణ! భవాంబుధితరణా! । శరణాగతపాల! విబుధ - సంకటహరణా! 237

మత్తకోకిలావృత్తము.

పుండరీకవి శుద్ధమానస - పుండరీకవి వాకరా!
పుండరీకహరా! ద్విషన్మృగ - పుండరీక! గదాధరా!
కాండవాహవి నీలవిగ్రహ! కాండపండవి! పావనా!
కాండదూగ! నిరంజనా! సుర - కాండనేవ్య! సరావనా! 238

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర సత్ప్రసాద లబ్ధాస్థానకవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల శ్రీపరాశరావాసపుత్ర్యశ్యరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్రి,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబున ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

తృతీయాశ్వాసము.

క. శ్రీకర! సద్గుణమణిధా! తేజోకర! కరుణాపయోధీ! - యద్భారిగురా!
భీకరరిపుహర! భక్తన! శోకహర! శేషాద్రివాస! - సిద్ధవిలాసా! 1

వ. దేవా! అవధారింపుము. సద్గుణమణివిశారదులగు శౌనకాదులకుఁ సన్నుతపుణ్యకథాశతాం
గసుతుండగు సూతుండిట్లనియె. నట్లు యశోవతినిశాపతిముఖ్యులనందించుచుఁ బరితపిం
చుచు మహాప్రయాసంబున నాదేయిఁగడపి మునుపాటియుదయంబున నరుసఁబుడిగిబర
ససంబులేనితలంపులకుఁజొచ్చి వచ్చునూహ్యచమూరోమ్యపరిభాగంబునకుఁజనియెంటరిగా
నటునిటుండరుగుచుండె నాసమయంబున. 2

క. అణిమాదిసిద్ధులొప్పఁగ | మణిమంత్రౌషధులు లేఁగ - మఱియుమహాత్మ్యం
బెసఁగుండొక సిద్ధుఁడునై | జనువాఁడా మీఁదిపూఁట - బయ్యనడిగియె ఁ. 3

వ. నాయుపదేశంబు మఱువక నడుపుదువేని మేలువాటిల్లు ఖలుండగుసిద్ధుఁడు నిన్ను నమస్కరింపుమనిన తటస్థైర్యంబువిడువక నేనెన్నఁడును నమస్కరించియెఱుంగఁ దొలుత నీప్రమస్కారమొనర్పుము కనుఁగొని యాలాగునఁ గావించెదననుము. తానుద్దేశించిన కార్యమును సంపూర్ణమొనరించుటకు వేగిరపడుచున్నవాఁడుకావున ముందువెనుకయోచింపక యాదుష్టుండు ప్రణామవిధిని నీకుంగఱపువాఁడై నమస్కరింపఁగలఁడు. నీవాక్కుణంబున నటనికటనిక్షీణసితకరవాలంబుఁగొని సంశయింపక వానికంఠంబుఁదెగ వ్రేయుము. పిమ్మట నీకెట్టిహానియుంబొసంగదు. మదీయశాపవిమోచనప్రకారంబుఁ దెలుపుసమయంబున మునిపతినాకుం జెప్పియున్నకతంబున కర్తవ్యంబు నీకివ్విధంబని తెలియఁబలికితి. నీపీకార్యంబు నేరవేర్చునంతవరకును, నేనీరూపంబుననేయుండవలయుఁగావున నీవిచ్చోట నింకనిలుపకపోయి కార్యంబుసాధింపుమని యాదేశించి శిలా

విగ్రహంబు మానముపహీంచిన తనయవివేకంబుకతన సంభవించిన మహోపద్రవంబును
దలంచిచింతించుచు నచొటువాసియూపలంజనిభయభ్రాంతయై యోజించుసమయంబున.

సీ. సిద్ధుడంబికనుబూ - జించులకుందగు - కునుచుంబులంతలోఁ - గోపితెచ్చి
ముందుగానాలయం - బునకుమున్మార్గ్రప - దక్షణంబులొనర్చి - తక్షణంబ
యరళపక్షంబుల - సరగపాయుంద్రోసి - దేవిసన్నిధిఁజేరి - భావమలర
నర్చించిధూపదీ - పాద్యుపచారము - ల్సల్పిచేతులుమోడ్చి - సంస్తుతించి

ఆ. యోజగత్త్రయాంబ - యోభక్తరక్షణీ! । యోదయామయీ! ప్ర - మోదదాయి!
మ్రొక్కుఁదీర్తునీకు - మునునేనువాంఛించి । నట్టివరమొసంగు - మనుచువేఁడె. 154

ఉ. చెంగటనుండి రాజసుత - సిద్ధవరా! తడవయ్యెఁబూజలీం
కంగడమట్టలేదొ? యనఁ-గానతఁడాయెను రమ్మువేగనీ
కుంగలకోర్కిఁదీర్పుమని - కొంకకదేవిని సంస్మరించి సా
ష్టాంగముగాఁ బ్రణామముర - యంబునఁ జేయుము పోదమింకనెఁ. 155

వ. యశోవతి శిలాప్రతిమ యుపదేశంబుమఱువక దలంకుమాని యుత్సృంగంబున నడుపు
నదియై యతనికిట్లనియె. 156

గీ. మ్రొక్కులాగెన్నఁడెఱుఁగను-మొదటమీరు। మ్రొక్కుఁడా హూచియవ్విధ-మునకొనర్తు
పనియె; వాఁడపుడ్లైన-గనుమయిటులఁ। జేయఁగాఁదగుననుచుదాఁ-జెప్పి మ్రొక్కెఁ. 157

గీ. అంతసంచోట నునిచియు - న్నట్టివాలుఁ । గేలఁగైకొనిచయ్యన - నాలతాంగి
యతనికంఠంబు ఖండించె - నాక్షణమున । నచ్చియటనిల్చె నవ్వుచు-వనితయొక్కతె.158

క. ఋతియొకపురుషుఁడు మిక్కిలి । యొఱపరి యెచోటనుండి - యోఁదనచేతం
జిఱువాలుఁ బూనిదిగ్గన । నుఱుఁగటికరుదెంచినిలిచె - కుతుకముమీఱఁ. 159

గీ. వారినిరుపురఁగాంచి భూ-వరకుమారి । వరకుమాతిపుడేలాగు - పరఁగునొక్కొ
పీగలెవ్వారొచనుదెంచి - నాఁటంచు । భీతినొందుటయునుగాంచి ప్రియమెలర్ప. 160

చ. జయజయ కామినీమిగుల - సౌఖ్యము నొందఁగఁగంటినీదు స
త్కీర్తియనని మెచ్చివచ్చిన స - తీమణిసంస్తుతిఁజేసెరానుతక
జయజయకామినీ మిగుల - సౌఖ్యము నొందఁగఁగంటినీదు స
త్కీర్తియనని మెచ్చివచ్చిన వ-రీయుఁడు సంస్తుతిఁజేసెరానుతక. 161

వ. అనిచెప్పిన ననంతరవృత్తాంతంబు నెఱింగింపుమని యడుగుటయు. 162

చ. నరసఖ! దేహకాంతిజిత - నారద! నారదభావభావనా!
ఖరధిళయాన! భక్తజన - శంకర। శంకర మిత్ర! మిత్రభా

నుర ! జగధీశ్వరా ! దలిత - సోమక ! సోమకశాస్య ! లాస్యకా
మ ! రహితపాప ! దీనతరు - మాధవ ! మాధవ ! నందనందనా ! 163

క. భువనాధిక నుఖభవనా ! భవనాశక ! కిల్బిషాభ్ర - పటలీపవనా !
పవనాశయబల ! యవనా ! యవనారీ ! దుష్టదైత్య - హర ! ధృతభువనా ! 164

పంచచామరము.

తిరాత్మరస్వరూప ! గోప - జాలపాల ! నీలనుం
దరాంగ ! పక్షిరాట్తురంగ ! ధైర్యవీర్యశౌర్యపూ
ర్ణ ! రాజతుల్యరాజితాన - నా ! యజా ! గమాహ్వనీ
శ్వరా ! పరాత్పరా ! నురేశ ! భక్తిముక్తిశక్తిదా ! 165

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల శిరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్ర,
నుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

పంచమాశ్వాసము.

క. శ్రీరమణీయమణీమయ । హారకిరీటాదిశోభి - తాంగా ! విలస
త్సౌ్మరానన ! నుజనావన । భూరిగుణస్తోమ ! శేష - భూధరధామా ! 1

వ. దేవా ! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు సన్నుతపుణ్యకథాశ్రవణ
సూతుండగు సూతుండిట్లనియె. నవ్విగ్ధంబున కాళికాలయంబుననుండు యశోవతి యూ
కస్మికంబుగాఁదోఁచిన తరుణీతరుణద్వయమతన్నగ్గించుటయు,నటఁదనచేఖండింపఁబడిన
సిద్ధునికళేబరఁబంత్రిస్తంబగుటయుంజూచి భయాశ్చర్యమగ్నమానసయై యెట్టకేలకు
నించుకధైర్యంబవలంబించి వారికినమస్కరించి సవినయంబున. 2

సీ. ఇంతకుమున్నుమీ - రిచ్చోటఁగానరా - దెందుండివచ్చితి - రింతలోన
దివ్యతేజంబున - దివ్యరూపములతో - మిగులనొప్పచునుండు - మీరలెవ్వ
రేమికార్యంబున - నేగుదెంచితిరొక్కొ - మనికియెచ్చోటనా - మంబులెవ్వి
మీకునావలననే - మేలుచేకూఁతమి - మ్మెప్రొడుమనఁజూచి - యెఱుఁగమన్న

ఆ. దిక్కులేక పెక్కు - లిక్కట్టులొందితిఁ । గరముకరుణయుంచి - కలతెఱుంగుఁ
జెప్పుఁడనిన నవ్వి - యప్పడంతినిఁగాంచి । వచ్చినట్టివనజ - భవయనిరొ. 8

క. ననునింతలోన మఱచితె ? । వినిపింపనె మచ్చరితము - వివరముగాని
ట్లనుమాన మొందనగునే ? । యెనరఁగవిను మెవ్వరగుట - యునువచియింతుక. 4

క. సాంతముగా సిద్ధునికప । టాంతర్య క్రమముఁదెలిపి - యనిచినదానక
వింతయగు బొమ్మగానే । నింతపు మున్నచటనుంటి - నిపుడిట్లైతిక. 5

క. నీవలనఁ దీఱెశాపం । బీవేళ లతాంగి ! నేను - హేమనునుమ్మా !
నావిని యావెలఁదుకనే । నీవలనంగాదె బ్రదుక - నేర్చితిననియెక. 6

క. ఈవిధమున ననివింతల । వైవింతలు సంభవించెఁ - బరువడినిపుడిం
దీవచ్చియున్న పురుషుని । నీవెఱుఁగుదె ? యనినహేమ - నేనెఱుఁగనెక. 7

ఆ. అంతనతనిఁజూచి - యబలయశోవతి । యనఘ ! యెచటనుండి - యరుగుదెంచి
నారలొక్కమీర - లూరునుఁబేరును । వినికిఁజేయుఁడనుచు - వేఁడుకొనియె. 8

గీ. అటులఁ దనుగూర్చియడిగిన - నతఁడునవ్వి । సాహసంబొప్పఁగా నీవు - చంపినట్టి
సిద్ధుఁడనుసేను శాపంబుఁ - జెందియిచటఁ । దిరుగుచుంటిని మర్త్యాకృ-తినివహించి. 9

వ. మదీయచిత్రంబగుచరిత్రంబు సావధానంబుగానాలకించితివేని నేనుశాపంబునొందినకార
ణంబును, తదితరంబులగు సమస్తవిషయంబులును, నీకుబోధపడుంగావున వివరించెద
వినుమని యిట్లనియె. 10

పుష్కరోపాఖ్యానము.

క. కలకాలము వై భవమున । నలకాపుర మేలుచుండు - యక్షేశునకున్
గలఁడొక్కఁ తనయుఁడొఅపరి । నలకూబరుఁ డతనిపేరు - నళినదళాక్షీ ! 11

ఉ. వానిశుభాంగ సౌష్ఠవము - వర్ణనసేయనివారు వానిసౌ
ఖ్యానుభవంబుఁగాంచి యహ-హా ! యని మెచ్చనివారువాని ను
జ్ఞానగుణాదులెంచి యని - శంబునుతింపని యట్టివారలున్
వానికిసాటిగాఁదగిన - వారును గల్లరువిప్లపత్రయిన్. 12

ఆ. బాల్యమాదిమేము - పాయనిసఖ్యంబుఁ । గలిగిమెలఁగుచుందు - మలరుబోణి
కనకవర్ణుఁడనెడు - గంధర్వునకుఁదన । యుండఁబేరు పుష్క-రుండటండ్రు. 13

క. నలకూబరుఁ గనుటకునై । యలకకుఁజని వచ్చుచుందు - నపుడపుడతఁడుం
బలుమా ర్లరుదెంచుటయుం । గలదుననుంజూచి పోవఁ-గా బింబోష్ఠీ ! 14

క. నానాటికి మామైత్రియ । నూనంబై యొప్పుటయు ద-నువులన్యములే
గాని హృదయంబు లొక్కటి । గానుండెను యిటులగొంత - కాలముగడచెన్. 15

వ. నేనొక్కనాఁడు, నలకూబరుంజూచి రాఁదలంచి యలకకుంబోవుచుండి యప్పుడు. 16

ఆ. ఇలనుగలుగు వింత - లీక్షించుచుంబోవ । వేడ్కఁగొడమిడిగితి - విన్ననుండి
చాలనట్టివేళ ఁ - జననిచ్చునేవిధి । యురకఁబోదునన్న ; - యువిద ! చెపుమ.

క. ఆలాగు భువికిడిగినే । నాలోచనలేక విధిబ - లాధీనమతిన్
భూలోకవిశేషంబుల । నాలోకించుచుఁ జనంగ - నటనొకచోటన్.

శా. ఘోరంబైన యరణ్యమధ్యమున నా - శ్రీటూ్రమందారజం
బీరాశ్వత్థతమాల సాలవటకుం - భీకుంభమాలూరవా
నీరేత్యాది మహీజములెల్లయఁగా - నీడొద్దువారానవి
స్తారంబైన వనంబొకండుఁగని నే - సంతోషమెప్పారఁగన్.

వ. తద్వనంబుఁ బ్రవేశించి విలోకించి యందలివిశేషంబు లశేషంబుగావర్ణించుచుఁ దరుబృందంబులచందంబును, విరిపొదలయందంబును, మనంబునకనూనంబగు ప్రమోదం బెనయింప నింపుఁబెంపఁదగువాజీనికరంబులకలరవంబులాలించి మేలంచు వినుతించుచుఁ, గరంబువిలాసాకరంబులగు కమలాకరంబుల వైనుండివెడలి కునుమవిసరామోదంబునలు దెసలం బ్రసరింపవిసరునాలిగాలిసోఁకునకుంజొక్కి యొక్కింతతడవక్కడక్కడనిలిచి యలసటంబాయుచు, సాగసగుమృగశాబకంబులుకుప్పించి దుముకునప్పుడు గుప్పగుప్పన నెగయుపుప్పొడి దుమారంబువైఁగప్పినఁ దప్పించుకొని యావలంబోవుచుపావనంబగు నావనంబుననటునిటుఁదిరుగుచుంటి నయ్యవసరంబున నటనొకకొలంకునకుఁ గెలంకునఁ దనరుదట్టంపుఁ బూవుటేరంబుచెంగట. 20

సీ. లలిమించుమించుచం - చలతనునిరసించు - తనులతకాంతులం - తటనుబర్వు
మారేడుబండ్లబం - గారుగిండ్లనుబూల - చెండ్లనుఁగేరుపా - లిండ్లుదనర
నకలంకమగుపొంక - మమరియేణాంకుని - ముదలనేయనిముద్దు - మోమువెలయఁ
గొలుఁకులఁగెంజాయఁ - గలిగినికేజంబు - లనుమీఱుజాలిన - కనులుభాసఁగ

గీ. సాటిలేనట్టి లావణ్య - పేటియనఁగ । సానఁబట్టిన మకరాంకు - శస్త్రమనఁగ
నెమ్మెగలిగినరతనంపు-బొమ్మయనఁగఁ । గొమ్మయొక్కతె పూవులఁ-గోయుచుండె 21

ఖా. ఆలావణ్యసముజ్వలాంగినటఁగ - న్నారంగఁ గన్నంతలో
నాలోనెన్నఁడుఁ గల్గనట్టితమి యీ - నాఁడుద్భవంబయ్యెనే
నాలోజింపక భీతిపీడియటుఁడా - యంబోయి నీవెవ్వరిం
దేలాయొంటరివై చరించెదవునీ - దేయూరు పేరేమగుఁ. 22

ఆ. అనుచు నెన్నిమాఱు - లడిగినఁ గన్నెత్తి । చూడదయ్యెమాట - లాడదయ్యె
వనితసొబగునట్టై - కనికనిమదిబాళి । మించిమిగుల సంచ - లించిసేను. 23

గీ. మరలనిట్లంటినో మద - ద్విరదగమన! । మారుమాటాడుటనునీవు - మానుకొనిన
మానుకొంటివిగాని నా-మనవివినుము । మెచ్చిమోహించి చెంతకు - వచ్చినాఁడ. 24

క. ఇదియేమి మాటయని నీ । మదిసెంచెదవేమొ నిరుప - మానంబగునం
గదగాదె వలపుతలఁపున । నొదవినమున్నినేనఁగలఁచు - నొకనిముసమునఁ. 25

ఆ. వనధులీదిదాఁటు - వచ్చువజ్రాహతి । నైననోర్వవచ్చు - గానిసైఁప
రాదుగాఢమగువి - రాళికి నెంతటి । ధైర్యవంతుఁడైనఁ - దల్లడిల్లు. 26

క. కనికరము మీఱఁగాననుఁ । గనికరము ముదంబుదనరఁ - గానేలుముచ
య్యనఁదాళిఁగఁ జాలఁజుమీ । యనఁదానున్నట్లెయుండె - నదిమూగమునఁ. 27

చ. ఇదిగనసేడమాఁక యగు - నేమెఱొ పల్కఁదటంచుఁదొల్తనే
నెదఁదలపోసి యంతనది - యేనిజమేని యనూనరూపసం
పదఁబొసఁగించియు న్వినఁగఁ - బల్కఁగళక్తి నొసంగకున్నయా
యదయుఁడు వేధచాలఁగలు - పాత్కృఁడటంచు దలంచిదూతికన్. 28

క. ఈరీతిఁ దలఁచుచుండఁగ । నారీమణి కరుణఁగనక - ననుమోహమహాం
భోరాశి లోనముంచివి । చారింపక నచ్చోటువాసి - చనఁగాఁదొడఁగెకన్. 29

క. పోవుటఁ గనుఁగొనియిఁకనే । నేవెఱువున సైఁపనేర్తు - నీయెలనాగన్
బోవిడిచి; యనుచునాలో । భావించి తెగించి మించు - బాలినివేగన్. 30

గీ. ఇంతికడ్డంబుసని చన - నీకనిలిపి । నన్నువిడనాడి నాదుమ - నంబుఁగొనుచు
నెందుబోయెదు నిలునిలు-మిందుపదన ! । వినుమునామాట నినుఁజాల-వేఁడుకొనెద. 31

క. ననుఁగూడినేఁడు నాపల । పునుమాన్చితివేని నీవు - పొందెడిమేలిం
తనరాదు వఱుఁడనైనే । కనుసన్నల నెఱఁగిమెలఁగఁ - గాఁగలవాఁడన్. 32

క. కూరిమి నెయ్యదికోరినఁ । గోరియుఁగోర కటుమున్నె - కొనివత్తుననుఁ
వారిధిలోఁ బడుమనినను । మారాడకఁ బడుదుపెక్కు - మాటలఁకేలా ? 33

క. అనిమేను పులకరింపఁగ । ననుమానముమాని మోహ-మనెడిపిశాచం
బెనసి ననువేగిరించినఁ । ననుపునుపు గూహనంబుబో - నర్చితనితిఁన్. 34

గీ. కాఁగలించిన యపుడైనఁ - గానితగును । తగవుకాదని వలుకక - తక్షణమున
దిచ్చుమొగమయ్యెనామది-దిగులువొడమె। నంతలోనొక్క- సంయమి-యటమపచ్చె. 35

క. చానపయిందగిలినినా । మానసము మరల్పలేక - మ్రాన్పడివగతో
నేనతనినిఁ గన్గొనిస । మ్మానింపక యుంటి నెంత - మత్తుఁడనొక్కో. 36

క. వచ్చినమునిపర్యాఁడును । హెచ్చినకోపోగ్రదృప్తి - నీక్షించిమదిన్
మచ్చరముఁ బూనియెంతయు । నచ్చెరువుగ నప్పుడిట్టు - లనియెన్ బెలుఁకన్. 37

ఉ. ఓరిదురాత్మ ! యోగ్యమని - యోగ్యముగాదని తారతమ్యని
ర్ధారణసేయనేరక .వి-రాళివహించి మదించి మత్ప్రియన్
గోరికలేనిదాని నుప - గూహనముఁ బొనరింపనాఁనె ? యీ
రా ! రహిగానియిట్టి యప - రాధమొనర్చిన సైఁపవచ్చునే ? 38

ఉ. నీతిపథంబువీడి పెను - నేరమొనర్చితివౌట, నోరి ! నీ
వీతనువుంధ్యజించి తగ - నింకనరాకృతిఁదాల్చి నిర్దయన్
భూతలమంనుఁ ద్రిమ్మరుము - పొమ్మని యమ్మునియోర్వలేకని
ర్భీతమువంటి శాపమును - గ్రక్కునఁనిచ్చిన నొచ్చినేమదిన్. 39

ఉ. చాలభయంబుఁజెంది ముని - చంద్రుని పాదములందటాలునక్
బ్రాలినుతించి యోవిమల - భావ! మహోయపరాధినైతినా
శీలముదప్పి నేఁడుకృపఁ - జేసి వివేకినిగానియట్టి న
న్బాలనసేయుఁడింక గరు - పంబడఁగెక్ దొలఁగెక్దురాశయుక్. 40

క. కనుగానక దుర్మదమున | వనితావ్యామోహపార - వశ్యమతిండై
సిన తప్పునకుందగుఫల | మనుభవమయ్యెను మహాత్మ! - యజ్ఞుఁడఁజాలక్. 41

క. నుదతీమణి మీప్రియయను | నదితెలియమి వలచిగవియ - నాశించితినే
నిదియెఱిఁగి యొనర్చినత | ప్పిదముగఁ దలపోయవలదు - పెద్దలుమాగల్. 42

క. కోపముచేఁ ద్వరపడిన | న్నీపగిదిండిట్టినార - లిపుడకటా! త
చ్చాపావసానమెపుడో | రూపింపుఁడు కరుణయుంచి - రూఢిగననుచుక్. 43

క. మునిమననుఁ గరుఁగఁ బ్రార్థిం | చిన నుముఖుండై యతండు - చిత్తములోయో
జనఁజేసి కనికరంబున | ననుఁగని యిట్లనియెనపుడు - నయవాక్యములక్. 44

గీ. వినుమమోఘుంబు నాశాప - మనుభవించి | తీఱుపలెఁగాని యూరక - తెరలపరయ
నాశచే శాపమొందితి - వగుటఁజేసి | యూళవలననె శాపాంత - మగునునీకు. 45

వ. అదియెట్లనిన, మద్వచనప్రకారంబుగా మనుష్యరూపంబుఁదాల్చి, యీయరణ్యంబునం గలకాళికాలయంబునఁజేరి, పూర్వజ్ఞాన శూన్యుండవై యుండి యాదేవినారాధించి, ప్రసన్నయైనతఱి, దుర్లభంబగువరంబునర్థించి, యుపహారరహితంబుగా వేఁడిన కారణంబున వాంఛితంబు లభింపదనుటదేవివలనఁదెలిసికొని తత్ఫలసిద్ధికై దుర్గయాదేశించినలాగున బలి పెట్టుటకుంగడంగి, యందునకుందగినరాజపుత్త్రికనుమాయోపాయంబులవంచించి, కొని తెచ్చి, కొలనేయఁగమకించుసమయంబున, తద్విధంబెఱింగి, యాకురంగనేత్రచాతుర్యం బేర్పడ నీకిఁబంబుఁదానశుంఠింపఁగలదు. నీవవ్విధంబున నిహతుండవై, శాపవిముక్తుండ వయ్యెదవు. నేటికిమూఁడవనాఁడు నీకిశాపంబుప్రాప్తించుంబొమ్మని నిర్దేశించి యతండు నిజేచ్ఛంజనియెనంత నేనధికరంబగు సంతాపంబుఁజెందిమదీయదుర్వర్తనంబుఁదలంచి పశ్చాత్తాపమునొంది యాత్మగతంబున. 46

క. కడుయోగ్యుఁడ ననికీర్తిని | వడసినతింగన్నయట్టి-వాఁడనునాకీ
చెడుబుద్ధి నేఁడుగలుగుట | కడగండ్లిట్లొందవలసి - గాదేతలఁపక్. 47

సీ. నలకూబరునిఁజూడ - నలకకేగెడునేను - వనుశాతలమునకు - వచ్చుచేల?
వచ్చితిఁబోదారిఁ - బట్టిపోవకయిందు - చోద్యంబులరయఁగాఁ - జొచ్చుచేల?
చొచ్చితిఁబోవేడ్క - సూనంబులనుగోయు - మెలఁతనుమోహించి - మెచ్చనేల?
మెచ్చితిఁబోచూడ - నిచ్చలేకుండిన - యింతిఁగూడఁగశాంచ - నొచ్చనేల?

గీ. యాత్మ నెంచినదొక్కటి - యైనదొకటి । దైవతంత్రంబునకు నిరో - ధంబు గలదె?
బుద్ధికర్మానుగంబుగాఁ - బోసఁగుచుండు । వెనుకఁజింతించు టెంతయు-వెఱ్ఱితనము. 48

ఉ. ఇప్పటి నాచరిత్రమును - నేర్పడఁనేను కుచేరనూతితోఁ
జెప్పిననాలకించి మదిఁ - జింతపహించునో ? లేక, నాయెడం
దప్పపొసంగు టెంచి కడు - తామసమొందునో జాలిఁజెందునో ?
యెప్పరికించి నీచుఁడవ - యోస్యుఁడవౌదు నటంచుదూఱునో ? 49

క. మొగమెఱుకలేని యొల్లని। మగువను మోహించిదాని - మతికెక్కినవాఁ
డగుమాని కపించినయీ । వగఁజెడితినటంచు నెటులఁ - బలుకుదునకటా ! 50

ఆ. గృతపహించినేను - తెలిపినఁదెలుపుదుఁ । గాని, యతఁడు చెలిమి - కతనవినిన
వినునుగాని, యెరులు - వీనికినుంతైన । నానలేదటంచు - నప్పుకొనరె ? 51

చ. అనికడుఁగొంకు, లజ్జయుభ - యంబును నాత్మఁబెనంగఁజేయఁగ
ల్గినదిపుడేమటంచుఁ గడ - లేనివిషాదముఁజెంది యట్టియో
జనలకుఁజొచ్చి యుక్తమగు - చందముదోఁపమి నేమియైననోఁ
జనినలకూబరుంగనుట - చాలఁగ మేలని యెంచితిఁ దుదక. 52

ఆ. అటులనిశ్చయించి - యటనుండికదలినే । నలకకేగికంటి - యక్షరాజ
సుతుని నాదుహితుని - సుచరితధర్మజ్ఞ । కామ్యంతరోపవిష్టుఁ - డైనవాని. 53

మ. ననుజూడంగనె గద్దియండిగియ నూనంబైనమైత్రిఁ దెచ్చి
రొక్కనిరారమ్మని చేయిఁబట్టుకొనివేఁ - గొంపోయి యర్ఘాసనం
బున నాసీనునిఁజేసి మేలడిగి స-మ్మోదంబునిండారని
ట్లనె నచ్చోఁగలవాని యాప్తులు హితు - ల్మాశించియాలింపఁగఁ. 54

ఉ. ఇందులకేల రావయితి - విన్నిదినంబులదే మొయంచునే
వందురుచుంటిఁ జాలమది - వచ్చితి విప్పటికైనమేలునా
యందదొసంగు గల్గుటనో - యన్యులమైత్రి శుభంబటంచునీ
కుందలఁపుదబ్బవించుటనో - కొంకక దేమికతంబొవల్కుమా. 55

ఉ. నిక్కముసీకుఁ జెప్పెదను - నేడును రేపునునీపురానిచో
నక్కడికేను రావలయు - నంచుదృఢంబుగ నెంచియుంటిఁజు
మ్మెక్కడికేగియుంటివొకో - హెచ్చగుకార్యము లెవ్విచేకు అఁ
యొక్కదినంబునచ్చి చన - నుండదె తీతికనీకుఁబుష్కరా ! 56

క. అనియడిగిన నప్పుడునా । కనుఁగొలఁకుల శోకభాప్ప - కణములుతొఁగెఁ
దనువున దౌర్బల్యమునా । ననమున దైన్యంబువొడమె - నడుకొనెపదముల్. 57

గీ. అట్టిదళనొందిపలుకకు - న్నట్టినన్నుఁ । గాంచి నలకూబరుఁడు సఖ-యించి చాల
వెఱపు నాశ్చర్యమునుఁజెంది - వేగఁదెలుపు । మేమివాటిల్లె నీచింత-కేమికతము. 58

ఊ. ఇంతటిదుఃఖమెన్నఁడు వ-హించిన వాఁడవుకావు నీవును
స్వాంతుఁడవెన్నఁగాఁ బరమ - శాంతుఁడవాతత నీతిశాలివ
శ్రాంతదయాపరుండవు ని-ర్వ్యస్తకుశీలుఁడవిట్టినీకుఁగీ
డెంతటివాఁడొనర్చెనది - యెయ్యదివల్కుము వేగఁబుష్కరా ! 59

గీ. ఎఱుఁగనిఁజూడనిచ్చిన - నెంతయేని । వేడ్కనుండుదు వరయని - ద్విధమెఱుంగ
నిట్టిపంతకుఁ గారణం - బెట్టిదొక్కొ । యోర్చివివరింపుమనిన ని-ట్టూర్చిసేను. 60

న. అలకకుఁబైనసూట మెఱ – లచ్చటఁజేరిన యంతదాఁకనుం
గలిగిన మచ్చరిత్రమును నొ - కండునువీడక లజ్జనోఁచియుం
బలికితి, నాలకించి యొక - భంగినిఁ గొండొకసేపతండుని
శ్చలతనహించియుండి సవి - పాదముఁగాఁ దలయూఁచియిట్లనెన్. 61

క. భావింపక కూడనిపనిఁ । గావింపఁగఁ దగునె? చేదుఁ - గఱచితివినుమీ!
దైవోపహతుఁడు మతిచెడి । హావడిఁగలిగించు పనుల - కాసక్తిఁగొనున్. 62

న. ఒఱపునుజవ్వనంబు హొయ - లొప్పగు జాతియుఁగల్గుకామినిం
దతిసిననీవకాదు భువిఁ - జాపనులైనను చంచలాత్ములై
తెఱఁకుపలేక వెంటఁబడి - ద్రిమ్మరుచుండుదురట్లై; కానినీ
కిఱుదగు దుర్దశానుభవ - ఖేదముసెంచి తలంకెదఁ మదిన్. 63

మ. అకటా! యెంతటిమాట వింటినివయ-స్యా ! శాపమింకెన్ని నా
ళ్లకుఁదీఱంగలదొక్కొ? నీవెటులనా-లాగన్యరూపంబుతో
సకలంబున్ విడిభీకరాటవుల సం - చారంబుఁగావింతువో?
యొకనాఁడొయొక పక్షమొనైలయొ బా-యఁగనాటికంచెన్నఁగన్. 64

న. దైవకృతంబిట్టిదయ్యె. ఏఁగ-చినఁబ్రయోజనంబుగలుగదు. యీయడరుననుభవింపకతప్ప
దని యట్లుండె. నీచరిత్రంబునకు సంబంధించినదియు నేనెఱింగినదియు సగువిశేషం
బొకటిఁజెప్పెద. నందువలన నీకుశాపంబుగలుగుటకు నిమిత్తంబైన యానుపరాంగి
యొక్కయు నమ్మునియొక్కయు వృత్తాంతంబు బోధపడఁగల దాకర్ణింపుము. 65

ఆ. జటిలుఁడనెడి తపసి - యటవిలోవింధ్యాద్రి । చెంతనిష్ఠఁ దపముఁ - జేయుచుండు
నతఁడెన్నఁడిట్టి - నట్టిమునీశ్వరుం । డావనంబె వాని - యాశ్రమంబు. 66

చ. అతనితపోగ్ని ధూమ శిఖి - లంతటదిక్కులనిండి మింటికు
త్పతిముులైనఁ గన్గొనిను - పర్వవిభుండు నిజాధిపత్యమా

వ్రతిగొనుసేమొ మీఁదటఁ - బఃపరిపూర్తి యొనర్చియుంచుఁదా
మతివెఱఁగంది మానినియ - మంబును భంగమొనర్చుయోజనఁ. 67

క. అంగుగలదేవతావే । శ్యాంగనయును నేర్పుతీయును - నగుసోమాఖ్యక్
భంగంబుఁ జేయుమమ్మని । పుంగవుని తపంబువేగఁ - బొమ్మనిపనిచెఁ. 68

చ. అదిచని మానివల్లభున - కంగజతాపమెసంగఁజేసిన
మ్మదమునఁగూడి శీలపరి - ముక్తునొనర్చినఁదలంపఁగా
సదమలమానసుండతఁడు - సంశయమంది లతాంగిచర్యలఁ
గదలిక యోగదృష్టిఁగని - కన్నెఅనేసి శపించెతాయిఁగాఁ. 69

వ. ఆజటిలునియాశ్రమంబునకు సమీపంబునఁ బురాతనంబగునుర్వీలయంబుగలదది మున్ను మాయావియనుదనుజునికుమారుండును లోకకంటకుఁడునగు కంటకుఁడనురాక్షసుండు నిలింపులజయింపఁ దలంపుఁగొని కలహశనియుపదేశంబున దేవినారాధించి వరంబుఁ గైకొనినిశ్చయించి యహోచ్చటనాలయంబునిర్మించి యందుకాళికనుఁబ్రతిష్ఠించి పూజించును కల్పోక్తవిధిందప్పివర్తించినకతంబున యామహాశక్తివలన నిహతుండయ్యె. నది మొదలుగా నహోచ్చటనకుంబోవుటకుఁదఱుణభీతిల్లుచుండుదురు. నీకుమునివరుండునిర్దేశించినకాళికాలయంబదియ యతనిచేతఁ బింపఁబడిన హేమయాగుడియందు శిలావిగ్రహంబైయున్నయది. పుష్కరా ! యిఁక నటుమీఁది జటిలునివృత్తాంతంబునుఁ దెలిపెదవినుము. 70

గీ. అటులజటిలునిచే శాప - మంది హేమ । యుపలమగుటయుఁజెలులెగి - యపుడుదివిజ
భర్తకెఱిఁగించి గదివిని - పాకవైరి । వగచివిధికృతమనుచు భా-వమునఁదలఁచె. 71

క. అంతటవెండియు జటిలుఁడు । వింతగఁ గడునిష్ఠఁబూని - విష్టపములకుఁ
సంతాపము వాటిల్లఁగ । నెంతయుఁదప మాచరించ - నెఱిఁగిభయముఁ. 72

క. రంభనుబనిచిన నదిమని । జంభారితపంబుఁ జెఱుపఁ - జాలునటనియా
జంభారిదానికాయా । రంభంజెఱిఁగింపఁదలఁచి - రావించుటయుఁ. 73

గీ. గురుకుచద్వయ నిర్జిత - కుంభికుంభ । దంభపిశంభ యాతులశ-ద్వాగ్విజృంభ
బంభరాలకమాని భా - వప్రలంభ । రంభసనుఁదెంచె మిగులశం - రంభమొప్ప. 74

క. ఆరంభను నిరతాభిమ । తారంభనుగాంచి జిష్ణుఁ - డనతిరొ ! వేవిం
ధ్యారణ్యంబునకుంజని । నేరిమిజటిలుని తపంబు - నెఱిఁజెఱుపుమనఁ. 75

క. అంగీకరించివేగ య । నంగుని సమ్మోహనాస్త్ర - మగుననఁదగియా
యంగనసని జటిలునిఁదన । కుంగడు వశ్యునిఁజేసి - కొనియెఁగడకఁ. 76

వ. అవ్విధంబు వివరంబుగాఁజెప్పెద నాకర్ణింపుము. 77

క. ప్రకటవ్యామోహప్రద । సకటాక్ష నిరీక్షణముల - సారించుచుమా
నికినికటంబున నటునిటు । సకియమెలఁగుచున్నఁగాంచి - సంశయమొదనక్. 78

ఆ. జ్ఞానదృష్టిఁగాంచి - తానుసర్వమెఱిఁగి । కోమలాంగిఁజేరి - కోపగింప
కతఁడుతమియునిస్పృహయునాత్మఁబెనఁగొన । తపముమొనర్చునట్టి-తలఁపువిడిచి. 79

క. అపుడేర్పడఁగా రంభకు । విపులముగా హేమకథను - వివరించియనుక్
చపలాక్షీ ! నీవునటువలె । కృపగలుగని దానవేని - కీడగుఁజుమ్మా ! 80

చ. వనరుహగంధి ! నీవిటకు - వచ్చిన కార్యమెఱుంగుదైనచేఁ
గనలువహింప నీపయినిఁ - గల్గినమాట నెఱుంగఁజెప్పెదక్
విను, మిఁక నీవునుంగడును - వేళ్యవు హేమనుబోలె; నమ్మఁగాఁ
జనదుమిముం, దలంపగుణ - సంపదమీయెడఁ గల్గదెప్పుడుక్. 81

క. ఏజాతిక్కైనఁగానియు । నాజాతిగుణంబులేక - దాయెడవుభువిక్
రాజిల్ల రాగిఁజల్లిన । రాజనములు పండునటవె - రంభా ! చెపుమా. 82

ఉ. జంతలుగారెమీరు నిము - సంబున నెంతటివానినైన న
త్యంతము నంకెయైమెలఁగు - నట్లొనరించుకొనంగనేర్తురా
నంతియకాని కూర్మియిను - మంతయుఁ గల్గదుమీకు, హేమము
న్నింతటికంటెఁజెప్పఁ తుఁ-చెల్లనుఁ గల్లలునేఁదాఁదెడెక్. 83

గీ. కానమిము నమ్మరాచన్నఁ - గాంతనవ్వి । యటులనెంచంగనలదు మీ - యాజ్ఞరీతి
మెలఁగఁగలదాన ననుచున-మ్మించెనతని । నతఁడుమెచ్చి లతాంగికి-ట్లనియెనపుడు. 84

ఎ. ఇంద్రుఁడు నాతపోభంగంబుఁజేయుటకై నిన్నుఁబుత్తెంచుట నేనెఱింగియు నీపైఁగల
ప్రేమకతంబున భవద్విచనంబులునమ్మికినియక నిన్నుఁగూడినుఖింపనెంచితిఁగాన మదీ
యాశీలంబువిడిచెద నింక నీవున ర్తింపవలసిన విధంబుఁజెప్పెదవినుము. 85

సీ. అశ్వమేధాదిమ - హాయాగములుచేసి - పరమపుణ్యాత్ములై - పరఁగువారు
నస్తోకదానగ - రాగ్రిసత్క్రియలుగా - వించితత్పలమొంది - వెలయువారు
నిష్ఠాగరిష్ఠులై - నిశ్చలమతిఁదపం - బొనరించియనఘులై - యున్నవారు
సురగరానురభక్తి - పరులైప్రతంబులఁ - దేసినిర్మలమతిఁ - జెలఁగువారు

గీ. నంటఁదగుఁగాని నినునింక - నన్యులెపుడు । నంటఁగారాదు ననువీడి - యరుగరాదు
పయలఁగనుటెత్తి కనరాదు - పలుకరాదు । చెలువ ! యిదినీకుఁగట్టడ - చెప్పినాఁడ 86

క. ఈరీతి నుండినన్నుక్ । గూరిమి మీఱంగనేలు - కొనగల్గినచో
గారవమున నీమాటకు । మారాడక మెలఁగుచుందు - మానుదుఁదపముక్. 87

క. తమవాంఛా సిద్ధికొఱ | సమయోచితముగ నచించు - చానలనుడువుల్
భ్రమపడినమ్మిన మనుజుఁడు | తమిగాలము ద్రింగుమీను - దళఁదాఁజెందున్. 88

ఉ. ఏడుచునవ్వుకోపము వ-హించు వగల్పచరించుభీతిలుఁ
వేడుకనొందుసోలుఁగడు - వేదనఁజెందుఁ జేలంబుఁగైకొనుఁ
వీడనివంతఁడిట్టుదరు - ణీమణి నేర్పునవాంఛితార్థికై
యోడకలాంగఁజేయు సమ - యోచితభంగి మెలంగిగ్రూరుహున్. 89

ఆ. కాంత! మిమ్మునమ్మఁ - గాఁజనదైనను | నొకట రెఁటనెఱిఁగి - యుడుగుటొప్పుఁ
జెడితిమున్నొకర్తు - చెప్పినమాటల | నాలకించి నీవు - నటులనైన. 90

క. శాపంబు నొసఁగుదునని | వీపద్ధతులెంచి యిచ్చ - యించి నిలువఁగా
నోపిననుండుము నికిది | యాపదగాఁ దోఁచెనేని - యరుగుముదివికిన్. 91

న. అనిచెప్పిన. 92

గీ. పడతి యామాటలకు నోడం-బడకయున్నఁ | గాగ్యభంగంబు వాటిల్లుఁ-గదయటంచుఁ
జిత్తమునఁనెంచి యుండెదఁ - జెప్పినటుల | నినియె, విడిచెఁదపోనిష్ఠ-మునినరుండు. 93

క. ఆదిమొదలు మానినాథుఁడు | ఎదలని కారణము నెలన - నెనజాక్షినన్
గదియంగరాక మసలిన | నిదియేమని సంశయించి - నేనెఱుఁగమిచేన్. 94

మ. చిరకాలంబుననుండి నాయెడల నశ్రీణానురాగంబు ని
బ్బరమూబాళియు గల్గియుండునదియే - భంగిన్నిరోధంబొ తా
స్థిరచిత్తంబున రాకయున్నది, మహా - చిత్రంబు మున్నిన్నినా
ళ్లరయంగాఁ జనుదేరకుండు టెఱుఁగన్ - హాళిన్ విసర్జించెనే. 95

క. నాపైని వలపుతోలఁగెనో | కోపించి బిడౌజుఁడెరుగఁ - గూడదనుచునా
క్షేపించెనో పుణ్యాత్ముల | దాపుననున్నదియొ వీడి - తొఁజనరామిన్. 96

గీ. అనివిచారించి తగువారి - ననిచియునికిఁ | జెలిసికొనిపోయి వానిని - ద్రించువేళ
నతినఁనెడగల్గఁ బిలిచిన - యరుగుదెంచి | యలమి ననుఁగాఁగిటంజేర్చి - యాసదీఱు. 97

వ. సమీపంబునంగల పూవుటేరంబునకుంగొనిపోయి యాసమీరునికేళిదేలించి, యనురా
గంబుతేటపడ బహువిధసంభాషణంబులనెఱపిన తదనంతరంబున, నీవిచ్చటకేలవచ్చితి
వని యడిగిన. 98

క. అసారస ముఖినాతో | నీసందేశంబుఁదెలిపి - యిది నిర్జరరా
ట్ప్రాసనముగాన కినియకు | మీసగణిని వచ్చుచుండు - మిటకనుదినమున్. 99

ఉ. స్నానముసేయఁ జన్నపుడు - సంధ్యయొసర్చెడివేళ దేవపూ
జానియతిన్ మెలంగుతఱి - సత్ఫలము ల్గొనివత్తునంచుఁదాఁ

గాననమందుఁ గ్రుమ్మరెడు - కాలమునకు నిదురించుజామునం
గాని విడండుమానినను - కావున రమ్మ పుడిందువేడుకకు. 100

వ. మునివరుండు నన్నుఁ బరులంగాఁచి భూషింపఁగూడదని యాజ్ఞాపించియున్నవాఁడు. కావున నతండిప్పటిమనయుదంతంబెఱింగిన మిన్నకుండువాఁడుకాఁడు. మనమిచ్చోటఁ దడవుసేయుఁదగదు. నేనింక నతనిచెంతకుంబోయెదనని పునరాలింగనంబుఁగావించి మతియుం గొన్నిరహస్యంబులెఱింగించి యాశ్రమంబునకుంబోవుటయు, నంతనేనటనుండి చనుదెంచి నాఁడు మొదలారామణీమణికి ఱపినచందంబునఁబ్రతిదివసంబుననుచటికింబోయి వచ్చుచున్నవాఁడ నేతద్వృత్తాంతంబునీకుం జెప్పవలయునను కుతూహలంబుతో నెపుడు వత్తువోయని నిరాకంబ్రతీక్షించుచుంటిఁ బుష్కరా ! యిపుడువచ్చితివని సంతసించి తిఁగాని నాసఁతోషంబువితయగులాగునభయంకరోదంతంబుఁ జెప్పితివి. నామనంబునఁ గర్తవ్యంబుతోఁపకున్నయుదియని విశేషంబులన్నియుం జెప్పి కొంతదడవు మిన్నకుండి పిమ్మట. 101

చ. కడిచినదానికై వగచి - కార్యము లేదిఁకఁగాన నీవిటక
దడవ్రుగనుండకేగి గహా - నంబున మానివచించినట్టి యా
గుడినివసించికాళికను - కుంతితభక్తి భజించుచుండు మి
య్యిడుములుదీఱునంచు వచి - యించి మదింగడుజాలిఁజెందినక. 102

వ. నేను సురపురనివాసుండనైయుండియు తత్పూర్వం బెపుడును రంభనుజూచియుండని కతంబునఁ దెలియక నేనలచికవియనెంచినది నాప్రియమిత్రుండగు నలకూబరునినేస్తకత్తెయగురంభయేయని యతఁడుచెప్పినయుదంతంబువలన నెఱింగినవాఁడనై యట్టి సఖునివిషయంబున నేనుకావించిన యవజ్ఞతెందలంచి లజ్జయుఁబశ్చాత్తాపంబును మనంబునఁబొడమి, యంతటియపకృతిఁ దనపట్లఁగావించిన నాయందుకినుకవహింపక మదీయదుర్దశకువగచుచున్నయతనిసద్భావంబునకుమెచ్చి యించుకధైర్యంబుఁబూని యప్పుడు.

చ. విధికృతమాసెరింగితము వి - వేకివినీవు ననుఁగురించి యి
ట్టిధిఁబరితాపమెఁదుటన - వెట్టితనఁబు గుణాఢ్య ! నీమనో
వ్యధవిడుమంచు శాంతముగు - వాక్యములఁ గృతిఁబూనఁజేసి నే
నధికదయంబుతో నతని - యానతిఁగైకొని యెట్టకేలకుక. 104

క. ఆటనుండికదలి విధినా । కిటువంటిది పోయటంచు - నెంతయువగతో
నిటకరుగుదెంచి యీగుడి । నటునిటుఁ జరియించుచుండ - నాసమయమునక. 105

క. ఆశరీరవలికెఁ బుష్కర ! । కుళలంబగు మాటవినుము - గొబ్బునగుడి ప్రా
గ్దిశసీకన్నులకుందోఁ । చుళిమామాలమునఁద్రవ్వి - చూడుమ, యచటక. 106

గీ. అద్భుతంబగునట్టి యో-గాశ్వమొకటి । కజ్జలకరండ మొకటియుఁ - గానుపించు
సిద్ధుఁడొక్కండుమునుసిద్ధిఁ-జెందువేళ ।నచటఁబూడిచియుంచెఁదా-వదియునదియు.107

చ. తలఁచిన చోటికింగొనుచుఁ - దక్షణమేగఁగ నేర్చువాజిక
జ్జలమునుఁ గంటరాచికొని - చక్కఁగఁజూచిన నెంతదవ్వునం
గలుగు విశేషమైనఁ దగఁ - గానఁగవచ్చుఁ జుమీయదంతె కా
దిలనెటనెవ్వరేమి పచి - యించినవే వినవచ్చువింతగఁ. 108

క. కైకొనుము పోయివానిని । నీపసుపుభంగును దైవ - నిర్ణయమునకుఁ
వ్యాకులపడఁగారాదెది । లోకము సుఖదుఃఖమయ మ - లుసుదురెధీరుల్. 109

క. అనితెలిపిన నచ్చోటికిఁ । జనిపుడమినిఁద్రవ్వి వినిన - చందంబుననుం
డినఁగని యూరెంటినిమె । ల్లనఁగొని నేమగలదేవ - శ్యముఁజేరుటయుఁ. 110

క. తనువు వివర్ణంబయ్యెఁ । ననునేనెఱుఁగమి ఘటిల్లె - నయనంబులకుం
దనరెను సనిమేషతయుం । తనెమనుజాకార మెందవె - తత్త్వమునూఁఁ. 111

క. శ్రమదోదె నేదెనంబగ । గమనప్రజ్ఞయును బలముఁ - గడునాకలి ద
ప్పి మొనసెనొగిపూర్వజ్ఞా । నము నెడ దేనత్వమెడలి - నరుఁడనగుటచేఁ. 112

ఉ. ఆంతట నేమినీయుదు స-టంచువివేచన నేయుచుండి నా
స్వాంతము శాంతినొందమి వి - చారసముద్రములోమునింగి నేఁ
గొంతగృతిఁ బహించి యిటు - గుందగ నెవ్వరుమాన్చువారు ని
శ్చింతనిటఁ వసించి నుతి-నేయుచునుండెద దుర్గ నెప్పుడుఁ. 113

క. భాగ్యాను సాగముగ భువి । భోగ్యములను మేలుకీళ్లు - పొడము తలంపుల్
భాగ్యము మూలంబెంతటి । యోగ్యులకేనియును దొలఁగ - దొనగూడుతతిఁ. 114

మ. జనకుండంబుజ నాభుఁడంబసిరి య-స్త్రంబుల్సరోజాదులై
దనిరుద్ధుండు సుతుండుమామశశి దు - ద్ధాంభోధిమాతామహుం
డనివార్యా సమశక్తియుక్తుఁడగుఁదా - నయ్యుఁ మనుండుగులో
చనవహ్నిఁ సమనెఁ వృథా చనవిన-శ్యంబేర్చుఁ బూర్వాగ్నముల్. 115

ఉ. వర్జితదోషుఁ డెంతయును - నైభవశాలి మహాధ్వరార్చితుం
డూర్జితశక్తి సంకలితుఁ - డుగ్రతరాశనిధారినిత్య వి
స్ఫూర్జితతేజుఁ డింద్రుఁడును - బూర్వ మొకప్పుడు శోలుపోయెఁదా
నిర్జరరాజ్య భోగమును - నేరరుపోవిధిదాట నెవ్వరుఁ. 116

ఉ. అంతటివారలే యెుదవి - నట్టి విపద్దశలందొలంపలే
కెంతయు వంతనొందిరను - టెంచిన నేనన నెంత? దీనికిఁ

చింతిలనేమి గల్గుభువిఁ-జేసినవారికిఁ జేసినంతయా
నంతియకాని మిక్కిలిను-ఖానుభవంబరియేల చేకుఱుఁ. 117

ఆ. అనుచునిశ్చయించి - యదిమొదల్గొన్నాళ్లు । దుర్గసధిక భక్తి - తోడనమ్మి
పూజనేయుచుండఁ-బొడమూపి యాదేవి । తెలుపుమేమి వరము - వలయుననియె. 118

వ. కాళికాదేవి నన్నట్లడుగుటయు. 119

క. ఎదియెట్లు కావలయునని । మదిఁదలఁచినఁ దలఁచుకొన్న - మాడ్కినపుడెనా
కదియట్లొదవెడు వరమీ । గదవమ్మా ! జనని యనిన - కాళికనగుచుఁ. 120

క. ఈవరమును నీవింతటి । తీవరమునఁ బడయలేవు - తెగియొకయువిదఁ
గావిడిన నొఁడగుదును నీ । కావిధమెతోఁగింతు వినుము - యదియెట్లన్నఁ. 121

క. అవివాహితయుంజన్వని । యువివేకియు రూపవతియు - నుర్వీశ్వర సం
భవయుసహోదరియునౌ । యువిదనుగై కొందుఁగాని - యొల్లనితెరులఁ. 122

ని. అనితిరోధానయగుటయు, నాటఁగోలెదేవియూనతిచ్చిన లక్షణంబులుగల జవరాలెచ్చటఁ గలుగునోయని యంజనప్రభావంబున నప్పుడప్పుడచ్చటచ్చటవిలోకించుచుండి నేటిది నంబు మదియప్పట్టిమీపురబుబంకఁబ్రవరించిన నీయందంతంబంతయుఁదెలిసికొని దుర్గకుఁబ్రియంబగు సర్వలక్షణంబులును నీయందమరియుండుటఁగని సంతసించి కపటవేషంబునమాయాసైంధవంబారోహించి నీయొద్దకుఁజనుదెంచి భవదిచ్ఛానుగుణ్యంబుగాఁ బ్రవర్తికినడిపి నమ్మికఁబుట్టించి బలిఁబెట్టుతలంపున నిలింపమార్గంబున నిన్నిటంకుఁగొని వచ్చితి నటుమీఁద జరిగినవృత్తాంతము నీవెఱింగినదియ యనిపలికి మఱల నిట్లనియె. 123

శా. ఓశాతోదరి! నీపుననన్నటులనేఁడుగ్రాసిచేఁద్రుంపఁగా
నాశాపంబు తొలంగిపోయెఁగలిగెఁ - నాస్వస్వరూపంబుమ
ల్లేకశంబేదఁగఁ గంటినిప్పటికి; నిఁ-గీర్తించియీచిత్రసం
దేశంబేర్పడఁ బల్కిపోవ్రటకునై - నేవచ్చినాఁడంజుమీ! 124

ఆ. ఇదిమదీయ చరిత - మిపుడు పూర్వజ్ఞాన । మొదవెగాన నెఱిఁగి - కొదువలేక
చెప్పినాఁడనీకుఁ - జెలువ ! యింకేమైన । నడుగవలసియున్న - నడుగుమనిన. 125

గీ. ఊబిపుట్టువుకేకుల - కుపమలైన । కనులనానంద బాష్పంపు - కణములొలుక
వింతయగుపుష్కరుని కథ - వినివెలంది । యబ్బురంబంది యతనికి-ట్లనియెనపుడు. 126

క. అటులనిరువుర శపించిన । జటిలుండెటువోయెనొక్కొ - చర్చింపఁగ నిం
తటిదనుక బ్రతికియుండునె? । దిటముగ నీకతనిపోక - దెలియునె చెపుమా. 127

ఆ. నావుఁడతఁడుబెక్కు - నాళ్లకుముందున్న । వాఁడుగాననిపుడు - పలుకఁజాల
నెటులనయ్యెనొక్కొ - యటుమీఁదదైవంబె । అుంగుఁగానినే నె - అుంగనబల! 128

గీ. అనుచువచియించె గంధర్వ - డంతలోన । నటికొకపూని సనుదెంచి - యల్లనగుచు
నేమియునుఁగాక యున్నాఁడ - నింతదుకుక । జటిలుఁడనునేన; మీ కేల-సంశయంబు.

వ. ఇపుడొకయోషధికొఱకరుదెంచి యీగుండికిసమీపంబునఁగ్రుమ్మరుచుండి ప్రస్తావశం
బున మీరుతన్నుఁబోల్కొని మాటలాడుచుండుటనాలించి మీసందియంబునారించి
పోవఁదలంచి వచ్చితింజుమీ! యనినఁ బరమాశ్చర్యసంభరితాంతరంగులై తత్పూర్వం
బతనినెఱింగియున్న హేమయుంబుష్కరుండును సాష్టాంగదండప్రణామంబులాచరిం
చిరి. రాజపుత్రికయీనమస్కరించిభక్తివినయంబులెసఁగ నమ్మునిపతికిట్లనియె. 130

మ. ఇపుడీహేమయుఁ బుష్కరాఖ్యుఁడును దా-మెన్నాళ్లకో పూర్వము
గ్రపుశాపంబుల నొందినాఁడమని ప-ల్కన్వింటిమీరీమహా
విపినక్షోణిని నాటనుండియును ని-ర్విఘ్నంబుగా నెవ్విధిం
దపముండేయుచు మంటికొక్కమునినా-థా! చిత్రమైతోఁచెడిన్. 131

క. హేమను శపించినంతట । నామఖవుఁడు మీతపోమ-హత్వముఁజెఱుపం
గామరల రంభననుచుట । నీమాన్యుఁడుసెప్పె రంభ - యిపుడెటకేగెన్? 132

ఉ. నావుఁడునవ్వి నీకిదిమ-నంబున వింతగఁదోఁచెనే? లతాం
గీ! వినుపల్కెదంజెరయుఁ - గ్లేశముబ్బుల తృప్తిపాసలుం
బోవఁగఁజేయుఁజాలు గుణ - ముల్గలయోషధులక్ భుజించిమే
మావడిలేక యోగమహి - మాతిశయంబున నుందుమిద్ధరన్. 133

గీ. బ్రదుకఁదలఁచిన యన్నాళ్లు - బ్రదుకుటకును । నెపుడుమదిలోవిగ్ర క్తి వహింతుమపుడు
తనుపువిడుచుటకును శక్తి-తపరుమాకుఁదరుణి! కనలేరు మామహి-త్వంబుబరులు.134

ఉ. ఎంతటికైనఁజాలరె ము-నీంద్రులుకాంచి యెఱుంగవౌటచే
వింతగఁదోఁచెనీకు విను-వింగడమేమియు లేదునుమ్మియ
త్యంతగుణ ప్రపంబులగు - నట్టిమహౌషధులక్ భుజించియ
క్రాంతము నిచ్చమైదపము - సల్పుచునుండుదు జీవధారినై. 135

వ. మూబోంట్లువెక్కి-నాళ్లుజీవించుటకుం దగినకారణంబెఱింగించితి నింక నీవడిగినయెడపది
యగు రంభవృత్తాంతంబుఁజెప్పెదవిను మవ్విధంబునహేమశాపంబునొందిచనినపిమ్మట
సంక్రందనుండు మరల నాచెంతకు రంభనుబనుచుటయు, నదిమొదలు తనశాపంబుతీ
అవరకును సమస్తవిషయంబులునుఁ బుష్కరునివలనవినియున్నదానవు, కావున దాని
మరలఁదడవంబనిలేదు. నావలనఁబుష్కరుండవ్విధంబునఁదెట్టువడిపోయినంతట. 136

క. నాకుందెలియఁగనీయక । నాకేవజనించుభంగి - నలకూబరునిం
జేకొనియుండుటయునుసతఁ । డీశానకువచ్చిచనుట - నెఱిఁగితలఁపునన్. 137

వ. రంభదుస్ఫీలంబునకుంగినిసి, యోసీ! నీపైమక్కువఁజేసి తపంబుఁజాలించి నీతోడి దియలోకంబనికలంచినమ్మియున్న నన్నుఁగికురించి ప్రియంబున మతియొకనింగలిసి వర్తించుచు నిరపరాధినియుంబోలెనటించుచున్నదానవు. నీప్రవర్తనంబు సర్వంబును గోచరంబయ్యె. నింతటియకార్యంబొనరించితివి గావునభూలోకంబునమానవయోనిం బుట్టుమనిశపించితి నయ్యవసరంబున రంభొసంగమవాంఛంజనుఁదెంచిచెంగటికుడుం గంబునఁడాఁగియున్న నలకూబరుండునుదృగ్గోచరుండగుటయువానిఁజేగంజని యూగ్ర హంబున. 138

గీ. నన్నుఁగికురించి నేఁగోరి-కొన్నదానిఁ । గయ్యఁదలకొంటి నగుటచే - భువినిరంభ
మాడ్కిఁబుట్టుము నీవును - మనుజయోని । నసుచుఁదిట్టినవారు భ-యంబుఁజెంది. 139

క. కామోద్రేకంబుననొ । గాములు యోచింపలేక - కడుమాయెడలక్
మేమపచారమొనర్చితి । మోహానివర్ణ్యయింత - యునువిధికృతమా. 140

వ. కరుణించి శాపావసానసమయంబు ననుగ్రహింపుఁడాయని ప్రార్థించిన వారియందు జాలిఁజెందినవాఁడనై మీరిరువురును బాహుజకులసంభవులై యనూనరూపలావణ్యాది శుభలక్షణంబులఁ బ్రసిద్ధివడసి సమస్తభోగంబులనుభవించుచుం బెద్దకాలంబుండి యనం తరంబునస్వస్వరూపంబులనొంది మీమీస్థానంబులకుఁజేరఁగలరు. మతియొక విశే షంబువినుండు. 141

గీ. మీరలొండొరులనయంబు - మిగులవలచి । యుండువారలు గావున - నుర్విమీరు
సతియుఁబతియును నై లోక-సమ్మతముగ।సిరియురాజ్యభోగంబులుఁ జెందఁగలరు. 142

క. సత్యమున నొకరుబాతి । ప్రత్యంబున నొకరుమించి - వర్తింతురు మీ
కత్యంతకరుణ విష్ణుఁడు । ప్రత్యక్షంబగును పిదప - భావుక మెదవుక్. 143

వ. మీరుమనుజులై జన్మించుటకునిమిత్తంబై నయీవృత్తాంతంబుత్రిమూర్తులకుఁదక్కఁతక్కిన వారికెఱుఁగఁబడకయుండఁగలదు. చయ్యన నింకఁబనివినుండనివారలనని, యప్పటికిఁ దప్పని తోఁచిన మదనుచిత్రప్రవర్తనమునకువగచియంతనట్టిదివ్యవ్యపాయంబునకుఁజిత్తం బునాయిత్తపడనీయక యోగ్యంబగురీతినికాలంబుఁగడపుచుఁదపంబొనర్చుచున్నవాఁడ నీయడిగినప్రశ్నంబులకు సదుత్తరంబులిచ్చితి ననిపలికి యాచిలుకలకొలికి కతఁడుమరల నిట్లనియెఁ. నాప్రకారంబున నావలసగపింపఁబడిన రంభానలకూబరులుమారాడనోరురాక కటకటంబడిపోయియిరువురుననిరి దేశంబులభూభర్తలకుఁబుత్త్రిందునుబుత్త్రికయునై జన్మించి దినదినాభివృద్ధిఁ జెందుచుండ వారికియీవనంబంకురించెనప్పుడు. 144

సీ. వైవికంబుగనొక్క - తతివారలిరువురు - నొకచోటఁజేరితా - మొకరినొకరు
వీక్షించుకొనుటకు - వేళచేకూరుట - యునుదమలోనమా-ననివిరాళి

నొందిరంతటిలోవి - యోగంబువాటిల్లె - నదిమొదలొండొరు-ల్ముదముతోలగి
రేలుంబవళ్లునా - ర్తినఁజెందివెతపడు - చున్నవారింకమే - లొందగలరు

ఆ. వన్నెలాడి! వింటె - కొన్నినాళ్లకులోన । నామనుష్యజనిత - కామకులకు
జరుగఁగలదునమ్మ - పరిణయంబటుమీఁదఁ । బొసఁగు నెల్లగతుల- భోగములును. 145

గీ. చానరో! మతియొక రహ-స్యంబుగలదు । గానియడిచెప్పరాదింక - పైనిఁగొంత
కాలమరిగినఁ దెలియఁగాఁగలవునీవు । పోయెదతెపంబునకు నేను-ప్రొద్దువోయె. 146

చ. అనవుఁడు నబ్బురంబొదన - నంగన యిట్లను నోమునీంద్ర! మీ
కెనమతి గల్గరిద్ధరణి - నింతటిసన్నుత యోగసత్త్వసా
ధనులగుటే నెఱుంగకమ - దంబున నిన్నిటిఁజెప్పఁదంటిలోఁ
గినియక తప్పగాఁదలఁచి - కోక మన్ననఁజేయుఁడాదయక. 147

వ. అనిపలికిన యాకలికి పలుకులకు జటిలుండునగి, చాలుఁజాలుమావంటివారికిఁగోపమెక్కఁ
డిది; సందియంబుగల యర్థంబునెఱిఁగినవారినడిగి తెలిసికొనుటనేరంబేలయగు దీనికింగిని
యుదునే; నావలన నీకుఁజెక్కుసంకటంబులు తటస్థించెఁగదా! యని నేనుమనంబున
వగచుమన్నవాఁడపుష్కరునిళపింపకుంటిసేని నీకీకష్టంబులు సంప్రాప్తింపనేరవు.దానం
జేసి యిపుడిన్నిచిత్రంబులుపుట్టె. కడచినపనికివిచారించుట ప్రయోజనంబుకాదు. నీచరి
త్రంబంతయు నేనెఱుంగుదును. 148

శా. ఓబింబాధర! దైవచిత్రమిదిని - న్నోలాకునొందించెని
ట్లాబన్నంబు తోలంగసౌఖ్యసమయం-బాసన్నమానింకగా
రాబంబొప్పఁగ నీప్రియుఁగలిసి యా-రా! యంచుధాత్రీజనుల్
నీబంధుల్ నుతియింపవర్థిలుము రా-జీంచుకళవభోగముల్. 149

చ. అలఘుతర ప్రవీణులర - యన్మన హేమయుఁబుష్కరుండు నే
యలజడినొంద నీకనిమి - షార్ధములో నినునీదురమ్యని
ర్మలమణి హర్మ్యసీమనిడి - రాఁగలరంతట మేలువాటిలం
గలదు నిజంబునీకుఁ దల-కంబనిలేదిఁక నేనువోయెదక. 150

క. ఆనిచెప్పి పుష్కరుని హే । మునుగని మీరీక్షణమున - మదవతినిరయం
బునఁగొనిచని హర్మ్యముపై । ననువొందఁగఁజేర్చి యరుగుఁడనిశాసించెక. 151

గీ. మంచిదాలాగుగావింతు - మంచువారు । మ్రొక్కిరతనికిఁ దానును - మ్రొక్కిరాజ
తనయయందఱదీవించి-చనియెజటిలుఁ । డాశ్రమమునకుఁ గడుఁదడ-వయ్యెననుచు. 152

క. అంతట హేమాపుష్కరు । లెంతయు సంతోషమును వ-హించిధరిత్రీ
కాంతాత్మజ నిలుసేర్చఁగ । మంతనమొనరించి యపుడు - మహిమదలిర్పక. 153

ఉ. జలరుహగంధి ! నీవు నిము - సంబుకనుగపమోడ్చియుండుమా
వలఁగనవచ్చునన్న నర - పాలకపుత్త్రిక యట్లనేసె; యా
వెలఁదుక హేమ పుష్కరుఁడు - వెంబడిరాఁగొని పోయివే యథా
స్థలమునడించి చూడుమిఁక - జక్కఁగఁగన్నులు విచ్చినావుడుక. 154

క. కనకనిభాంగి యశోవతి ! తనమేడం దేరుటెఱిఁగి - తగవారికివం
దనములొనరించె నంతట ! వినితను దీవించిచనిరి - వారుముదముతోక. 155

ఉ. అంతటఁదాను వీడిచని - నప్పటినుండియు వర్తమానమొ
క్కింతయుఁ దామెఱుంగకి యి - దేమియశోవతి కానరాదునేఁ
డింతటిలోన నెందరిగె - నేర్పడదంచుఁ దలంపనెచ్చెలుల్
సంతసమొందజేఁడ జని - సర్వము వారికిఁజెప్పెదప్పకక. 156

క. వినివారలు నివ్వెఱపడి ! మునువినియుం గనియు నెఱుఁగ - ముబలీ! యీవిం
తనుమించిన వింతను, యే !, మనఁగాదగు వినినగుండె - లదరెడుమాకుక. 157

క. తలఁపఁగఁ బసిదానవు వెఱఁ ! దలఁగిమముక విడిచియెటుల - నైర్ఘ్యంబున న
ప్పలుగాకి మాయసిద్ధుని ! పలుకులువిని పోయితమ్మ - భ్రమపడితరుణీ! 158

క. కమ్మనిమాటలు నెప్పిన ! నమ్మఁగాఁబనునె? పరజ-నంబులనుడువుల్
మమ్మేమరించి యెవ్విధిఁ ! గిమ్మనకరిగితివి చెపుమ-కృత్యముగాదే? 159

వ. అనిపలుకుచుండ నందుమఱికొందఱు కప్పురగంధు లాపుష్పంధయ్యాణిఁజూచియిట్లనిరి.

సీ. ఎంతసాహసమెమా - కిదియిట్టిదనితెల్ప - కరుగంఁగఁబనసనేనీ - వనియెనొకతె
భూకాంతుఁడేమను - నోకదాతెలిసియం - చడలుచుంటిమిగదే - యనియెనొకతె
క్షణములోనందఱి - కనులుమూసితివెంత - కైనఁజాలుదువునీ - వనియెనొకతె
మాయసిద్ధునికల్ల - మాటలునమ్మఁగా - నగునెయాలోచింప - కనియెనొకతె

గీ. యాగనీకెంత నైర్ఘ్యమే-యనియెనొకతె ! యబల! యింకెన్నఁడిటునేయ-కనియెనొకతె
వనటఁగొంటిమిగదవె మే-మనియెనొకతె ! నినుఁగనుటచేత బ్రతికితి-మనియెనొకతె.161

క. ఈరీతి సఖులుతోఁచిన ! తీరునపచియించుచుండఁ - దిన్ననుదువ్రల
న్వారల వైరస్యంబును ! వారించి ముదంబుఁబూన్చి - వనితామణితాక. 162

ఉ. మంచిగ వారిమూలమున - మాతకుఁదచ్చరితంబునాత్మలో
మించినహార్ధ్యము న్వలపు - మీఁదటి కార్యవిధానకీర్తిఁజె
ప్పించిన నాలకించికడు - భీతియు నచ్చెరుపాటునొంది తె
ల్పించెను భర్తయందగు వి-వేకులనయ్యెడఁ బంచిసర్వముక. 163

శా. ఆవృత్తాంతము భూవిభుండువిని యఁ - త్యాశ్చర్యమగ్నాత్ముఁడై
కావింపందగు నట్టికార్యమును సం - కల్పించి శీఘ్రంబుగా

వైష్ణవోత్తములకు సుధీవరుల నా - థ్రవాతముఁ బంధులకు
దానేఁబిల్వఁగఁబంచి తెల్పెఁగడుచి - త్రంబైన యాఖ్యత్తముఁ. 164

క. ఆదివిని వారందఱు మే । మిదివఱకును వినియెఱుంగ - మిట్టివిశేషం
బిపు డూతనమునిరి విభుం । డెదిక ర్తవ్యంబు తెలుపుఁ-డీ! యనియడిగెఁ. 165

చ. అడిగినవారిలోన ఘను - లైననుధీమణులలో నరేంద్ర! మ
మ్మడుగఁగనేల? నింకభవ - దాత్మజగోరిన రాజపుత్త్రుని
ప్పుడు దడవంగనేమిటికి - భూరియశుండపు గావెనీవుయా
పడఁతుక వాంఛఁదీర్చుట కు-పాయము లెవ్వియులేవె చూడఁగఁ. 166

చ. తరుణికిఁ బెండ్లిసేయుటుచి - తంబగుకార్యముగానఁబూని స
త్వరముగదేశదేశములఁ - దప్పకసఁబ్బటకోటిచేస్వయం
వరమునుజూటబంపు మెఁగి - నత్తుఁభూవరులెల్లనందు సుం
దరివరియించుఁదావలచు - ధాత్రిపునింద్రమదంబు మీరఁగఁ. 167

క. వారలలోఁ దనమానస । చోరుఁడు లేకున్నఁదగిన - శుభమూర్తినిఁదా
మోకని వరించుఁగమది । వారిజముఖి నతనికొసఁగి - వడయుముకీర్తిఁ. 168

క. ఖ్యాతిగుయోచన యటువై । మఱిదోచిన లాగొనర్పు-మా ! యనుటయు రా
జీదియే మేలని చారుల । ముదమునఁ జూటంగదేశ-ములకుంబనిచెఁ. 169

ఆ. సకలదేశములకుఁ - జనిరాజసేవకు । లచటనచటఁదప్పఁ - డంవరంబు
జరుగఁబోవునట్టి - సమయంబుఁదెలియంగఁ । జూటివచ్చిరపుడు - సంతసమున. 170

వ. అంత. 171

చ. సారదినిలోకులెల్లను య - శోవతిరూపవిలాస సద్గుణో
త్కరములు సన్నుతింపవిని - కర్ణోనఁగాఁదతీవేచియున్నభూ
వరులుచెలంగి యచ్చటికి - వచ్చిరనేకులు కాంతనారయఁ
బొరసెను పుణ్యమిప్పుడని - భోరనఁగా విభవప్రయుక్తులై. 172

సీ. ఎచ్చోటఁగనినమ - త్తేభదానోదకా - ర్ద్రోష్మపరాగక - ర్దమతలంబు
లెచ్చోటఁగనినబా - ష్పాకదేశజాతాశ్వ - సంబద్ధరమ్యకాం - చనరథంబు
లెచ్చోటఁగనినంద్ర - యీతనుద్యుతినిరో - ధశ్వేతకేతుచ - త్రప్రజంబు
లెచ్చోటఁగనినన - రేంద్రసందోహాభి - రామవిభూషణ - రత్నరుచులు

గీ. నతిశయించెను తత్పురి - నాస్వయంవ । రావలోకనకుతుకయు - తాగతావ
నీవరస్తోమ విభవప్ర-భావసిద్ధిఁ । బరఁగుటనుడేసి కన్నుల - పండువుగను. 173

వ. అసమయంబున. 174

ఉ. ఏలితాంగి రాజనుత - నింటికిఁదేర్చెనో యూలతాంగితా
మేలొనరింపనెంచి తతి-మేకొనెనేఁడని పుష్క-రాఖ్యుఁడో
వేలుపుగాణకా విధము - వేచనితెల్పె నతండుఁదత్క్రియా
లాలనుఁడై యశోవతిత - లంపాఁడఁగూర్తును పొమ్మునీవనెఁ. 175

వ. అనిచెప్పిన ననంతర వృత్తాంతంబునుఁ జెప్పుమని యగుటయును. 176

శా. జ్ఞానానంద మయస్వరూప ! ఘణిశా - జక్ష్మాధరోత్తుంగ శృం
గానూనో పరిభాగనిర్మితమనో - జ్ఞాగారమధ్యోన్నత
స్థానస్థాపిత రత్నపీఠ ! పరిఘ - ద్ధస్వాంత ! శాంతిప్రదా !
మానీంద్రార్చిత ! పద్మనాభ ! యలమే - ల్మంగామనోవల్లభా ! 177

క. వనజ వనజావతారా ! । ఘనరస ఘనరస నుపర్వ - గజరుచిరయశా !
ధనద ! ధనదసఖివందిత ! । యనఘా ! యనఘాంగ ! శార్ఙ్గ - హస్త ! సమస్తా ! 178

నుగఁదివృత్తిము.

కేసరీంద్రవిక్రమా ! నృ - కేసరీస్వరూప ! గో
త్రానుపర్వనేవ్య ! భవ్య ! - దాసవాంఛితప్రదో
ల్లాస ! నుస్మితాస్య ! రాస - లాసకప్రధాన ! మం
గాసమేత ! పావనా ! ను - గాత్ర ! లోకజీవనా ! 179

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వళర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్ర్రి,
నుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ బంచమాశ్వాసము
సంపూర్ణము.
శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

షష్ఠాశ్వాసము.

క. శ్రీ లోకత్రయపూజిత ! పాలస్త్యసమాశితాంఘ్రి - పంకజయుగళా !
లీలానతాగ ! వేంకట । శైలోపరివాస ! భక్త - జాలోల్లాసా ! 1

వ. దేవాయవథరింపుము—నద్దుణగణవిశారదులగు శౌనకాదులకున్నతపుణ్యకథాశతాంక సూతుండగు సూతుండిట్లనియె. నవ్విగ్గంబునఁ గనకపురాధీశ్వరుండు నిజాత్మజా స్వయంవరంబుఁబ్రకటించి, తదుత్సవవిలోకనాగతరాజలోకంబునకుఁబ్రియంబొసఁగఁ దగినవిడుదులుచూపి, విడియింపనర్హులగువారినినివారించిన, వారలత్తెంగనఁగావించు చుండి రట్టిసమయంబున నట్టిపురంబున. 2

క. తటుకున నాఁడొకసంయమి । నిటలాక్షుఁడనంగఁదగిన - నిర్మలతరవి
న్ఘటతేజో మయదేహుం । డెటనుండియొ పిలిచినటుల-నేతెంచిపురిక్. 3

మ. రమణీయోపవనాంతరంబునఁగడిక్ - రాజిల్లుకాసారతీ
రమునంబ్రోదిగనొప్పు రమ్యగహనా - రక్తాంబుజపార్శ్వంబునక్
గ్రమకస్తోమముచెంత మేలగుకుడుం - గశ్రేణికిక్ మధ్యభా
గమునంజొంపపుఁ బొన్ననీడఁజలువల్ - గావించు పూఁబాన్పునక్. 4

క. నిరశనుఁడై పంచశర । జ్వరతాప మ్లానవదన - జలరుహాఁడగుచుం
బొరలుచుఁ బలుమరును మనో । హరియగు ముద్దియనుదలఁచి-యతిదైన్యమునక్. 5

ఉ. ప్రక్కనుపుష్పతల్పమునఁ - బండినవీన మనోహరాకృతిం
జక్కనికన్నులక్ మొగిచి - శాంతముగా నిదురించువేళనే
నక్కునఁజేర్చి ముద్దుగొన - నైతిని మేల్కొనఁజేయనైతిఁజేఁ
జిక్కినదక్కునే ప్రియముఁ - జెందికొనంగ నసహ్యఁడెంచినక్. 6

క. అనివగచి మాటిమాటికిఁ । దనవలచిన సుందరాంగి - తగఁగన్నులఁదోఁ
చిన భంగినైన కలవర । మునుఁజెందుచు బాళిమించి - ముదమేదిమదిక్. 7

సీ. తనసహధర్మచారుఁడుమం - దటఁజేరితాల్మికి - మూలమావిషయము - ల్మ్లేచ్ఛటింపఁ
గడుఁగూర్చుచెలికాఁడొ - కండుమెల్లగఁదాళ - వృంతంబుఁజేకొని - విసరుచుండ

విడువకనిరతంబు - వెంటనుండుహితుండు - తాపోపశమనకృ - త్యములొనర్పఁ
బ్రేమరెట్టింపవ - ర్తించుమిత్రుఁడువేంఁడ - మెక్కి-వాడినపాన్పూ - జక్క-నేయ

గీ. యట్టికార్యంబులెల్ల ని-క్కట్టుగాఁగ। బుద్ధిదోఁచినయల్లక - పూర్వవిరహ
వేదనార్ణవ భీకర - వీచికాప । రంపరలనురియుచునుండు - రాజసుతుని. 8

క. స్థితిఁగన్గొని యమ్మునిమది । నతనిశుభాకృతినిమెచ్చి - యంగజుమహిమన్
నుతియించుచు నటకుంజని । చతురత నాశీర్వదించి - చక్కని నిలిచెన్. 9

చ. నిలుచుటెఱుంగ కతులను-నిబ్బరపుందమిమోడ్చియుండియా
పలఁగనువిచ్చిచూచి మును - వచ్చినయప్పుడ మీరలిందఱుం
దెలుపకయుంటికేల? యని - దిగ్గునలేచి సమస్క-రించిమి
త్రులయపరాగ మిప్పుడిది - దూరకుఁడాతడనయ్యెనంచన్. 10

క. కోపంబులేదుమాకున్ । నీపయిఁబంచాస్త్రబాణ - నికరానలకీ
లాపరితప్తుఁడవగుటన్ । బ్రాపింపదు బుద్ధియొండు - పనుల కెఱుఁగుదున్. 11

క. అనినగుచుం బలికినముని । తనలాగుం దెలిసెనని వి-తర్కించిరయం
బున నుపవిష్టునిఁజేసి స । వినయోక్తుల నిట్టులనియె - విజయాశ్వుఁడొగిన్. 12

శా. ఓయయ్యా! యెటనుండివచ్చెదరో యెం - దోయాశ్రమంబిత్తఱిన్
మాయోగంబున దర్శనంబొదవె బ్ర - హ్మప్రాయులౌమీకునేఁ
జేయంగాఁగల కార్యమెయ్యదియొకో - శీఘ్రంబుగాఁబల్కుఁడా
సేయంబైన ససాధ్యమైన సగునా - యిష్టంబుదీర్తున్ సుడిన్. 13

క. నాప్రఁదువిని యాసంయమి । నీవెంతటి కైనఁజాలు - నేర్పుతివైనన్
లేనడినే నడిగెడిదియుఁ । గావింపఁగ వలసినదియుఁ - గలుగదొకండున్. 14

క. నాయాశ్రమస్థలంబును । నాయోన్యతయుం బ్రతిష్ఠ - నడవడినీకే
లా? యడుగ; జెప్పినంతనె । చేయంగలదేమికలదు - చెప్పుము? కుమారా! 15

వ. అనినవిజయాశ్వుండతనింగనియనఘా! సత్యంబదియట్టిదియ,యనిపలికియడుగుటఁజాలించి
సముచితంబులగు నితరవిషయంబులఁగొంతవడిసంభాషించుచుండి, ప్రస్తావవశంబునఁ
దనచరిత్రంబునుసాంతంబుగావివరించి, నేనిట్టిమర్దశనుభవించుమన్న వాఁడనేమిసేయు
దుననిదైన్యంబుగాఁబలికిననతనికిమునిపరుండిట్లనియె. 16

క. నేనాత్మదృప్తిచే ము । న్నేనీచరితంబుఁజక్క - నెజిగితిఁజెప్పం
గానేల నీదుదైన్యము । మానించిపోవచ్చితింగు - మారా! వినుమా! 17

వ. మదీయతపోమహత్త్వంబుచే నంబరమార్గంబున హిమవంతంబుఁజూచుశోరికంజనుచుండి
నీయుపవనోపరిభాగంబునకరుదెంచి నీవిచ్చోటపల్లవతల్పంబునశయనించి యలయుచుం

డుటయుఁ బెక్కు-డ్రక్కుపెక్కువిధంబుల నీకుశుచారంబు లొనరించుచుండుటయుఁ గాంచి, నిమిత్తంబెయ్యదియోయని యోచించి యోగదృష్టిప్రభావంబునవృత్తాంతంబు తెలిసికొని, నామనంబునఁగనికరంబుజనించుటండేసి నీయడరుచూచ్చిపోవఁదలఁచి నేని పుణీటకుంజనుదెంచితి. రాజపుత్రీకా! నీవింకశుచంబునొందఁగలవ్రఁ. వగపువీడ్నైర్ఘ్యంబ వలంబింపుము. 18

వ. అనికకపాలనుండి యొక - యద్భుత సౌరభపుష్పమాలికక్
గొని, యిదిదేవసూనతతిఁ - గూర్చినదామము కంఠమందుఁదా
ల్చిన శుభములొబ్బసంగు మదిఁ - జింతలడంగు మహాత్ముఁడొక్కరుం
డనుపమమంచుఁజెప్పి ప్రియ - మారఁగనిచ్చెను సుమ్ము దీనినిక్. 19

గీ. దీనినన్యుల కొసఁగరా - దైన నిపుడు । కనికరముమించె నీయెడఁ - గాననిచ్చి
పోఁదలంచితి నాకిట్లు - బుద్ధివొడమె । నిదిగో! కైకొను మెదవుని - క్షసిద్ధి. 20

వ. దీనిందొలుతధరించునపుడొకనియమంబుగలదు. ఎట్లనిన, శుచియైకానితాల్పరాదు. కావున శీఘ్రంబుగా నీవిచ్చోటఁగలకమలాకరంబునశిరస్నానంబుఁగావించి ధౌత వస్త్రంబుఁగట్టి భక్తియుక్తుండవై సూర్యునకునమస్కరించి యటుపిమ్మటనీదండన్న కంఠంబుననలంకరించుకొనుము. దీనిప్రభావవిశేషంబులనయభీష్టంబుసిద్ధించునిదిసత్యం బని యాశీర్వాదపూర్వకంబుగా కుసుమహారమునతనికొసంగి చాలఁదడవయ్యెనేనింకఁ బోయెదననిచెప్పి దిగ్గునమించిపొద్దమించి నిజేచ్ఛంజనియెనంత. 21

చ. సరగుననుండుచోటున నె - సంగడికాండ్రను నిల్పియొక్కఁడే
యరిగి ముపంబుమీఱు ముని - యానతిలాగునఁజేసిదండఁగం
ధరమునఁదాల్పనించి యటఁ - దామరసాకరమందుఁ జొచ్చి భా
స్కరునమనిక్ స్మరించియుద - కంబులలో మునిఁగెందటాలునక్. 22

మ. అతఁడభ్భంగిమునింగిలేచి కనఁగా - నాశ్చర్యమాశ్చర్యమా
తతదివ్యాంబరణాంబర ప్రసవసం-ద్దామాంగ రాగాద్యలం
కృతుఁడై నవ్యసుగంధబంధురమనఃక్లేశాపనోదానిలా
ద్భుతమా నొక్కమహామనోజ్ఞమగు క్రొం-బూఁదోటయందుండెనాక్. 23

గీ. అంతలోనవ్విధమున వ - జ్రాకరంబు । తనయెఱుంగని యొకపురం - బునకుఁగేలని
పుష్పవాటికయగుటయు-భూషణాదు । లపుడు తనకొదవుటయును-నతఁడుకాంచి. 24

క. ఇదియేమిమాయయెూ తెలి । యదు నాఁడంగనముఁగూర్చి - యలయించినలా
గొదవెనిపుడునాకీమా । రెదసేయునొదైవగతికి - నేమనవచ్చుక్. 25

క. పిలువని పేరంటమునకు । వలెమునియరుదెంచె నతఁడు - వచ్చినదారిం
దొలఁగిచనకనాకొకపూ । వులదండక్ జేనొసంగి - పోవఁగనేలా ? 26

ఉ. మాయతపస్విమాట నిజ - మాయతఁడింపుగఁబల్కినట్టియా
ప్యాయన భాషణంబులకు - హర్షముఁ డెందితి నమ్మి నేమనెక్
మాయురె! యెంతఁజేసిచనె - మార్గమునం బయిఁబోవువాఁడు తా
నీయెడ కేగుదెంచి ; యిఁక-నెట్టి విచిత్రములాపహిల్లునో ? 27

క. మునిరూపంబునవాఁడగు । మునుపటి దుర్దృష్టదైవ - ముకటా ! ననుఁదా
రొక్కనిమరల నలంపఁగఁబూ । నెనుగాఁబోలుం బలంప - నేఁడిభ్భంగిక్. 28

క. అతఁడే కారణమింతటి । వెతకును; జేయంగఁబగిన - విధితోఁపదుయీ
ప్రతిలేని భూషణాంబర । తతులాదిపుట మాయగాక - తథ్యంబగునే ? 29

క. అనినిన్నెఅయును సంశయ । మున దనమానసములోన - ముప్పిరిగొనఁగా
మనుజేంద్రనందనుఁడునిలి । చినవోటనె నిలిచియేమి - సేయుదుననితా. 30

క. ఆటునిటు దిక్కులుగనుతెఱఁ । నటఁబుష్పంబులను గోయ - సరుదెంచిన యు
త్కటగజయాసలు కొంచెఁ । దుటఁదోఁచినఁ గరిగివారి - తోనిట్లనియెఁ. 31

ఆ. ఇంతులాగ ! మీర - లెవ్వరెవ్వరిదియీ । పూవుఁదోట? యిచటి - పురికినామ
మెద్ది? దీనికధిపు - డెవ్వఁడు ? పేరేమి ? । తెలియఁబలుకుఁడెల్లఁ - దేటపడఁగ. 32

చ. అనవుఁడువారు వింతపడి - యాగ ! యిదేమి విచిత్రమమ్మ ! యీ
తనివచనంబు; లిట్లుకల - దా ! యిపుడీపురికేగుదెంచి తా
మనలఁబురంబు పేగడుగ - మారిక నేమనవచ్చు నిట్టి వా
రునుఁగలరే ? ధరిత్రిఁజతు - రుండితఁడెన్నఁగ నెల్లభంగులక్. 33

వ. ఇవిచాతుర్యంపుమాటలుగాక మతియేమగు ? మనలఁబలుకరించుటకిదియొక సాకుగల్పిం
చుకొనియెంగాఁబోలుననియెండొరులు మొగంబులుజూచుకొని ముసిముసినగవులునగుచు
న్నవారియందొక్కఁ డొక్కులాఁడితక్కుపూఁబోడులంగని యితఁడుకడుసౌందర్యంబుఁ
గలవాఁడు. మిక్కిలియౌర్యుండై కనుపట్టుచున్నవాఁడు. ఇతనిశుభలక్షణంబులుచూడ
రాజపుత్రుండుగాఁదోఁచుచున్నది. యెట్లైననయ్యెఁదానై మనలఁబలుకరించియడిగినపుడు
చెప్పకుండుటపాడిగాదని, యతనిఁజూచియిట్లనియె. 34

క. వినుఁడీపట్టణమునకుం । గనకపురాహ్వాయముదనరు - ఘనుఁడగు శశిబిం
దునకేంద్రుఁ డేలుదీనిక్ । జనవందితుఁ డతఁడురాజ - చంద్రులలోనిక్. 35

క. అతనికిఁగల దొకపుత్రిక । శతపత్రాంబకుని సతికి - సరియగులోక
స్తుతరూప భవ్యలక్షణ । యుతయయది లేరెందునట్టి - యువతులుజగతిక్. 36

మ. ఇదియూజవ్వని పూవుఁదోటనుమి ! తా-నిచ్చోటికిక్ వచ్చి స
మ్మదలీలక్ విహరించుచుండుఁ జెలిమి - స్మమ్మందఱుంగూడి యీ

మదిరాక్షీమణి సుస్వయంవరమసా - మ్యాఁబై ప్రవర్తిల్లునే
డిది మీకుందెలియంగరాదె? నృపులిం - దేతెంచుచున్నారొగిన్. 37

ఆ. ఆమహోత్సవమున - కేమేముసరములు | గూర్చుబూలఁగోసి- కొనుటకిచటి
కరుగుదెంచి నార-మెరులిందుఁజొరరాదు | తెలియరే మొమీరు-తోలఁగిచనుఁడు. 38

వ. ఇదిభూపాలునిశాసనంబనిచెప్పి, యశోవతిలావణ్యవిలాసవిశేషంబులును, విచిత్రంబైన యాకుసుమగాత్రిచరిత్రంబునువివరించియాయె మ్మెలాఁడియతనితోమఱియునిట్లనియె. 39

గీ. ఉవిదకోరినపురుషుఁడెం-దుండుటయునుఁ | నెఱుఁగఁజాలక శశిబిందు - నృపతిదాస్వ
యంవరముఁ జూటఁబంచెత-ద్గర్భమిటకు|రాఁగలఁడు చూచివరియించు-గమణీయనుచు. 40

క. జాగయ్యెను మాకిచ్చలు | వేగమపోవలయు మేము - విరులంగొనియిం
దోగితము కాదుమెఱఁగుట | బాగగువిచ్చేయుఁడటకు - పసునడిమీఱన్. 41

వ. అనిపలికి వానితనిచే ననుజ్ఞంగొని పురంబు జొచ్చి యరుగుసమయంబున నొండొరులు తమలోన. 42

ఉ. ఈనవమస్మధాంగుని మ - హీస్థలిలో సృజియించియొక్కొ-ల్ల
జ్ఞానిధియంచు నెంతయును - గన్నుతిఁగాంచె విధాత్రుఁడింతితా
వీనివరింపఁగాఁ దగఁజే! -వీనినిమించిన సుందరాంగుఁడెం
దైనగుల్గునే? యితఁడె - యాసొంపొయంగనగన్నదానిసిన్. 43

గీ. దైవమీతని నేదయుఁ - దలఁచియిపుడు | మన నరేశ్వరుపుత్రికి - మగనిఁజేయ
వలయు, నట్లయ్యెనేని సు - వర్ణమునకుఁ | బరిమళంబు ఘటిల్లిన - ట్లంగినొప్పు. 44

వ. అనిప్రశంసాలాపంబులు బలుకుకొనుచుంజనిరయ్యవసరంబున విజయాశ్వుండాయువ తులవలనఁ దానువినివృత్తాంతంబంతయుంచనకుసంబంధంబగుయుద్ధంబుగాఁదోఁచిన, యోజించి, తలఁపనితలరపుగా మునియొకండరుదెంచి పుష్పమాలికనిచ్చుటయు, జలాశయంబునిమిషకాలంబునకునుమవాటికయగుటయుఁ, దానుకనకపురంబనుపట్టణముచెంత నుండుటయునిత్యాదివిశేషంబులుతలఁచి, దైవమాయకుమిగులనాశ్చర్యమొందుచు నింక నెట్టివిశేషంబులువొడమునోచూచెదంగాకయనినిశ్చయించిసందర్భంబులంబట్టి తానువల చిన యమ్మెలాఁడియమ్మహీకాంతాత్మజయెయైయుండునొకో, యనిసంశయించి, తదీయస్వయంవరమహోత్స వాలోకనాభిలాషయతిశయింపనచ్చోటువిడిచినగరంబునఁ బ్రవేశించియప్పుడు. 45

మ. కనియెన్ వాసవ నీలకల్పితగవా - క్షస్తంభ మాణిక్యకు
డ్య నభోమండలచుంబితాగ్రమణి హ- ర్మ్యగ్లౌశిలాగోపు రా

భినుతానూననువర్ణమంటప లస - ద్విఖ్యాతనానానుర
త్ననికాయస్థగితాభిరామ గృహయు - క్తంబైనయామేల్పురిక్.

46

గీ. కాంచివిజయాభ్యుడానఁబ - కలితుఁడగుచు । నచ్చెరువునొందిదైవమా - యాప్రభావ
మనవలయఁగానియొండుగా - దన్యమైన । నింతలోనిచ్చటికిఁజేర - నెవ్వఁడోపు. 47

ఉ. హెచ్చినమోహవేదన స - హింపఁగలేక తపించుచుండఁన
క్లేచ్చెరఁగావఁగాఁదలఁచి - నేఁడిటుదైవము మానివోలెఁదా
ఏచ్చి నిమేషమాత్రమున - వాంఛనుదీర్పఁగనేమొతెచ్చె న
న్నిచ్చటికిక్ ఫలాఫలము - లెప్పటికెట్టివో కానవచ్చునే?

48

వ. అని తనలోఁదానుతలపోయుచు, నచ్చోటంగల విశేషంబులఁబరికింపుచుఁ గొంతవడి యటునిటుంబరిక్రమింపుచుండి, పిమ్మట స్వయంవరోత్సవాలోకనకౌతుకాయత్తచిత్తులై, ముహూర్తసమయంబు సమీపించెనని బహువిధాలంకృతదేహులై కడువడిం జనుచున్న రాజసమూహంబుతోడంగలిసియరిగి, యనల్పశిల్పికల్పనాభిరామంబును, మణిగణస్థగితశాతకుంభకుంభసంభృతస్తంభశోభితంబును, రమణీయగారుత్మతమణికీలితమకరతోరణాలంకృతంబును, సురుచిరహరినీలనికరనిర్మితతరాతరవాతాయనసముదయవిరాజితంబును, మనోహ్లాదకరపరిమళమిళిత మందమారుతప్రసారణకలితంబును, నరేశ్వరసమూదయోపవేశార్హ్య వివిధరూపప్రకల్పితరత్నపీఠవితానభానుగంబును, రాజన్యసందోహాలంకృతవిభూషణజాలజాతనిరుపమానప్రభా పరిపూర్ణంబును, విశాలంబునునగు కల్యాణమహాకూటంబుంబ్రవేశించి, యటవేచియున్న సచివపుంగవుండురాజానుమతిఁబూని భయభక్తివినయవిధేయతలెసంగనొసరించిన సత్కారంబులఁబరితృప్తినొంది తోడనుండువారలుందానును సుచితాసనంబులనలంకరించియున్నంత భేరీమృదంగాదినానావిధవాద్యఘోషంబులమిన్నుముట్టుచుండె. నాసమయంబునఁ గనకపురాధీశ్వరుండుసంతసంబెసంగఁ దనపుత్రికందోడితేరఁదగువారలబుఁ దెంచిన.

49

చ. సులలితమందగామిని యశోవతియై తనఁజిత్తమందునే
వలచిన రాజనందనుఁడె - వల్లభుఁడౌనని పల్కెమానిము
న్నలఘుతర ప్రభావయుతుఁ - డమ్మహనీయుఁడు సెప్పినట్టియా
పలుకుఁదలంపఁ బొల్లగునె? - భానువిభుల్లతిఁ దప్పిపోయినన్.

50

ఆ. సకలదేశవరులుఁ - జనుదెంచియున్నవా । రిచటికంచువింటి - నిపుడురాజు
లెల్లగరుగుఁదేర - హృదయేశ్వరుఁడెల । రాకయుండు? దెలియ - రాదునిజము. 51

ఆ. వచ్చియుండెనేని - వరియింతుఁగనుఁగొని । మనుజపతులయందు - మత్ప్రియుండు
గానరాకయున్నఁ - గామాగ్నికర్పింతుఁ । దనువు, నోరులన్ల - ననుచుఁదలఁచి. 52

వ. మనోజ్ఞానర్ఘాంబరరత్నాభరణంబులుధరియించి పరిమళకలితాంగరాగప్రసూనమాలికాదులంగైచేసికొని, మేఘంబులనుండివెలువడు క్రొక్కాఱుమెఱుఁగుదీఁగెయుంబోలె నిజహర్మ్యంబుననుండివెలువడియలంకృతాంగులైనసఖీజనంబులుపరివేష్టించిచనుదేరనృపాలసందోహంబున్నరమణీయకూటంబుననుంజనుదెంచుచున్నసమయంబున. 53

సీ. తెలిఱెక్కతుదనాటి - నెలనుమించఁగఁజాలు - గోముఁగల్గినముద్దు - మోముతోడ
దేనెచేతులగుంపు - తోనెనయైయెప్పు - కొమరైనయట్టిముం - గురులుదనర
నైదుకన్నులవాని - యాలినిఁబోలిన - సుందరాకారంబు - శోభిలంగ
నిరుపండ్లనిరసించి - పరిహాసింపఁగఁజాలు - బెడఁగుఁగల్గినచిఱు-నడలుపొసఁగ

గీ. నొక్కవిరిబోణి యెటనుండి - యొక్కొయపుడు । ననితముంటల దిగ్గన - ఐచ్చినిలిచె
మేదినికిడిగివచ్చిన - మించుభాతిఁ । గరముఁరాజిల్లు మణిశిలా - కయునువోలె. 54

చ. అటుచనుదెంచి వింతపడి - యట్టెకనుంగొనుచున్నయట్టియా
కుటిలవినీలకుంతలను - గొబ్బునఁగౌఁగిటఁదేర్చి కాంత ! నీ
విటులనెయుంగనట్లుకనె - లేల ? ననుక్ మఱువంగనౌనె ? ప్రా
కటవిభవప్రమత్తులకుఁ - గల్గవొ పూర్వవివేకసఖ్యముల్. 55

క. దుర్గనుడినుండి యంబర । మార్గంబునఁదెచ్చి నిముస - మాత్రములో నీ
దుర్గతిదోలంచి యీయం । తర్గేహముఁజేర్చినట్టి - దానను హేమక్. 56

క. ఆడియాలముఁ జెప్పితిఁగద । పడతీ ! యిపుడైనగుఱుతుఁ - బట్టితివెననుక్
నుడువుమనుటయు యశోవతి । కడుసంతసమొంది యపుడుం-గారవమొప్పక్. 57

క. వదనముఁజేసి తొల్లిటి । చందముగా కిపుడునీదు - సౌందర్యము మిం
చెంచెలియలేక నాలో । సందేహము గదిరిపలుకఁ - జాలకయుంటిక్. 58

క. నేరముగ నెంచకనవుఁడు । నారా ! నీమీఁదగోప - మడరునె ? మదిఁబూ
జారిపయిఁ గినియుదేవత । కోరీతింజరుగుఁబూజ - లిల ? ననినగియెక్. 59

ము. గనినంచానును నవ్వి రాజసుత, పుణ్యంబెట్టిదోకానినేఁ
దగువేళంగనుఁగొంటినిన్ను నినుసంపర్శించుభాగ్యంబుయే
వగఁదీకొనునో యింకనంచుమదిలో - భావించుచుంటింజుమీ !
భగవంతుండిపుడిందుఁదెచ్చెను తగం - బ్రాప్తించె నాకోరికల్. 60

క. కృపవీడకు మునిపలికిన । నిపుడెట్టికిఁ బయనమైతి - వెటఁగింపవెయేమో
చపలాక్షీ ! యనియచ్చర । విపులాధరకుచయడిగెను - వేడుకమీఱక్. 61

వ. ఇట్లడిగిన యచ్చరమచ్చకంటింజూచి విలాసవతియగుయశోవతి తానుకాళికాలయంబునుండి గృహాంబునకుండేరిన పిమ్మటంజరిగినవృత్తాంతంబంతయుందెలిపి, మదీయజన

కుండు నేఁడుస్వయంవరముహూర్తంబు నిర్ణయించియున్నకతంబున సకలదేశాధీశ్వరులను సనుదెంచి తదర్థంబునిర్మింపఁబడిన రమణీయంబగుకూటంబున సమావేశమై యున్నవారు. తండ్రియానతిపుడమ్చ్చోటికిఁబోవుచున్నవానను. ప్రయాణంబై నసమయంబునం దొలుత నీసందర్శనంబుగలుగుటజేసి యింకనాయభీష్టసిద్ధికాఁగలదు. 62

క. అనిపలికిన హేమతగఁ । వినిమోదముఁజెందియనియె - నెలఁదిరొ ! యిదినే
నునునెఱుఁగుదునైనను నే । మనియెదవో చూతమనుచు - నడిగితినిన్నఁ. 63

వ. నేఁడు నీస్వయంవరమహూర్తంబునిశ్చయింపఁబడియుండుటనెఱింగి నేనుత్వరితంబుగాఁబుష్కరునిపాలికింజని, యతనికీవృత్తాంతంబుఁదేటపఱచి, భవత్ప్రియుండగురాజకుమారునిచ్చోటంజేర్పుమనియు, నాలస్యంబొనరించిన మిక్కిలిదప్పుననుండువాఁడగుటంజేసి యింతటిసవిూపకాలంబుననిర్ణయింపఁబడియున్న లగ్నమునకురాఁజాలక యతండొకవేళ బ్రయాణంబుగాకుండునేమోయనియనటులనయ్యె నేనియతనికై నానాకష్టంబులుం జెందిన యశోవతియభీష్టసిద్ధిగాకపోవుననియు, కోరికసమకూఱకున్న బ్రాణంబులఁబాయుఁగాని యూచానయన్యులవరింపదనియు, నుగుణవతియైన యాయశోవతికింబ్రియంబొనర్పుట మనకుగర్తవ్యంబనియుఁ బ్రబోధించిన, నతండునామాటలాలించి, యేతత్కార్యంబునొనర్పుటనీకుంబోలె నాకునునావశ్యకంబగుంగావున, నదుపాయంబుఁజింతించి రాజపుత్త్రినిఁదప్పకలగ్నకాలంబునకుం గనకపురంబుఁజేర్చెద మదీయప్రభావంబును నీవెఱుంగనిదానవుకావుగదా ! నామాటనమ్ముమనిపలికినని, విచిత్రంబగు నొకతంత్రంబున నీమనోహరునిచటికింజేర్చి, యావింత యుదంతంబంతయు నాతోడవచియించిచనియె. నీకీవిషయంబుఁదేటపఱచిపోవఁదలంచి నేనిపుడిచ్చోటికింజనుదెంచితి నిపుడురాజపుత్త్రుండు స్వయంవరకూటంబునన్నవాఁడు. నీయందుమాకుంగలప్రియంబుకతంబున నీకుంప్రత్యుపకారంబుగా మేమిరువురమును నిట్టికార్యంబుఁజేయసమకట్టితిమి. నీకింకశుభంబగలుగుఁగాక. 64

క. ద్విరదనిభయానచనికని । వరియింపుము వలచియున్న - వానిఁబ్రీతిఁ
బరిణయమై నీవతనినిఁ । గరమొప్పఁగఁ గూడిసుఖము - గనుమనయంబుఁ. 65

క. అనిచెప్పి మోదమున దీ । వనలోపలఁగి వియచ్చరప్ర - వాళాధరత
క్షణమతిరోహితయయ్యెం । జనియెయశోవతియురాజ - సభకుఁ బేడ్కఁ. 66

సీ. హంసయానలతాంగి - యనిమాచువారలే - కరిరాజగామినిఁ - గాఁదలంప
వనజాతముఖికాంత - యనిచూచువారలే - పూర్ణచంద్రాస్యఁగా - బుద్ధిసెంచ
నజ్జలోచనలేమ - యనిచూచువారలే - సారంగనేత్రఁగా - సంశయింప
నళికులాలకభామ - యనిచూచువారలే - హరినీలకురుళఁగాఁ - బరిగణింప

గీ. వినుతఫక్కి-నిమూర్తి భ-వించివచ్చు । రమ్యతరమైన శృంగార - రసమనంగ
సఖులునేవింప నెఱనీటు - సొరుమీఱ । నొనరఁగావచ్చె భూపతు-లున్నయెడకు. 67

క. ఆయువిద చక్కఁదనముం । బ్రాయమ్మును హొయలుఁగాంచి - భ్రమఁగొనియాఁకా
రాయనిమెచ్చుచుఁ గడుమో । హాయ త్తస్వాంతులైరి - యటఁగలరాజుల్. 68

సీ. మెలఁతయోఁగొక్కాఁ-మెఱుఁగొక్కొనిక్కంబుఁ-దెలియంగరాదని-పలుకువారు
నతివయోసమ్మోహ - నాస్త్రమోనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు
మదితయోస్మరశిలీ - ముఖమొక్కొనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు
గాంతయోద్విజరాజ - కళయొక్కోనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు

గీ. నట్టైకనువారు నిర్విణ్ణ - లైనవారు । సంచలించెడివారు వ - ర్ణించువారు
నుస్సుగనువారలునుఁదల - లూఁచువారు । నగుచుఁగలమందిర - య్యవనిపతులు. 69

ఉ. చంచలవీక్షణంబులును - జక్కనిముద్దుమొగంబువిద్యుతి
న్నించు శరీరకాంతియును - మెల్లనియానను మీఁదికిన్మిటా
రించినచన్నుదోయి యతి - శేకములైన పిఱుందులుఁ గనీ
క్షించి శుభాంగిపైవలపుఁ - బెందనివాఁడొక డైనలేఁడటఁ. 70

గీ. అపుడువిజయాశ్వుఁ డాయింతి - నట్టైచూచి । యానిసినిగనుంగొన్న-యదియునాదు
మదినిహరియించి కొనిపోయి-నదియనిదియు। సందియములేదుకలగుల - క్షణములెల్ల. 71

గీ. మాయమని నన్ననిటఁజేర్చె - మంచిదయ్యె । నంచుఁబొంగితి నీమంద - యాననన్ను
దావరించునో యెండ్లపైఁ-దలఁపుఁగొనునో।దైవతంత్రమెట్టిదో యని-తలఁచుచుండె. 72

క. అత్తఱిజనకుని యానతి । నత్తలిరుంబోణి సకియ - యసుడిచ్చినయ
త్యుత్తమ సుమదామముఁగొని - చిత్తజుసామ్రాజ్యలక్ష్మి చెలువునవేడ్కఁ. 73

క. కైదండయొసఁగి యొక్కత । లోదరిపార్శ్వమున వచ్చు - చుండఁగనుల స
మ్మోదంబును నానయునా। పాదిల్లంగులుకునడలు - పరఁగహొయలుగాఁ. 74

వ. రాజసమూహమధ్యంబునఁబ్రవేశించి, నిజమనోహరావలోకనకౌతూహలాయత్తచిత్తయై
క్రమక్రమంబుగా నందఱంగనుంగొనుచుమెల్లమెల్లగాఁజనుచున్నసమయంబున. 75

ఉ. ఎవ్వనిఁగోరునో చెలువ - యెవ్వనిపైఁ దనచూడ్కినిల్పునో
యెవ్వనిమీఁద నిచ్చయొకో - యెవ్వనికిం బ్రియపత్నియౌనొయిం
దెవ్వనిపూర్వపుణ్య ఫల - మిత్తఱిఁజేపుఱునోయటుంచుఁదా
నవ్విజయాశ్వుఁడప్డు మది - యందున సంశయమొందిచూడఁగఁ. 76

సీ. అదెనన్నుఁగాంచుచు - న్నదివరించునటంచు - లేనిగాంభీర్యంబుఁ - బూనెనొక్కఁ
డదెనన్నుఁ డాయుచు - న్నదివరించునటంచు - తొడవులసవరింపఁ - దొడఁగెనొక్కఁ

డదెనన్నఁజూపుచు - న్నదివరించునటంచు - నీటుగామీసలు - దీపెనొక్కఁ
డదెనన్ను మెచ్చుచు - న్నదివరించునటంచు-హొయలుగాఁగనుచుఁగూర్చుండెనొక్కఁ

ఆ. డిటులనచటఁగలమ - హీపతులందఱు । ననువరించునబల - ననువరించు
ననువరించుననుచు - నమ్మివీక్షింపఁగా । వారిసెల్లఁగడచి - వారిజాక్షి. 77

ఉ. కేరళభూగనేన కురు - కేకయ మత్స్యపరాటలాటగాం
ధారనురాష్ట్రబర్బర వి - దగ్ధకిరాత కళింగవంగకా
శ్మీరపులిందపాగసిక - సింహళబాహ్లికముఖ్యదేశపృ
థ్వీగమణావళిందనమ - దింగణతింపకపోయియొక్కెడన్. 78

క. తానంతటఁగనియె సతీ । మానసమానసభవుఁ సమంజసవిభవుఁ
ధీనిర్జిత సుగురువుఁ । భూనాథతనూభవుఁ సుముఖుహృత్ప్రభవుఁ. 79

మ. కనిసంతోషములజ్జయుం బ్రియమునం - గర్భంశ మెప్పారమో
హనపుంజూడ్కులు సొంపుఁబెంప మునివా - క్యంబాత్మలోనెంచి యొ
య్యనడాయంజనఁగాఁ దలంచుమదిలో - ర్యంచేది శంకించుఁగ్రీ
గనులక్ మాటికిఁజూచుఁ దత్తఱపడుక్ - గాఢానురాగంబునక్. 80

ఉ. కాంచనగాత్రి చూడ్కిత్రుటి - కాలములోఁ బ్రసరించెవింతగా
నెనయఁగవేయిమాఱులు హృ-దీశునికంముపైఁగగర్షర
మ్యాంచితసౌభగప్రసవ-హారముపైనటఁగాంచువారికిం
జంచలనేత్రయాటపుడు - సత్యముగాఁ గనుపట్టుచుండఁగన్. 81

సీ. తారకానికరమ - ధ్యంబునఁజెలువొందు - పూర్ణచంద్రునిభంగిఁ - బొలుపుమించి
విబుధబృందములోన - విష్టరశ్రీవుపోల్కి - నిరుపమానోత్సాహ - గరిమఁదనరి
గ్రహములయందుభా - స్కరునిచందంబున - వినుతతేజస్ఫూర్తి - విస్తరిల్లి
మృగసమూహంబున - మేటిసింగముమాడ్కి - గాంభీర్యధైర్యల - క్షణములెసఁగి

గీ. యచటినరపతులకుసెల్ల-నధికుఁడగుచు । మిగులఁజెలువొందు విజయాశ్వ-మీఁదిదృష్టి
మరలిరాకున్నఁ ద్రిప్పఁగ-మనసువోయి । తానునటమండి రాలేకఁ-దగులువడియె. 82

వ. అప్పుడాకప్పురగంధి యెట్టకేలకునొక్కింతధైర్యంబు నవలంబించి తత్క్షణంబున. 83

క. డాయఁగజనుటయు మరుఁడొహొ । హోయనిపెల్లార్చిపేర్చి - యుగ్మలిపెనుచం
దోయికి నడుమక్ నూటిగ । నేయంగాఁదొడఁగెఁగడిమి - నిషుపంచకమున్. 84

క. ఆయులిపివానిశితనుమ । సాయకహతికిందలంకి - సఖియంసమ్ముపైఁ
జేయూఁదియొరిగెనపుడా । హా! యని నిమసంబుసోలి - యంగన; యంతన్. 85

ఆ. మనసునుదృఢముఁజేసి - తనలాగునబోఁటి । వారెఱుంగకుండు - నగనటించి
ముందగమనమొప్ప - మదహంసిచాడ్పునఁ । జిత్తచోరుమెచ్చి - చేఁబోయి. 86

సీ. వీఁడెకదా! లోక - వినుతనుందరమూ ర్తి - దైనసనాహృదయాప - హారకుండు
వీఁడెకదా! నిసి - వేళనాశయ్యపైఁ - బవళించియుండిన - ప్రమదకరుఁడు
వీఁడెకదా! మోహా - వివశాత్మనగునన్ను - విడిచిపోయినయట్టి - విధుముఖుండు
వీఁడెకదా! పెక్కు - విగమములవేడినఁ - గనువిచ్చికనకున్న - వినుతయశుఁడు

గీ. వీఁడెకద! నేనువలచిన - విభవశాలి । వీఁడెకద! వానిచెప్పిన - విమలగుణుఁడు
వీఁడెకద! సర్వలక్షణా-న్వితుఁడుఁబ్రియుఁడు । కంటినిప్పుడు కన్నుల-కఱవుదీఱ. 87

క. ఆనితనకుం బెన్నిధియ । బ్బినగతిఁగోల్పడినమణిల - భించినభంగిన్
మనమున నుబ్బొందుచుమో । మునమందాత్కుంబువలపు - ముడివడి వెసఁగన్. 88

చ. ప్రియమెసఁగఁగఁజైటసవ - రించుచుసాధ్వసమొప్పలోకవి
స్మయకరమంగళాంగవిల - సత్ప్రభిలుల్లసిలంగలోచన
ద్వయిఁబరితోషవారి కణ - నర్గమజాఱినోయారిచేతులన్
రయమునఁజూఁచి యచ్చటిగ - రావరులందుఁ జూచుచుండఁగన్. 89

క. చరణములుపఁక బులకాం । కురములుమైమొనయఁజెమట - గుబ్బతిలఁగని
బ్బరపుఁదమి నతనిగళమునఁ । దరుణీమణి వేఁక్కఁబుప్ప - దామమునై చెన్. 90

సీ. వైచిసిగ్గొనరఁగఁదల - వాంచిచెంత । నిలిచెనపుడొక నూత్నమా - చెలువుదోఁచెఁ
జెలువమునుమున విజయాశ్వుఁడలరెఁజూడ । జిత్తజునిరాజ్య గమనుఁదాఁ-జెందినట్లు.

ఉ. ఆవిరిబోణియందమును - నారుచిరాస్య కుమారురూపముఁ
భూవరులట్టిచూచి తగుఁ - బోజతవీరలకుంగడానికిం
దావిపొసంగినట్లగు వి-ధాతృనికూర్చిదియంచుమెచ్చిసం
భావనఁజేసి రీర్ష్యతమ - భావములందు వహింపకత్తఱిన్. 92

గ. అంతఁ గనకపురాధీశ్వరుండు విజయాశ్వుని మిక్కిలిగౌరవించి, యతనివలన వలయు విషయంబులెఱింగికొని, విధ్యుక్తంబుగావినాహంబుఁగావింపనెంచి యకార్కార్యంబు నెఱవేరునంతదనుక రాజులనెల్లనిలువుండనిప్రార్థించి యొప్పించుకొని, తద్వృత్తాంతం బురుచిరాస్యమహీపతికిందెలిపి, బంధుమిత్రపరివారసమేతంబుగానతనిదోడ్కొనిపఱ్ఱు టకుదగినవారింబుత్తెంచిన, వారును శీఘ్రగమనంబునశీఘ్రరంబునకుంబోయి, తనపు త్త్రుండువోయినజాడనెఱుంగఁజాలక జాలకిన్నుండై వనరుచున్నయన్నరపతిని యుచిత భంగిసందర్శించి నడచినయుదంతంబును సాంతంబుగానివేదించి ముహూర్తంబు సమీ పముగానుండుటంజేసితత్వరితంబపయనంబుసాగించుటయుక్తంబనిచెప్పిన; నతండు తద్విష

యంబునాలించి సంభ్రమాశ్చర్యానందమగ్నమానసుండై ప్రపుటనంబట్టిదయ్యెనని నిశ్చయించి, ప్రయాణసన్నాహంబుంగావించి యప్పుడు. 93

చ. ప్రియసుతు పెండ్లికిందగిన - పెద్దలనాప్తుల బంధుమిత్రసం
చయమును బిల్వఁబంచి తగు - చందముగాఁ బయనంబుఁజేసి ని
ర్ణయమగులగ్నవాసరము - నాటికిఁదప్పకఁజేరులాగునఁ
రయమున నేగుదెంచె ధన - రత్నచతుర్బల సంయుతంబుగఁ. 94

ఉ. కనకపురీశ్వరుండతని - గౌరవమొప్పఁగఁ దోడితెచ్చితా
వినయమెలర్పమేలడిగి - వేడుకతోఁ దగుచోటఁదక్షిణం
బునవిడియించె నంతగుణ - భూషణుఁ డావిజయాశ్వఁడుబ్బునఁ
జనకునకుం బ్రణామములు - సల్పివచించె నుదంతమంతయున్. 95

ఆ. అతఁడు నుతుఁడుసెప్పి - నట్టిపృత్తాంతంబు । వినిమనంబులోన - వింతపడుచు
నిదివిధాతచెయిద-మెవరేమిచేయుదు । రనుచుపలికి పెండ్లి - కనుమతించె. 96

క. ఆనాఁడె పెండ్లిలగ్నము । గాన నొనర్పంగఁదగిన - కార్యములెల్లన్
బూనినుపర్ణపురీశుని । యానతిఁగావించితెలిపి - రపుడునియుక్తుల్. 97

ఉ. పిమ్మటఁగార్య వేదులగు - పెద్దలయానతి నింపుమీఱఁ
గమ్మన నుష్ణవారినిడఁ - గాజలకంబొనరించి మంచియో
గ్యమ్మగు వస్త్రభూషణ ను - గంధవిలేపనమాలికాంబులన్
సమ్మతిమైఁగరించి హరి - చందముగా విజయాశ్వఁడొప్పఁగన్. 98

వ. అపుడు కొందఱుమందయానలు నృపనందనఁబెండ్లికూఁతురినిండియఁబూనిసంతసంబున నయ్యంబుజాక్షిందోడ్కొనివచ్చి పసిండిగద్దియపైఁగూర్చుండఁజేసిరట్టియెడ. 99

గీ. తరుణికొకలేమ సంపంగి - తైలమంటి । మేనపరిమళయుక్తమైన - మెఱుఁగురాచి
పలుకులెడపిననునివిండి - నలుగుఁబెట్టి । కలియనటికలినిడితోమి - జలకమార్చె. 100

క. వడఁతుకకొక్కతె నెరులం । దసియొత్తెనుచిక్కడర్చెఁ - దగనొక్కతెయే
ర్పడధూపమిడియెనొక్కతె । కడుసొంపుగ నొకతె కీలు - గంటుగముడిచెన్. 101

మ. చెలువొంబంగరు వన్నెచీర నొకరా - జీవాక్షికట్టెక్షము
జ్వలగత్నాభరణంబు లొక్కతెయిడెన్ - సారోప్పఁగాఁగాటుకం
దిలకంబున్మతియోర్తుపెద్దెదొడిగన్ - బేటంచుపైశాణికం
చెలనొక్కర్తుక యోర్తుపూవులనుగై - నేసెన్ముడిన్ గాంతలున్. 102

గీ. పునుగు నత్తరుఁగుంకుమ - పూజవాజి । మేళనముఁజేసిపన్నీట - మెదిపిపచ్చ
కప్పురముఁగూర్చి నూరిన-గంధములఁదె । భామకొకలేమ భుజములు-పరిమళింప. 103

వ. ఇట్లు సర్వాలంకారశోభితులై, యశోవతీవిజయాశ్వులు రతీమన్మథులో యని చూపరులకుసంశయముపొడమం దగులాగునన్నొప్పుచున్న యయ్యవసరంబున. 104

చ. తడవొనరింపఁగాఁదగదు - దాఁకొనెలగ్నమటంచుపెద్దల
ప్పుడు విజయాశ్వునిక్ నృపవర - పుత్త్రిని రమ్యవివాహవేదికక్
బడిబడియక్మపీఠముల-పై నుపవిష్టులఁజేసితో ల్తనే
ర్పడఁగ గణేశ్వరార్చనము - భక్తినొనర్చిరిభావుకాప్తికిక్. 105

చ. వెలయఁబురోహితార్య పృథి - వీనుగమ్యులుకూడియంతఁట
త్కుల మరియాదలందడవి - గొబ్బున శాస్త్రవిధిక్ బొనర్పఁగా
వలసిన కార్యములర్పడి - వావిరినందఱు మంగళాష్టకం
బులఁబఠియించిరైదువులు - పూవులుసల్లిరి సంతసంబునక్. 106

క. మంగళతూర్య రవంబులు । నింగిఁబ్రతిధ్వనులనీన - నిలువక మొఱసెక్
సంగీత నినదములుగణి । కాంగనల విలాసనర్త - నాదులుమించెక్. 107

క. ప్రాకట వస్త్రాభరణా । స్తోకాలంకారరుచులు -తొలఁకంగఁబికా
శీకల నాదంబులగో । కీకల్యాణంబుఁబొడిరి సరోజాస్యల్. 108

వ. తదనంతరంబునవిప్రజనానుమతింగొని సుముహూర్తంబునఁబురోహితుండు గృహదేవతార్చనంబునిర్వర్తించి పెద్దలాశీర్వదించియొసంగినమాంగల్యంబును, తండులఫలపుష్పహారిద్రాకుంకుమసహితంబైనపసిఁడిపళ్లెరంబుననిడిపూజించి, యోగ్యులగు పెద్దలచేస్పృసింపఁజేసి, తడవొనరింపకవిజయాశ్వునిచేనొసంగిన. 109

క. పొంగుచు శుభలగ్నంబున । నంగజసామ్రాజ్యలక్ష్మి - నలమెననఁగస
న్మంగళ సూత్రముఁగట్టెను । భృంగాలక గళిమునందు - విజయాశ్వుఁడుతాక్. 110

గీ. అటుల మాంగల్యమునుగట్టు - నట్టివేళ । భూపతుల జయస్వనులును - బుగజనముల
దీవనల యారవంబును - దిశలుముట్టెఁ । జాలఁగావాద్యనిచయఘో-షంబులెసఁగె. 111

క. చెలువుండును జెలువయు శిర । ములపై నొండొరులుమించి - ముత్తెంబులుదో
యిళులఁగొని యాసలూరఁగఁ । దలఁబ్రాలం బోసికొనిరి- తద్దయువేడ్కన్. 112

గీ. పంచశరనీపటిమయింక - భగ్నమగును । పొమ్మటని ధూళిఁమూర్ఛానఁ బోసెననఁగ
గందపడిదోయిటంగొని - నుందరాంగినగుచుఁబతిమీఁద నొయ్యన - నెగయఁజల్లె. 113

క. పటగవిజయాశ్వుఁడును దా । నటువలెఁగావించెఁజూచి - యటఁగలజవరాం
డ్రిటు తగునని గురుకుచములు । కిటకిటనొరయంగ నొరిగి - కీలకిలనవ్వన్. 114

గీ. విప్రసాధ్వీమణులు చాల - వేడ్కమీఱ । భానురంబైన ముత్యాల - పళ్లెరములఁ
బూర్ణ మంగళములుబాడి - పాసఁగహార । తులనుబట్టిరి వేడ్కన - ధూపరులకు. 115

గీ. పొగడిరందఱు నృపులును - భూమినురులు । చెలఁగియాశీర్వదించిరి - కులజులిట్టి
లెంతయును సమ్మదమునొంది-రెల్లజనులుఁ । దృప్తిఁగొని హర్షవార్ధిలోఁ-దేలిరంత. 116

వ. శశిబింబనకేంద్రుండమందానందకందళితహృదయారవిందుఁడై, భూసురబృందంబులకును నర్థిజనసందోహంబులకును, జాంబూనదాంబరాభరణంబులును, ధనధాన్యమణిగణచ్ఛత్ర సుందరమందిరసముదయంబులునురథగజతురంగగోనిచయాగ్రహారంబులును, యథేష్టంబుగా నొసంగి, మృష్టాన్న పరితుష్టులంగావించి మించినప్రియంబున దేశాంతరాగతమహీవర నికరంబులఁగరంబుగౌరవించి, సముచితసత్కారంబులొనరించియందఱఁదగువిధంబున వీడ్కొలిపె, నయ్యవసరంబునరుచిరాస్యుండుతానునుస్వపురంబునకుంబ్రయాణంబగుటయుఁగనక పురీశుండతనివారించి కొన్నిదినంబులందునిలువఁబ్రార్థించిన నతండియ్య కొని యచ్చోటనిలిచె, నిట్లువివాహమహోత్సవంబు నిర్విఘ్నంబుగా నెరవేరుటయు నటుపిమ్మట. 117

శా. నేఁడేమంచిముహూర్తమంచు చెలులే - ణీనేత్రనారానుతుల్
నాఁడేకూర్చదలంచి యూపవలువి - న్నాణంపు భావోక్తులక్
తోఁడబ్బెఁమనమేలనింకఁ బనితీ - ఱెఁబల్కఁగాఁబోదుతాఁ
దేఁడుఁబో ప్రియుఁగూడినేటినిసి సం - తృప్తిఁగడున్మేలగున్. 118

గీ. పోదమింకేమిమాటలీ-పాలఁతితోడ । పరులతోఁబల్కదని సఖుల్ - బరిహసింపఁ
బులుకపులుకునఁ గనుమఁ గ-న్నులనునీరు నించుటీక్షించినగికాఁగ - లించివారు. 119

క. కాంచనగాత్రికి మదిలోఁ । గించదోలంగఁగ బుజ్జి - గించిముదమునఁగ
ల్గించి నినుఁబరిహసింపను । టంచు వినోదించుచుండ - నారిగ్రుంకుటయున్. 120

క. వారుతగఁబడుకటిలు సిం । గారింపఁగఁ బూనిసేయఁ - గాఁదగినపనుల్
నేరిమినొనరించి యలం । కారము కడునొప్పుచుండఁ - గానచ్చోటన్. 121

గీ. పటములను గట్టిసాగనై న - పైఁడికోళ్లి । పట్టెమంచమునపైమె త్తఁ-బఱచినాల్గు
ప్రక్కలనుగొప్పరత్న దీ-పములువెలుఁగు । పగడపుంబెద్దదివ్వెగం - బములునిలిపి. 122

గీ. తీరుఁగాఁజుట్టునాణి ము - త్తెపుసరములు । వ్రేలఁగాఁగట్టిశయ్యపై - వియలుసెరపి
దెసలనిలువుటద్దంబులఁ - దెచ్చియునిచి । పరిమళోదకములుసల్లి - పద్మముఖులు. 123

చ. అమరఁగమంచిపోక పొడి - యాకులుమెత్తనిముత్తియంపును
న్నమువఱిగల్గువీడియపు - నాలుగువస్తులుఁగొనుగంధలే
పములునుబాలుఁ జక్కెరయుఁ - బక్వఫలంబులుఁబిండివంటలఁ
గ్రమముగఁదెచ్చియుంచిరటఁ - గన్నులకింపగపైఁడితట్టులన్. 124

గీ. అపుడచటఁగలవన్తువు - లప్డ్రెచూచి । యన్నియును బేర్చితిమిగద - యనుచునొక్క
మగువపెరవారినడిగిన - మఱచినార । మనుచుఁగొనివచ్చియునిచెవీ-జనమునొక్కె. 125

న. ఇట్లుపడకట్టిల్లుసింగారించుచున్నతతీఁ దద్విధంబంతయుంగాంచిలోలోననుబ్బుచుఁ దన
సంతసంబుఁబయలుపడనీయక సిగ్గునందలవాంచిమిన్నకున్నయశోవతిం జూచి ముసిముసి
నగవులునగుచు సఖీజనంబులాబింబోష్ఠిఁబేగంజని. 126

సీ. ఇవినీకుఁగావ్యను - మ్మేలచూచెదవుమా - రాజపుత్త్రినకనె - రామయొకతె
రాజపుత్త్రినిసొమ్మ్ము - రమణిదిగాకున్నె - యదియేమిమాటనె - నతివయొకతె
మాటయెట్టిదొచూవ - మాయింకగడియలో - నిపుడేమిపొమ్మ్మనె - నింతియొకతె
నెఱపించెదేలనే - విరిబోణియంతనే - రనికూనగాదనె - రమణియొకతె

గీ. మగనిలోఁ గొనఁగాగల - తెగువదారి । గానిమాచానమనిపోంకఁ-బూనదనియెఁ
గాంతయొక్కతెసఖులిట్లు - సంతసమునఁబలువిధంబులవచియింపఁ - దలనువాంచి. 127

క. మారాడకున్నసృపనుత । తీరుంగనియొక్కలేమ - ధృతివీడకుమో
నారీలలామరాజకు । మారుఁడునీవ్నే మిసేయుఁ? - మానుముకొంపఁ. 128

ఏ. అనిపలికియాకలికిందనకాఁగిటంబొదివిపట్టియిట్లనియె. 129

చ. సురతసుఖానుభోగములఁ - జొక్కినిజేశునినిండుగౌఁగిలిఁ
మరగియలక్ష్యభావమున - మమ్మదలంపకయుండకమ్మ ! నీ
స్మరదరవిందపత్రనిభ - సుందరలోచనసత్కటాక్షను
స్థిరపరితోషితాత్మ్మలను - జేయుచువేడ్కభరింపుమీచెలీ ! 130

మ. కలికీ ! మంచిమగండుగల్గెనని త - త్కాంతూహలోద్రేకసం
కలితోద్వృత్తినిజేసి మాయెడల స - క్తంబైనబుద్ధియా
వలనెట్లైననునయ్యెఁగానిప్రియమొ - ప్పంబెంచుచున్నట్టియీ
చెలువౌముద్దులకీరశారికలపైఁ - జింతఁ బదిఁ నిల్పుమా. 131

క. అనియెకసక్కపుమాటలు । వనితలువచియింపమాఱు - పలుకకయున్నఁ
గినియఁగనవ్వుచునఁదఱు । వనరుహగంధినిఁగలంచ - వలెననువాంఛఁ. 132

సీ. అదెవచ్చెనీవిభుం - డనిపల్కిబెదరియా - గజయానయాడెసఁ - గన్ననవ్వి
నేఁడుమున్నటికన్న - నీమోముచెలువొందె - ననఁగసరినఁజాల-ననునయించి
మావంకఁగనుటనీ - వీవేళనేకదే - యన్ననవ్వలిమొగం - బగుడుఁజీరి
మించిదికానిమ్మ్ము - మాన్పింతునీవిగు - వనఁజిన్నబోవఁబ్రి - యంబువలికి

గీ. గలిసేయుచుమజ్జనం-శాలఁదీర్చి । జలకమార్చియర్హాంబరో - జ్వలవిభూష
ణాంగరాగాద్య లంకృతు - లపుడొనర్చి । పద్రసోదనమిడించాల - సంతసమున. 133

క. బతిమాలి మంచిమాటలఁ । జతుర్వతమెలవ్పఁబలికి - జవ్వనినాశఁ
గొతుకఁగఁగడు యత్నంబున । వెతఁబడి పడికిటఁదెచ్చి - విడిచిరిచానల్. 134

ఉ. అంతటవేడ్క-మీఅవిజ - యాశ్వుఁడు మజ్జనభోజనాదుల
త్యంతరయంబునందగిన- యట్లొనరించి యలంకృతాంగుఁడై
కాంతలుదారివెట్టమణి - కల్పితభూషణ సద్రుచుల్ గృహా
భ్యంతరసీమఁ బర్వనపు - డచ్చటికింజనుదెంచి సమ్మతిన్. 135

క. ఆసంస్కృతమృదులప్రస । వాసేచననిబిడసార - భాసాదకర
మ్యాసమతల్పమునైదా । నాసీనుండయ్యెఁదనర - నాసమయమునన్. 136

శా. క్రోగంటన్ బతిఁజూచి సంభ్రమమును - ద్రేకంబుమందాత్తమున్
రాగంబుంబొరయన్ శరీరముగను - ర్వక్రాజసంభూతసం
భోగోత్సాహముదేగిరింపఁగముఖిం - బుక్వాంచియత్యంతమా
ప్రాగల్భ్యంబునుసొంపుమీఅనొకయో - రన్ నిల్చియున్నంతటన్. 137

క. చెలులానుందరితీరుం । దిలకించియిదేమియులకొ - తెలియుండనియు
వ్వలిమోమైనగుమసతీ । తిలకంబునుదేరవచ్చి - దిగులుడుపుటకై. 138

క. అటుతోడ్కొనిదని యందఱుఁ । దటనటమాటలను పలువి-ధంబులమరిగిం
చుటకుంబలుకఁగఁదనగొఁ । గిటఁగాంతనుఁజేర్చి యొకస - కియయిట్లనియెన్. 139

సీ. అబ్బెఁబెన్నిధివంటి - యాత్మప్రియుఁడు నీకు - మనసుదీఱఁగగూడి - పెఱఁగవేల ?
నీచెంతమునుళయ - నించియుండినవాని - వీక్షింపఁగానిట్లు - వెఱచెదేల ?
సరసకుఁబోయి ము - చ్చటదీరనతనితో - సరసనల్లాపము-ల్జరుపవేల ?
వీనికై కడపెక్కు - వెతలొందితివికైవ - శంబయ్యెనింకసం - శయముడేల ?
గీ. నుందరాంగునిఁ గన్నెత్తి-చూడవేల ? । మాకుఁజెప్పినమాటలు - మరచితేల ?
తలఁగియొక యోరగాఁబోయి-నిలువనేల? । ముద్దుగుమ్మరో ! నీకింత-మోడియేల? 140

క. అనిపలికిన పలుకులుదా । వినియునువినవట్లు బెడచె-వినిజెట్టి మొగం
బునుద్రిప్పి మిన్నకుండినఁ । గనితక్కుంగలుగుచెలులు - కదిసివినుతన్. 141

క. కడుగడుసుదానవే నీ । వడుగడుగున కింతమూర్ఖ - మటవే ? యిట్లే
క్కడవైనఁగలదె ? నాధుని । కడకుంజనకొల్లవేమి - గాఁదలఁచితివో. 142

క. మనమెంత తెలియఁజెప్పిన । వినఁదిఁకవిరిబోణి నిచట - విడిచితొలఁగిక
న్గొనకేగుదమతఁడే చ । క్కనసేయునుగాక మనకుఁ - గష్టంబేలా ? 143

వ. అనిపలికి యంతఁబోక మరలయశోవతింజూచి యిట్లనిరి. 144

సీ. ఇటుమోడిసేయుదు - రటెపతిచెంతకుఁ - జనకనీవలెనింతు - లనియొకనొకతె
వలచినిద్రాహార - ములుమాని యీతని-కై కాదెవెఱఁగొంటి - వనియెనొకతె
మనమిట్టివాగల - మదినెఱుంగుట కష్ట - మాసలేకుండునే - యనియెనొకతె
వడఁతుక కడుపెఱి - పడియున్నదూరక - యదలించిపలుకకుఁ - డనియెనొకతె

గీ. చాలుఁజాలును బాగాయె - మేలుమేలు । కలరుబోయిట్టి బూమెక-త్తెలుజగమున
నోరెఱుంగని కూనయె ?-యీరమంచి । మాటలను వినదిదియేమి-మతమొకాని. 145

ఆ. ఇంతసిగ్గునెఱుపు - నింతలో నెటువచ్చె । మున్ను తా నెఱుంగ కున్నవాఁడె
యతఁడటంచుఁ బలికె - నందొకభామిని । వెగటునొందెనొక్క - విద్రుమోష్ఠి. 146

ఉ. సారెకువాఁ కిట్లుపలు - చందములఁ వచియించుచుండఁగా
వారినదల్చియొక్కిత - వాయపుఁబల్కులు మానుఁడింక మీ
కోరిమిలేదు సిగ్గుపడి - యున్నదిచిన్నది తాళుఁడంచుఁదా
జేరఁగదీసి యిట్లనుచుఁ - జెప్పెఁహాస్యముగాఁ బ్రియోక్తులఁ. 147

చ. ఒకనిసినొక్క జామగత - నుండెనితఁడలనాఁడు నుద్ధవై
యొకటియుఁ నెన్నఁడుండెలిసి - యుండని నీవడియాసిగాఁగనో
పికమదిమాని యొక్కమొగిఁ - జెన్వలపుంగొని నెట్టిదాని పో
లికఁదపియించుచుంటిపి ఫ - లించెను గోరిక నేఁడుకోమలీ ! 148

వ. మదిలోనశంక విడిసి । మ్మృదమునవల్లభునిగూఁడి - మోహముఁజెఱఁ
గడియించి యుగ్రమ్మునఁ । బదఁకభోగింపవమ్మ - బంగరుబొమ్మా ! 149

క. పతిచెంగట మెలఁగఁగఁదగు । వితమునుదెలిసెడను నీకు - వినుమగ్గలనీ
చతివరొ! యుచితంబునునను । చితమును బొగుగనెఱుంగ - చెలువనుఖించుక. 150

సీ. పతిమోహమునన్నిఁ - బజ్జకుండేర్చినఁ - దొలఁగకఁగౌఁగలీ - నలయునమ్మ
విభుఁడుతాఁగొఱికిన - వీడెంబొసంగిన - వలఁతివై కైకొన - నలయునమ్మ
యా త్మేశ్వరుఁడల్క - నందిపల్కఁకయున్న - వలపించియదిమాన్ప - నలయునమ్మ
ప్రియుఁడుగతిశ్రమ - బెరసిసోలినవేళఁ - దొలఁగించిచైకొన - వలయునమ్మ

గీ. చెలఁగిమురిపెంబు సూపంగ - వలయునమ్మ । తలఁపులూకొట్టి సేయంగ-నలరొ
వగలుపచరించి మెప్పింప - వలయునమ్మ । వల్లభునికూర్మి గడియింప - వలఁ 132

క. పామ్మాయటుచెంగటికని । కొమ్మకుబోధించి పట్టు - కొనియుండినచ్వో
లమ్మచెఱుగును సదుపా । యమ్మునవిడిపించికొనియె - నంగనయయించి

సీ. చిలుకలకెరఁజెట్ట - వలయుంజు మీనేఁడు - తడవాయెననియొక్కశిరి
సచ్చోటనిడికంఠ - హారంబుఁగైకొన - మఱచితిననియొక్క - మ్మబువలికి
మృగశాబకముచాల - దగదొట్టియుండునీ - రిడ్డనైతిననియొక్కలవిభూష
నిదొవత్తుమరలన - న్నెవ్వరోపిలుచుచు - న్నారిపుడనియొక్క. - సంతసమున. 133

గీ. పూవుఁబెత్తులు గొనివత్తుఁ - బొలఁతులార । వేగమునననియందిఁ
నందఱునుమాయమై రిడే-మనుచుఁదలపు । డిగ్గునను గొల్లెమిడిరిఁ-గిచాలఁ. 134

క. ఈలాగున సఖులరిగిన । నీలాలకమదినిసిగ్గు - నిండాగవిలా
సాలోకనమాలానిక । రాలంకృతుఁజేసి విభుని - నటుపీక్షించెన్. 154

గీ. అటులఁ్రగేగంట నొక్కమా - రాత్మపతినిఁ । జూచినంతనెసమయంబు - వేచియున్న
శంబరద్వేషియట్టహా - సంబొనర్చి । వరుసనై దమ్మిలేసియి - ర్వ్వరగలంచె. 155

చ. కలఁచినసైఁపకలేకతమ - కంబున నవ్విజయాశ్వఁడేలనే
చిలుకలకొల్కి ! యీతడవు - చెంతకు రమ్మనిచిరి యట్లైతా
నిలిచినవోటనేనిలిచి - నేలఁగనుంగొను కాంతకిట్లనున్
బిలిచినఁబల్కవేల? వెతఁ - బెట్టఁగనాసెననుఁమనోహరీ! 156

క. ఓరా ! యనితల్పముడిగి । చేరంగాఁబోయియెంత - చెప్పినవినవీ
తీరేమి? నన్నెఱుంగవె । నారీమణి ! నీకువెఱపు-నానయునేలా ? 157

క. ఇటుమోడిచేసి ననునే । చుటనాయమె ? సైఁపఁజాల-నుమశరతాపో
త్కటసంకటమతినైనే । కటకటపడుచున్నఁ గరుణ - గల్గదెనీకున్. 158

క. ఒవ్వనివాఁడనెచెపుమా ! । పువ్వులతునికేలిసుఖము - పాసఁగెననుమలో
నువ్విళ్లూరుచుఁడఁగఁ । జివ్వనిపించెదవుమనసుఁ - జెలువా ! చెలువా ! 159

క. శుకవాణీ ! నినునిఁకనూ । రకవిడుతునె ? కోర్కెదీఱ - గతికేళినిఁగూ
డక; నోడకురారమ్మా । చకననిపయ్యెదనుబట్టి - శయ్యకుఁదార్చెన్. 160

ఊ. తారిచికాఁగిటంబొదివి - తామగసాక్షినిఁగు స్తరించితాఁ
గోరికదీఱముద్దుఁగొని - కొంకునులజ్జయువీడి వేడ్కచే
కూరెడిలాగునందగిన - కోడిగపుంబనులొక్కకొన్ని యెం
తేరహిమీఱఁజేసి యెల - యింపఁగఁబూనినఁదక్షణంబునన్. 161

బున్నుకుచంబులింతికవ - నీవరనందనుమీఁది యగ్గమా
క. కడుగడుఁజేసి కంచుకము - మాకిటనొక్కనిరోధమాయటం
క్కడసైనఁగర్కశత్వమును - నొప్పదటాలునఁజించిమించి ; యా
క. మనమెంత తెల్తసంపద మ - హిక్రందొడరంగనె పుట్టుగర్వమున్.
న్లోనకేగుదమతఁడు - వీక్షింపకుండిన । మరునిసాయకముల - చురుకుప్రేటు 162
వ. అనిపలికి యంతఁడ కిటునటునైనమది । యుయ్యెలయునువోలె - నూగఁదొడఁగె. 163
సీ. ఇటుమోడినేయుదునామణి । గజిబిజిపాటపుడుచక్కఁ - గాఁగనుఁగొనియో
వలచినిద్రాహార - ఁకనం । గజతాపముసైఁపతరము - గాదనుచుఁదమిక్. 164
మనమిట్టివాగల - ్ర - గాఁజేయిసాఁచినఁ - జేగరాకటుద్రోసి-యోరగిల్లి
పడఁతుక కడుకెఁ - ల్మొద్దాడఁబూనిన - బిగువుమీఱఁగమాయు - మొగముపెట్టి

ననమోవినొక్కనొ - య్యునమెడయొగ్గిన - నళికిహస్తంబుల - నడ్డగించి
తమిమించినీవివ - దల్పఁగాఁదొడరినఁ - బెనుసిగ్గుపహాయించి - బిగియఁబట్టి

గీ. కోరిచనులంటనిచ్చినఁ - గొంగుఁదార్చి । యడరిపైకొనఁ గడఁగిన - యువకరిగి
చెలఁగివేఁడినఁదాఁబెడ - చెవినిబెట్టి । కాంతయలయించెఁ గాంతునిఁ-గొంతసేపు. 165

గీ. అటులనలయింపఁదమిమించి - యనునయించి। కదిసివెనకడఁగించిప - య్యోదఁదొలంచి
కొంచకింపైన చనులప్ప- లించిమరుని।పాగరుడుపఁజెంచియుగమగం-బునఁగదించె. 166

ఆ. ముదితకపుడుపోక - ముడిజాఱెఁదనయంతఁ । గొంకుతోడసిగ్గు - కొంతజాఱె
నక్షులందుసమ్మ - దాశ్రుపుల్దిగజాఱె । నతనుచేతిబాణ - మపుడుజాఱె. 167

ఉ. ఇంతివిముగ్ధచేష్టితము - లెంతయునింపుజనింపఁదేయఁదా
సగతసమంది యుక్తమగు - చందమునక్ ।రసంపుమాటలం
గొంతఁదలంపుమాన్చి యను - కూలతిం బొనరించెవల్లభుం
డంతనితాంతమోహకలి - తాత్మ్రగయైనృపపుత్రియుందగన్. 168

చ. జతపడవల్కిలోఁబడఁగఁ - జూతురిమైఁబతినేయుచేష్టలక్
మతిఁగడుమెచ్చియింకనిటు - మల్లడిగొల్వఁగరాదు మానకీ
గతివెసఁబెట్టిమున్నగిను - కన్ననుసెల్లుదలంచునోయసం
గతమునుసంగతంబెఱిఁగి - కార్యములంబొనరింపఁగావలెఁ. 169

గీ. కొలఁదిగానట్టిపెనువెతల్ - గుడిచికుడిచి । వలచిపరియించినట్టినా - వల్లభునకుఁ
బ్రియమురెట్టింపఁగాఁగూడి - పెనఁగకున్న । నేమిఫలమనితలపోసి-భోమభాంగి. 170

క. స్మితముఖియైనిజపతి యభి । మతమున కనుగుణముగాఁగ - మసకొనుటయు స
మ్మతినలరియతఁడుదనక । ప్రతిమానశ్రీపారగిశ - భంగిఁదలఁచుచుక్. 171

శా. చాతుర్యంబునదేశకాలములుని - చ్చాజాతిభేదంబులుక్
ధాతుస్సత్త్వకళా విశేషములుఁద - త్తత్తాదతమ్యంబులుక్
రీతుల్దంతనఖక్షతక్రియలు సం - శ్లేషంబులుక్ బంధచా
శీతిక్ జుంబనధర్మముండెలిసిరా - జిల్లంగఁగూడెక్ సతిక్. 172

క. అప్పటివారలభోగము । దెప్పంగాఁదగుగాదు - చెలువయునతఁడుక్
ముప్పిరిగొనుమోహాంబున । నొప్పగఁబెనఁగిరి యథేచ్ఛ-నుత్సేకమునక్. 173

చ. ఒనరఁగనొండొరుల్వలచి - యుండినవారటె జాలరూపయౌ
వనముల నిర్వ్రుతిందగిన - వారటె భోగములక్ గుణంబులం
దునుగొదలేనివారలటె - నూతనసంగమమయ్యెనంటయి
ట్లనియిఁకవారి సౌఖ్యమహ-హా! విధికైన గణింపశక్యమే? 174

క. ఈరీతిని విజయాశ్వుఁడు । నారీమణితోడఁగూడి - నానాగతులం
గూరిమిభోగించుచు నొగి । వారత్రయమప్పురమున - వసియించియుండెన్. 175

ఆ. నిజపురమునకరుగ - నిశ్చయంబొనరించి । తండ్రికెఱుఁగఁజేసె - దనకడంక
సంతసమున నతఁడు - చయ్యనశశిబింబ । గగణిపతికిఁదెలిపెఁ - దత్ప్రణమున. 176

మ. అనుమానింపకతండుసంతసిలి మే - ఘాఁగాక యఁగప్పుడో
య్యనవియ్యంకునిచిత్తముందెలిసియో - గ్యంబైనలగ్నంబునం
దనువొందఁబయనంబుఁజేయుటకునై - యత్నంబుగావించెనో
చ్చినసంప్రీతిని బంధువుల్దగుపనుల్ - శీఘ్రంబుగాఁదీర్చఁగన్. 177

వ. ఇట్లుసన్నాహంబుఁగావించి వియ్యంకునిందగువిగంబునంబూజించిచీనాంబరమణివిభూ
షణాదులగుకానుకలొసంగి, యల్లునింగూతుం చిలిపించియప్పుడు. 178

చ. వినుతయశోధనుండు శశి-బిందుమహీపతి మోదమొప్పఁగా
ననుపమభూషణాంబరగ - జాశ్వచయంబులఁ జాలనిచ్చియ
ల్లునిఁదగగారవించిమృగ - లోచనయాతనపుత్రికన్ ప్రియం
బునఁబయనంబు నేయుతఱి - ముఖ్యులుబంధులుఁజాలమెచ్చఁగన్. 179

చ. హరులొకలక్షయన్నియహ - యంబులునన్నియతేర్లుకాల్బలం
బగయతదర్ధమూడిగపు - టంగనలందఱునింక భూపాణాం
బరములు శయ్యలున్ శిబిర - వర్గమునొక్కొకవేయివేయిలా
నగణమొసంగెఁగూతునకు - హర్ష మెలర్పఁగ, వేఁడ్కనత్తతిన్. 180

చ. అలరినిజాంగ నాసహితుఁడైవిజయాశ్వుఁడుభక్తి నత్తమా
మలకు నమస్కరించి హిత - మంత్రిపురోహిత బంధువర్గముల్
సలలితభూషణంబులఁ బ్ర - సన్నులఁజేసి యనుజ్ఞనొందివే
విలసితభర్మహార్మ్యమును - వెల్వడివచ్చెడి వేళనాదటన్. 181

శా. పైనంబై పతివెంటఁబోవఁగనిచె - ప్పుఁగల్గుసద్బుద్ధులం
దానోయ్యారికుమారికిం దెలుపఁగాఁ - దర్కించితన్మాతయెం
తేనింగూరిమిమీఱఁగాఁబిలిచి, పు - త్రీ! సాహితోక్తుల్ శుభం
బౌనీకుందగనాలకింపుమనియా - ప్యాయంబుగానిట్లనున్. 182

గీ. అత్తవారియింటి - కరిగిననవ్వోట । మెలఁగఁదగినరీతిఁ - దెలియవలయు
నిచ్చవచ్చినటుల - నితరస్థలంబుల । యందువోలెనడచు - టచటఁదగదు. 183

క. నన్నెడఁబాసియెఱుంగవు । మున్నెన్నఁడుఁగానినిక్క - ముగనేనీమే
లెన్నెడి దానమగావునఁ । గొన్నివిధుల్ నీకుఁదెలుపఁ - గోరితినబలా ! 184

క. హానియువృద్ధియుఁదెలియని । దానవుపసిదానవే వి-ధంబునఁబతిభా
వానుగుణవిహితరీతులఁ । బూనిమెలంగుదువొకానఁ - బోలదునాకుఁ. 185

క. పతిమాటలకెదురాడకు । మతనిని నీపాలిదైవ - మనితలఁపుము స
మ్మతినేవఁ జేయుమనెఁ । ద్దతిమార్గము పతియయేడు - గడయగుసతికిఁ. 186

ఉ. వేసరక త్తమామలను - వేల్పులభంగిఁదలంచివారికా
యాసముఁగల్గనీక వినఁ-యంబుననేవయొనర్పు మెప్పుడుఁ.
పూసలలోని దారమును - బోలెమెలంగుము బంధుకోటిలో
నీసరివారుమేలని గ-ణింపఁగఁ గీర్తిగడింపుసోప్పడఁ. 187

చ. పతిమతికెక్కనట్టియతి - నంగనిబంధువులీసడింతురీ
క్షితిజనులెల్లదూఱురు - చెంతకుగమ్మని పిల్వరెవ్వరుం
గొతుకుదురిచ్చలేకతగఁ - గొల్వరునుమ్ముడిగంపుటింతులుం
బ్రతిహతిగాఁగఁగైకొనక - వల్కుదు గల్వలునోడరెంతయుఁ. 188

గీ. వల్లభుఁడుచాల మన్నించు - వారితోడ । నైనసేకాంతమునమాట - లాడరాదు
దానననుమానమొదవుఖే-దంబునగడు । సంభవించును నిజమిది - జలజనయన ! 189

సీ. ప్రాణేశ్వరుండునీ - భవనంబునకువచ్చె - నేనిచయ్యనఁదెదు - రేగుమమ్మ
వినుమెదురేగితో - డ్కొనిచ్చి పీఁటంబుఁ - బెట్టించిపూజగా - వింపవమ్మ
పూజించియతనికిం - పుగవినయోక్తులు - వలుకుచుఁదగునేవ - సలుపవమ్మ
సేవించిమననురం - జిల్లఁగామెలఁగియిం - పడరించి కరుణను - మడయుమమ్మ

గీ. యొరులఁదిట్టకు మమ్మవా - యోడకమ్మ । దీనజనములపైఁగిన్కఁ - బూనకమ్మ
యాప్తులను నిగసించియె-గ్గాడకమ్మ । దయయుసత్యంబువిడువఁగా-దలఁపకమ్మ. 190

క. చెడుభామలమైత్రి కడుం । జెడుగుంగావించుఁ దెలియఁ-జెప్పితినెపుడుఁ
గొడవయదినీకు నిప్పుక । లొడిఁగట్టినఁజేలఁగాల్ప - కుండునెచెపుమా? 191

క. నామాటలు మఱువకతగ । నీమదిలోనిలిపిచాల - నేర్పునబంధు
స్తోమంబుమెచ్చిమేలనఁ । గామెలఁగుము మాకుఁగీర్తి - గలిగింపుమొగిఁ. 192

క. ఆనిమఱియయను దెల్వుగఁగల్గిన సద్బుద్ధులనుదెలిపి - కృపమీఱఁగనొ
య్యనఁగూతునలమికాఁగిట । ననువొందఁగఁజేర్చికనుల - నశ్రువులొలుకఁ. 193

వ. కూరిమిపెంపునఁజెడఁబాయఁజాలక కొంతవడి పరితాపంబునొంది యెట్టకేలకు ధైర్యం
బవలంబించియించుకతొలఁగినిలిచియున్నయల్లునిండేరబిలిచిరాజమహిషియిట్లనియె. 194

చ. ఒనరఁగఁగీడుమేల్దలిసి - యున్నదిగాదు లతాంగిమున్ను, గో
మునఁబెఱిగెఁ గడుంబసరు - మొగ్గయగున్నను బాసియొంటినీ

దనకను నన్యభూములకుఁ - దాజనివచ్చు టెఱుంగదిట్టనూ
తనమిదిగాన మేలగువి-ధంబునఁగూరిమి నేలుకొమ్మిగిఁ. 195

వ. అనిపలికి పుత్త్రికకరం బతనికరంబునఁబెట్టి యప్పగించిన, జననింబాయలేక యోవతి కనులంగ్రమ్మి తొఱంగు బాష్పంబులబైటచెఱంగున నొత్తుకొనుచుఁదలవాంచి నిలిచి యుండెనయ్యవసరంబున. 196

క. అత్తకు విజయాశ్వీడుకడు । బత్తినివందన మొనర్చి - ప్రమదముమదిరే
కెత్తఁగ బిత్తరిదోడ్కొని । క్రొత్తవిలాసంబుదనరఁ - గొంచకవెడలెఁ. 197

మ. సుతుఁడుంగోడలు వెంటరాఁగరుచిరా - స్యుండెంతయుఁ సమ్మదా
న్వితుఁడై వైభవమొప్పఁగాఁబయనమై - వియ్యంకుఁడుఁ బొంగవ
ప్రతతు ల్వెడ్డలుసాగనంపఁజనుదే - రక్వాగలఁ జాలస
మ్మతమా నెయ్యపు మాటలందనిపిభి - క్ష్మస్యందనారూఢుఁడై. 198

ఏ. కనకపురంబువిడిచికొంతదవ్వరిగియంతదనుకవెంటనంటివచ్చుచున్నసృపప్రముఖులంజూచి బ్రియంబుమీఱ, నింకమీరందఱును నిలువుండు చాలదూరంబు చనుదెంచితిరి. చాలునురావలదుమరలమనకు శీఘ్రంబునఁ బునర్గనంబయ్యెడుమేముపోయినచ్చెదమనిసము చితంబుగావలికి నిలుపరించిచనుచున్నసమయంబున. 199

ఉ. పిన్నటనాటనుండియును - మీడకకూడిమెలంగు నెచ్చెలుల్
విన్ననిమోములొప్పపృథ - వీవగిపుత్త్రినిఁగూడిపోవుయా
పన్నగవేణి రానుతను - బాయుఁగఁజాలకచింతచేఁగడుఁ
గన్నుల నశ్రువుల్దొరఁగ - గద్దదకంఠరవంబులొప్పఁగన్. 200

క. కీపంకజాతలోచన ! । మాపైఁగలకూర్మిమఱచి - మమునిటవిడినేఁ
డేపగిదినేఁగెదమ్మా ! । యోపుదుమే నిన్నుబాసి - యుండఁగఁదలఁపన్. 201

శా. నీతోఁగూడి మెలంగుచున్న విధముల్ - నీయాటలుంబాటలుల్
నీతియ్యంబును నెయ్యముల్ గుణములుల్ - నీమాటలుల్ జేష్టలే
రీతిల్ మేమిఁకమీదటల్ మఱచి ని-ర్ధింపఁగ సౌనమ్మ ! మా
కేతద్వ్యాకులమెవ్విధిందొలఁగుమే - మెబ్బంగిసైరింతుమో ? 202

క. నీవెంటంగొనిచనుమ । మ్మా ! వచ్చెదమిందఱమును - మావైభేమల్
బోవిడిచిచనిన నిలువం । గావా మేమాకు బాయఁ - గా మేమనినన్. 203

వ. వారిదీనాలాపంబులువిని యాకన్యకాంగిదుఃఖాంబువ్రవులకన్నలనుండిజారిచన్నులపయిం బడుచుండఁగొంతచింతించి ధైర్యంబవలంబించి యిట్లనియె. 204

క. చెలులార! మిమ్ము మఱువం | గలనే? కలలోనసైన - గానియునాపై
నలుగకుఁ డెడఁబాసితినని | నిలుపుఁడు నాపైనిమీరు - నెయ్యమునెపుడుఁ. 205

మ. పతివెంటంజనకుంటధర్మమగునే? - భూపంపఁగాఁగాంతకుఁ
ప్రీతిలోభర్తయెదైనమాటనతనిఁ - సేవింపకున్నట్టియా
సతికిఁగల్గవు సద్గతుల్ దురితముల్ - సంధిల్లునండ్రార్యులీ
వితమాత్మఁ దలపోయఁగావలయు సా-ధ్వీత్వంబిదేస్త్రీలకుఁ. 206

వ. కావున సేనిపుడువల్లభునిఁగూడిచనుట పరమధర్మంబు. 207

గీ. వగవకుఁడు మీరుమరలనే - వత్తునిటకు | శీఘ్రముగనింకచనుఁడెదఁ - జింతమాని
మఱువనెపుడునునేనుమీ-మంచిచెలిమి | ననుచునోదార్చివెండియుఁ-బలయనియె. 208

సీ. ప్రేమతోనెరఁబెట్టి - పెంచినమనముద్దు - చిలుకలవిడఁకర - క్రీంపరమ్మ
యడుగులవెంటఁబా - యకిసంచరించురా - యంచలఁబ్రియమున - నరయుఁడమ్మ
తడియారనీకనీ - రిడిపెద్దినొదఁజే - సినయట్టిలతలఁబో - షింపరమ్మ
చిగురుబచ్చికమేఁతఁ - దగయుఁచిమ్మగశాబ - కంబులఁగరుణతో - గావరమ్మ

గీ. రంగురంగులపుప్పకు - డుంగజాల | బాలకర్పూరకదళీర-సాలనిర్జ
లారవిందాదులందన - యంబుఁగన్నఁ | గలిగివర్తింపరమ్మయో - కాంతలార! 209

గీ. మరువనలయువానినిమీరు - మరలుఁడింకఁ | బోయివచ్చెదననుడుఁనా - బోటులెల్ల
రెట్టకేలకుశాంతివ - హించిమించి | పరిగిరావమ్మనుఖమున - నంబుజాక్షీ! 210

చ. మరువకుమమ్మ! మమ్మ - మదిమాపయిఁగల్గిన కూర్మిసేనియుఁ
సరగునరాగదమ్మయొక - సారిభవత్ప్రతితోడనీడకుఁ
దరుణిరొ! నీదురాకడము - దంబునఁగోరుచు నుందుమమ్మ! నీ
స్మరణను వీడుమమ్మ! యిఁక - సమ్మతిసేగెదమమ్మ! తాలిమిఁ. 211

ఆ. అనియనుజ్ఞమాసి - యంటిమునుఁదరు | లరుగమనమురాక - యడుగులిడుచు
మరలవెనుకఁదిరిగి - మాటిమాటికినిల్చి | కనుచుఁగెట్టకేలిఁ - జనిరిపురికి. 212

వ. అంత. 213

ఉ. బంధులఁగూడి వెంటనగు - భంగిజనీసుతు లేగుదేఁగా
సింధురయోధవాజిరథ - సేవకబృంద సమన్వితంబుగా
సింధువుపొంగివేపొరలి - సీమలమీఁదికివచ్చినట్లుగ
ర్వాంధరిపుప్రభేదనరుచి - రాస్యమహీపతి పోవుచుండఁగఁ. 214

ఆ. అచటనచట మార్గ - మందునఁగలదేశ | పతులుకాన్క-లొసఁగి - నుతులొనర్ప
వారిసెల్లఁగుళల - వార్తలమన్నించి | యతఁడుఁబొన్నినాళ్ల - కరిగెఁబురికి. 215

ఆ. అటులనేఁగియమరఁ - బటకుటీరములలోఁ । బురబహిఃప్రదేశ-మునవసించి
విభవమొప్ప నొక్క - శుభముహూర్తంబున । నగరుసొచ్చెపరిజ-నములతోడ. 216

క. అంతటఁగొన్నిదినంబులు । సంతోషము మీఱఁబౌర - జనులునుతింపన్
వింతగవిందులువేడుక । లెంతయుఁగావించిచాల - హృష్టుండైతాన్. 217

ఉ. వచ్చినవారికెల్లనున - వారిగమేలగు భూషణంబులన్
బచ్చడముల్సువర్ణమును - వాహనముల్ మణులిప్పవస్తువుల్
మచ్చికమీఱనిచ్చితగు - మాడ్కిని మన్ననఁజేసి పంచెనిం
పెచ్చఁగనిట్లుమున్ననృపుఁ - డెవ్వఁడొసంగెనటంచు మెచ్చఁగన్. 218

మ. అటుపైఁ గొన్నిదినంబులెంతయును సౌ-ఖ్యంబొప్పఁదారాజ్యమె
ప్పటిభంగిన్ సరివారలబ్బురపడం - బొలించితద్వాంఛనీ
రుటయున్ సర్వవిధంబు లం దనకుమా-రుండొప్పటంగాంచి యా
పటమీఱన్ దగవీనికిచ్చెదఁ బ్రభుత్వంబర్హుడైయుండెడిన్. 219

క. వీనికిఁబట్టముఁగట్టెద । వానప్రస్థాశ్రమంబు - వడిఁగొని యిఁకనే
కాననలోమునివృత్తిన్ । బూనివసించెదను రాజ్య-భోగముచాలున్. 220

క. అనినిశ్చయించి తగువా । రినిఁబిల్వఁగఁబంచి సత్కరించియభీష్టం
బునుదెలిపి వారియనుమతి । నినువగునొక లగ్నమునఁ బ్ర-యత్నమొనర్చెన్. 221

వ. అపుడురాజ శాసనానువర్తులై సేవకులునియమితకార్యంబులొనర్పం దొడంగిశ్రీఘ్రంబున.

శా. మాలిన్యం బెడలించివీధులను స - మ్మార్జించి గంధాంబువుల్
ధూళింబాయఁగఁజల్లి ముత్తెముల మేల్ - ముగ్గుల్ రహిందీర్చియు
త్తాలస్తంభ చయంబునిల్పియనువొం - దంబందిశుల్ నెట్టిహ్యా
ద్యాలంకార మెలర్పఁదోరణములం - దందుంబురిం గట్టియున్. 223

క. కావలసిన కార్యంబులు । గావించిరెఱింగి మనుజ - కాంతుండంతన్
సేవకులఁబనిచియత్తఱిఁ । దేవలసిన వస్తుచయము - దెప్పించియొగిన్. 224

వ. బుధజనసోదితఁబగు శుభలగ్నంబున బంధుమిత్రపురోహిత సామంతపౌరజానపదాదుల
మందానందపరవశులై విలోకింప, విజయాశ్వుండగు విజయాశ్వుని నవరత్నఖచితసిం
హాసనాధిష్ఠితునిఁజేసి యథావిధింబుణ్యోదకంబులచే నభిషిక్తుంగావించిపట్టంబుఁగట్టి
రుచిరాన్యుండు నిజకరస్థంబైన రాజముద్రికనతని కరాంగుళింగీలించెనయ్యవసరంబున
మంగళతూర్యనినాదంబులును, విలోకనవాంఛాసమాగత జనసముదయకోలాహలధ్వను
లును, మహీనాయకనికరజయజయధ్వానంబులును, భూసురసందోహాశీర్వాదరవంబు
లునునింగిముట్టెదడనఁతరంబున. 225

గీ. అటులనుతునకు వేడ్కరా - జ్యంబొసంగి । యచటివారెల్లవినరుచి - రాస్యనృపతి
మీకితండొడయండీక - మీఁదఁగాన । భక్తినేవింపుఁడనుచునే - ర్పడఁగఁబలికి. 226

క. ధనకనకవస్తుచయవా । హనగోభూదానములన - నంతంబుగఁగో
రినభంగినిచ్చె విప్రుల । కునుఁబేదలకర్థిజనుల - కుంబ్రియమెసఁగఁ. 227

శా. శ్రీనిండారఁగ రాజకోటిపరివే - ష్టింపంగసింహాసనా
సీనుండైగ్రహబృంద మధ్యమునరా - జీవాప్తుఁడుంబోలెతే
జోనిష్పాదితమూర్తినొప్ప విజయా - శ్వక్ష్మారాజరాజంచుఁ
న్యానంబేర్పడఁబల్కిబ్రొక్కిరొగిసా - మంత్రప్రభుల్ మంత్రులు. 228

ఉ. ఆదఱుగౌరవించి, విజయాశ్వుఁడు శాంతసప్రపూర్ణసా
నందకటాక్షదృష్టులజ - నఁబులఁగన్గొని మంజులోక్తులఁ
ముందటిభంగిమీకు సుఖముందముఁ గలిగింతునిఁకపై
సందియమొందఁబోకుఁడని - సమ్మదచిత్తులఁజేసెనెంతయుఁ. 229

క. క్రమముగరుచిరాన్యుండును । సముచితసమ్మానవిధుల - సరవినృపాలో
త్తములాదిగనెయుండఁతి । విమలోక్తులనాదరించి - వీడ్కొలివెసఁగ. I 230

ఉ. ఇట్లు నిజాధిపత్యము వి-హించినపుత్త్రినిజేరఁబిల్చినీ
వెట్లునుబిన్నవాఁడవు మ-హీజనపాలన లాగెఱుంగవిం
కట్లగునేనిమేల్ పొసఁగ - దొటవచించెద నాలకింపుమే
పట్లనురాజువైఁబ్రజల - భానముచిట్లగరాదు పుత్త్రికా ! 231

క. అనియానీతులురీతులు । ననుపుగఁదెలుపంగనెంచి - యపుడిట్లనియెఁ
జనములును జనవిభుండును । దనుపుంబ్రాణఁబునుమ్ము - దర్కింపంగఁ. 232

క. చెడునుశరీరముజీవం । బెడఁబాసిన, జీవమునుర-హితదేహంబై
పుడమిఁజరింపఁగఁజాలదు । కడునివియొండొంటిఁగూడి - కనుసౌఖ్యంబుఁ. 233

చ. కరుణయు శీలముఁ ధృతియుఁ - గొతుకముఁ క్షమయుఁ వివేకముఁ
పరహితబుద్ధిసత్యమును - పాయమునీయు సాహసంబుభూ
సురనరసేవనప్రియముఁ - జొప్పడునే నృపునందువాఁడును
స్థిరతరసౌఖ్యవంతుఁడగుఁ - దేజముమీఱఁగ గీర్తిగైకొనుఁ. 234

క. న్యాయంబెఱింగిచతురో । పాయంబులుఁ దెలిసివలయు - భంగింద త్త
ద్వ్యాయామంబులమెలఁగుట । శ్రేయముభూవిభునకనుచుఁ - జెప్పదురార్యుల్. 235

క. అపరాధమునకుమిక్కిలి । కృపవిడిదండింపరాదు - కించులనెపుడుం
గృపఁజూడరాదు సుజనుల । కపకారమొనర్పరాద - హంకృతిఁబుత్త్రా! 236

మ. ప్రజలంగ్రూరముగా వధింపుటమహా - పాపంబునుంగీడుభూ
భుజుఁడిభ్భంగి నొనర్పగూడదనయం - బుక్తప్రమాణంబునే
నిజశుల్కంబుగఁగైకొనంగలయుక్త - నిర్దోషులందుష్క్రియా
వృజినాయత్తులఁజేయుటొప్పదవివి - ద్వేషంబుఁబుట్టించెడిక్త. 237

క. ఎదిరిబలంబును నిజబల । మదనునుయోజించి యెఱిఁగి - యనుపగుతఱిఁదా
నెదిరింపఁదగును రిపులం । గొదుకైనక సంధిఁజేసి - కొనుటొప్పునుతా ! 238

ఆ. దేశకాలములను - దెలిసియేకార్యంబు । నైనఁజేయుటుచిత - మవనివిభుఁడు
శక్తిగలదటంచు - సంరంభమునఁబూని । నేయుపనులుసెడును - జెడునతడును. 239

క. లొంగినయపుడభియాతిక । భంగింపఁగఁ దగదు - కడునపాయముపానిం
బొంగార్చ కుపేక్షించుట । యుంగావునఁ దగిననీతి-నొనరింపనగుక. 240

క. అమగనరేంద్రులకెల్లను । గ్రమముగఁ గలుగంగవలయుఁ - బ్రభుమంత్రోత్సా
హములనియెడిశక్తిత్రయ । ముమగనిభుఁడు వానిఁగలుగు - నతఁడుకుమారా ! 241

క దుండగమున నన్యులచే । దండుగఁగొనఁబూనినట్టి - ధరణీశుండా
ఖండలునంతటివాఁడై । యుండిననుం బ్రాణహాని - నొందుదునయూ ! 242

క. నుష్టుండగు వానికిఁగడు । నిష్టుండనియాధిపత్య - మిచ్చినపతికిం
గష్టంబులుచేకూర్చును । స్పష్టంబీమాటమరువఁ - జనదేవేళక. 243

గీ. క్రూరుఁడగువానిహితునిఁగాఁ - గొనుటహాని । కాస్పదంబదియెన్నఁడు - యట్టినృపతి
కడకుఁజెడువానిచేఁగీట - కక్రతావ । నీజముంబోలెఁ దెవులొంది - నిశ్చయంబు. 244

క. దానమునఁదనకులోకమ । ధీనంబగుదానిచేఁ బ్ర-తిష్ఠగుటల్లుక
గానఁదగులాగుభూపతి । దానమునేయంగనొప్పు - తగుకాలములక. 245

చ. ధనపతియైననుం జెడువ్య-ర్థాకలయర్థము దుర్వ్యయంబు స
ల్పిన, నతనిక హసింపఁగల - వృద్ధియెసంగు నిజాయతిక మనం
బునఁదగనెంచివెచ్చమును - బూనియొనర్చినఁ, గానఁనేర్పుతో
నొనరఁగఁజేయుటొప్పవిని - యోగమునెంతటి కల్మిగల్గినక. 246

క. తగువిధమున ధనమార్జిం । పగఁబూనుట శుభ్రమకాని - భంగిదురాశా
నుగతమతియైన యకార్యము । లొగిదాఁగావించి కూర్చు-టొప్పదుపతికిక. 247

ఆ. ప్రజలనేమరించి - నిజసుఖంబునకునై । చెడుగుకార్యములను - జేయరాదు
కంచెచేను మేయఁ - గాఁగాంచివారింప । నెవ్వఁడోపు ? ధర్మ - మెన్నవలయు. 248

సీ. క్రమముగాధర్మార్థ - కామములోక్తంబు - ననుచతుర్విధపురు - షార్థములకు
నాస్పదంబగుటఁద-దర్థమైయర్థంబుఁ - దాసంగ్రహించిత- త్తద్విధముల

వినియోగమెఱింగి - విష్ణుడొభూపతి - కాంచుతఱి - కర్తలో - కంబునంచు
విపరీతముగఁగల్గు - వి త్తంబువెచ్చించు - నట్టివాఁడవరువ - కగ్గమగును.

గీ. ఇట్టినీతిగెతింగి మ-హీవిభుండు । మెలఁగపలయమునులేకున్న - మేలుగలుగు
టరిదియంతియకాదు రు-ద్యశమునొందు । నిశ్చమఱువకుమీదీని- నెఱుఁగుఁదనయ ! 249

క. నిందింపఁదగదుభూనుఁగ । బృదంబును సుతులగురులఁ - బేదలనెఱలక్
నొందించుట దోషంబీ । చందంబును భూవిభుండు - చర్చింపఁగలెక్. 250

క. శరణాగతులను నార్తులు । దరిశులదరిబేసి జనులఁ - జాలిమిమైఁదా
నిరసింపక కామటయది । ధరణీనాథులకుఁ బరమ-ధర్మంబరయక్. 251

క. మన్నింపఁదగినవారల । మన్నింపక తగనివారి - మన్నించుటదా
వెన్నఁదినుటుడిగిమేలని । సున్నంబును దినుటఁబోలు - సుమ్మాత్మభవా! 252

క. హితమతియగు మంత్రినిఁ । మృతిఁజేకొను టొప్పుఁగుమతి - మనుజేశుఁబద
చ్యుతుఁజేయు నిజమభిజ్ఞుల । మతమిదియోజింపవలయు - మంచియుఁజెడుగుక్. 253

క. మతకరితోఁజెలిమికడుక్ । వెతఁగూర్చుంబ్రాణహాని - వేఁగలిగించుక్
ప్రతమని విషముంగ్రోలిన । మృతునింగావింపకెట్లు - మేలొనరించుక్? 254

ఉ. వీరులుసత్యవంతులు వి-వేకులు నాభటులెల్లభంగులక్
బేరిమిఁగూర్తురెన్నఁ బృథ్వి - వీపతికిందమనేర్పుపెంపునక్
భీరులుదుర్భటుల్ జడులు - వృద్ధులునైన జయంబునున్నదు
ర్వారతరోగ్రవైరిపరి - వారమహోద్ధతి నోటుచేకుఱుక్. 255

క. శుభలక్షణాన్వితములై । ప్రభవించిన యట్టిగజతు - రంగోష్ట్రములక్
సుభటులురథములు నృపతుల । కభయప్రదసత్వదంబు-లండ్రుమనీషుల్. 256

ఉ. లావరియైననుక్ విషయ - లంపటుఁడైపతిరాజ్యతంత్రముల్
భావనఁజేయకుండిన న-పాయముగల్గుట నిక్క-మెన్నఁగా
యావిగ్రహశాత్రవజ - నాభిమతాప్తికిఁ గారణంబగుం
జూవె, వివేకికిట్టినెఱ - సుల్ నిరతంబును నర్థనీయముల్. 257

వ. అనిచెప్పి, మతియు దండయాత్రానుకూల సమయంబులును, సైన్యనిర్ణయప్రకారంబును, వ్యూహనిర్మాణభేదంబులును, వైరిభేదనోపాయంబులును, విత్తసంపాదననియమంబులును, ధర్మాధర్మఫలంబులును, పాత్రాపాత్రస్వరూపవిమర్శన విధానంబును, క్రియాయోగశాస్త్రవిషయాది విశేషంబులును జనవశీకరణతంత్రంబులును నాదియగు రాజనీతులన్నియుంబ్రబోధించి వెండియు నిట్లనియె. 258

ఉ. ఇట్టలమైనళ క్తి నిపు - డేనువచించివరాజగగ్మము
ల్పట్టుగఁబూనియేమురక - భాగుగయోజనఁజేసిసాటివా
రిట్టిడులేఁడు లోకమున - నింకననందగుభంగినీవ్రచేఁ
బట్టినరాజ్యముంబ్రజలఁ - బాలనసేయుముసైభవంబునక్. 259

మ. అనిశాసించి కృతార్థుఁడైనగతిఁదా - హర్షించివిప్రావళిక్
ఘనులంబెద్దల బంధులక్ సచివన - ర్గంబుంబురీవాసులక్
జనులొప్పందిలకించి వారికి నిజే - చ్ఛందెల్పిసంప్రీతిఁబు
త్తనిరాజ్యంబును నప్పగించి కడుపం - తుష్టాత్ముఁడై యంతటక్. 260

క. వారలయనుమతిఁగైకొని । పౌరజనుల్ తేఁతిచూడ - పత్నీయుతుఁడై
కూరిమినుతుదీవించిము । హారణ్యంబునకుఁదపసి - యగుటకుఁజనియెక్. 261

ఉ. అంతననంతవైభవస - మన్వితుఁడావిజయాశ్వుఁడెల్లభూ
కాంతులుమెచ్చగారిపుల - గర్వమడంచినిజాధిపత్యమ
త్యంతమొనర్చి నేర్పునని - గంకుఱుఁడై ధరనేలుచుండినా
శాంతగతాతి నిర్మలత - రాక్షయకీర్తిగడించియున్నతిక్. 262

గీ. అమరసాధ్వీమతల్లియై - నట్టిపత్ని । మిగులననుకూల వతిగాఁగ - మెలఁగుచుండ
నతఁడుసత్యవ్రతమునుఁబూని - యాచరించె । సజ్జనులు మెచ్చఁగా హరి-శ్చంద్రుపగిది. 263

వ. అనిచెప్పినవనటునిూఁది వృత్తాంతంబు నెఱింగింపుమునియమునుటయు. 264

పుష్పమాలికాబంధము

చ. శరచర ! మారవైరిసఖ ! - సర్వసమాన ! యమేయగాయకా !
ధరగర ! ధీర ! సంతతను - తస్మితవక్త్ర ! మహామతీ ! మఖో
ద్ధర ! నరసారథీ ! - సదయ ! - దస్యుదళత్కయ ! శ్రేయదాయకా !
శుగహర ! నీరజాక్ష ! ముని - ముఖ్యముదప్రద ! నందనందనా ! 265

హంసగమనవృత్త, కోకరుతవృత్త, మేఘురంజనీవృత్తసంఘీకృత
శార్దూలవిక్రీడితవృత్తము.

శా. గోపాలప్రముఖా ! దయాజలనిధీ ! - గోవర్ధనోద్ధారకా !
పాపధ్వంస ! యజా ! జయానుజనుతా ! - భావస్వరూపా ! హరీ !
యాపన్నాభయదా ! స్మయాదిరహితా ! - జ్యాపల్లభా ! పావనా !
చాపాబ్జారిధరా ! పయోధిశయనా ! - శ్రీవాత్సకౌస్తుంబకా ! 266

చ. వ్రజరమణీ మనోహర ! ప - రాత్పర ! సర్వచరాచరాత్మకా !
ద్విజకులపాల ! శైలసమ - ధీర ! చతుర్భుజ ! దేవదేవ ! నీ

రజదళసన్నిభాత్మ ! కరి - రత్నక ! కాతుకభావ ! సజ్జన
వ్రజపరిపోషణా ! పరమ - భాగవతాగ్రణ్య ! రమ్యభూషణా ! 267

క. భూభవహరణ ! శుభప్రద ! । భూభుజసందోహనాశ ! - భుజగేంద్రాగ
శ్రీభవనవాస ! శౌరీ ! । వైభవజితవిర్జకేంద్ర ! - వరగుణసాంద్రా ! 268

తోపకవృత్తము.

పరమ ! సుఖప్రద ! - పావననామా !
గరుడతురంగ ! జ - గన్నుతధామా !
శరధిగభీర ! ని - శాచరశోషా !
నిరుపమతేజ ! ము - నిస్తతవేషా ! 269

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధాస్థానకవిశతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల తీరపారావారపగ్వళశ్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సాళ్వతీలక్ష్మీనృసింహార్యపుత్ర,
నుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునఁ బూర్వ
భాగంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

ఉత్తరభాగము

ప్రథమాశ్వాసము.

క. శ్రీభవన! భువనవందిత! వైభవ! పరిపూర్ణ! రుక్మ - వసన! మహోర
స్యాభరణ! వజ్రకవచ ధ! రా! భుజగేంద్రాద్రిధామ! - రమణీకామా! 1

ఏ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకుసన్నుతపుణ్యకథాశ్రవణకుతూహలుండగు సూతుండిట్లనియె. పూర్వోక్తప్రకారంబునవిజయాశ్వమహీశ్వరుండునిజతేజంబున నెల్లరాజులనుజయించి మించినవైభవంబున సత్యంబును ధర్మంబునుందోడుగాసకలజనరంజకుండై, యనేకజన్నంబులొనరించికీర్తిగాంచిపతివ్రతాశిరోమణియు నర్ధాంగలక్ష్మీయునగుయశోవతిగూడిసమస్తసుఖంబులుననుభవించుచు, రాజ్యపాలనంబొనర్చుచుండెనప్పుడు. 2

క. కలశైనఁబలికిబొంకం। దలఁపనివిజయాశ్వసూనృ - తవ్రతగరిమం
బలివేణియశోవతి ని। శ్చలమగు సాధ్వీత్వమహిమ - జాలఁగవెలసెఁగ. 3

క. సత్యంబునందుఁబాతి। వ్రత్యంబునవీరిఁ బోలు - వారలుగలరే?
యత్యుత్తమదంపతులని। ప్రత్యహముంజనులుపొగడఁ - బరఁగెడువేళన్. 4

క. ఒకనాఁడంబుజనాభుఁడు! సకలచరాచరవితాన - సంయుక్త జగ
త్త్రికసంరక్షణకార్యో। త్సుకుఁడై వైకుంఠమందు - శుభకరలీలన్. 5

సీ. శ్రీదేవియొకవంక - భూదేవియొకవంక - జెలఁగివింజామరం - బులనువీవ
యజుఁడుముందటనిల్చి - నిజకల్పితంబైన - సృష్టిక్రమంబెల్లఁ - జెప్పుచుండ
త్రిమొక్కికరంబులు - ముకుళించి శక్రుండు - దనకష్టసుఖములు - మనవిఁజేయ
నెప్పుడెయ్యదియాన - తిచ్చునోయనిభక్తిఁ - గదిసిమాయాకాంత - గాచియుండ

గీ. సన్నిధినిసడ్డమైయూఁగి - యున్ననురుల। సన్నగావించిదిక్పతు - ల్చాటుఁదొలఁచ
నపుడపుడును విష్వక్సేనుఁ - డచటమించు। నందడిసడంపసటునిటు - సంచరింప. 6

సీ. ఓంనమస్తే పురు - షోత్తమకాంచనాం - బరపాహియనిమునుల్ - ప్రస్తుతింప
వండేచిదానంద - వానుదేవమకుంద - రక్షింపుమనుచు ని - ర్జరులుపొగడ

జయజయపద్మాక్ష - సర్వలోకాధార - దయఁజూడుమనిభక్త - తతులువేఁడ
సాష్టాంగములుశంఖ - చక్రగదాచ్యుత - పాలింపుమని పుణ్య - పరులుమ్రొక్క-

గీ. ప్రవిమలానర్ఘభూషణ - ప్రకరరత్న । కాంతులెంతయుమించిన - ల్లడలఁబర్వ
శేషతల్పంబుమీఁదనా - సీనుఁడగుచు । నొనరఁజేరోలగంబున - నుండువేళ. 7

సీ. తనకుఁదానైహస్త - ముననుండుమహతియిం - పలరసశ్వేతస్వరం - బులునువలుక
నీరహీరతుషార - తారాభ్రములమించు - దేహకాంతులునలు - దిళలఁబర్వఁ
బెనఁచిజాఱఁగనీక - బిగియజుట్టినయట్టి - జడముడిశిరమునఁ - జాలనొప్ప
పొలఁపుగాఁదులసిపూ - సలపీరులురమున - నోలివిజ్జోడులై - వ్రేలుచుండ

గీ. తగముఖంబునగోపీచం - దనముమెఱయ । మదినిహారిచింతనాసక్తి - పాదలుచుండ
వేగఁజనుదెంచెభక్తి నే - వింపఁదలఁచి । నయగుణవిశారదుండగు - నారదుండు. 8

చ. ముదమునసట్లు వమ్మమని - పుంగవునింగని పౌరులెల్లన
ల్లదెగనుఁడేగుదెంచెఁగల - హోళనుఁడెంతటి వింతమాటలిం
పొదవఁగనింకఁ దెల్పెడినొ - యీఁగకరాఁడటె నువ్వగింజనా
నదుతగనోటనీతనికి - నాగదుళక్తి నెఱుంగళక్యమే ? 9

ఆ. ఎవటనైననెవరి - కేనియువాదుగ । ల్పించుటొండెయెట్టి - విషయమైన
మదినినిల్పుకొనక - పదుగురికిందెల్పు । టొండెపృత్తిమిన్న - కుండఁడితఁడు. 10

చ. అని తనుఁజూచిపల్కుకొను - చంతలనింతలనిల్చి భక్తివం
దన మెనరించువారలము - దంబునఁగన్గొని చేయిసాచిదీ
ననలొనరించుచుంజనిను - వర్ణమణీమయమైన యబ్జనా
భునిమొగసాలఁజేరికర - ముల్ముకుళించి నమస్కరించితాఁ. 11

వ. ద్వారంబుఁ బ్రవేశించి చనునప్పుడచ్చట మధుసూదన సందర్శనాసక్తచిత్తులై యరుదెంచి యున్న దేవర్షిసముదయంబులు సమ్మర్దబాహుళ్యంబు కతంబునఁదెఱపిఁగని యావలం జనవలనుగాక యుపాయంబు నరయుచుండ్రో ద్రోపులాడియలసటఁ బెంపునంజిక్కి-సొక్కి-ప్రక్కలకొదిగిత్రొక్కులంబడినొక్కి-కడచిచననుక్కు లేక గ్రుక్కిళ్లుమ్రింగుచునిక్కి-నిక్కి-యట్టులెత్తిచూచువారును, చూచువారికింగోచరింపకిపుడేచంపంబున్నైననుండ్రోచికొని పోవలయునని యోజించిపీచుగోచులబిగియఁగట్టియొండొరులురాచికొనుచుమైదమటలు దిగజాఱులాఁచిలాఁచిసందారనియరుగుచు వెంటరాకనిలిచినవారింజేవీచిపిలుచువారును, పిలుచువారలయెలుంగునాలించియెక్కడెక్కడనని నలుకెలంతులందిలకించుచు నిజకటం బులందవిలీయు సరకునేయకబిరుసుదనంబున ముంగలంగలవారలఁదల కడచియరుగుబల వంతులపిరుందందవిలిపదపదండనికదిపికదిపియదలింపుచు మెల్లమెల్లగానడుగులిడువారును, కదిసినవారింగడలనీక వెనుబడంగదిమిదోహంబులుపటరనిదియేమి మొచ్చెతనంబని కోపించి

కటంబులవరదనంబులగీటుచుదానివిడక మోచేతులంబొడిచిపోరాడువారును, పోరాడు వారిందూఱుచు వారింపరాఁజాలక దూరంబుననుండి కారణంబడిగి నేరంబులెంచు తరుణంబుగా దూరకుండుండని సారెసారెకుంజీరిపలుకువారును, పలుకువారలకూఁకలువిని మూఁకఁగడచి వీఁకమీఱనే కరణిసైనం బోకున్నఁదనిడీకొనిముందుండువారల చీకాకుపఱచి తలతలఁడని యటునిటుంద్రోసివాకిలిదాటి పోవనుంకించువారునుసై, వారు వారు తామ ముందఱనరుగ గమకించుచుగజిబిజింబడిఁదడించుచందంబుఁదిలకించుచుఁ గొంతతడవునిలిచియుండుతఱిఁ దనరాకయెఱింగి దొవారికులు మహాప్రయాసంబున నచటిగుంపునెడపియొక్కింతపాయవడంజేసి దారిఁగలిగించినమించినసంతసంబున నటనుండికదలినలుగుడులంబడితప్పించుకొనిద్వారంబుదాటిలోపలఁజొచ్చిక్రమక్రమంబుగా నసేకకక్ష్యాంతరంబులుగడచి పోయిపోయిముందటత్రిజగన్నాథుండును, త్రిగుణప్రధానుండును, ప్రమదిత చంద్రబింబవదనుండును, పగమపురుషుండును, భక్తనిత్సలుండును, శాంతస్వరూపుండును, నీలవర్ణుండును, కరుణామయుండునుగనునలినానాథుండున్ననగరంబ్రవేశించి, యచటిమేనోజ్జ్వలరత్నసల్పచిత్రకల్పనంబులకును, నిరుపమానాలంకారశోభాగ్యశోభావిశేషంబులకును, నాశ్చర్యంబునొందివర్ణించుచుఁ జీరంజనియప్పుడు. 12

సీ. నిత్యయోగాభ్యాస - నిష్ఠాగరిష్ఠులై - యొప్పుమానులఁబ్రియం - బొనరమనిచి
యనయంబునేమర - కాశ్రయించినుతించు దేవతలనుఁగృపా - దృష్టిఁజూచి
యనుపమపుణ్యక్రి - యాఫలసంసిద్ధి - నలరుచుత్పురుషుల - నాదరించి
గతియనినమ్మిస - మ్మతినిబ్రార్థనఁజేయు - భక్తసంతతులకా - పదలుమాన్పి

గీ. సకలలోకములకు - శాంతినిఁజేకూర్చి । నిర్వికారబుద్ధి - నెఱయమెఱయు
భానుకోటితేజుఁ - బరమాత్మునీశ్వరు । సర్వసమునిఁగుళలుఁ - జక్రిఁగనియె. 13

మ. కనిసాష్టాంగ నమస్కృతుల్పలు మరుం - గావించి తామోడ్పుకే
లును ఫాలంబునఁగీలుకొల్పి యజును - శ్లోకుం జిదానందుపా
వనమూర్తిజగధీశ్వరుఁ వదుస - గ్వవ్యాపకుఁభక్తిని
ట్లనిభావించినుతించె సంయమివరుం - డామ్నాయవాక్యంబులఁ. 14

చ. జయజయ! చక్రహస్త! నుర - సన్నుతభవ్యపదాంబుజద్వయా!
జయజయ! విశ్వరూపధర - ! శాశ్వత! శాంతగుణప్రవర్ధనా!
జయజయ! సజ్జనాశ్రయ! ని - శాటవినాశ! ఖగేంద్రవాహనా!
జయజయ! ఘోరకిల్బిషతు - షారవికీర్తన! పుణ్యవర్తనా! 15

మ. జయ! లోకైకశరణ్య! శార్ఙ్గధర! దు - ష్టధ్వంస! గోపీజన
ప్రియ! సంపూజ్యచరిత్ర! సర్వసమ! యు - ర్వీభృద్ధరా! సిద్ధని

శ్చయ! సర్వజ్ఞ! వికారదూర! కరుణా - సంపూర్ణ! తేజోనిధీ!
భయవిధ్వంస! విపన్నపాల! ఫణిరా - ట్పర్యంక! భద్రాత్మకా! 16

క. మందరధర! నందకకర! । నందరవదనాగవింద! - శుభకర! పరమా
నంద! శతానందనుతా! । నందనుతా! నీకువంద - నంబుముకుందా! 17

క. సింధరసంరక్షక! దర । కంధర! కంధరనిభాంగ! - కలుషవిభంగా!
కంధిగభీర! వారీ! గ । ర్వాంధారివినాశకా! జో - హారజనకా! 18

ఉ. వారిజనాభ! భక్తజన - వర్ధన! పాండవపాల! దీనమం
దార! పురాణపూరుష! గ - దాధర! వర్ణితరమ్యవేష! సం
సారమహార్ణవోత్తరణ - సాధన రూప! జగన్మయా! నమ
స్కారమునీకునన్నుఁగృపఁ - గాంచికృతార్థునిఁజేయుమీశ్వరా! 19

సమ్మిళితనాగబంధకల్పిత పద్యద్వయము.

క. నారాయణ! దేవేశా! । శౌరీ! మురముష్యరాక్ష - సక్షయ! సకలా
ధార! వరద! యజరా! శ్యం । గారాంగా! శుభనివేశ! - నాగారాధ్యా! 20

క. ధీరా! చరమ! వివేకద । మారామాకాంత! భాస - మానాస్యా! శౌ
ర్యారంభప్రేరణ! య । జ్ఞారాధ్య! జలజధరణ! వి - పాయతతత్త్వా! 21

క. అనిమతియుఁ బెక్కుభంగుల । వినుతించి భయంబు భక్తి-వినయంబునుఁనె
మ్మనమునఁ గదురంగఁబునఁ । పునరభివందనము లతఁడు-పుడుదేసితగఁ. 22

క. ఒకయోర నిలుచుటయు నా । సకలజ్ఞుండైన హరిప్ర-సన్నముఖుండై
నుకృపాయతవీక్షణమా । లికలలముకొనంగ సగ్గ-లికఁగనెతనిఁ. 23

క. కనియుప విప్రుండవు క । మ్మనికనుసంజ్ఞఁ బానర్ప - నదితెలిసియటఁ
తనకొసఁగిన యర్ఘాసన । మున మునిగూర్చుండెమదిఁబ్ర - మోదముమీఱఁ. 24

క. ఆనరమునినిఁ గనుంగొని । యానరహరుఁడపుడు మంద-హాసము తనరం
గాసత్ప్రసంగగోష్ఠీ । వ్యాసంగము మీఱనిట్లు - లనియెఁ మునితోఁ. 25

ఉ. ఓమునివంశ భూషణ! స-ముజ్వలతేజ! వివేకపూర్ణ! నీ
వేమరకెల్లలోకములు - నిచ్చమెయించని సంచరింతువే
మేమివిశేషములల్లుగు - నిత్తఱిసెచ్చటనుండిరాక నా
తో మొగిఁబల్కుమా వినఁగ-తూహలమయ్యెడునేఁడునామదిఁ. 26

క. నీకుందెలియని విషయము । లోకంబుల నెందునుంగ-లుగ దొకటియున
స్తోకాభిలాషమై ని । ర్వ్యాకులమతి సంచరింతు - వఖిలజగములఁ. 27

క. ఇంతకుమును వినియుండని । వింతగమదిఁదోఁచు నూత్న - వృత్తాంతమునా
లింతుంగలిగినఁ దెలుపుము । సంతసమొప్పుంగ వలదు-శంక మునీంద్రా! 28

వ. అనియడిగిన మధునూదననిమగురభాషణంబులకలరితనయుండాజగధీశ్వరునకుంగలకరుణా
విశేషంబునకు మంతనంబునసంతుష్టిపహించి మించినభక్తిగరంబులుముకుళించివినయుం
బెనయు సద్గుణగణవిచారుండగు నాగదుండిట్లనియె. 29

మ. జగదోద్ధారక! నీవెఱుంగని విశే - షంబుల్వినోదంబులుం
దగనెందేనియుఁగల్గునే? సకలవృ-త్తంబుల్ విచిత్రంబులా
ప్పుగఁగల్గించెడివాఁడ వీవ నినుఁదృ-ప్తుండేయఁగానేర్తునే?
నిగమాధార! నుశేశ్వరేశ్వర! హరీ! - నేనెంత? సామాన్యుఁడన్. 30

క. లోకంబులు పదునాల్గును। నీకుక్షింగలిగియుండ - నీరజనాభా!
నీకుందెలియనివింతల। నేకరణిందెలుపనేర్తు - నివికలవనుచున్. 31

క. సకలమున నిండియుందువు। సకలము నీయందగలుగు - సర్వమునీవే
యకలంక భవ్యమూర్తీ'। యొకటైనను నీవెఱుంగ - కున్నది కలదే? 32

క. తెలియుదువన్నియు నెదియునుఁ। దెలియని యట్లుందువజ్ఞు - తీరుననీకుం
దెలుపఁగఁగల శేర్పటీయుం। గలఁడే? ముల్లోకముల నో-కండింకనజా! 33

ఆ. అఖిలభూత సముద - యార్ణయంబైనట్టి। విష్టపత్రయంబు - నెలయఁజేయ
నడఁపనీవ నేర్తు - వజహరాదులకైన। నీప్రభావమెఱుఁగు - నేర్పుకలదె? 34

సీ. అలయశోదకుకుక్షి - యందులోకము లెల్ల - నిమిడియుండుటనోట - నెవఁడుసూపె
స్తంభంబులోఁబుట్టి - దైత్యబాలునిపల్కు - నెఱవేర్చికృపమిఱి - నెవఁడుబ్రోచె
సభలోనఁబరులువ - స్త్రీములూడ్చుతఱినార్తి-నెదఁదలంచినకాంత - నెవఁడుగాచె
గ్రాహంబునకుజిక్కి - కడుభక్తివేడిన - నేగియాగజరాజు - నెవఁడువిడిచె

ఆ. నీవకాదే? వరద! నీమహత్త్వంబెన్న। మమ్మువంటి యల్ప - మతులతరమె?
పరమపురుష! భక్త-పాల! మురాంతక। వందిత ప్రభావ! - వానుదేవ! 35

ఉ. అజ్ఞుఁడు నీజగన్నుత మ-హత్త్వముగానఁగలేఁడు, శాంతుఁడై
విజ్ఞుఁడుయోగపద్ధతి వి-వేచనసేయు, భవత్ప్రసిద్ధమా
ప్రజ్ఞ నెఱుంగగామదిని - భావనఁజేసి కలంగుఁజాలరా
స్త్రజ్ఞుఁడు, సత్యముందెలియఁ - జాలరు తారొకరుం జనార్దనా! 36

చ. ఘనగుణపూర్ణ! నీవఖిల - కారణకర్త వెఱుంగనట్లుగా
ననునొకపెద్దఁజేసి తగ - నావలనంబ్రియమా విశేషముల్
వినఁగఁదలంపు సేయుటిది - వేడుకమాత్ర మెకాని నీవెఱుం
గని కతన న్వచింపుమని - కాదిపుడివ్విధిఁగోరు టీశ్వరా! 37

చ. ఘనుఁడవునీవు నేనుదువఁ-గా వినఁదెంచిన యట్టిపేక్షగా
దనుటుచితంబుగాదటఁగి - నంతవచింపుట మేలుగానఁ గ

క్ష్మానివి శేష మొక్కటి వి-నోదముగాఁ బచియించెదం బ్రియం
బున నదియాలకింపుము ను-ధూషణ ! పేళలమంజుభాషణా ! 38

గీ. అనినవదియెట్టిదో దెల్పు-మనుచు మోద । మమరఁబద్మాక్షుఁడమ్మని -నడుగుటయును
వినయ మొప్పఁగ నిట్లని-విన్నవింపఁ।డొడఁగెనతఁడు సంతోషంబు-గడలుకొనఁగ. 39

చ. అవనిగలండు పార్థివకు - లార్ణవ పూర్ణసుధాంశుఁడో యనం
గులయ నాయకుండొకఁడ - కుంఠిత శౌర్యధనుండు దుష్టశా
త్రవమదకుంభిమస్తకవి - దారణదారుణ ఖడ్గపాణి దు
ర్భ్యవనసమానవైభవ స-మన్వితుఁడెన్న నతండుమాధవా ! 40

చ. అతులితలోకసన్నుత గు-ణాకరుఁడిందు వసంతకంతులం
దతనికి రూపమందు సరి-యాటకొకండునుఁ జాలఁడెన్నఁగా
శ్రితజనకల్పశాఖి బుధ-జీవనుఁడార్త శరణ్యుఁడెంతయుం
జతురుఁడు ధైర్యవంతుఁడ వి-చారుఁడుదారుఁడు శూరుఁడాజులక్. 41

గీ. అమునాయణుఁ డుత్తముఁ । డామానవ విభునకు విజ-యాఖ్యుండనఁగా
నామము కరుణాపూర్ణుఁడు । సామాన్యుఁడుగాఁ డతండు - శాంతాకారా ! 42

గీ. మృదులమాధుర్యభాషి స-మీక్ష్యకాతి । సురధరానురభక్తియు - సూనృతంబు
నతనికిం దోడఁబుట్టువ - లనినయెడల । నతిశయోక్తిగా నేరదో - యుజ్జనాథ ! 43

చ. అడిగినవెద్దియైనను బ్రి-యంబున లేదనికిచ్చుఁగాని తా
జడియఁడు కోపముంగొనఁడు - సంకట మొందఁడు సత్యమార్గమున్
విడువఁడు ధైన్య మొందఁడెద - వేసటఁబూనఁడు వానిబుద్ధియున్
నడవడియున్ వచించుటకు - నాదగునేమపు చాలదచ్యుతా ! 44

ఉ. ఇంద్రునకున్ స్వకీకసము - నిచ్చినయట్టిదధీచినాహరి
శ్చంద్రునిఁ గర్ణునింజయము ని-శాటపతిన్ శిబిముఖ్యులైన యా
రుంద్రవిసర్జన ప్రియుల - రూఢిగమించఁగఁ జాలుదాతభో
గీంద్రశయానయానృపున - కెవ్వనిసేసరిఁబోల్చి చెప్పుదున్? 45

సీ. తనివినొందఁగనిజ - దానధారావృష్టి - నర్థిసందోహస-స్యములఁదడపి
ప్రాకటకరుణావ - లోకనామృతమున - నార్తులసంకట - వ్యాధులడచి
యసమానబాహుబ - లాటోపగరిమచే - రిపులగర్వధనంబు - లపహరించి
సత్యవ్రతానూన - సంకల్పమహిమాప్తి - ననృతవాదులకుసి - గ్గడరఁజేసి

గీ. నిఖిలదిక్కులఁదనకీర్తి - నిండివెలయ । సంతతాక్షీణ సౌఖ్యభా-జననిరంకు
శాధికారాభివృద్ధి రా - జ్యంబునేలు । నతఁడు, వైకుంఠధామ! లో-కాభిరామ! 46

గీ. అనఘధర్మపత్నికి యశో-వతియనంగఁ । దనరు నాహ్వయమాయింతి - కెనయుటకుఁ
దగినమానినిలేదు భూ-తలమునందు । నిక్కమీమాటనమ్ముము - నీలవర్ణ! 47

గీ. అఖిలశుభలక్షణములు న-య్యతివయందు । మించికాన్పించు మూ-ర్తీభ-వించినటుల
నామెలావణ్య మెన్న నా-యట్టివాని । కలవిగాదెంక వేయేల - కలుషదూర! 48

క. రతియు సరుంధతియును భా । ర్వతియు సరస్వతియు నిర్జ - రప్రభుసతియుఁ
జతగారననగును యశో । వతికిం బతిభక్తినోవి-భూషనుతేజా! 49

క. అమరుచు వారలదాంప । త్యము సర్వవిభంబులఁ ము-దంబెనయఁగను
త్తమలీలవారు మెలఁగెడి । క్రమమంతయుఁ జూచితీఱఁ - గావలయుహరీ! 50

క. సతియుం బతిగావాగల । జతగూర్చిన యట్టిపద్మ - సంభవుసేర్పిం
కితెరులకుఁ గలదె? యహహా! । నుతియింపందగునువారి-నోరారంగఁ. 51

క. శ్రీపురమనియెడి యూధర । ణీపతి పట్టణమునుండి - నేనిపుడు భవ
చ్ఛ్రీపాదాబ్జద్వయసే । వాపేక్షజనించివచ్చి - తల్లననిటుకుఁ. 52

చ. విలసితభంగినేఁడు పృథి - వీనురయాచకకోటికోలిను
జ్వలమణిభూషణాంబర స - త్సగపీర్విపసైంధవాదులిం
పొలయ నొసంగెనొక్కొకని - కొక్కొకవేయినిట్లు నిత్యముం
దలఁకకతండుసేయు వివి-ధంబులుదానము లిందిరాప్రియా! 53

గీ. అతనిపరమార్థచింతయు - నతనియీవి । యతనిదృఢనిశ్చయంబును - నతని నియతి
యరసి ముదమందుచుండుదు-నప్పుడపుడు । నిపుడునుంగాంచివచ్చితి-నింపుమీఱ. 54

గీ. రాత్రియనరాదు పగలన - రాదుకనిన । గడియయనేవైనఁగానియు - నెడముఁదెఱపి
యొదవదతనిమాజారంబు-నొద్దమూఁగి । యుండు యాచకజనకోటి-యెమ్ముకుంద! 55

గీ. నిరతమునువాని మొగసాల - నిల్పియున్న । భూరిదానగర్వజాగ్రహుం - టూరవంబు
లతఁడొనర్చుదానముల సం-ఖ్యనునుపర్వ।నరునకెతేఁగించుచాడ్పున-మెఱయుచుండు. 56

క. ఇదినేనెఱింగిచూచిన । యది నుస్నే తెలుపవలయు - ననుఁగోరిక నా
ముదిఁగలిగియు నీవెఱుఁగని । యదికలదా! యని తలంచి - యన్నైతిహరీ! 57

ఉ. ఇంతకుమించు చిత్రమిఁక-నెందును గల్గదుజూచిచూచినే
నెంతయు సంతసింపుము మ-హీస్థలినంతటివానిఁగాంచి నే
నింతకుమున్నెఱుంగఁ గడు - నెక్కుడుమాకిని, యంతెకానియో
దంతివరేణ్యపాల! శుభ-దాయక! వింతగ నీకుఁదోచునే? 58

క. అడిగినఁ దెలిసిన విషయము । నుడువంగావలయుఁగాన - నుడివితినేఁ బో
ప్పడినను బొప్పడకున్నను । గడమను వింటివిదయంద-గఁగ నదిచాలుఁ. 59

చ. అనినుతసంయమిప్రవరుఁ - డద్భుతమా విజయాశ్వధారుణీ
శునిచరితంబువిన్చి హరి - నూక్తముభక్తిఁ బఠించిమ్రొక్కినఁ
గనికనకాంబరుండతని - గారవమొప్పఁగ నాదరించినె
మ్మనమున సమ్మదంబడర - మంజుమృదూక్తుల నిట్లనెఁదగఁ. 60

చ. వినుమొకమాటఁ దెప్పెవలి - వేకము మీఱఁగ నెవ్వఁడుర్విస
జ్జనహితమైన కృత్యములు - సల్పుచు ధర్మమునాచరించు న
య్యనఘుఁడు నాదయంబడ య-నర్హుఁడనుమ్మనయంబునట్లైనా
నినిఁ దనుభంగిఁగాతును ము-నీ ! యిది నామతమెల్లభంగులఁ. 61

మ. జలజాతోదరపుత్ర ! నేఁడు విజయా-శ్వక్ష్మావరాగ్యమ్మునెం
పలఘుప్రజ్ఞయు ధర్మబుద్ధియును స-త్యప్రీతియుఁ శీలముఁ
దెలియంగా వచియించి నాఁడవు కడుం-దృప్తుండనైతిఁ మదిం
గలకే ! క్రొత్తవిశేషముల్దెలియఁ బ-ల్కన్నేర్చునీ బోంట్లిఁకఁ. 62

క. వినఁదగిన మంచివిషయము । వినిపించితివయ్య ! నీప్ర-వీణతమతి యే
మునికింగలుగదు తెలియని । వినుతంబగు చరితమొకటి - వింటినిదనివిఁ. 63

సీ. కలఁగకవేదసా - దులుసంతసింపఁగాఁ - జెలఁగిసత్కార్యము - ల్జేయువారు
సురులయందునుభక్తి - సురలయందునుభక్తి - గలిగిసత్పథమున - మెలఁగువారు
పరమార్థబుద్ధిని-బాయకతగురీతి - శిష్టులవేడ్కఁబూ - జించువారు
విత్తశాఠ్యమువీడి - నెగటొందకతిగులఁ - దృప్తినొందఁగనాద-రించువారు

ఆ. ప్రియులునాకు వారి - విడువకరక్షింతుఁ । గుజనతతినలంతుఁ - గ్రూరఫణితిఁ
బలుకులేలనాదు - భక్తసంతతికిల । నందరాని సుఖము-లెందులేవు. 64

శా. సుజ్ఞానంబునమించిత్త్వమును సం - శోధించువేదాంత శా
స్త్రజ్ఞుల్గాని, తపఃప్రభావమునమో-క్షంబొందఁగా నర్హులౌ
ప్రాజ్ఞుల్గాని, కనంగఁజాలరుననుఁ - భక్తుల్మదీయాకృతిఁ
ప్రజ్ఞాచాతురిచేనెఱింగితనివిఁ - వర్ణింతురశ్రాంతముఁ. 65

క. సుజనులరక్షించుటకును । గుజనుల శిక్షించుటకును - గోరుదునగుటఁ
వృజినంబులుడిపినేనా । విజయాశ్వునిఁ బ్రోతునెల్ల - విధములననఘా ! 66

ఆ. వానిచిత్తశుద్ధి - వానియౌదార్యంబు । వానిధర్మవాంఛ - వానిసత్య
భాషణవ్రతంబుఁ - బరిశీలనముఁజేయఁ । దలఁపుగలిగెనాకుఁ - దాపసేంద్ర ! 67

ఉ. సేనుధరాసురాకృతిని - నేఁడటకుంజని మాయమాటలఁ
బీనులకింపుగాఁబలికి - వెడ్డునఁబావముఁవేఁడినేర్పుమై

వానినలంతునీవిపుడు - వల్కి-నభంగిని సత్యధర్మముల్
మానకయుండెనేనియస - మానకుభంబులొసంగుచుంగృపక్.

క. నీవునురమ్మచ్చోటికి । నావెంటంబోయిచూచి - నంగానిమదీ
యావేగముదీఱదును । మ్మీవిధమున్నైనఁగలఁత - మిరువురమతనిక్.

ప. అనిపలికినవనజనాభునిపలుకులువినినారదుండుతనమనంబునయ్యిందిరాపతికినుజనులయె
డంగలయనురాగంబునుఁ, దన్నపైమించువాత్సల్యంబునుందలంచి, సంతసించి కరంబులు
ముకుళించినమస్కరించి, స్వామీ ! మహాప్రసాదంబు దేవరచిత్తాను సారంబుగాఁబ్రవర్తిం
చుటకు సంసిద్ధుడఁనైయున్న వాఁడనని విన్నవించియప్పుడు. 70

ఉ. ఇట్టిపనుల్ గదా ! సతత - మిచ్ఛఁదలంపుదు రాజుశీలముక్
గట్టితనంబువెంటఁజని - కాంచెదనేనును, మాధవుండుదాఁ
బట్టినకార్యముక్ విడఁడు - పారునియాకృతిఁ దాల్చునంతనేఁ
జట్టనశిష్యరూపముఁ బొ-సంగవహించెద, నంచునెంచఁగక్. 71

సీ. ఒనరమోమునఁదీర్చి - యుండినగీరునా-మంబుమేలగు గంగ - మట్టిగాఁగఁ
గటిసీమఁజెలువారఁ - గట్టినయట్టికా - శేయవస్త్రమునార - చీరగాఁగ
రాజిల్లురత్నహా - రంబులన్నియుదుల - సీచారువ్రాసల - చేర్లుగాఁగ
నమరఁగానెమ్మేన - నలఁదినగంధంబు - పొలుపుమించువిభూ-తిప్రూఁతగాఁగ

గీ. హస్తములఁబట్టియుండెడి-యబ్జమరియు । నంబుకలితకుండియును దం - డంబుగాఁగ
సొరుమించినముంగురు - ల్జటలుగాఁగఁ । దపసివేషంబుఁదాల్చెవఁ-దగధరుండు. 72

క. ఆపుణ్యమూర్తివందిత । తాపసరూపంబుఁజూచి - తనలోనముదం
బాపాదిల్లఁగనెదితగ । దీపరమేశ్వరునకొప్పు - నేయాకృతియఁక్. 73

ఉ. తాపసభావవీథులస - దాప్రియమొప్పమెలంగువానికీ
తాపసవేషమెంతపని - దానవవీరులఁగూల్వనెన్నియో
రూపములంగరింపఁడె ? ని - రూఢముగాఁద్రుటిలోననీప్రతి
జ్ఞాపరుఁడంచుమెచ్చి నుర - సంయమిశిష్యునిపోల్కి-నయ్యెఁదాఁక్. 74

క. నారిరువురున త్తఱిఁగా । ర్యాలంఘి మలఁపనిలిచి - రబ్జాక్షుఁడునా
పేరఁకవిశ్వంభరుఁడనె । నారదుఁడునునుగ్రశర్మ - నాపేరనియెక్. 75

గీ. అటులమునియును శిష్యుండు - నైమురాంత ! కాబ్జభవనందనులువేగ-నచ్చోటుగదలి
శ్రీతికిజనుదెంచిరమ్మహా - శ్రీపురంబుఁ । బొచ్చిరాజమార్గంబున - పచ్చమండ. 76

క. వారలతేజముఁగనుఁగొని । పౌరజనుల్మిగులవెఱఁగు - పడియటునిటువే
దూరముగఁదొలఁగినిలుచుచు । వీరెవరో పెద్దలనుచు - వీక్షింపంగక్. 77

వ. అప్పుడప్పద్మావల్లభపద్మసంభవ నంభవులుతత్పురాలంకారంబుఁగాంచి మెచ్చుచు మెల్ల
యఱజాతియనుచుఁజిట్టిక । జిఱుచిఱులాడుచుఁ గలంగి - చీరికిఁగొనకన్. 97

క. పీనిఁబెఱచెడివారి । చ్చోనెవ్వరుగాని, రాజు - చూచినఁగినియన్
బోనిండనిమూఁకాడక । మానంబుననుండిరచటి - మాన్యులునుగునుల్. 98

క. ఆసమయంబునమాయా । భూసురుఁడుల్లాసమెదను - బొదలఁగఁదనకున్
చానుండైనిజకల్పిత । శాసనసంబద్ధుఁడైన - జనపతిఁగనితాన్. 99

వ. ముందహోసనదనారవిందుఁడైయతనిఁజేరంజీరియిట్లనియె. 100

ఉ. ఓవిజయాశ్వ ! నీప్రమది - నోడకవేఁడినవాని నెల్లని
చ్ఛావిధినిచ్చిలోకమున - శాశ్వతకీర్తికిఁగర్తనై తివి
ట్లీవియుశక్తియుంగృతియు - నెందునుజూచియెయుంగనెప్పుడుఁ
నీవలెనిమ్మహింగలుగు - నేతయెనండొసఁగెంగుఁ బంగనఁ. 101

ఉ. సంతసమయ్యెనాకుమది - సర్వముఁజేకుఱ్ఱట్లుగాఁగనూ
హింతునుగాని, యైననిపు - డింకొకయోజనగల్లెవిఁలె ? నీ
కాంతయనన్యయౌవసపి - కత్థసనుంచదమూర్తియంతెగా
దెంగుమఁగోమలాంగినిజ - మెన్నఁగనేఁజనుదెంచుఁజూలఁగఁ. 102

గీ. వయసుఁగలదానికినిముది - నగ్గునగును | నెటులపత్తెగునెద్దుతా - నెండలోని
కీఁచునదున్ననీడల - కీడ్చునెడి | జాడసరిపడదంతరం - చేడకేడ. 103

క. మనుమా ! నాదేవస్థితి | మునుపటిలాగనఁగరాదు - ముదినితిచాలఁ
నను౯జివ్వకుననుచులెక్కకుఁ | గొనరెవరును నీకుభక్తి - కుదిరెనునాపై. 104

క. వయసుఁగలకాలమంతయు | వ్యయమెనరించితినిన్ను - వ్యర్థంబుగనేఁ
బ్రియమునసేఁటికినీదగు | దయనొకపంపారినయ్య - దలఁకెదజరకుఁ. 105

సీ. బారెడునడిచినఁ - బాదములడలఁబడు - నడలెమైబిగిసుంత - శక్తిలేదు
గట్టిగామాటాడి - నట్టైరయలసట - జనియించుమునుపలె - వినవచెవులు
దూరదృష్టినశించె - కొరకొనెచెక్కాస - వికృతిగాతమలు - నెలికిఁదోఁచెఁ
దుమ్మరింపఁగసాగె - దవడలుర్వేలెను - దంతపటుత్వంబు - దప్పిపోయె.

గీ. క్రమమునగాయిట్లు ముదుకల-క్షణములెల్ల|నొక్కటొకటిగఁబొడమిన-న్నొంపదొడఁగె
నింతజరకుఁదలొటఁదా - నేలిగొనక | నేయునేకాపురంబునీ - జాయచెపుమ! 106

క. ఇంతటినృప్తుఁడనయ్యాను | నింతులపైమమతమాత్ర - మెపుడునువిడదు
త్యంతంబదియగుటనెయి | ట్లింతయునిన్నువేఁడికొంటి - నిపుడాస్తిక్ష. 107

గీ. కోరియైశ్వర్యమంతయుఁ - గొనియునిప్ప | సిద్ధిగాఁజాలదనియెడు - చింతదోఁచె
ఏనితనమెచ్చదగుటనీ - వైభవంబు | లెల్లవలదింకమరలనీ - కిచ్చిచనెదం. 108

గీ. అటులఁగైకొనఁగానొల్ల - నందువేని | యడఁపుమెల్లైన నామనో - వ్యథయుఁగొంకుఁ
జెట్టునాటితివదివృద్ధిఁ - జెందునటుల | నీరుఁబోయకమానుట - నీకుదగదుం. 109

ఉ. పంచినవేడ్కవేఁడితిను - భంబనినీబహుళార్థ రాజ్యభో
గంబులుసర్వముక, మిగుల - గౌరవమొప్పఁగనిచ్చినాఁడవై

నంబొలిలేదునుమ్మ! జన - నాయక! బోధనఁజేసి మేము హా
ర్షంబునుజెందుభంగినివ - శంబొనరింపుము మాకుసీసతిక్. 110

క. ఆరీతిఁజేయుతుండిన । నారీమణిపలచుననుచు - నమ్మఁగఁజాలక్.
భూరమణ కోరినాతోఁ । జేరివిడక ఁగాపురంబుఁ - జేయ దలంచుక్. 111

క. ఎంతటినేర్పరినైనను । నింతికిమదిగలుగకున్న - నెఱ్ఱఁగినిఁగా
వింతునుసంసారమునొక । నుంతైనను గలదెచెపుము - సుఖమట్టిదతిక్. 112

గీ. ఒల్లకలయించుచుండెడి - యువిదతోఁడఁ । గాపురముఁజేయు నెంతయుఁ -గష్టతరము
కొఱవిఁగొనినడితలగోకు-కొనినయట్లు । గాదే! సంతృప్తియెవ్విధిఁ-గలుగుగృహికి. 113

సీ. మాదితరో! నాకొక - ముద్దుబెట్టుమటన్న - ముదుకకేమిటికంచు - మోముద్రిప్పి
కాంతాశిరోమణీ! - కాఁగలీవేయన్న - నదలించిబెదరించి - యవలికేగి
సకియనీమోవిపా - నకమాననిమ్మన్న - చుఱచుఱుచూపులఁ - జూచితెగడి
చెలువనీగబ్బిచ - న్నులనంటనిమ్మన్న - వెగటొందినెటికలు - వితీచి నవ్వి

ఆ. పలుకవేయటన్న - నలిగిమానముఁబూని । సరసముగవచింప - విరసమొంది
యలఁచుబోటిఁగూడి-యక్కటా! సంసార । మెవఁడొనర్పఁజేర్చు?-నేమినుఖము! 114

ఆ. సతికిబురుషునకును - మతిమతిగలియక । యుండెనేనికష్ట - మెదపునిజము
చుట్టుకొనెడిచాప - కట్టడియాలనై । యున్నఁదృష్టిసెటుల - నొందుమగఁడు. 115

వ. కావున. 116

ఉ. వంచనవీడినీవుమని - వారిబగంధికిమ్రొక్కిమాధవా
గ్గించివచించిచిర్ భక్తిమదిఁ - గీల్కొనురీతినినీతులంబ్రబో
ధించికలంకమాన్చితగు - తీరునఁదోడ్కొనిరమ్మనీనుడిక్
మించినసేన వచ్చెదను - మీఁదటనెవ్విధినైన నయ్యెడుక్. 117

క. ఏమనునో, నీవువినం । గామానినితోడనే ము - ఖాముఖిఁదెలియం
గామాటలాడవలయుక్ । మోమోటంచేల? యింక - ముదముదయేలా? 118

క. ఆధవళాబ్జనయనమా । స్వాధీనంబైమదాజ్ఞ - జవదాటకని
ప్రోధమతిమెలఁగుతత్త్వము । సాధించెడిదనుకనీవు - చనరాదెందుక్. 119

క. అనియాజ్ఞాపించినమీ । యనుమతిఁదలఁదాల్చిపోయి - హరిమధ్యమునే
గానివచ్చెదమాచెంతకుఁ ! గనుఁడికనుతూలవతినిఁ - గానొరింతక్. 120

క. అనిపలికిపిలువఁబనిచెక్ । మనుజేంద్రుండవలనేగి - మంజులవాణిక్
ఘనవేణిక్ నుశ్రోణిక్ । వనరుహసంకాశరమ్య - పాణిక్ రాణిక్. 121

చం. పతిపీలువంగఁబంచుటయు - భూమినిచాలఁగసంశయించియా
గతిదనరాణీవాసమునుఁ - గాదనకొయ్యనఁదాసభాంతర
క్షితికిపుడేలరమ్మనియె? - శీఘ్రముగా, నటనంతసంకట
స్థితియదియేమిచేకు అమ - దింగడుచిత్రముగాఁగఁదోఁచెడిక్. 122

క. కారణములేకసభకే । లారావించుక్ ? విభుండ - లంఘ్యంబగును
ర్వీరమణానిశాసనముక్ । మీరిచరింపంగఁదరమె? - మృదునకుసైనక్. 123

క. తెలియనివాఁడాతానే । తలఁపునగమ్మనియెనొక్కొ - తగదీకార్యం
బలఁతియనర్హంబనిసేఁ । దలఁకినఫలమేమిగలదు ? - తప్పదుచనకక్. 124

ఆ. అనుచునిశ్చయించి - యంతఃపురమునుండి । నెడలెఁగొలువుకరుగ - విద్రుమోష్ఠి
తనరఁమేఘమధ్య - మునసుండివెలువడి । మెఱయుసౌదామిక - మెట్టుఁగువోలె. 125

మ. పతియాజ్ఞక్ శిరసానహించిపరుపం - బ్రహ్లాదమొప్పక్ యశో
వతియచ్చోటికి వచ్చెమస్తకరిచే - నక్ మందయానంబునక్
సతులిర్వంకలఁగూడిరాగవిల స - త్సౌందర్యసౌభాగ్యసం
యుత సమ్మోహనవిగ్రహంబనఁగఁదా - నొయ్యారమొప్పారఁగక్. 126

క. ఆరమణీమణిదివ్యా । కారంబునుజగ్గునిగ్గుఁ - గనుఁగొనిసభ్యుల్
దారుసతనుపులకుంగఁగ । నేరకఁగూర్చుండిరక్టె - నిశ్చేష్టితులై. 127

చం. అతివనుఁగాంచిమానియహ - హా ! యిదిజూడఁగమేఘమధ్యని
ర్గతమగుచంచలాలతయొ - కైరవబాణునిసాయకంబొయా
రతియొకొ జీనములల్లలుగు - రత్నపుబొమ్మయొలేకయామినీ
పతికళయోయటంచుమదిఁ - భావనఁజేయఁదొడంగమెచ్చితాక్. 128

మ. అపుడానుందరపూర్ణచంద్రముఖిడా - యక్ వచ్చిసందేహముక్
ద్రపయుక్ భక్తియుసంభ్రమంబు వెలయుక్ - దైవాఱుతేఁబుచే
త్రిపురధ్వంసినిఁబోలుహానికినిబ్ - శ్వేభర్తకుక్ మ్రొక్కిగా
ర్యపురీతిక్ వినయెంచిచెంతనొక యో - రక్ నిల్చియున్నంతటక్. 129

ఉ. రాజటుచూచియోమదమ - రాశిసమానవిలాసయాన! న
న్నీబటిరాజ్యముక్ సిరులు - నిమ్మనినిన్నున్నువేఁడవేఁడిక్
భోజనమైనకార్యమని - భక్తినొసంగితి మాటఁదప్పకక్
భూజనులెల్లమెచ్చుమని -పుంగవునింబరితృప్తుఁజేయుమీ! 130

క. నియమంబువిడిచినిరైవే । ల్రియమునసెల్లోసఁగకుందు - వేఁడిన ధర్మో
జయతి' యనుమాటవినవే ? । భయమొందుసత్యగర్వ - పథవర్తిమణిక్. 131

ఉ. కావునరాజ్యముక్ మఱియుఁ - గాంచనవస్తుసమూహదాసదా
సీవనహర్మ్యసౌధచయ - చిత్రవిభూష రథద్విపాశ్వముల్
నీవును నేనుసర్వమును - నేఁడుమొదల్గనుఁడైన మానికిక్
గైసలమైనసామ్మదొలఁ - గక్ జనదీతని యాజ్ఞసెప్పఁడుక్. 132

క. నాయెడలనెటులమెలఁగుదు । వోయటులనెమెలఁగిత్తు పిఁ - బొందింపుముసా
ధ్వీ ! యుక్తమునీకిదికడు । శ్రేయంబనితలఁపుమెదను - చేకుఱుసుభముల్. 133

క. మునినాథునియాజ్ఞనుమీ । రినసాదగుదానశీలము - రిత్తయగుంగా
వుననీపాతివ్రత్యం । బునుసంరక్షించుకొనఁగ - బోలుందరుణీ! 134

క. ఎపుడెట్లెయ్యదిచెప్పిన । నపుడట్లయ్యెదియెనర్పు - మరమరవిడినీ
వపరాధమెఁదవెనా? భువి । నబకీర్తియు దూఱునశము - నందుదుమబలా ! 135

క. అనివల్లభుఁడాజ్ఞయొసం । గినసినవ్వెఱపాటుగడరి - గిరిక్ఱుమారా
డినసేమితప్పగలుగునొ । యని కొంకునుజింతమీఱ - నపుడెడలోనక్. 136

మ. అకటా! మానివరుండువేడెనని ప్రా - జ్ఞుండైన రాజ్యంబుతో
సకలంబర్పణఁజేసి చాలకసతిక్ - సాధ్విన్నునుక్ గర్భమెం
చకశైభ్యంగినిసంగెయోగ్యమనితా - శ్మోక్ష ; యర్ధాంగిని
ట్లొకఁడాసించిసనిచ్చువాఁడుఁగలఁడే? - యోజింపరాదే ! మదిక్. 137

క. సతినితరునకొసఁగుట స । మ్మతిసన్యఁడుగొనుటతగునె ? - మతిమంతులుస
త్కృతియందురె ? దీనినియీ । క్షితిసెందునువిననియట్టి - చిత్రముపాసఁగెక్ 138

క. పరపురుషులఁగనియెఱుఁగని । తరుణీబరాధీనఁగాఁగఁ - దలవ్రాసిన పం
కరుహాసనుననలేఁగా । కొరులననంగాగ్యమేమి - యుక్ లేదెన్నక్. 139

క. ఆనఘ ! యిదికడుఁబతివ్రత । యనఁగానతికెక్కెఁగోరు - టన్యాయంబౌ
ననరాదె? నృపతి, దానం । బనఁగానిట్టిదియె ? యిట్టి - యాజ్ఞయుఁగలదే ? 140

చ. ఒడఁబడియెవ్విధింబరుని - యెద్దనొనర్పుదుఁగాపురంబునె
క్కడివికటంపుధర్మమిది, - కష్టముచేకుఱెనేమిసేయుదుక్ ?
చెడుపనియంచుభూవిభుఁడు - సెప్పినమాటనుమీఱసాధ్యమే ?
కడఁగినసుఁబయామతినిఁ - గావఁగలారెవరింకనిశ్వరా ! 141

క. ఆడినదానినొసంగుట । విడుపంగా రానివ్రతము - పృథివీపతికీ
ట్లడిగినసేరంబిపుడీ । జడదారిదిగాకరాజ - చంద్రునిదగునే ? 142

క. బాడబుఁడుజాయనిమ్మని । యోడక్ఁదగదనకనడిగె - యోగ్యంబనితా
తోడ్తనెయెసఁగకమఱుమా । టాడుఁనెపతియతనిసేర - మగుసేయిదియుక్. 143

క. పత్యాత్ముఁడనఘుఁడవనదృశుఁ । డత్యర్థార్థప్రదుఁడుగు - ణాధారుఁడుదు
ష్కృత్యవిదూరుఁడుదలఁపఁగ । నత్యంతీనుఁడనంగ - నగునే ? నృపతిక. 144

క. అతఁడేమిసేయు ? నాదులి । ఖితమివ్విధినుండెతపసి - కిఁకనుగోరక
మతిగలిగెదైవగతియీ । క్షితిసెవ్వరుగడుపగలరు ? - చింతించినఁగోక. 145

ఆ. ఇటకుదినదినంబు - నెందఱర్థులువచ్చి । కోరివలయువానిఁ - గానుటలేదు
నేనెఱుంగనీము - నింబోలుయాచకు । నెందునుండివచ్చె - నిందితండు. 146

క. వచ్చినవాఁడెదియడిగిన । నిచ్చుఁగదా ! యనుచుఁగోరె - నిమ్మనిన్నుక
మెచ్చి ; యనిచానమదిలో । హెచ్చుగఁజింతించిమరల - నిట్లనితలఁచెక. 147

ఆ. అవనిలోనదాత - యర్థులఁబిలిపింప । వలెనె ? తమకుఁదాము - వత్తురెఱిఁగి
ఫలయుతంపుఁదరువు - పక్షులఁజీరునే ? । చెలఁగివానికవియ - చేరుఁగాని. 148

క. పతియాజ్ఞమీఱినడుచుట । సతికిఁగర్మంబుగాదు - చర్చింపఁగస
మ్మతమైనెనుగాకున్నను । ప్రతిపలుకక సెప్పినట్టి - పనిసేయవలెక. 149

చ. పతికిహితంబుఁగోరునది - భార్యయనంబడుఁగాని పూనిదు
ర్గతులఁజరించుచుండునది - కాదుకులాంగన, యట్టికాంతదు
ష్కృతఫలమొందఁబొలసుఁగు - శీలయనంబడునండ్రు; నేమదిక
ధృతినివహించిమద్విభుఁడు - దృప్తినిఁజెందువిధిక మెలంగెదక. 150

గీ. విభునకపకీర్తిఁగలిగించు - వెలఁదియును వె । లందియే ? యదిహాలాహ - లంబుగాని
నేనునాపతియానతిఁ - బూనిచేసి । యతనిఁగీర్తిభాజనునిఁజే - యంగఁదగును. 151

క. అనిపెక్కువిధులఁదనలోఁ । గొనకొనియోజించుచున్న - గోమలిఁగనియా
మునికోపాటోపంబున । జననాథునివంకఁజూచి - సహనగహితుఁడై. 152

శా. ఓహోహో ! తెలిసెక భవత్కపటనీ - చోద్యోగమోసజ్జన
ద్రోహీ ! యానసమ్మతింపకుమునీం-ద్రుండేరఁగా, నంచునీ
వీహేమాంగికిసన్నఁజేసితివియిం - కెట్లిచ్చగించుక ? ఘనం
బీహేవాకమునీకుఁగాకకలదే ? - యింకొండ్లకెందుక ధరక. 153

క. నిగ్మలమతివై క్రియమున । ధర్మాధర్మములఁదెలిసి - తగఁజెప్పినన
న్నిర్మలిఁడేకొనకుండునె ? । దుర్మతమెనయండి యెఱఁగు - దువె ? నీదుగతిక. 154

క. చీ ! నీకుఁజెల్లదుయీ । దానవ్రతమింకవిడిన - దాన్యుఁడెనయటక
మానుమువేలదియనికేడు । హీనంబుగఁబలుకుటయు మ - హీపతిచింతెక. 155

క. కపటమెఱుంగనినాకుం । గపటకళంకంబునొకటిఁ - గలిగింపకుఁడా !
చపలాక్షీకఁగనుసన్నల । నెపుడొనరించితి ? మునీంద్ర ! - యిట్లనఁదగునే ? 156

గీ. ధైనమెఱుఁగునునాయెఱఁ - దప్పులేదు । మిమ్ముసేవింపకున్నె ? యీ-మించుబోణి
చేకొనుఁడుమీభగనంబయ్యెఁ-జెలువనింకఁ । గోపమొందంగమీకెందు-కొదువగలదు. 157

వ. అనినన్నాగ్రహంబుమానియొక్కింత దడవ్రయోజించియాచంచలాక్షినీక్షించి,మందహాసం
బొనరించివిజయాశ్వనకిట్లనియె. 158

క. గుణవతిగాఁ దోఁపదుదు । ర్గ్రణములకుఁ నిలయమిది, యు - గుంగాదనదీ
మణిగదననీవ్రసిప్పిన । యణఁగిమిణఁగి మెలఁగుచుండు-నా? యిఁకమీఁదఁ. 159

గీ. దంతిశతముశిగంబుపైఁ - దానమన్నఁ । జల్లుకొనినట్టులయ్యెనీ - చందమిపుడు
గన్న, నాచేఁగలత్రాట - నన్ను నేన । గట్టుకొంటినిన్నన్నఁ - గలదెఫలము? 160

క. మాకుఁదగదయుటఁదెలిసియు । నీకాంతకుమించువార - లీఁకలేమినిసేఁ
జేకొనఁదలఁచితిఁ, గడపట । నేకరణిఁజేయునొక్కొ - యీచెడిపె, నృపా! 161

ఉ. ఇంతటిదుస్వభావయగు - దేవ్రపఁబల్కకకోరినంతయె
క్కింతయుఁ గొంకులేకసతి - నిచ్చెదనంటివి మంచిదైనయ
ర్పింతువె? సత్యభాషియను - పేరునహించుటకిట్లు చేసితా
సంతసమయ్యెనీకపట - జాలమెటిఁగితిఁ జాలమెచ్చితిఁ. 162

క. తొలుతనిది చెడిపెయగుటం । బలికినమారాడకపుడె - పరువ్రగఁజనియ
న్యులవేఁడికొనఁనె? ననునీ । వలయింపఁదలంచి తెలుప - వైతివికాదే? 163

క. కొఁఅగానిదానమునుసే । నెఱుఁగకఁగైకొంటినింక - నేమనిననుఁజే
కుఱుతేమిగలదు? నేఁ । యఱగొఁఅనాయందెపొసఁగె - నకటా! చెడితిఁ. 164

క. అనిమూనివగచి పలుకుట । వినిశాంతునిఁజేయునట్టి - విగ్రమెట్లనియా
జవనాశ్వుఁడెంచి మిక్కి లి । వినయంబుననిట్టులనియె - వెగటొందకతాఁ. 165

చ. మిముఁగిసురింపలేదుకడు - మీయెడలంబ్రియ మొందియున్నదీ
రమణితలంకనేమిటికి? - రక్తినిఁగూడి యభీష్టయోగ్యభో
గములెసఁగంగభూనరని - కాయముగొల్వఁగ రాజ్యపాలనం
బమరఁగఁజేయుఁడయ్య! కృప - నారయుఁడయ్య! మనుఁ బుధాగ్రణీ! 166

క. ఈనుదతిసాధ్వియీమాద్రి । శాసనమునుమీతనయువఁ - జాలదహితమం
జేసిననాపైగలదా । దోసము, శిక్షింపుఁడటులఁ - దోచిననన్నుఁ. 167

క. అనిచెప్పినమంచిదికనుఁ । గొనియెదనుగదా! యిదెంత - గుణవతియోయిం
తనవేగిరపడియట్టి । ట్టనవలయునె? యెఱుఁగవచ్చు - నావినరంబుఁ. 168

ఆ. అతివయెట్టిదైన - నయ్యెనేఁజెప్పిన । మాఁడ్కిఁజేయుచున్న - మాకుఁజాలుఁ
గొయ్యపిల్లియైన - కొదువేమి? యెలుకల । నలమిపట్టెనేని - యదియమేలు. 169

చ. అనితలయూఁచి చూడ్కులన్న - పాంగనవైఁబ్రపింపఁజేయఁగ
నొనివిజయాశ్వుఁడత్తఱిని - గొబ్బునలంతికిఁ గన్నుసన్నస
ల్వినపతిభావముండెలిసి - లేమతలంపను సంభ్రమంబునక్
మొనయఁగనానతోడముని - ముఖ్యునిఁగన్గొని మానపంబునన్. 170

సీ. గాంగేయమఁగుచేల - గాంగేయపరిపాల - సద్వేశచక్రిహ - స్తాభిహారు
భూదేవనయపక్ష - భూదేవసంరక్ష - పాపిష్ఠభవ్యారూ - పాభిహారు
నాగేంద్రశయనిత్య - నాగేంద్రతత్పత్య - చారిత్రరమ్యవే - షాభిహారు
పుష్కరహితభాస - పుష్కరనునివాస - సదమలానర్ఘభూ - షాభిహారు

ఆ. దీనపోషనాప - తిత్రతాత్వమునకు । భంగ మెఁదపకుండు - భంగిఁకరుణఁ
గాపుమనుచుభక్తి - తోవినుతించియా । యతిపతిలఁకుమాని - గృతివహించి. 171

ఉ. దన్నులవ్రేగునెన్నడుము - సైఁచఁగలేకసియాడ భృంగపం
క్తిన్నగఁజాలుముంగురులఁ - దీరుగనట్టిటుఁబొయటీటుచుం
బన్నుగఁదాఁగరాంగుళులఁ - బయ్యెదఁజక్కఁగనొత్తుకొంచుమై
పన్నియమీఅవచ్చిముని - వర్యునకొయ్యనఁమొక్కియిట్లనున్. 172

క. వీడకినేఁడాదిగమి । మ్మేడుగడగనెంచిభక్తి - నెల్లప్పుడునే
వేడుకతోమాటకుబదు । లాడకమెలఁగెదనుసంశ - యముపలదనఘూ ! 173

క. మీగలుకోపించినయె । వ్వారిఁకమమ్మాదరించు - వాఁగలు ? మమ్మే
తీరునఁజూచినఁజూడుఁడు । నేరంబిదియనుచుఁబలుక - నేర్తుమె యసమా ! 174

క. నావుఁడుమునియిట్లనునౌ । రా వింతలునీపలుకులు - రాజతఁడుండం
గావగ్గరునేనొడయఁడఁ । గావలయునె ? యిట్టివెట్టి - కలికియనున్నే ? 175

క. కిగ్గాడిముకఁడీతని । పగ్గియకుంగొదువరాజ్య - పాలనమా ? యం
చెగ్గాడిపరిహసించెద । వెగ్గాడఁగఁదగునె ? ముని - నివియుంబొలియే ? 176

చ. తగదిటుపల్కఁగాననిన - దాపనశేఖర ! మాగవైరిసా
క్షీగనకలంకబుద్ధిని వ-ంచించితినేమిమోలికొందునే ?
తగనిఁకనన్నుఁగూడినిను - దంబగురాజ్యమునేలుఁడయ్య ! పెం
పుగ, భవదాజ్ఞఁదలను - బూనిమెలంగెదఁదృప్తిచేకుఱిక. 177

గీ. అనినవినిచాలఁగాముద - మందితపసి । మంచిదల్లినసేసమ్ము - తించినాఁడ
నీవునాదానవిధి మొదల్ - నీకుమొదటఁ । జెప్పవలెనొకవిషయంబుఁ - జెలువ ! వినుము. 178

క. తిలలుండైలమపుష్పం । బులునుండావియనుదుగ్ధ - ములునీరంబుం
బలెఁగలిసియభేదముగా । మెలఁగంగావలయునింక - మీదటమాతోక. 179

క. చెప్పినపనిఁజేయుటకుం । దప్పఁగరాదలఁతిగొప్ప - తగుఁదగదనరా
దప్పగిదిమెలఁగకుండిన । ముప్పునుగలిగింతునీవి - భూనకునునీకుక్. 180

క. ఘనుమంత్రపురమునకుం । జనుదెంచెదనేనుననిన - చంద్రాననమే
లనియాజ్ఞఁగొనిరయంబున । పనివినియెదననియెనాత్మ - పతిఁగనిభక్తిక్. 181

గీ. అతఁడొకింతయుళంకింప - కరుగుమబల ! । పావనాకారుఁడగుమాని - భావమెఱిఁగి
యాజ్ఞఁదలఁదాల్చివర్తింపు-మటియుకీర్తియనియెఁ, నందనమొనరించి -యతివసనియెఁ. 182

చ. అటులఁగులాంగనబరున - కర్పణముఁ బొనరించిధీరతం
దటుకునరాజ్యముఁ సిరులఁ - దత్తఁమొనర్చిదరిద్రునట్లునం
కటములనొందఁబాల్పడియుఁ - గన్నఅఁడెందకయున్నరాజున
చ్చటఁగలసశ్యులట్లైఁగని - చాలఁగభీతిలిదుఃఖితాత్ములై. 183

క. కులసతులునుసుతులును మి । త్రులుబంధనముంబ్రాణములకు - తుల్యములుసుఖం
బులకుంబాదీనాల్లును । గలనై ననువీనివిడువఁ - గాఁదగదననే ? 184

క. ఇదియోగ్యమయోగ్యంబని । మదినెంచకశంకమాని - మక్కువపడియీ
ముదుకండడిగిననృపుఁడి । చ్చెదననఁగాసగునె ? తాను - చెడుటనెఱిఁగియుఁ. 185

ఆ. యాచకులకువాంఛి - తార్థంబులిచ్చిన । వారుఁగలరుగాని - వసుధలోన
నితనిభంగినాలి - నిచ్చినవారులే । రెందుఁగొనినవారు - నెందులేరు. 186

సీ. అగ్నిసాక్షిగఁబెండ్లి - యాడిన భార్యనే - మనిరాజుమునికిచ్చె - నఁటెవారు
నడుగఁగాఁదగువాని - నడుగక్షల్లాలినై - ట్లర్థించెనీవిప్రుఁ - డనెడివారు
వేఁడిననొసఁగెభూ - విభుఁడొల్లననలేక - యతనిసద్వ్రతమని - యనెడివారు
నిచ్చెదననినంత - నేకూడదనకఁదాఁ - గొనుటయీమునినేర - మనెడివారు.

గీ. వారెయుంగనిభగ్నము - ల్వసుధఁగలవె? । మనముపలుకంగరాదిపు - డనెడివారు
నిటులఁగోరుటఁదెలియలే - కీనృపాలుఁ । డక్కటా! మోసపోయెఁదా-ననెడివారు 187

క. ఇటువంటియీవిమున్నె । చ్చటనేనియుఁ గలదటంచు - జనులాడఁగమీ
రెట్లానైనవింటిరే? యని । కటకటపడువారు మిగులఁ - గలఁగెడువారుక్. 188

ఆ. నీచుడనుచుమునిని - నిందించువారును । తప్పునృపతిదనుచుఁ - దలఁచువారు
నగుచుపెక్కుగతుల - నావేళగుసగుస । లొవ్వుచుండిరెగ్గు - బుట్టెనుచు. 189

ఉ. అంతటతాపసప్రవరుఁ - డారడమొప్పఁగఁజెంతనుండుభూ
కాంతునిఁజూచి, యోయి! చనఁ - గావలెమేమిఁక తామసింపరా
దింతటనుండివేతనము - నిచ్చెదఁగైకొనిసీవు భక్తిమా
చెంతనజస్రముఁగొలువు - సేయుము పొమ్మిదియాజ్ఞ, చెప్పితిక్. 190

వ. అప్రమత్తుండవై ప్రవర్తింపుమనియాజ్ఞాపించి, మతియుంగలుగునారలకుం దత్కాలోచి
తంబుగా నేయవలసినపనులునిర్ణయించికొలుపుసాలించినెడలి,మహీవరార్హంబైనమహా
డంబరంబువిలసిల్లశిష్య సమేతంబుగా మెల్లమెల్లనంజని, నిరుపమానమణి నికరశోభా
రాజితంబునుబహుతరచిత్రవిచిత్రాలంకారకలితంబును, పురందరమంత్రి సదృశంబును
నగురాజగృహంబుఁబ్రవేశించి, పరిజనంబులుసముచితోపచారంబులొనరింపనింపైనయు
న్నతహార్మ్యాంతర్భాగంబున నొక్కమనోజ్ఞప్రదేశంబునందు తమకై యమనుపఁబడిన
యుచితాసనంబులపై తానునున్నగుండునునాసీనులై, యిట్లాలాపంబులంబ్రసంగించుమ
న్నసమయంబున. 191

క. ఎవ్వరివైఁగోపించునొ । యెవ్వరిని శపింతునోమ - పీనుఁడనితా
మవ్వగ్గుగనిభీతిలి । దవ్వగఁజనినిలిచిరపుడు - చానీజనములో. 192

ఉ. నాపకగంధియోర్తుమని - చంద్రునిసన్నిధికేగుదెంచిభా
పింపఁగనోడిల్లపడి - చీకురవంబున మజ్జనంబుఁగా
వింపఁగవేళయయ్యెనని - విన్నినసంతసమందిలేచిముఁ
గుంపుదోలంచిపార్శ్వముల - కుంబరిచారిక లేగినివ్వఁగఁ. 193

క. ఇదెయిదె యిట్టిట్టనియొక । సుదతీమణిచారుఁజూప - సుందరమగుత
త్సదనాంతర శిల్పంబుల । మదిమెచ్చుచువేగనేగి - మజ్జనశాలఁ. 194

ఉ. చేరినయంత నొక్కసర - సీదళసన్నిభ నేత్రమానికిం
గైరికరమ్య పీఠమిడి - కడకణఘుంకృతులుల్ల సిల్లగా
సారభతైలమంటె, నొక - చంద్రసమానన స్వల్పవెట్టఁ జె
ల్వార నొకర్తవేజలక - మార్చెసుఖోష్ణ సుగంధవారిచేఁ. 195

గీ. అటుల మజ్జన మొసరించి - యామునీంద్రుఁ । డపుడు పరిచారికాసేత - మైనప్రవిమ
లాంబరంబులు ధరియించి-యచోటువాసి । సంతసము మీరభోజన-శాలకరిగి. 196

మ. అతివల్మెట్టిన కాంచనాసనముపై - నా సీనుఁడై భర్మని
ర్మితరంభాదళమందు షడ్రసములఁ - మింపొందురు చ్యంబు లౌ
ప్రతి లేనట్టి పదార్థములార్తు సగాఁ - బద్మాక్షియొక్కర్తు స
మ్మతి వడ్డింపఁగ నారగించెఁ బ్రియమా - మాడ్కిఁ రుచుల్మెచ్చుచున్. 197

ఆ. అఖిలజీవులకును - నాహారమొసఁగు ప । రాత్పరుండులోక - రక్షకుండు
వేడ్కఁదన కొకర్తు - వెట్టినయన్నంబు । గుడిచి తృప్తిఁజెందెఁ-దడయకపుడు. 198

వ. ఇట్లుభుజించి లేచి, నుందరీకరారవింద సంభృతసువర్ణ కలశముఖ వర్జమాన వారిధారా
క్షాలితకరచరణయుగళుండై, యున్నయతనింగని యశోవతియను మతిప్రకారంబున. 199

క. పసుమనుగంధులు కొందఱు । గుసగుసలంబోయినవ్వు - కొనియిదెమీరీ
దెసఁజనుదెండనికొని చని । యసదృశమగుకేళికా గృ - హముఁజేర్చుటయుఁ. 200

ఉ. అందలిశిల్ప చిత్రమున - కచ్చెరువొంది నుతించిచాలనా
నందముతోడ నోగ్యశయ - నంబునఁ దానుపవిష్టుఁడై నృపా
లేందుని సత్యమోవిధృతి - హెచ్చుగఁదోఁచిన మెచ్చియింకనే
నుందరిసాధ్విమానిని య - శోవతి మానసతుద్దిఁగాంచెదఁ. 201

వ. అనియోజించుచున్న సమయంబున. 202

చ. రయమననుగ్రుడుం దనతగ - రంబునకుం బగిసట్లుపోయి తాఁ
బ్రియమున మజ్జనంబు నొన - రించి భుజించి మునీంద్రుఁడున్నయా
శయనగృహంబు చెంగటికిఁ - జయ్యనవచ్చెగురు ప్రబోధి త
క్రియలనుసేర్పు మీఱగమ - కించియెసప్పఁగనెంచి వేడుకఁ. 203

క. అటువచ్చిమందిరముఁ జొ । చ్చుటకు మదిఁ సంశయించి - చూచుచునట వా
కిటనిలిచియున్న శిష్యునిఁ । దటుకునఁ దలయెత్తికాంచి - వందనము నితాఁ. 204

చ. సరసకువచ్చి యున్నపరి - చారికలఁ బెదరించి తిట్టియీ
చిరమరబుద్ధి మీకగునె? - శిష్యుఁడు వచ్చినవచ్చెనంచుఁ బె
ప్పరుగఁట! మంచిదయ్యెఁదగు - భంగినిఁ దత్పలమొందఁజేతునా
తరమునెఱుంగ రేమెకొక - దా! యిఁకమీఁద నెఱుఁగవచ్చెడిఁ. 205

క. అతఁడెల్లభంగులను నా । మతికెక్కి న వాఁడనియును - మంత్రియనియు మీ
మతిఁదోచదె? సామాన్యుని । గతిసెంచితి రింతలోన - గర్వము దగునే? 206

క. మంచిదికా నిండింతనె । మించినచెద్దియునులేదు - మీమదమునడం
గించెదనింకను జేయఁగ । సెంచినఁబంతయును జేయు - డిపుడరలేకఁ. 207

క. ఆయంబోనాకడకుఁ । మీయేలికసాని రాక - మిముఁబంచెనుగ
ర్వాయత్తమతి, నిసీ! మీ । రీయెడనుండంగవలన - దీకపొండవలఁ. 208

చ. అనిభయమొందనార్చి యతఁడం తంటట శిష్యునిఁజేరఁ జీరియి
ట్లనియెను, కంటె? వీరలయ - నాదర దుర్మత మిట్టిచెడ్డవా
రినిఁదగునంచు నాకుపచ - రింపఁగఁ బంచెను యుక్తమే? నృపాం
గనకిపుడెల్లి పంబయితఁ - గల్గునె భక్తి? దురాత్మపత్నికిఁ. 209

క. అట్టిదినాతోయెవ్విధి । గట్టుగఁగాపురముఁజేయఁ - గోరుంజెపుమా!
తుట్టతుదనబలతానే । కట్టడితనమునపుఁబూనఁ - గలదో యెఱుఁగఁ. 210

చ. అదికడు మాయలాఁడి జర - తాంగుఁడనే నటుగానసేమి యీ
పదఁగలిగించునోకపట - పద్ధతినొంటరి పాటుఁజూచి యీ
సదనముకేళికా గృహము - చయ్యననిచ్చటి కన్యలెవ్వరుం
గొదకొని రారుచిక్కువడి - కూతలువెట్టినఁగానియుం ధృతిక్. 211

క. ఏవేళకెటులనగునో । భావింపఁగఁదరముగాదు - బాసటయిచ్చో
నీవే ! కావున నెందుం । బోవకు మీ ! కాచియుంట - పోలును నీకుక్. 212

వ. అని యంచఱుకును వినంబలికి యుగ్రగునిఁబనిచి పిమ్మట. 213

క. మునికనలుసఁదనపలుకులు । వినిభీతిలియున్నయచటి - వెలదులనెల్లక్
గనితిట్టికొట్టిమాప్ర ! భ్వినిచోడ్కానిరండుపోయి - వేగమెయనినక్. 214

క. కొట్టుపడితిట్టువడివా । రిట్టలమగుచింతతోడ - నేతెంచివడిం
దొట్టినయలుకక్ భూపతి । పట్టపుదేవికి నెఱింగి - భక్తిదలిర్పక్. 215

క. నటుఁడరుదెంచిన నేమటి । తటుపునశెఱిగింపమనెడి - తప్పనక్ యీ
పటమానితిట్టెఁగొట్టెక్ । కటికమునీంద్రుండు మఱ్ఱిఁగాటేయపెట్టెక్. 216

క. నీపాలిటి పాపగ్రహ । మోపడతిరొ ! యతఁడు, తాపసోత్తముఁడనరా
దేపగిది వానితోనిఁక । గాపురముండేయుదువో నను - ఖంబనియకటా ! 217

క. నినునిపుడేయటకుం దో । డ్కానిరమ్మనెనమ్మ ! యతని - కోపంబింతం
తనరాదు మాకునెఱఁగ । య్యెనుగండము తప్పెనేటి - కిందునిభాస్యా ! 218

గీ. తడవుసేయకుమమ్మ ! పోఁ - దలఁచియున్నఁ । నేమికిడెంచునో క్రూరుఁ - డింతలోన
వేగఁబోవమ్మ ! పోయి నే - వింపవమ్మ । యచటికిఁక మేమురాఁజాల-మమ్మదేవి 219

గీ. అతనివలన సుఖంబులే - దమ్మ ! నీకు । విమతుఁడేవేళ కెట్లుగా - వించునోకొ్క-
యువిదరో ! యేటిగట్టున - నుండు మ్రాని । కెన్నటికిఁ జేటుదప్పఁబో-దిదినిజంబు. 220

క. అనిసమునిచిత్తనృత్తిని । మునుదాఁగనియున్నదగుట - ముద్దియయతఁడే
మనునోజాగొనరించిన । ననుచుఁబలఁచివేగలేచి - యాసమయమునక్. 221

సీ. గొజ్జంగినీటను - మజ్జనంబొనరించి - రాదిల్లుచీనాఁబ - రంబుఁగట్టి
మణిగణస్థగితభూ - షణములుధరియించి - రాణించుమేలైన - రైకఁదొడిగి
సౌరభకాశ్మీర - చందనంబునలంపి - కాటుకరేఖలు - గనులఁదీర్చి
పాలుపుమొగఁగముఖం - బునదిలకమునుద్ది - తుఱుమునఁబూవుఁబె - త్తులనుఁదుఱిమి

గీ. షడ్రసోపేతమైనభో - జనమొనర్చి । తరళలోచనయొకతెకై - దండయిడఁగ
లలితమన్మథసామ్రాజ్య - లక్ష్మివోలె । తరుణివెడలెనుకేళికా - ధామమునకు. 222

గీ. అటులచెడలిలతాంగి జా - గర్యెనమునుఁ గ । గినిసియేమనునోగదా ! - మునివరుండు
నేరములఁబూన్చుఁగాని మ-న్నించఁడెంత । చెప్పిననువినఁడనిభీతిఁ-జెందియపుడు. 223

క. తత్తఱపాటునసెంతయు । నుత్తలపడుచున్నయెడఁగి - యువిదలుదైన్యా
యత్తమతులగుచుఁగనియా ! బిత్తరికిట్లనిరిమిగుల - వేఁటతోడక. 224

శా. ఓబింబాధర ! మేమునీచెలుల మ - న్యుల్ గామునుమ్మెద్దిగా
నీ, బాహాటముగాపచింతుమెపుడుక్ - నీబాగుమాబాగుగా
నాబాల్యంబుగనెంచు వారలముమే - మాగామలూహించిగా
రాబంబొప్పఁగసర్వకార్యములు ని-గ్వర్తింతుమింపొఁదఁగక్. 225

ఆ. ఇట్టిమేమునీకు - హితమునుపలుకుదు । మెపుడుమానఘమున - నేవపడక
మావచించుమంచి - మాటలనాలించి । నడుచుకొనుము మేలొ - నరులతాంగి ! 226

చ. వెఱవఁగనేటికాముదుక - విప్రునకుంగొఱగానిదానమ
క్కఱపడికొన్నయంతనె ను - ఖంబదియంచుఁదలంచెఁగానిపై
తెఱఁగునెఱుంగఁడయ్యెవిను - తెల్వెదమేర్పడనీకుయోగ్యమా
తెఱకువ, బేల ! నేననుము - తింపనుపొమ్మని చెప్పిపంపుమీ ! 227

ఆ. అటులనైనవినికి - యతఁడుకైకొనిన స । ర్వనునువిడిచిపోవు - వచ్చినట్లె
యుండెనేనిచనక - యుండెఁబోమనకేమి ! పిదపనైనఁనేను - నిదినిజంబు. 228

చ. అనియిటునెచ్చెలుల్వలుక - నయ్యళికుంతలమందహాసమా
ననమునఁజెన్నుమీఅనర - నాధునియాజ్ఞఁదలంచివారికి
ట్లనుఁ, గడుసాధ్వినాఁబరగి - నట్టినను బతిమాటకన్యధా
గొనకొనిచేయుమంచనఁగఁ - గూడునె ? ధర్మ మెఱుంగఁజాలక. 229

మ. మునికర్పించెనునన్ను భూపవరుఁడా - ముప్యాయణుండైనయా
ఘనునిక్దుర్యశ మెందజేయఁటకు సం - కల్పింపరాదమ్మ ! చె
ప్పినమాడ్కిం బొనరించి సేవిభునకుక్ - విఖ్యాతిఁజేకూర్తునె
ట్లును, మానీశ్వరుఁడెట్టిడైననునొకం - డుంజెప్పరాదాతనిక్. 230

క. అతఁడేపతియతఁడే స । ద్గతికాధారంబురాజు - దైవమునతఁడే !
యతఁడేబంధువుపోషకుఁ । డతఁడే ! నాదేహమతని - దగుఁజెలులారా ! 231

ఆ. ఎనినయాశుభాంగి - యసమానదృఢబుద్ధి । కబ్బురంబునొంది - యతివయొక్కి
మరలనిట్టులనియె, - మానిసంగతినీకుఁ । దగదుమానుమమ్మ ! - తరళనయన ! 232

క. ఓచెల్ల ! కపటహృదయుఁడు । వాచంయమిమిమ్మనేప - వచ్చెనుతానిం
కేచకయారకఁబోపం । డేచెట్టలనింకఁజేయ - నెంచునొనుమ్మా ! 233

ఉ. ఎక్కడనుండియీజరతుఁ - డిచ్చటికీతఁడేదాపురించెనో
యక్కట ! పల్కి బొంకని మ - హాగుణవంతునిధర్మమూర్తిఁబెం
పెక్కినవాంతభావునవ - నీశ్వరశేఖరునప్రసిద్ధమా
ఘక్కినివేఁడిరాజ్యమును - భాగ్యముఁగైకొనియంతఁబోవకే. 234

శా. హేయంబైనదురాశఁజెందితననో - రెట్లూడెనోకాని, నీ
జాయాదత్తమునేయుమంచడిగె, యా - సత్యవ్రతుండైనరా
జాయజ్ఞానకిచ్చెకూడదని నుం - తైనవిచారింపకీ
న్యాయంబెచ్చటనైననుంగలదె ? నీ - వాత్మవిచారింపుమా ! 235

చ. సకియరొ ! పూనియోగ్యునికొ - సంగిసదానముసార్థకం, బసా
ర్థకమగుఁజుమ్మపాత్రునకు - దాన మొసంగినవానికిర్హత
ప్పకపడిమంచినీరగును - పల్లపుసైకతభూమిలోన నిం
కొకయెడనుప్పనేలఁబడి - యెయ్యనఁదద్గుణమెందునేకదా ! 236

ఉ. భూవిజమర్మకర్మపరి - వర్జితుఁడెంతయుఁగాఁదనుండతం
డేవిధినిన్నుఁగూడినసుఖి - యింపఁగనేర్చును ? నీవటన్నఁబ్బ
త్నీవరపత్ని వందను భ - వించునదేమియులేదుచన్న, న
య్యో ! విపరీతకార్యమిది - యొప్పునె ? నీమదిమానుమీభవత్. 237

ఉ. చిత్తరుబొమ్మవంటినినుఁ - జేకొనెనంతియకానివానికిఁ
హత్తునెతృప్తి ? కాంతరొ ! య - ర్హిశ్రమముంగొనలేనిభోగసం
పత్తినెసంగుభూవరుని - పట్టపుదేవినినిన్నుసాధ్వని
శ్లేత్తిశయాసఁగూడియతఁ - డేమిసుఖంబునుంగొందుఁజెప్పుమా. 238

క. ఆపాపపు విప్రుఁడుని । న్నేపాటిగనింపుమీఅ - నేలఁగఁగలఁడీ
వ్యాపారముతగదమ్మ ! । మాపలుకులువినగదమ్మ ! - మంజులవాణీ ! 239

గీ. ప్రకటవైభవకలితుఁడౌ-ప్రభునివిడిచి । తపసితోపొందుఁగోరుట-తగునె ? చెపుమ !
కల్పకంబునువిడనాడి । గచ్చపొదను । బట్టుకొనబోవువిధమిది - పద్మగంధి ! 240

క. అతఁడొకరాజటవిభుఁడటఁట । యతనిఁబ్రియమెప్పుగలయ - నరిగెదవటభూ
పతిపత్నివౌర ! వినమీ । కతలెందునుఁదపసికెంత - ఘనతఘటిల్లెక. 241

క. వనితా ! యామునియెంతటి ! ఘనుఁడైనను నిట్టిపనికిఁ - గడఁగుదురే ? మే
లనిభవీడిక త్తియగునని । కొనితత్కకనెవరుగోసి - కొందురు ? చెపుమా ! 242

ఉ. కానలలోననాకులును - గాయలునుందిని యూటనీరులం
భానముఁజేసియుద్ధురత - పంబొనరించుధరామరుండుతా

నానిరాజ్యముంగొనిన - యంతనెపాలనఁజేయనేర్చునే ?
పీనుగనాటినీరిడిన - వేగినవిత్తనమంకురించునో ? 243

చ. మతిచెడినే మొవార్థికపు - మానిసిగావునఁ, గాదటన్నఱు
ర్గతిఁగలిగించునింద్యమగు - కార్యమటంచుఁ దలంకకంబతి
వ్రతనిటుభంగపెట్టుటకుఁ - బొల్పడునే? యెటులైననొ నప
మృతమునెఱుంగనేయుమను - మానమునాని మదేభగామినీ! 244

ఆ. ఇటులరాజ్యమతని - కిచ్చిమీరలుచెడు । కేమిభగర్మమమ్మ - కోమలాంగి!
కన్నుబోవునట్టి - కాటుకఁబెట్టుకొ । నంగనానె? పొమ్మ - నంగరాదె ? 245

క. పతియాజ్ఞమీఱరాదని । కొతికినఫలమేమి? నెఱప - కుచునీకుఁ
మృతిగానియకార్యమునే । గతిఁజేయుమటంచుఁ బలుకఁ - గలరెవ్వైనఁ. 246

చ. కొకిలికిరియైన దంతములుఁ - గొంకిరివోయిన వాఁడిగోళ్లుఁజూ
డ్కికివెగ్గలైనయెమ్మలును - గిల్లినగెత్తురు లేనిదేహముఁ
వికృతపురోమనుల్ వడఁకు - వేఁటయున్మదికంపుకాసలో
నికిఁజనినట్టికన్నులును - నీమదికింబ్రియమాయె ? నుందరీ ! 247

సీ. కండయునల్లలే - కెండిదుస్వేదంబు - మించుచిత్తడిమేన - మేనునేర్చి
నిడుమీసములుమీఁద - నెఱసినలూత్తలౌ - ముదుకచెక్కులనట్లై - ముద్దులాడి
రసహీనమైవిన - రానీచపుచ్ఛాంద - సోక్తులువినిముదం - బొందిమెచ్చి
వెరవెఱుంగకఁజేయు - వికటంపుఁజేష్టల - కేవఁజెందకఁజాల - నిచ్చయించి

గీ. వీడకీవేళ్మదిమని - తోడఁగూడి । మదనకేళీవిలాససా - మ్రాజ్యసుఖము
ననుభవించుటకెవ్విధి - నాత్మలోనఁ । దలఁచిపోయెదవమ్మ! యో - తలిరుబోణి. 248

సీ. సరససల్లాపము - ల్జరుపఁగానేర్చునే? - సతతంబుమంత్రము - ల్జపువువాఁడు
చిన్నెలు కృంగార - చేష్టలు నెఱుఁగునే? - వైదికక్రియలలో - వఱలువాఁడు
మొనసినికాఁగిటఁజేర్చి - ముద్దాడనోపునే? - వినుపకహోమముల్ - వ్రేల్చువాఁడు
సురతకేళిఁదెనంగి - సుఖమొందఁగల్గునే? - పరతత్త్వవాంఛలోఁ - బరఁగువాఁడు

ఆ. పారుఁడతఁడునీవు - పార్థివకులజాత । వతఁడుతపసిసాధ్వి - వగుదువీవు
జరతుఁడతఁడునీవు - జ్వనివెవ్విధిఁ । బొసఁగునమ్మ! మీకుఁ - బొంతమబల! 249

సీ. క్రూరమానసములఁ - గులుకుగుబ్బలనట్లై - గ్రుచ్చఁగాయెట్లోర్చు - కొందువమ్మ
కఱుకుదంతంబులు - గాడఁగాకెమ్మోవిఁ - గొఱికినెటులాఁకు - కొనెదవమ్మ
కఠినబాహువులనీ - కడుమెత్తనగుమేను - బొదివినెటులాల్మిఁ - బూనెదమ్మ
ముదివగ్గుకదినిర్వే - నుడిఁగూడిపెనఁగుచో - నెవ్విధినింపుప - హింతువమ్మ

గీ. హరిహరీ! యీయసహ్యాకా - ర్యాభిలాష । వలననీకేమిలాభంబు - గలుగునమ్మ
పుణ్యమనియేటిలోఁబడ - బోవునట్లు । తోఁచుచున్నదినీలాగు - తోయజాక్షీ! 250

ఆ. వ్రతముచెడినఁగలుగ - వలదటేసుఖమైన । నట్టునిట్టుగాని - యట్టికార్య
మెగ్గుగాదో? కంటి - కింపైనమదికింపు । వానిపైనదెట్లు - వాంఛగలిగె? 251

మ. సరసాలాపములా, నఖక్షతములా - సంశ్లేషమాహవమా
వరబింబాధరపానచుంబనములా - వైదగ్ధ్యమాచేష్టలా
స్మరశాస్త్రోక్తములైన తక్కుపనులా - చొక్కితిబంధంబులా
తరుణీ! దీనిఁజెఱుంగునమ్ముదుకఁడే - తద్వాంఛయుఁగావాంఛయే? 252

ఉ. తిట్టినఁదిట్టుఁగాకకడు - దెప్పరమైనను నయ్యెఁగాకయీ
పట్టుననుండకెందయినఁ - బద్దున బొమ్మనినఁగొఱంతయే?
పట్టిబికారిపో, యతని - వంటివికారపు వానిఁబోయిచే
పట్టుటకంటెనూతఁబడి - ప్రాణములఁగవిడిపించు టొప్పగున్. 253

క. తగదమ్మాయీయాయత్నము । వెగటొందకదెప్పినట్లు - వినవమ్మా! మా
నగదమ్మసంశయమో । మగువవొ! పోవలపదటకు - మరలుముగృతితోన్. 254

క. ఈయలఁతిపనినితగునని । నేయుఁగనీకెట్లునేఁడు - చేతఃప్రియమై
న్యాయమనితోఁచెనోనా । రాయణమాకీదితలంప - రాకున్నదనో' 255

క. మావలనఁదప్పలేదిఁక । నేపడుపునీకునేయు - టిపుడుహితవుగా
భావములోదోఁచెడినో । యీవిధముఁజేయవమ్మ! - యనిపలుకుటయున్. 256

క. వినివారలమాటలకుం । గినుకజనించియునుమీఁది - కిందోఁపఁగనీ
కనె, వెగటుసగవునెమ్మొగ । మునఁదనరఁగ శాంతవనన - ములనిట్లనియెన్. 257

శా. యుక్తాయుక్తము లెంచ కివ్విధిమహా - యోగ్యుండపస్వి ప్రథా
యుక్తుఁడన్నుతిఁజేయనొల్లకపవి - త్రోక్తుల్ వృథాబల్కినన్
ముక్తశ్రేయుల కాదురిందఱునుసం - మ్మోదంబుమీఱంగస
ద్భక్తిన్మీరలు గొల్వఁడాయనఘునిం - దానఁగడున్మేలగున్. 258

గీ. హానివృద్ధులనెంచక - యవనిభర్త । యతనికిర్పించెసర్వంబు - నవఁగదగునె?
యాచకుఁడుపోడినపుడులే - దనగలండె । యసమసత్యవ్రతముఁగల - యట్టిదాత. 259

క. ఖేదపడియునుపదాన్యుడు । లేదనఁగాఁజాలఁడొసఁగు - లేశంబైనన్
మేదినిలోనదివట్టియు । నీదే? తనయూఁటనీరొ - కింతజనులకున్. 260

క. ఒకనాఁడుకుడువకుండిన । దికమకయగు రెండునాళ్లు - తినుతిండినిఁదా
నొకనాఁడుతినఁగఁజాలఁడు । సకలవిధంబులనసూనకు - సంకటమబ్బుఁడీ! 261

క. ఎక్కడికిక్కష్టమంతం । బెక్కడికినుఖంబు, సమము - లెఱిఁగినరెండుఁ
లెక్కింపఁదగదుధర్మము । దొక్కటియేతోడుజనుల - కుర్వికిదలఁపఁగ. 262

క. మీకెటులఁదోఁచిననుయిది । నాకుంబ్రియమగునుచాల - నాధునియజ్ఞక్
గైకొనిచేయుటయుక్తం । బాకర్ణింపుదుసెయిట్టి-యహితవచనముల్. 263

క. రయమునఁజనినమునికిమనఁ । బ్రియమొనరించుటయుమిగుల - పెంపగుమీరీ
క్రియఁబలుకుటనుచితమునా । నియమముఁవిడనాడనేర్తు-నేయేమైనఁ? 264

గీ. ఎన్నికష్టంబులొదవిన - నన్నియనుస । హించిమానీంద్రుఁగొలుతునే - సెల్లవిధుల
వలదువారింపఁగానన్ను - వనితలార! । యనుచువారలతోఁబల్కి-యచటుఁగదలి. 265

గీ. ఉరుతరద్విపకుంభయు - గ్మోపమాన । కర్కశస్తనయుగళిచ - స్గట్టులోనఁ
గులుకుచుండఁగఁబెనుపిఱుం-చులుజలింప । మునినిఁజేరంగవచ్చెన-మ్మధ్దుగుమ్మ. 266

క. క్రూరవ్యాఘ్రముగలపాద । జీరినలేడియనువోలె - చెలువయటకుఁజె
ల్వారఁగవచ్చిననదిమం । జీరగవళివలనఁనెఱిఁగి - శీఘ్రమమునితాఁ. 267

క. మృదులంబగుపానుపుపైఁ । గదలకఁబవళించికన్ను - గవమోడ్చికడుఁ
నిదురించుచున్నమనుజని । పదురుననుఁజెట్టుచున్నఁ - బరికించివెఱఁ. 268

గీ. చెలఁగినారాకకైప్రతీ - క్షించుచుండి । తామసంబొటఁగినిసియీ - ధన్యచరితుఁ
డుడుకువనుమానినిద్రిం-చున్నవాఁడు । మేలుకొనుటింకనెపుడొన-స్నేలుఁబుడొ? 269

ఉ. క్రూరకుజెందియున్నపుడు - గొబ్బునమేల్కొనఁజేయుఁజెంతయు
న్నేరముకిల్బిషంబొదవు - నీతినెఱింగినవారునిద్రితుఁ
దారునమేలుకొల్పుటకుఁ - దామొతలంపరు, మిన్నకుందునో
చేరువకేగిలేపుదునొ - చీరినచెవ్విధిఁగోపగించునో. 270

చ. వలదనియున్నలేచికని - వచ్చినదానప్రవచ్చినప్పుడే
దెలియఁగమేలుకొల్పదగ - దే? యనినాపయిఁదప్పఁబూన్చితా
నలుకనహించిచేకొనక - హావడిపెట్టినశాంతుఁజేసినా
యులుకునుమాన్చువారెవరు? - యుక్తముగాదితయుఁదలఁపఁగఁ. 271

మ. అనిసందేహముఁజెందికొంతదడవ - భ్యగ్రస్థలిఁనిల్చియా
ఘనసంకాళవినీలరమ్యకచతాఁ - గర్తవ్యమూహించి మె
ల్లనమేల్కొల్పదునంచు డాయఁజనిత - ల్పంబంబెహస్తంబునం
దనలోభీతియుఁదత్తఱంబొదవియుం-తఁ మేనుకంపింపఁగఁ. 272

ఆ. అటులళయ్యనంటి - యటపార్శ్వమందుఁ గూ । ర్చుండబోవనసీలి - యొడలువిదీచి
గారడంపుదపసి - కాంతతనుస్పర్శ । మునకపెఱిచిసాధ్వి - యనుచుమెచ్చి. 273

చ. తటుకునమేలుకొల్పినవి - గంబునమై నడలంగనీల్గితా
నటునిటుశయ్యపైఁబొరలి - యల్లనఁగన్నులు విచ్చియంగుబు
ల్జిటచిటనెట్టి కల్వితీచి - చేతులుఁగాళ్లు విదిర్చిలేచియం
తటనతఁడావులించికనెఁ - దచ్ఛయనాగ్రతలస్థఁగోమలిక్. 274

క. కనికినిసిపండ్లుగీటుచుఁ । గనుదోయిని నిప్పలొలుకఁ - గాభీతిలులా
గునగార్చియశోవతిపైఁ । దనయధికారంబునెఱపఁ - దలఁచియదయుఁడై. 275

ఆ. ఓసిదుష్టరాల! - యొప్పునొప్పదటంచు । కొంచెమైనమనినిఁ - గొంకకీపుడు
చేయరానిపనినిఁ - జేయుంగఁజెల్లునే? । యాజ్ఞగానకశయ్య - నంటఁదగునె? 276

ఉ. అటియునంతఁబోకనను - నల్పునిఁగాఁదలపోసి నిన్నుఁజే
కొంటినటంచుగర్వమున - గొబ్బునఁదల్పముఁనెక్కఁబాడియే?
తుంటతనంబుగామదినిఁ - దోచదెనీకిది, మాయలాఁడి? నీ
వంటిగురాత్మరాల్లలదె? - పాపిని వీవ్రదలంచిచూడఁగక. 277

తా. ఈసౌధంబుననిట్లలంకృతులు నీ - శృంగారముల్చిత్రముల్
వీరంబుంగొనగానివాసనలుది - వ్వెల్లివ్వెలీయందముల్
మాసంపత్తికిలోటువచ్చుననియే - మాత్రంబుయోజింపవా
రా! సంసారులకట్టివైభవముఁగో - రంబాడియే? చెప్పుమా! 278

తా. ఈకార్యంబులనేమిలాభమయయో - యిభృంగినావిత్తముల్
బోకార్పందలపెట్టుకోల? నిదియిం - పోపెంపొయేమానోలో
నాకుంబోచఁగలేదునీదుమతమ - న్యాయంపురాజెవ్విధిల్
నీకుబోధనఁజేసిపంచెనొననుల్ - నిర్భాగ్యునింజేయఁగక. 279

క. ఇచ్చకములేకనినుమా । కిచ్చినవాఁడగుటవలన - నెల్లగ్రహంబుల్
వెచ్చింపుముజనునమ్మని । వచ్చినగతిననుచుఁజెప్పి - పనుపకయున్నే? 280

క. ఈవిధమునమితిఁదెలియక । గావించినయెటులనెగ్గు - గాపురముగడుల్
లాపరియులొల్లెకాఁడై । పోవడె? తానటులవెచ్చ - ముంజేసినచోక. 281

ఆ. ఆయమునకువెచ్చ - మధికమైయుండిన । తూలిమిత్రుఁడైన - జోగియగును
జగతినదివిలోమ - మగుసేనితప్పక । యగునుజోగియైన - యత్కరాజు. 282

క. ఈరీతినియోజింపక । యీరా! వ్యయమునకుమూల - మగుపనులుమహా
గౌరవమనికావించితి । వే? రాజనటించుఁగొట్టు - నెక్కినమనునే? 283

చ. చెడుమనినన్ను నిర్ధనునిఁ - జేసి, వివేకవిహీనుఁడైన యీ
గడుపరివిప్రుఁడిష్టుతమ - కంబునఁగైకొనెరాజ్యమేలుమే

వడిదెలియంగలేకతడ - బాటునుజెందిదరిద్రుఁడయ్యెనిం
కుడుగఁగరాదెయామతము - యుక్తముగాదనితోఁచలేదొకో. 284

గీ. భూమిఁబాలించుటనఁగదా - బుద్ధిలోన । నులభమనియెంచెఁగాఁబోలుఁ-జెలివిపీనుఁ
డాయఁబోయింకఁ, బారుని-యధిపతిత్వ।మింతకాకెంత ? రాజ్యనే-యిట్టిదేబె. 285

క. అనినలుగురుపరిహాసం । బునుఁజేయుఁగఁజూచినీవి - భుండునునీపుక్
తనివిఁగొనిసంతసించుట । కొనరించినయత్నమిది, ప-యోరుహనయనా ! 286

గీ. వ్యర్థముగనిట్టితగనికా - ర్యములుసేయు । టంతెకాదించుకైనా - యందునీకుఁ
బ్రియముగలుగదునిక్కము-సేదతపసి । ననుచుఁదలచితివే ? రాజు-ననుటమఱచి. 287

క. నీరాకనిరీక్షింపుచు । నోరికతోనినటనొంటిఁ - గొందలపడునా
పైరమణమానిచయ్యనఁ । జేరఁగరాకుంటనీకుఁ - జెల్లునె ? చెపుమా ! 288

చ. పగమదినుంచినీవుచెడు - పామువిగఁబునఁబూనికీడుఁజే
యగమకముక్తిపొనర్చిసమ - యంబునువేచిపియంబుతోఁపమం
చిగనటియింపవచ్చితివి - నీ ! తెలిసెక్కపటాత్ములార ! నీ
పొగరునడంచినీమగని - పూరిని మేయఁగఁజేతుఁజూడుమీ ! 289

ఉ. ఆలరివృద్ధుఁడీశిఖులున - కంగనయాకొఱ ? పుట్టిమున్గెనా ?
నైళమబోవకున్న, పయి - వచ్చినదేమియులేదు; యింతలో
బాళిసహింపలేడొ ? యని - భక్తియుఁ క్తియువీడియుండియీ
వేళకుమెల్లగాపరిభ - వింపఁగవచ్చితివే ననుం ? బళీ ! 290

ఉ. ఏలిదమైన నొల్లనన - కింపుగనేర్పునేలి మాటలం
బ్రేలఁటలేనిభక్తిఁ బచ - రించుటయొప్పునె ? యాటపాటలం
గాలముఁబుచ్చి నీకుమది - గల్గినవేళను వచ్చినంతనే
మేలని మెత్తునే ? కడుత - మింజనుఁజెంచితి వంచునెంతునే ? 291

క. నీపతిపైఁగల మక్కువ । నాపైఁగలుగంగవలదె ? - నాధనమైనక్
బ్రాపెవ్వఁడింకనీకుక్ । భూపాలుఁడునేనొనీవి - భుండోచెపుమా ! 292

క. గౌరవమున నేఁజెప్పిన । తీరునవర్తింపుమనుచు - ధృఢముగపతివే
మారునచింపఁడె ? పలుకం । గారాదే ? యపుడె మనసు - గలుగకయున్నక్. 293

క. ఇనుమున పైలముపుట్టిన । ముసిడికిఁ దీపొదవినను స - ముద్రోదకముల్
వినుమానముగా వట్టినఁ । బొసఁగదు మీజాతికమల - బుద్ధితలంపక్. 294

క. నినునొల్లను నీతోపొం । దునునొల్లను చాలుఁజాలు - తోలఁగుమువేగం
బుననినిరోపంబున నిర । సన మొనరించుటయువెఱచి - సరంభమునక్. 295

క. కనకాంగి యపుడుమాయా । మునిపదములకెఱఁగి హా స్త-ములుమోడ్చి మహా
వినయంబు మీఱఁగాని । ట్లనియెనతండట్టె ముఖముఁ - దై వినుచుండన్. 296

క. ఓచరితదూర ! నాయెడ । నేదియు నేరంబుగలుగ - దిదిసత్యముమీ
పాదంబులాన యివ్విధి । నాదటవిడినించనేయ - నగునే ? నన్నున్. 297

క. గాటముగ నెన్నియిడుములు । పాటిల్లిన నేనులేదు - బంతివచింపన్
నేటినియమంబుగాదిది । పాటింపుదు నీవ్రతంబుఁ - బాయక నెపుడున్. 298

ఉ. కోరిననుంగ్రహించి మతి - గొల్పదు నీపయినన్నయెవ్వనిం
జేరఁగఁబోదు దిక్కనుచుఁ - జిత్తమునందలపోసి ? యక్కటా !
మీరలెవల్కుఁడీనుతము - మేలగునోమఱియెట్టిదానొ యి
ట్లూరక నేపఁగాఁదగునె ? - యొద్దకువచ్చినవేళ మానినిన్. 299

క. మీరుదయమాని చేకొనఁ । గోరకపొమ్మనినపిదపఁ - గుఱఁగటికిననుచున్
రారమ్మను వారికను । న్నారా ? యీకోపమేల - నాపైమీకున్. 300

ఉ. పొమ్మనినంత నేమరలి - భూపతిచెంతకుఁ బోవుదానఁగా
నిమ్మగు నిమ్ముగాకమఱి - యెవ్విధినైన ననుఁ గయ్యెమీపదా
బ్జమ్ములు గొల్చుచుండెదఁ గృ - పారస మెప్పటికేనిఁగల్గదే ?
యమ్మెయిఁ గల్గకున్న ఫల - మంతియయుంచు మదిందలంచెదన్. 301

ఉ. నావుఁడు మానిపుంగవుఁడు - నాతిమృదూక్తులు ధర్మశీలముల్
భావములోన మెచ్చియిది - భవ్యచరిత్రయటంచు నెంచి తా
నావిధమాత్మయందడఁచి - యంగనదిక్కు మొగంబుఁజేసి కో
పావిలదృష్టులంగనిని - రాదరణోక్తుల నప్పుడిట్లనెన్. 302

ఉ. నీజగజంత మాటలును - నీకపటప్రియమెట్లు నమ్ముదున్
రాజనిభాస్య ! నిన్ననఁగ - రాదదినాదగునేరమేయగున్
నేజరతుండనయ్యెదను - నిన్నువరించుట తప్పుగాదె ? యే
యోజననుంగొనంగలవ - యోగ్యునిఁ దాజవరాలు మెచ్చునే ? 303

కా. నాపైమక్కువ గల్గియుండిననినిన్ - ననోనింటినిచ్చోటని
ట్లేపర్యంకముమీఁదఁబేర్చి పెసరా - కిందాకనీయిచ్చునే
వ్యాపారంబున నొక్కొయుండికపటి - వ్యామోహముంజూపిన
న్నేపంబూనియె కాదెవచ్చితివి ? నీ - వీవేళకుంగోమలీ ! 304

ఉ. నీచతురత్వమున్ నృపుని - నేర్పునెఱుంగుదుమీరలెంతయున్
నీచగుణప్రయుక్తులరు - నిక్కము నన్నిపుడేమరింపఁగాఁ

జూచెదవిట్టిమాయలకుఁ - జోటునొసంగెడివాఁడఁగానుచే
రాచినయంతమాత్రమున - రాలుగగంగలవే? కరంబఱుక. 305

చ. హితమతి నెద్దివేఁడినను - నిచ్చెదనంచువచించినేనునీ
సతినిఁగొనంగఁగోరితినొ - సంగుమనంగనె కొంకెరాజునీ
వతనికిధర్మపత్నివఁట - యంతటికెక్కుఁడు బుద్ధిగల్గునే?
యతివవో! చెట్టునందొడిమ - నంటియయుండును కాయపీడకక. 306

క. అనిమన్నింపకకోపం । బునఁబలికిన యబలమాని - పుంగవునిమదిం
గనలుడుపఁగఁదగునెఱుక । దనలోయోచించియపుడు - తగనిట్లనియెక. 307

శా. క్రోధింపందగునే మునీశ్వర! మముం - గొండాడెదక ధారుణీ
నాథుండెవ్వఁడు నాథుఁడెవ్వఁడిఁకపై - నాకుకగనక మీరెకా
దే? ధారాళముగాననుంగలసి సం - తృప్తిక వహింపంగరా
దో? ధర్షించినయేమినేయుదును సం-తోషంబుఁగావింపుఁడా. 308

మ. కడియంగానటువచ్చి యాకుమడుపుల్ - గ్రప్రంపుబాగాలొసం
గుదునో? గందముమైనలందుదునో? నే - గూర్చుండిపాదంబులో
త్తుదునో? కాగిటఁజేర్తునో? యిపుడునా - తోబల్కుఁడా! యిట్టిమె
య్యాదియోచేసెదనింతలోననునుమీ - రట్టిట్టనంబాడియే? 309

క. పగదానెదిగనాడఁగఁ । దగునా? నన్ననుచుమరల - దగ్గఱఁజనఁగా
మగువా! నిలునిలుమంతటి । తెగువా, మగవారియనుము - తింగొనవలదే? 310

క. త్వరపడకునియమమొక్కటి। స్థిరపడినంగానినిన్నుఁ - జేకొననదియె
వ్వరికినిఁజెప్పఁగరాదో । కరిగమనాయబ్బురంబు - గాఁదోఁచుఁగడుక. 311

క. నానుడువుమీరినడువని । దానవుఁగడుభ్రియముగలుగు - దానవ్రసైనం
బూనియెనర్భమతగుఁదగ । దౌనిదికాదనకఁజెప్పి - నట్లుగఁబనులక. 312

క. తెలియఁగఁజెప్పినపిమ్మటఁ । దలఁకినశోపియింతునిన్నుఁ - దప్పక, నాజ్ఞక
దొలఁగకఁజేసినఁబడయుం । గలవుమహానుభమునీవు - గట్టిగ, ననుఁడుక. 313

వ. అలికులవేణియట్లనియె - నయ్యా! తలంపునసంశయించఁగా
వలయునె? మాటిమాటికినిఁ, - బల్కుఁడు' యెవ్విధిఁనెద్దిసెప్పినరి
గలఁగకఁబేయుఁదుక వెగటు - గల్గునె? నేవికురాలఁగాదొ? నే
నలుగుదునే? యిదేమిపరి - హాసమొనిక్కిమొపల్కుఁడా ! తగక. 314

క. ఈజజ్జరమాటలుమీ । కేజతపడుమిమ్మిమీర - లేమదినమ్మం
గాజంకెదరికననుమ్ముదు । రాజడ్డనఁబరులఁ, బలుక - రాదేతలఁపుక. 315

వ. అనిపలికినయప్పేని శుభంబగుంగాకయని సంతోషించిమునివరుండు. 316

క. కనుమనియాపర్యంకం । బుననుండిక్కృపాణమొకటి - పొలతికినఁగది
గ్గనఁదీసిపట్టినవ్వుచు । వినుమువెఱపుమానియొక్క - విషయంబబలా ! 317

క. ఇదినీవుగైకొనుము దె । ప్పెదనటుపైఁజేయఁదగిన - విధమునియెనతం
డదిగనినివ్వెఱపడియా । పదవతియనుమానమపుడు - మదిఁగదురంగన్. 318

క. తాపసునిఁజూచిభీష్మం । బీపర్యంకమునకెటుల - నేతెంచెనుముం
మీపాలఁగలుగదిదియే । పాపాత్మకులీచటనేమి - పనికిడిరొక్కో. 319

చం. అరమరదోఁచెఁదెల్వుఁడని - యచ్చెరువొందివిసంగఁగోరియా
గురుకుచవేగిరింపముని - కుంజరుఁడల్లననవ్వివీనిసె
వ్వరుగొనవచ్చిరించడుగ - వచ్చునె ? సత్యమెఱింగియుంబళీ !
యెఱులనసేల ? నీదగుని - యోగమెకాదె ? నుధాకరాననా ! 320

మ. అనుమానించియెఱుంగనట్లడిగెదే - లా ? యీకుతంత్రంబునేఁ
గనుఁగొంటిక్రమదినీవ్యబూనియనురా - గంబెంతయుంగల్గులా
గునన ర్తింపుచునన్ను నేమఱిచి - కొంకుఁవీడిఘుండింపదీ
ననినీవేయునిపించియుందువిదియే - నిక్కంబుయోచింపఁగన్. 321

మ. అనినఁగుండెలుఝల్లనంగనయయో ! - యన్యాయమన్యాయమే
మునిసేఁబల్కుదునింకనార ! మునినా-ధా ! యింతపాపంపుయో
జనగావించుదురాత్మరాలనె ? యిదే - చండంబునఁవచ్చెనో
యనిమిత్తంబుగనిందు, నేనెఱుఁగస - త్యంబింతయఁనమ్మఁడా ! 322

క. వింతలుమీమాటలునే । నంతటికిఁదెగించుదాన - ననితలఁపకుఁడా !
కాంతధృతిఁగందుననిజం । కింతురదేమోయెఱుంగఁ - గిటుకునిజముగన్. 323

క. మీపదములుసాక్షిగయిం । దీపట్టెముచేరినట్టి - హేతువజీమో
రూపింపరాకయున్నది । తాపసనరనిందమోపఁ - దగునే ? నాపైఁ. 324

ఆ. ఏమితలఁచియినట - నిదియెవ్వరునిచిరో । గానిమత్కృతంబు - గాదుకాదు
నీళ్లులోతెఱుంగు - నిజముదేవుఁడెఱుంగు । నెవరుచెప్పనేర్తు - రిట్టటుంచు. 325

క. అనినఁదలయూఁచియాతా । ననువంచింపకుమాన - నంబుననున్నం
తనెతెలివిహీనుఁడగునే ? । మునిచాలునుమానుమింక - మోసపుమాటల్. 326

వ. నీవుమాకపకారంబుఁజేయుదలంచినను లెక్కింపకనీయెడంగలప్రియంబునఁజేసియూనీరం
బులన్నియుమన్నించితి. ఇంకనిట్టిదుష్కార్యంబులనొనరింపఁదలంపకు మాయందుభక్తి

గలిగిప్రవర్తింపుచు మదీయశాసనంబుఁదప్పకనడుపుచుండుమని చెప్పినయతనిపలుకులకు
సమ్మతించియున్నయావన్నెలాడింజూచి మరలనతండిట్లనియె. 327

ద. మదకలయానవింతయగు - మంచిరహస్యపుమాటనీకుఁజె
ప్పెదవినుమీకృపాణముల - భించుటచేయొకమేలుగల్గెనిం
దిదియెవరుంచినంజెడిన - దేదియులేదిపుడించుకైన నా
యుదిలతోలంగుఁబోమఱచి - యుండినదొక్కటితోఁనెనామదిన్. 328

క. అదియేమిమాటయని యడి । గెడవేనియుఁజెప్పెదన్ సు-ఖించుటకదియా
స్పదమగునుగానతగదని । పరకునీవలననొక్క - పనిగానలయున్. 329

శా. శ్రద్ధాభక్తులెనంగనుగ్రమగుని - స్థంబూనినేమున్నసం
తర్ధారాశనిపాతపర్వతధురీ - ధారాంతరాశ్రీస్థలిన్
శుద్ధాంభఃకణములుల్బుజించిగృతమై - శోషిల్లకీశుక్రిలో
కోద్ధర్తమృడుఁగూర్చిచేసితిదపం - బొండొండమూడబ్దముల్. 330

గీ. అటులఘోరనిష్ఠనుదప - మాచరించు । నన్నుఁజూచగమెచ్చిపి - నాకపాణి
కరుణఁబొడసూపియడుగుము-వరమటన్న । యపుడుళంకరుఁడాదేవుఁడనియెనింగి.331

చ. మదిముదమందిభక్తిని న-మస్కృతిఁజేసినుతించిదేవనే
ముదిమినిఁజెందకుండువర - ముంగృపనేయవెయుంచు వేఁడితిన్
మదనవిరోధినన్నుఁగని - మంచిదిగాని, యటేనినీకునేఁ
డడిసమకూఅదింకపయి - నవ్విధిఁగల్గెడు నెట్టులన్నచోన్. 332

వ. ఇంకఁగొంతకాలమునకు జరాభారంబుసంభవిల్లినపుడునీవుత్త్వవిచారాసక్తి నుజ్జగించి
సంసారసుఖంబుల ననుభవింపఁ గోరికపడి చనియొకపుత్రమిత్రాదుల నర్థించియతనిరాజ్యం
బును భార్యనుఁబరిగ్రహించిప్రభుత్వంబుఁజేయఁగలవాఁడవు. ఆసమయంబునభవదిచ్ఛా
ప్రవర్తినియైనయారాజపత్నింబురికొలిపిభీతిల్లక యాపల్లవాధరచే నిశాకాలంబునళయనా
గారంబునందు ఖండింపఁబడితివేని, తత్క్షణంబున నవయౌవన సుందరాకారుఁడవై పునర్జీ
వితుండవుగాఁగలవు. అటుమీఁదటనీకువార్ధిక్యంబు సంప్రాప్తింపదు. పొమ్మనినిర్దేశించి
తిరోహితుండయ్యె. అంతసంతసించిపరమేశ్వరుని సంస్తుతించియదిమొదలు జరాసం
భవకాలంబుఁబ్రతీక్షించుచుండ, ప్రావృట్కాలవిద్యుల్లతా సంకాశంబైనచతుర్థవయో
వస్థయావేశించెనప్పుడు. 333

ఉ. గిరిజాపల్లభుఁడానతిచ్చిన జరా - క్లేశాపనోదప్రకా
రరహస్యంబు మదిందలంచినతపో - రక్తిన్ విసర్జించి స
త్వరనిచ్చోటికివచ్చినీవిభునినే - ప్రార్థించికైకొంటినుం
హరివోనిన్నునురాజ్యముక్ యిదియథా - ర్థంబోవినీలాలకా! 334

క. అగజాపతివాక్యముపా | ల్లగునే? పుడమియనుమిన్న - నట్టిట్టైనన్
మగువరొ! కోరికిసఫలం | బగుటకుతతియెందవెనిచట - నన్నియుఁగూడెన్. 335

చ. ముదుకఁడనాటచేమఱచి - మూన్నెరహస్యపు వచ్చరిత్రమున్
విదితమునేయగానితనిది - వెట్టిత్తనంబగుఁబో, లతాంగిరో!
యదిమదిఁదోఁచెనిప్పుడు శి - తాసినిన్ననుఁ జూచినంతనే
ముదిమిఁదొలంగినేనునుఖ - ముబడియంగల నింకనెంతయున్. 336

క. వలిఫలితాంగుఁడనగునా | వలనఁగనుఖమెందనీవు - భావించినచో
గలుగదుమే, లగజాపతి | దెలిపినపనిఁజేసినన్న - దేహముఁగొందున్. 337

చ. అరమరమానియీనునిశి - తాసినిఁగైకొని పూనినీవుతీ
పరమునమద్దళంబుఁదెగు - పందెగ్రవేయుమునాకుఁగల్గుసుం
దరనవయౌవనాకృతిపి - నాకివరంబిదిభీతిలేదునా
సరసకురమ్మనమ్మమని - జంబగునింతయుఁ గీరభాషిణీ! 338

క. ఈపనినొనరింపంగా | నోపననఁగరాదుసౌఖ్య - మొందెడుమార్గం
బోపద్మనయన! యిదియీ | పాపపువార్ధిక్యబాధ - బాయున్నన్నున్. 339

క. నీపతిదానవ్రతమున్ | నీపాతివ్రత్యమహిమ - నేఁడుఫలించెన్
నాపలుకులువినుమత్తమ | రూపముఁగైకొందునిపుడె - రూఢంబబలా! 340

వ. నామాటలనాలకించిచెప్పినభంగిఁజేయకమదీయాజ్ఞోల్లంఘనంబుఁగావింతువేని, యసంతం బగుపాపంబు సంఘటిల్లునంతియకాక నిన్నునునీభర్తనుంగడుపరానియిడుములనొందఁ బాల్పడంజేయుదునుమీ! ఇన్నిసంకటంబులకులోనుగానేల? నామేలుఁగోరుదానవైన, మచ్ఛాసనం బతిక్రమింపకచెప్పినకార్యంబునెఱవేర్చి నవయౌవనశోభాకారుండనైన నన్నుంగూడి సమస్తభోగంబులనునుభవింపుము. మనకికమేలుకాలంబగుంగావున సంశయభయంబులుమానుము. తరుణీమణీ! ఇదెకైకొనుమనియాఖడ్గంబు నయ్యంబుజవదననచే నొసంగిన, నెసంగినతత్తఱంబునమారాడనోడి ఖడ్గహస్తయైనపరాశక్తియుం బోలెనిలిచియున్నయశోవతింజూచి వాచంయమియిట్లనియె. 341

మ. అనుమానించెదవేలనే? విధుముఖీ! - యాలస్యముంజేయకో
య్యనఖండింపుమమత్స్వరూపమిపుడె - క్లేనోవిలోకింతువిం
తనైనేనేవచియింపనేమిటికి? సిద్ధ - స్తుత్యుఁడీశుండొసం
గినమేలైనవరంబుదప్పదుజరా - క్లేశంబువీడున్ననున్. 342

క. త్రుటిలోననీవున్నన్ను | డిటుగనుచుండఁగనెనేవ - హింపుదుఁకడుము
చ్చటయగువినుతాకృతినిం | కిటురా! నిస్త్రింశమెత్తు - మేయుమటన్నన్. 343

క. నుడువులుతడఁబడఁబడఁబదములు । గడగడఁయనివడఁకుచుండఁ - గాథయపడియా
జడదారివేగిరంబును । నుడుగనిపూనికయుఁగాంచి - యుచితవచింపన్. 344

క. ఓపుణ్యమూ ర్తి! కటకట! । కాపట్యమెనిజమొయెందు - గలదీపాప
వ్యాపారమవనిఁదగునని । ప్రాపగుమిముసంహరింపఁ - బాడియె? నాకున్. 345

క. మైచలియించెడువిన్న నె । యోచెల్ల! యకార్యమునక - యోజించకయి
శ్లేచెలువనీయ నేర్చున్? । యూచించినయెట్లొసంగె - హరుఁడీవరమున్. 346

ఉ. ము న్నెవరై ననిట్టివర - ముంగొనిరే? భువిలోన నెన్నఁడుం
గన్నదిలేదులోకులనఁ - గామతివిన్నదిలేదుచాలఁజా
వన్నజనుల్దలంకుదుర - యూరె! మిముంబలెఁజూవఁగోరువా
రెన్నఁగనెంగులేరికము - నీశ్వర! చిత్రముగాఁగఁదోచెడిన్. 347

క. నామానసమెఱుఁగుటకొఱ । కీమాడ్కినిఁబలికినాఁడ - దేమోయూరా
రా! మిమ్మునమ్మియుండెడి । భామినినగునన్నుఁగలత - పఱపందగునే? 348

ఉ. చెచ్చెఱనింపుమీఱనుఁ - జెంతకుఁదీర్పఁగరాదొ? చేఁగఁగా
వచ్చినయంతలోనెయొక - వాపముఁగల్పనఁజేసినారు మీ
రిచ్చకమైనమాటయొక - టేనియుఁబల్కకయుంటనీకనేఁ
డిచ్చనెఱుంగనోమతియ - చీలనొయివ్విధినుంటఁజెప్పఁడా! 349

ఆ. కత్తియొకటినిచ్చి - కుత్తుకఁగోయుమం । చనెదరిదియుధర్మ - మగునె? మీకు?
మిమ్ముఁదునిమియేమి - మేలొందఁగలదాన । నెటులనేఁదెగింతు - నిట్టిపనికి. 350

గీ. కోరిననురాజునడిగిపో - కొంటిరింత । లోననాయందువెగఁటేల - బూనవలసె?
మీకుఁ్రమొక్కెదఁగాని, యీవ్యాకులంపుమాటలనుమానుఁడా! వినుమనురాదుం 351

క. మీవిషయంబునలోపముఁ । గావించినదానఁగాను - కలిగిననదియే
దోవివరింపుఁడ! కోమలి । నీవిగ్రముననలఁచఁదగునె? - యెడఁదఁగలంగన్. 352

వ. అనినశిరఃకంపంబొనరించియాచంచలాక్షీనీక్షించిపారికాంక్షీయిట్లనియె. 353

క. లోపముఁలెంచఁగఁబూనినఁ । జూపట్టకయున్నె? ముగుద! - నురులండైనన్
నీపలుకులుచిత్రంబులు । లోపవిహీనుండుగలఁడె? - లోకములోనన్. 354

క. 'వినిపింపుమునానేరం' । బనియంటివినేరమిట్టి - దనితెలిపినయే
మనియెదవో, నాశాసన । మునునడుపకయుంటనేర - మోమతికాదో. 355

క. ఇదినీయెడఁగలనేరమె । గద; యింతటికెక్కుఁడేమి - గాపలయును? నీ
మదియొప్పదీనియూరక । వదరకపొమ్మింకపొక్కు - పచియింపఘనమా! 356

క. కోరినపనిసెరవేర్చఁగ । నేరనరుచువలుకరాదు - నీవనినేము
న్నేరూఢిగఁబలుకగలే । దే? రాజీవాస్య! చెపుమ; - యిట్లనఁదగునే? 357

ఉ. అతులితపుణ్యలక్షణ శు - భాంగినొకర్తుఁబరిగ్రహింపఁగా
వ్రతమునుబూనిపల్లెలును - పట్టణములబలుమాఱుతోసినే
వెతలుసహించినుంతయును - వేసటనొందకసంచరించి, యీ
సతితగునంచుతుట్టతుద - సమ్మతిమైనినుఁగొంటివెఱ్ఱివై. 358

క. నీవలననాయభీష్టం । బీవేళఫలించుననుచు - నెంచితినిదియే
మోవెగటుగనీవుమదిక్ । భావించియెనర్పననుచుఁ - బల్కితివికదా! 359

క. ఈపనిజేయమిచేసిన । పాపంబట్టుండయింక - వైబోసఁగెడిమ
ల్కోపానలాగ్రకీలా । తాపక్లేశంబునీకుఁ - దప్పునెకుమతీ! 360

క. పొమ్మనుటయుభయమునఁబా । దమ్ములుగడగడవడంకఁ - దత్తరమునసే
నెమ్మెయినిమ్మనిమదిఁగో । పమ్మనుదొలగింతుననుచుఁ - భామినియంతక్. 361

క. కరమునఁగలకరవాలము । ధరనిడితననుండెఱపుడు - దటతటఁబదరక్
బిరుసుదనంపుమునింగని । త్వరయున్వెఱఁగుమీఱనోటఁ - బడియాఱుంగక్. 362

క. కురుళములనెగయఁబాపుచు । నరముడిసరదోఁచుచనుల - కటుపైపైటక్
సరినొత్తుకొనుచునించుక । సరసకుఁజనిమ్రొక్కిభక్తి - సంధిల్లుంగక్. 363

ఆ. నిరపరాధినినను - నెలఁతనునామీఁదఁ । గోపగింపఁదగునె - తాపసేంద్ర!
మిమ్మబోంట్లుకీడుఁ-మేలునెంచకయున్నఁ । జెడుదుమంతకంటెఁ - జేయగలమె? 364

క. ధనకనకవస్తుచయవా । హనరాజ్యయుతంబుగాఁబ్రి - యంబుననన్నుం
గొనియనుభవింపకివ్విధి । ననుఁరా! ఖండింపు'మనుట - న్యాయమె? చెపుఁడా! 365

క. ఈపనినిజేయుమనియా । జ్ఞాపింతురటంచుఁదెలియఁ - జాలకధృతినే
నేపద్ధతినెదిసెప్పిన । నాపద్ధతిఁజేయుదాన - నంటిమహాత్మా! 366

క. తెలిసినవారలుమీరీ । కొలనాయొడిఁగట్టఁదలఁపుఁ - గొనుటరయంగా
లోలిభామనసేఁజేసిన । కలుషముగావలయునొండు - గాదుమునీంద్రా! 367

ఉ. ఒల్లనివారలాల్లకయె - యుండకనన్నును రాజ్యముక్ సిరుల్
వెల్లివిరిక్ ధరావరుని - వేఁడికొనంగతమేమి? కోరియి
చ్చెల్లుఁబరిగ్రహించినపు - డిప్పముదీఱఁగ సర్వభోగము
లెల్లనుకొనంగమీరనుభ - వింపకఁజాఁదలపోయుటొప్పునే? 368

సం. అనియిటుదైన్యవాక్యముల - నవ్వరగాత్రివచింపుచున్నమిం
చినకినుకక్ మునీశ్వరుఁ 'డిసీ' యనిమెచ్చక రూక్షదృష్టులి

గనియదలించియిట్లనియె - గారడమెల్ల నెఱుంగనయ్యెనీ
చనవులు జెల్లవింకనను - సంకట మెట్టికుపామ్మపల్కకన్. 369

క. సత్యమువిడిచిననీసాం । గత్యముకొఱగాదుమాకు - కాడెఱుఁగవునీ
వత్యంతధర్మవేదివి । హత్యయొనర్పుదువే? పుణ్య - మారడిఁబోదే? 370

క. న్యాయాన్యాయము లెన్నికఁ । జేయంగలదానవైనఁ - జెప్పుమునాతో
నీయాజ్ఞ మీఱనలే । దా? యిపుడేమయ్యెమాటఁ - దప్పటకాదా? 371

క. కానిమ్మసేఁడుసేపటి । లోనీమదమడఁపకున్న - లోలాక్షిరో! నే
మానినిఁగానటుమీఁదట । హీనంబగుమారుపేరు - నిడుమీనాకున్. 372

చ. ముదుకఁడనౌటచేఁగలిసి - ముచ్చటఁ దీర్చుకొనంగలేకయా
మదనవిరోధిమాటయును - మర్మముఁజెప్పి 'వధింపుమీననున్
ముదమునయోపనాకృతినిఁ - బొందుదునత్తతి' నన్ననాకుమే
లాదపగటికిచ్చయించకదు - రుక్తులువల్కఁదవొగ! చెల్లునే? 373

ఆ. వయసువాఁడనైన - వడలకనినుఁగూడి । యందుననితలంచి - యూఱడిలక
యెనరనన్నునొల్ల - కుండుదానపుగాన । యదియకృత్యమొప్ప - నంటివిపుడు. 374

క. నాపలుకులొల్లకుండినఁ । బోపొమ్మిటనుఁడనలగు - భూపాలుండౌ
నీపతిచెంతకుఁజనిస । ల్లాపంబులనాడుమనిన - లలనచిడిముడిన్. 375

క. బెదరితననాల్కతుదితో । పెచవ్రలఁదడుపుచునిదేమి - విపరీతమునేఁ
డొదవె? నీకసేమిసేయుదు । మదిఁదోఁచదటంచునెంచి - మానింగనితాన్. 376

ఉ. మీరలునాపయింగినిసి - మిక్కిలినిర్దయులై మనంబునన్
వైరముఁబూనియింకనెటు - వంటివెతల్గలిగించి చెంతకుం
జేరఁగనీకవిద్వరముఁ - జేసినఁజేతురుగాక బుద్ధియీ
క్రూరపుకార్యముఁగలుపఁ - గొల్పదునిక్కముగాఁగఁజెప్పెదన్. 377

క. తిట్టిననిలువెడలంగా । నెట్టినఁగోపించియెంత - నిందించిననన్
గొట్టిననోర్చెదసేనీ । కట్టడిపనిఁజేయఁజాలఁ - గటకట! వెఱతున్. 378

వ. మీరు జరాయుతులరై యుండినను నామదికింబ్రియంబ సర్వవిధంబులవెగటొందక మీ
యిచ్ఛానుసారంబుగా మెలంగుచుండఁగలదాన యీవనకాకారంబుసంప్రాప్తించుననిచేఁ
జేతమిమ్ముఖండించుటకెట్లొడంబడుదు? నిదితప్పుగాఁ దెంచకమన్నింపుఁడు. 379

క. అనిఖండితముగఁ బల్కఁగ । దనలో యోజించి మాని - తలయూఁచి దలం
చిన కార్యము నెరవేఱఁగ । ననువగుమార్గంబు నెంచి - యపుడిట్లనియెన్. 380

గీ. ఏలఁబో, నిన్నుఁబ్రార్థించు-టివ్విధమున । నేసెఱుంగనె ? యిఁకనల-యించులాను
నింతదనుకను మీకుఁ గీ-డెంచరాద । టంచునా మదిలో నిశ్చ-యించియుంటి. 381

క. మేలై నంగీడైనను । వాలాయంబెట్టి బెడద - వచ్చినవచ్చుక్
పోలవుమీమాటలు వినఁ । జాలనుసే, నంటిపదియ - చాలును నుమ్మా ! 382

క. నీవుగనుచుండఁగానిఁ । చేవచనర నెవ్విధమునఁ - జేసెదనో యా
పైవేడుక లెట్టివియో । తీవరపడకుండు మిపుడె - తెలియుఁగవచ్చుక్. 383

న. అనిదిగ్గునఁతల్పంబుననుండిడిగియిఁబెభయంకరంబైన పాపంబునాపాదిల్లఁజేసెదనటుమీఁద
నీవు పడుపాటులుఁబైవం బెఱుంగుఁగాక, యనియుగ్రుండైయావిరిబోణియంతకుపూర్వ
ముసేలఁబడవై చియున్న వాలుఁగెలగొని ఝళిపించి కోపంబున నిట్లనియె. 384

క. నెత్తఁబడి కొన్నవరంబును । వితఁజేసితినౌటనీకు - వేదనయును దు
ర్గతియుం బొరయించుటకుం । బ్రతినంగావించుకొంటిఁ - బాపెద నేపుక్. 385

క. పతియాజ్ఞయునామాటయు । మతినెంచక నీవుగర్మ - మార్గముపిడి దు
ర్మతమును బూనితివిపతి । వ్రతవే ? నీవెన్నకపట - భాషిణివిగదా ! 386

క. లలనా ! ననుఖండించుట । బలితంబగుదోషమనుచు - బలికితివిఁబె; నే
తలఁద్రుంచు కొనెదనిపుడే । కొలనీకుంగాకయొరుల - కుం జెందెడినే ? 387

క. చూడుమని మునికృపాణముఁ । దోడనె ఝళిపించిమెడను - దునుముకొనంగా
నోడక యెత్తెండటుకునఁ । జేడియతనచేతులడ్డుఁ - జేసిభయమునక్. 388

ఆ. వలదువలదు వలదు - వాచంయమీశ్వర ! । త్వరపడంగఁదగునె ? - తాళుఁడయ్య !
సకలధర్మములును - జక్కఁగానెఱిఁగియు । నాత్మహత్యదోష - మనితలఁపరె ? 389

క. అనిపలికి పట్టఁబోయిన । మునియాముద్దియనుఁ జూచి - పూనికచెడునో
ననబోణి ! చేరరాకుము । తమువెన్నటికైనఁబోవుఁ - దలఁకేమిటికిక్. 390

క. పలుకఁగవలదిఁకనీ నీ । తులువిందునె ? యాత్మహత్య - దోషఁబనుటఁ
దెలియనివాఁడనె ? యన్యుల । నలయించుటకైన, పాప - మనియేలయగుక్ ? 391

ఉ. నన్నిపుడడ్డగింపకుము - నానుడిఁగైకొనకుండి మాన్యరా
జన్నె ? భవత్ప్రియోక్తులకు - ఎంతయు మెండిడివాఁడఁగాను నే
నెన్నినకార్యమిట్టి తటిఁ - నేలయొనర్పక మానుదుక్ ? మఁ
మన్నను నిష్ఫలంబనుచు - నవ్వలికిం జనినిల్చెధీరతక్. 392

చ. మదపతి నెక్కులాసలిడి - మాయలమారి మునీంద్రు మార్కొనుక్
మునినిఁదలఁచి మాన్చినమ - మానఁడిపోఁడు నిఁబ్రయత్నముక్

బ్రీదిలెడు ధైర్యమేమివెతఁ - బెట్టఁదలంచిన వాఁడొయంచుఁ బె
ల్లొదవుమనోవ్యథక్ పగచి - యోజనఁజేయఁదొడంగె నివ్విధిక్. 393

క. మునిసెప్పినపనిఁదప్పక । యెసరింపుమటంచుఁబలికె - నుర్వీశ్వరుఁడీ
తనిపనుపులుదలపోసిన । వినఁగూడనివయ్యెనేమి - వెరవిపుఁడెంతుక్. 394

క. తగునీపనియనిసేతునొ । తగదనిమానుదునొ యెవ్వి - ధంబుతుభంబో
తెగుపకుఁబూనెనునేఁడితఁ । డగచాట్లకుఁబాలుపడితి - నకటా! తుదపుక్. 395

మ. తగదీదుర్వ్యవసాయమన్నఁదనకుం - దాసైనిజగ్రీవమి
వ్వగళుండించుకొనంగఁబూనెనిదియుం - బాపంబ, దాసెట్లునుం
బగతోఁజూపఁగసిద్ధుఁడయ్యునిఁకనా - వాక్యంబులాలించుసే?
తెగిసేఁజంపినఁజంపకుండిననునొం - దించుంగదా! దోసముక్. 396

వ. కావునసేతద్వ్యాపారంబుదగదనివెఱచి నేనొర్వకమానినను, నితండుకంటంబునుఖండించు
కొనుటనిక్కువంబు. మదీయవల్లభుండితనికి నన్నుసమర్పించుసమయంబునసెట్టికార్యంబుఁ
జెప్పిననునితనిమాటకుమారాడకయాజ్ఞానువర్తినివైప్రవర్తింపుమనిశాసించియున్నవాఁడు
సత్యసంధుండైనపతిశాసనంబునతిక్రమించుటయుక్తంబుగాదు. కానునీంద్రునియాజ్ఞ
ప్రకారంబునడుచుకొనుటయుక్తంబుగాఁదోఁచుచున్నయది. సర్వంబునుభగవత్సంకల్ప
ప్రకారంబునఁబ్రవర్తిల్లుచుండు. నీవిషయమైచింతించుటవలనఁ బ్రయోజనంబుగలుగదు.
ఇంకనుంగొంతయితనికిడంకమాన్పఁ బ్రయత్నించిచూచిపట్టువీడకున్నచో నేనఖండించి
భూపాలునికట్టడి నుల్లంఘింపక మెలంగినదానవయ్యెద.నిమ్మునీంద్రుండుసెప్పినలాగున
యీవనరూపంబునొందిపునర్జీవితుండయ్యెనేనిసంతోషంబ. కాదేనికాఁగలరీతినిఁగాఁ
గలదనివిచారించి, తొలుతసతనియాఁకువనుడుపనిళ్ళాయించినిస్త్రీంళంబెత్తి ప్రవేసికొన
గమకించుచున్నయతనిఁగాంచివారించియిట్లనియె. 397

క. తగునయ్య! యిట్టిపనికిం । దెగువవహించుటయు, మీకుఁ - దెలుపఁగఁగలవా
రుగలరె? లోకములోనక్ । మగుపను సేననఁగనెంత - మాత్రముచెపుఁడా! 398

క. పలుదుడుగుఁడనిన, యతఁడీ । నలవనిమాటలనువిడుము - వారింపగనీ
పలనంగాదూగకయా । వలఁబొమ్మృథయంబులేదు - వనితరొ! మాకుక్. 399

క. శాసనముమీరినపుడె । నీసవ్వడిఁదెలిసికొంటి - నికుక్షమాపై
వ్యాసంగమేల? చావం । గాసన్నద్ధుండవైన - కాలములోనక్. 400

మ. ఆనతివీటిఁబుచ్చియిపు - డొనరికాదనివల్కుచున్నని
న్నీనిశితాసినేసిపాలి - యింపుదుఁగాని, యటైనగిన్కనా
లోనఁదొలంగదింకిఁ ద్రుటి - లోకొలనీయొడిఁగట్టియేపఁగాఁ
బూనితి, నాట చేఁబ్రతికి - పోవఁగఁగల్గెనునీకుపాపినీ! 401

చ. పుడమియురాజ్యముక్ భట స - మూహమునింకనుఁగల్గుసర్వమే
గ్నడఁగొఅలేకఁగైకొనిన - వాఁడనుభూపతినైనవాఁడనా
నుడువునులెక్కనేయవు గ - నుంగొనుమయ్యెఁడిలాగు, నెత్తబో
యెడిబరువెద్దుతోఁదొలుత - నింతనిచెప్పనడేటికింజుమీ! 402

గీ. అనుచుమునివల్కుటయు, నింతి - యైనమార । లేమిగావింపుమనియెఁద - రిపుడునన్ను
తెలుపుఁడా! యంచునడిగె; నేఁ- దెలుపలేదె।యవ్విధంబునునీతోఁడ-ననియెనతఁడుం. 403

వ. ఇట్లుపచియించి మని తనమనంబున, నిప్పుడీకప్పురగంధినాప్రయత్నంబు ననుసరించినడు
చుకొనునదియునుబోలె తోఁచుచున్నది. యటులనగునేని నాయుద్దేశంబు నెఱవేఱుంగల
దనిసంతసించుచుండ నయ్యింతియొక్కింత విచారించియతనింజూచి. 404

క. అన్నియుఁదెలిసినమీరే । నన్నిదుష్కార్యమిపుడొ - నర్పమెనరే
మున్నదికననఁగయిరొల । కున్నేనెటుబాలుపడుదు? - ఘోరంబక! 405

క. మీమాటనువినకుండిన । నేమోమఱివిన్ననేమొ - యేకీడిపుడిం
దేమాడ్కిఁగలుగునోనా । లోమిక్కిలికొంకువెఱఁగు - లుగఁగాఁదోడఁగెఱ. 406

క. ఎటుల ? ననునుముఖుఁడైయా । జటియిట్లనునబల! వలదు - సందేహమునీ
విటురమ్మికొనుమువాలుం । దటుకునఖండింపుమపుడె - తరుణుఁడననుదుఱ. 407

క. పిమ్మటజరతుఁడననియెడి । పిమ్మటవర్జించిచాలఁ - బ్రియమునఁబలుచం
దమ్మలనింపగునయ్యె । దమ్మలదొరకేళిలోన - నలరింతునినుఱ. 408

క. బేలా! వ్యర్థంబుగనే । నేలాచావంగనెంతు? - నిందునవాకుఱ
మేలాదవకయుండెడిచో, । నాలోచింపకుమదీని - కైయనివేడ్కఱ. 409

మ. మునినిస్త్రీంళా మెసంగినంగొనియధా - పూర్వంబుగానాత్మయం
దునసెంతేనియుభీతినొందియిపుడీ - దుష్కార్యముఱసాహసం
బునసేసేవిధఁజేయసేర్తునకటా! - పున్కిఱనివారింపనెం
చినయత్నంబుఫలింపదయ్యెననుర - శ్శింపంగదేయీశ్వరా! 410

గీ. ఇంకతగదన్నమునివరుం - డింగలమున । నేయిఁజిలికినయట్లగు - నిశ్చయంబు
చెల్లరే! యిపుడేనేమి - నేయుదాన । నిట్టిపాపంబుకెట్లొడిఁ - గట్టుకొందు. 411

గీ. అనుచుఁజింతింపుచున్నల - తాంగిఁజూచి । యతఁడువేగిరపెట్టియి - ట్లనియెనహహా!
వనిత! యెంతనేపయ్యెనే - వాలునొసఁగి । సంహరింపుమవేవేగ - జాగువలదు. 412

ఆ. లేశమైననీకులేదుపాపము, సత్య । మిదియధర్మమనుచు - నెంచుకొనకు
నేనెఱుంగనట్టినీతిలేదెందుస । ర్వజ్ఞుఁడండ్రుదాని - వలననన్ను. 413

చ. తలకకుమింకఁజాపముగ - దా! యని మానసమందుసర్వముం
దెలియఁగవచ్చునీకువిను - తింపఁగఁజాలినరీతిమీఁదటన్
కొలయొనరించుపెట్లనుచు - గుందెదుబేల! భయంబుగల్గునే?
యలఘుతపఃప్రభావయుతు - లైనమునీంద్రులొనర్చునేతలన్. 414

క. కావునసత్కార్యంబని । భావంబునసెంచియొండు - భావింపకల
శ్మీవిభునిరూపమేర్పడ । వేవేగంద్రుంచియనుభ - వింపుమునుఖమున్. 415

క. అనిచెప్పినృపతిపత్నిం । ద్వారఁజేసినయతనియాజ్ఞఁ - గదప్పఁగలేమిన్
కరమునఁదాఁబట్టినయా । కరవాలముఁజూచిమునినిఁ - గనిమైపడఁకన్. 416

చ. పరమకృపాలవాలుబుధ - భావవిలోలునుశీలుసద్గుణా
కరుసురపాలునీలతనుఁ - గాంచనచేలునిశాటకాలునుం
దరనుకఫోలుభూధరుని - తామరపాళుని భక్తజాలునిన్
శరధినుతానుకూలునెద - సంస్మరియించి నమస్కరించితాన్. 417

ఉ. ఓకమలోద్భవారమణ! - యోసుజనావన! యోపరాత్పరా!
యోకలుషాట వీదహన! - యోమురమర్దన! యోజనార్దనా!
యోకరిపాల! యోవిమల! - యోసకలాత్మక! యోదయాకరా!
యోకమనీయవేష! కుగ - ర్ధోద్ధర! నామొరనాలకింపవే! 418

సీ. నీలాంబుదశ్యామ - నీశామనఃకామ - శ్రితజనపాల పో - షితకుచేల
నాగభూషణమిత్ర - నాగరాణ్ణుతిప్రా - వీమలాంతరంగ దు - ర్విషయభంగ
విశ్వకల్పాధార - విశ్వేశసుకుమార - ప్రకటవైరివిరామ - భవ్యనామ
సామజాహితకాల - సామగాన విలోల - రాజితహార స - ర్వజ్ఞధీర

గీ. సన్నుతశుభాంగ యోగిహృ - జ్జలజభృంగ । తరణికోటి ప్రకాశ సం - తాపనాళ
యాదిమధ్యాంతరహిత వి - ఖ్యాతచరిత । కలుషముల నొందనీయక - గావువరద. 419

శా. నీవేదిక్కికదుష్టసంహర జగ - న్నిర్మాణ పాండిత్య పూ
ర్ణా! వేదాంతపద స్వరూప! నిరతా - నందా! ముకుందా! యుపేం
ద్రా! వాణీపతి ముఖ్యవందిత! యనం - తా! శాంత! సత్యప్రియా!
దేవా! నామొరనాలకించి మదిసం - దేహంబు వారింపవే! 420

ఉ. ఈమునితల్లజుండు ధృతి - నిత్తఱిఁ జంపుమునన్నటంచు నా
చేమొగినిచ్చె ఖడ్గమును - చెల్లరె! యింతటి ఘోరకృత్యముల్
భామిని సేయఁగాఁదరమె? - పాపమునిట్లొడిఁగట్టి పోవఁగా
నేమొకొపూనెనేఁడితఁడు - హేపరమేశ్వర! గావవేవనున్. 421

మ. సభలోదాయలు కోకనూడ్చుతతినో - శౌరీ! జగన్నాయకా!
నభసంకాశవి నీలవర్ణ! వరదా! - నారాయణా! శ్రీధరా!
శుభదా! కావుమటంచు గృష్ణమదిలో - స్తోత్రంబుఁగావింప, వే
గభయంబుక్ దొలఁగించి ప్రోచినవిధిక్ - గాంతక్ నమఁడగానవే! 422

క. ఖండింపననినఁ దానే। ఖండించుకోసంగఁ బూనెఁ - గడుశోపముతో
యెండనఁగలేకనే నీ। దుండగ మెనరింప ధృతినిఁ - దొడరఁగనలసెక్. 423

ఆ. ఆడినమాటచెల్లునని - యాజ్ఞయొసంగెను మారువల్కఁగా
నోడియకార్యముయ్యి నిపు - డొప్పితిఁ జంపకదీఱదింకఁ జే
యాడిననాడపున్న; మది - యంనునినుక్ స్మరియించి పూనిసేఁ
గూడునుహాడచంచనకఁ - గొంకకమానిని సంహరించెదక్. 424

గీ. అనిజనార్దను సతిభక్తి - నాత్మ నెంచి। భయముపర్జించి ధైర్యంబుఁ - బూనుకొలిపి
వెలఁదికరవాలమును రుళిపించియె త్తి। యనఘ! కర్తవ్య మెఱిగింపుఁ-డనినమాని. 425

క. లలనా! మాటికిమాటికిఁ। బలుకఁగావలెనె? యిన్ని - పలుకులుగలవే?
తలఁపున సందేహింపక। వెలయఁగఖండించి పిదప - వేడుకఁగనుమీ! 426

క. ఇదెపుత్తుకఁ జూచితిని। య్యుదపదతో బ్రొద్దువోయె - నాలస్యముఁజే
సెదవేలా? యొకవేటునఁ। బదగకద్రుంపుము శుభంబుఁ - బడియుదుమనినక్. 427

సం. కలికికరంబునందుఁగల - ఖడ్గముతద్గృహ దీపకాంతిచేఁ
దళతళలాడ ముంగురులు - దాపలిచే నెడఁబాపు కొంచుఁదాఁ
దొలఁగిన పైటకొంగుఁ జను - దోయిపయిక్ సవరించుకొంచు ని
శ్చలమతినిల్చి వేలుపులఁ - జూలఁగభక్తిఁదలంచి యాత్మలోక్. 428

క. నావలనలేదునేరము। గావింపఁగరానిపాప - కార్యంబునునేఁ
గావింపవలసెనోభూ। దేవీ! ద్యోవాణి! మీరు - దీనికిసాక్షుల్. 429

సీ. సృష్టిస్థితిక్రియ - సిద్ధసంకల్పులై - కీర్తింపఁబడుయోత్రి - మూర్తులార
ప్రజ్ఞావిశేషులై - భవపరిపూర్ణులై - ప్రథితినివెలయుది - క్పాలులార!
ప్రాప్తానుకూలసం - పద్విపత్ఫలదులై - ఘనతఁ జెందిన నవ - గ్రహములార!
మానితోన్నతసత్య - మార్గసంచారులై - చాలభాసిలునూర్య - చంద్రులార!

గీ. తపసియాజ్ఞనుసేఁదలఁ - దాల్చియిపుడు। కొలయొనర్వఁగమదినియ్య - కొంటినమ్మఁ
గలుష మొందఁగనీయకఁ-గావరయ్య!। మిగులవేఁడెదమిమ్ముమిమ్ము-మిమ్ముమిమ్ము. 430

వ. అనిసంస్మరించిసామాసంబునభండానుసంహారోద్యుక్తయైన సమయంబునఁదోఁచినచా
ముండియంబోలెయప్పుడు. 431

క. ఆలీఢపాదయైకర । వాలమునంకించియొత్తి - వనితామణియా
భీలగతినేసెమునితల । నేలపయిందునిపిపడఁగ - నిమిసార్థమునక్. 432

శా. ఆనారీమణియవ్విధంబుననిజా - జ్ఞాధీనయైద్రుంప, యు
గ్రానేఁజచ్చితిఁజచ్చితింజెడిపెనక్ - ఖండింపఁగాఁబూనెగ
మ్మా ! నన్గావుమ ! యంచుఁజచ్చునపుడా - మారీచుఁడెట్లూర్చెనో
తానాలక్ష్మణుఁడీరి, యట్లఖిలయం - త్రంగిందఁగూలెఁవెసన్. 433

ఆ. మునివరుండుసచ్చి - భువిమీఁదఁబడుటయుఁ । గాంతవెఱఁగుఁదెంచె - చింతమీఱ
నేమినేయుదాన - నిఁకనంచుశిగ్రమ । మడరినిలిచికనుచు - మిడుకఁదొడఁగ. 434

వ. అనిచెప్పిన, యవ్వలివృత్తాంతంబెట్టిదనియడుగుటయు. 435

ఉ. దారుణవహ్నిభక్షణ ! ము-చప్రభ ! తాపసలోకరక్షణా !
భూరుహయుగ్మభంజన ! ను - భూషణశోభిత ! భక్తరంజనా !
సారసమిత్రకోటిసమ - సన్నుత తేజ ! హరీ ! కిరీటివం
ద్యా ! రిపుజాలభీకర ! జ - యంకర ! భూనమణా ! దయాకరా ! 436

క. పంచాయుధధగధగ ! పావన ! । పంచాయుధజనక ! దాన - వవ్రిపపటలీ
పంచానన ! కమలాసన । పంచాననముఖ్యవినుత ! - పావనచరితా ! 437

భుజంగప్రయాతము

త్రిమూర్తిస్వరూపా ! స - తీపుష్పచాపా !
రమాలోలభూపా ! ప - రా ! నుప్రతాపా !
సమీచీనభావా ! ప్ర - శస్తప్రభావా !
రమాకాంతపాలా ! ని - రూఢార్థమూలా ! 438

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశశ్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబున నుత్తర
భాగంబునం ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.
శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

ఉత్తరభాగము

తృతీయాశ్వాసము.

క. శ్రీపతి! దేవకీసను । దేవస్తుత! పావనాభి - ధేయ! చిదాసం
దా! విశ్వంభర! ఫణిరా । డ్ధార్వాగ్రస్థలనివాస! - రాజవిలాసా! 1

వ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు, సన్నుతపుణ్యకథాశతాం
గసూతుండగుసూతుండిట్లనియె. నవ్విధంబునఖండితంబైన మునికశేబరంబునుగాంచి
యశోవతివిభ్రమాకులమానసయైకర్తవ్యంబుదోఁపక ఖడ్గహస్తయైయప్పైనిలిచి యుండ
నయ్యవసరంబున. 2

ఉ. వాకిటనున్నయగ్రుడుక - వాటముచెంతకుఁ బోయిచూచిహా!
చీకుమునిక్రవృధాయిటులఁ - జెండుదురే! తగునే! దురాత్మరా
లా! కలుషంబుగల్గిటఁద - లంపవే! ధర్మమె? నీకటంచుబెక్
వ్యాకుల మొందికేకలిడి - యూరట మొప్పఁగఁ జిందులాడుచుక్. 3

క. కలదే యీయన్యాయం । బిల; భూపతిధర్మపత్ని - యివ్విధమునఁదాఁ
గొలసేయఁదగునే! యెవ్వరు । గలరిచ్చటమాకుదిక్కు - గాఁగలవారల్. 4

మ. జరఠుండుక్రనుగుణాన్వితుండునుమహా - శాంతాత్ముఁడుక్రసద్వ్రతా
చరణాసక్తుఁడు నుత్తమో త్తముఁడునౌ - జ్ఞానాధికుక్రబూజ్యుమ
ద్గురునింద్రుంచిన పాపరూపిణినిలో - కుల్మెత్తుఁ రే! సంపదల్
స్థిరమైయుండునె! దుస్వభావులకుసం - సిద్ధించునేభద్రముల్. 5

క. ఇటువంటిదాని నెందును । గటకటనేఁజూచియెఱుఁగఁ - గడపటనిట్లి
చ్చటఁజెడిపోచేతనిసిఁజ । చ్చటకుక్రవిధియుండెనేమొ - చూడఁగనయయో! 6

ఉ. మాయలమారియివ్వనిత - మానినిఁగూడుకఁగాపురంబుఁదాఁ
జేయుటకిచ్చలేకచెడు - చెద్దికిఁబాల్పడిమచ్చరంబుతో
బాయఁగలేనిరక్తిఁగల - భంగినటించినిశీధివేళన
న్యాయముగావధించెనమ - యంబునుగన్గొనియిట్లు; చెల్లరే! 7

ఉ. దాతయుఁవోలెసర్వమును - తాపసవర్యునకిచ్చిమించువి
ఖ్యాతినిఁగాంచిపిమ్మటఁగు - లాంగనతోఁ 'దతోఁజూచిరేయినీ
వీతనిజంపు'మంచువచి - యించియొకండు నెఱుంగనట్లుగా
భూతలభర్తరాజ్యమును - బొందుటకైతతివేచి యుండెడుక్. 8

ఆ. నృపతికెఱుకలేక - నెలఁతయీదుష్కార్య । మెటులసేయునేర్చు? - దిటవుగాఁగ
యతనికృత్రిమంబె - యగునింతయునునమ్మి । ప్రాణములనుగోలు - పడియెమాని. 9

ఉ. ఇప్పరిలోనయోగ్యుఁడొకఁ - డేనియులేఁడె? మహాత్ముఁడౌమునిం
గప్పురగంధిజంపినయ - ట్లాగ్యముపేగమెహోయి రాజులోఁ
జెప్పఁగజాలఁడే? యిటుల - నేయటపాడియె? రాజపత్నియే
తప్పానరించినందగిన - దండనశాస్త్రములందుఁ గల్గదో? 10

ఉ. ఓపురవాసులార! వినుఁ - డుత్తములార! వినుండుమద్గురుక్
బాపమటంచుఁ గొంకక నృ - పాలునిపత్నివధించెఁ జూడుఁడా!
యోపిన జీవనౌషధము - లుండినవే బ్రతికింపుఁడయ్య! సం
తాపముఁబాపుఁడయ్య! నుకృ-తంబునుఁ గీర్తియుమీకుఁగల్గెడిక్. 11

ఉ. ప్రాపగు వారలెవ్వరిఁకఁ - బాయకపుత్త్రుని భంగిఁజెంచి యెం
తోపరితోష మొప్పనను - దూఱకఁగొట్టక యించుకేనియుక్
గోపముఁ జూపకెల్లపుడు - నుందయనారయు తండ్రివంటి యీ
తాపసవర్యునిందుని మె - ధర్మమధర్మముఁ జర్చసేయుఁడా! 12

ఉ. కానలలోననుండి కల - కాలముఁ గష్టములొందలేక 'యే
మైనను నయ్యెనై హిక ను - ష్టిమెలంగెద, నంచునచ్చియీ
మానవనాథు వేఁడిముని - మండనుఁడెల్లసిరుల్ గడించెనీ
చానసహింపలేకిపుడు - చంపెను నిర్దయనేమి సేయుదుక్? 13

ఉ. కోరినృపాలు రాజ్యమును - గొన్నపు 'డింతయె చాలునింతిపై
గోరికియున్నచోఁదగిన - కోమలిసెచ్చటనైన దెచ్చిసం
సారముఁజేయవచ్చు'నని - సమ్మతినుండకరాజ పత్నిపై
నేరకవాంఛ నించెనది - నేరముగానిపు డేర్పడెక్కగన్. 14

ఉ. జిత్తులెఱుంగఁ డీచెడిపె - సెప్పిన మాటలు నిక్కమంచుఁ దా
జిత్తములోన నెంచెను గు - శీలల మాటలుదు స్వభావముక్
బత్తియు నమ్మఁజెల్లునె? వి-పత్తినిఁజెందఁగఁ బోవువేళ యే
యుత్తముఁడేనియుం డెడును - యోజనసేయఁగ నేరఁడెన్నగక్. 15

ఆ. ఇంతితెగునకత్తె - యింతటిదెటుబుట్టె । రాచకులమునందు - రామరామ !
పారికాంక్షీవరుని - ప్రాణాపహరణార్థ । మవతరించె నొక్కొ - యవనిలోన. 16

ఆ. వినదయ్యెహాని - యాయువింతియయింక । యురకదీనివిడిచి - యురుగరాదు
కుట్టకున్నదేలు - కుమ్మరపురుగండ్రు । తెలియఁజేతు నేమ - దీయళక్తి. 17

క. నమ్మించిగొంతుఁగోసిన । దిమ్మాయలమారి దీని - నెల్లజనంబుల్
నమ్మఁగరాదని తిట్టఁగ । నమ్మించెదనొక్కరూక - కంగడివీధిక్. 18

ఆ. మాని పరుఁడు జన్న - మాకుభాగ్యతలేదె ? యతనిశిష్యుఁడను మ-హాప్రియుండ
నదియుఁగాక మంత్రి - నగుదునుగావున । రామనలఁతుఁగొందు - రాజ్యమెల్ల. 19

చ. అనికడునుగ్ర వాక్యముల - నాడుచున్నల్లరిసేయ, యుగ్రుఁడే
లనొనడు చేయినిట్లు బను - లంబెనుకూతలువెట్టి చీరితా
గనలుసఁటల్కుచుండెడిని - కారణ మెద్దియొ యంచుహానికా
గనముసఁగాఁపుగాఁగ మెఁగ - సాలఁజరించునృపాలుఁ డెంచితాఁక్. 20

ఆ. అంతకంత కధిక - మైన యుగ్రునికేక । లాలకించి తపసి - కట్టివేళ
నేయపాయ మొదవె - నోయంతిపురమున । నెఱుఁగవలయునుచు - నేగుదెంచె. 21

ఆ. అటులవచ్చికేళి - కాగార సామీప్య । మందునిలిచియున్న - యట్టియుగ్రు
నుగ్రమూర్తిఁజూచి-యెయ్యనఁ దాఁమొక్కి । భయముభక్తిమీఱఁ-బలుకరించి. 22

క. ఓవిప్రోత్తమ! యిట్లిపు । డీవెగటగుకేకలిడుట - కేమినిమిత్తం
బోవివరింపుడ, వినినేఁ । గావింపఁగఁదగినరీతిఁ - గావింతుఁదగఁక్. 23

ఆ. ఈనిశీధివేళ - నిచటనొంటిగనిల్చి । యుండుటయునుఁజాల - యుగ్రమైన
మాటలాడుటయును-నేటికి? వచియింపుఁ । డయ్య! మదినిసంశ-యంబువొడమె. 24

క. జనసన్నుతుఁడైనతపో । ధనునకునేదేనియిచటఁ - దక్కువపడెనే ?
వనితామణిచెప్పినలా । గునమెలఁగుటలేదో? మీకు - కోపంబేలా ? 25

క. ఆరమణినేరమొనా । నేరంబోహేతువెద్ది? - నిజమెఱుఁగుటకుం
గోరిచనుదెంచినాఁడను । భూరిగుణాఢ్యా! విమయ - ముండెలుపుఁడొగిఁక్. 26

వ. అనిప్రార్థించిన విజయాశ్వునింజూచి. 27

మ. అపుడుగ్రుండుపుత్రత్రయీహారిణీకా - లాత్యుగ్రకోపోజ్వల
త్తృప్తికానుఁడైనదర్వకపిరో - ధంబోలె రూక్షంబుగా
నృపతింగన్గొనివల్కెనోరి! కుమతీ! - నిర్దోషియుంబోలెన
న్నిపుడీకారణమేమటంచడుగనా - నే? తోఁచదోనీమదిక్. 28

చ. అడిగినవాని నెల్లనుగు - ణాఢ్యునిభంగినొసంగిచాలఁగా
నడఁకువమాటలాడిహృద - యంబునమచ్చర మొప్పమద్గురుక్
మృడసమునిందపోధనుని - మేలునుఁగీడును నెంచకీనిక
ముడుఁగకనీవునీతరుణి - మూలముగాఁగడతేర్చికానవే? 29

ఆ. అన్నికార్యములును - సన్నద్ధమొనరించి । మిన్నకెఱుఁగనట్లు - నన్నిదేమి
హేతుపంచనడుగు - నెంతయుఁబత్రంబు । మెచ్చవచ్చినిన్ను - వేటిపహాహా. 30

ఉ. ఉత్తముఁడైనమానివరు - నోడకపాపము నెంచకయ్యయో!
రిత్తకురిత్తచంపుమన - రేచెనె? బుద్ధివివేకదూర! యీ
మెత్తనిమాటలుంబ్రియము - మిక్కిలిభక్తియుఁజాలుఁజాలునీ
చిత్తమెఱుంగనయ్యెనయి - నీ! నినుఁజూచినరోతపుట్టెడిక. 31

క. ఇంతటికిఁదెగించినినీ । నెంతటికిఁదెగింపకుందు - విఁకనోరి! ధరా
కాంతుఁడపకారియైనక । వంతకుపొల్గాకజనులు - పర్థిల్లుదురే? 32

క. తెలియనివాఁలునిన్నిక । బలుకుదురుఋషునుండపనుచుఁ - బ్రజ్ఞూరహితుల్
తలపంగావాఁగలు; కడుఁ । గలఁపాత్ముఁడవీవుబాగు - గాఁగనుఁగొంటిక. 33

గీ. విప్రుఁజంపుటయగ్రజు - వెలఁదితోడ । గలయుటయుసాధువులగేలిసలుపుటయును
గడఁగియెరులగేహంబులు - గాల్చుటయుమ । హోగ్రకల్మిషసంసిద్ధి - నొందఁదేయు. 34

క. దయమానిసంశయించక । భయమెందకసత్పురుషుల - భంజించినని
శ్చయముగసిరిచెడువంశ । క్షయమగు; దుర్నయునకేలఁ - గల్గు? శుభంబుల్. 35

ఆ. తపసియడిగినపుడు - ధనరాజ్యములనతి । నొసఁగయిచ్చలేక - యున్నఁదెలియఁ
జెప్పియనుపరాదె? - తప్పేమి? లేదన్న । నిచ్చి, చంపికొనన - దేల? చెపుమ? 36

క. మాకరయఁగహితశత్రుఁడ । వైకపటముగానటించి - యన్యాయముగాఁ
జీకుమునింజంపించితి । వీకార్యముతగునె? నృపతి - వో! నీవెన్నక. 37

క. నాశక్తినింకఁజూడుము । నీశర్మంబడఁగునటుల - నిర్భాతసమం
బౌశాపమొసఁగియిపుడె । నాశనమొనరింతువిడతు - నా? నేనురక. 38

క. అనినటుఁడాగ్రహమునఁ బ । ల్కిన, యాశ్చర్యంబుభీతి - కించయుఁగదురఁ
జనపతికడుశాంతో । క్తుల । వినమితుఁడైయిట్టులనియె - వివరమెఱుఁగక. 39

మ. జగతీనిర్జరవంశభూషణ! భవ - చ్ఛాపోగ్రదావాగ్నికో
ర్వగిరీశుండనునోపఁడోపుదునె? నే - భవ్యాత్ముఁడోమానియై
వ్వగఁదామానినిచేవధింపఁబడెనో - వాదంబుఁగల్పించియా
మృగరాణ్మధ్యయదేలఁజంపెనొకొత - ద్వృత్తాంతమంబల్కుఁడా! 40

క. ఇంగముఁదెలియనినామీఁ । దంగనలినసేమిఫలము ? - తగనవ్విధమె
బ్భంగియొవినఁగోరితిఁదీ । ర్వంగఁజెసంశయముమేగఁ - బ్రవిమలహృదయా ! 41

క. నూఁచింపకనాపైనిటు । నీచఁబగునిందమోపి - నిందించెదరే
మోచిత్రమనిన, సైఁపక । వాచంయమిశిష్యుఁడపుడు - వారనికినుకక్. 42

మ. విజయాశ్వావనిభర్తకిట్లనియె నీ - విశ్వాసముక్ ధర్మముక్
నిజముక్ జీవుఁడెఱుంగుఁబొమ్మ ; చనిమా - నింజంపిరమ్మంచునీ
రజపత్రాక్షీనిమున్ను బంచిననుఁ జే - రక్ వచ్చినాతోడన
క్కజపుంబల్కులపల్కెదేల ? యిదినీ - కార్యంబుగాదే ? నృపా ! 43

మ. చనవుక్ భక్తియునింకఁజాలుమదిలో - సంకల్పసంసిద్ధియ
య్యెను రాజ్యంబులభించెఁ జచ్చెఁగద మా - నీంద్రుండునాపత్నిఁజే
కొనిజీవింపఁగనేర్చునే ? యిపుడుచి - క్కుల్దీఱెఁబో, యంచునీ
వనుమానింపకగేలిసేయుటిది, యా - హా ! తోచెనాబుద్ధికిక్. 44

చ. తలఁచిననాదుకార్యము వృ - థాయగునో యగునో యటంచున
గ్గలమగుసందియంబున వి - కారమునొందుచుఁగూర్కుమానివీ
ధులఁజరియించుచుండిపగ - తోయిటనేమెఱపెట్టినంతనే,
తెలియనివానిభంగిఁజను - దెంచితివీస్థితిఁగాంచిపోవఁగక్. 45

క. లేకున్న ? నిన్నుఁజీరితి । నే ? కడువడినింతరాత్రి - నిచ్చోటికినీ
వేకారణమునవచ్చితి । వాకస్మికముగ ; వచింపు - మాకూతంబుక్. 46

ఉ. మించెనుకార్య, మాతపసి - మిమ్మెఱటకేనియుఁ బోఁబంచియా
ర్జించినరాజ్యసంపదలఁ - జెల్లుబడిందనయిచ్చలాగుగా
వించుకొనంగరాఁదె ? యవి - వేచనకుక్ ఫలమిట్టిదయ్యెఁదా
వంచితుఁడయ్యెఁబోతుదకు - వాంఛనునొందకపీఁడజీవముల్. 47

క. నీయాజ్ఞాకయుండినఁ । దోయజముఖియింతపనికిఁ - దొడరునె ? తాసై
చేయంగఁదలఁచినంతయుఁ । జేయించితివింకనేమి - జేసెదు ? చెపుమా ! 48

క. తిట్టైనకొట్టైనానిర్దయఁ । బెట్టంగారానిబాధఁ - బెట్టైనా ? నిన్నుం
జట్టనద్వియ్యఁడనియెంచక్ । గట్టడివైయిట్టిపనికిఁ - గడఁగండుగునే ? 49

గీ. ఇచ్చితివిరాజ్యమడిగిన - నిచ్చగలుగ । నిచ్చినదికొన్నఁగైకొందు - వెగ్గులేదు
గానినిష్కారణంబుగా - మానివరుని । నింతితోఁజెప్పించుంచు - కేల ? యనిన. 50

ఆ. నృపతియిట్టులనియె - నేనుమీరనెడి పృ । త్వీంతమందు లేక - మైననెఱుఁగ
వంచనయు నెఱుంగ-వాచంయమినిఁ జంపఁ । దలఁచుఁటెఱుఁగ మీపఁదంబులాన. 51

మ హరికింబ్రీతిగ రాజ్యముక్ సిరులునే - నర్పించితిక్ మానికిం
దరుణిక్ గోరినసంతసంబమరఁగా - దత్తంబుఁగావించితిక్
గురువుం దైవముఁదానె యంచు భయభ - క్తుల్గల్గి సేవించితిక్
పరమార్థంబుగ నిన్ని నేనితుదఁ జం - పంబుద్ధి నేనెంతునే ? 52

చ. స్మరసారతుల్యుఁడైన మని - నఁద్రుసకర్షణజేసియున్న యా
పిరినిఁగొనంగ నేమగలఁ - జిత్తమునందలపోసి వంపిత
ద్దురితము నొందఁగాఁగడఁగు - దుర్మతిఁగాను, గుణాఢ్య ! యింత దు
ష్కరమగునట్టి కార్యమును - చానయెనర్పుటకేమి హేతువో. 53

చ. సగసిజనాభు పాదములు - సాక్షిగఁజెప్పెదనయ్య ! మానిశే
ఖరుఁడు నధింపఁగాఁబడిన - కారణమెట్టిదియో యెఱుంగనే
హరిహరి ! కృష్ణకృష్ణ ! దురి - తాత్ముఁడనంచుఁ దలంచిచన్నుని
ష్కరుణను దూఱరాదువినఁ - జాలను కర్ణములంద దుక్తులక్. 54

ఉ. ఆవసుధామరేశ్వరుని - యానతిఁబూని మాజారమందునేఁ
గావలియుండి మీరిచట - గట్టిగఁగూతలు వెట్టుచున్న యా
రావము నాలకించి యిటు - రాత్రినిఁదామని శిష్యుఁడొట్టివా
పోవఁగనేల ? యంచెతీఁగి - పోవుటకై యరుదెంచితిక్ వడిక్. 55

క. ఇంతకు మిక్కిలి నేనో । క్కింతయు నెద్దియునెఱుంగ - నిదిసత్యం బీ
వింతయగు ఘోరకృత్యము । గాంతయెనర్పుటకుఁదగిన - కతముంజెపుడా ! 56

క. కనలు డిగియావిశేషము । వినఁదగినదియైనవేగ - వినిపింపుఁడం న
న్ననవలదేమియునే త । ప్పును నాయెడలేదటన్న - బూమెవడుగుతాక్. 57

గీ. కొంతశాంతి వహించి భూ-కాంతుఁజూచి । పరుషభాషలుమాని య - చ్చెరువుగాఁగఁ
జెప్పఁదొడఁగెను మానిజ-చ్చిన విధంబు । నెంతయును దైన్యమున దుఃఖ-మినుమడింప. 58

క. వినవోయి నీకులాంగన । మునినొల్లకయతఁడు చాల - మోహావశుఁడై
తనకోర్కెఁ దీర్పుమనఁగాఁ । గనలునఁగడురోతఁజెంది - గర్వముమీఱక్. 59

సీ. బాగాలనిమ్మన్న - బడ్డుగీటుచునంత - యధికారమానీక - టంచుఁగసరి
మడుపులందిమ్మన్న - బడుగునకిదికొంత - విభవమా ? యనితిట్టి - విసరివైచి
ముద్దుఁజెట్టుమటన్న - మూతిఁద్రిప్పివికారి - కదియొకటా ? కొఱంతనుచునవ్వి
కాఁగిలింతనటన్నఁ - గావరంబడఁతు నీ - వపలఁబొమ్మంటకు - మనియదల్చి

గీ. కేళిగలయంగరమ్మన్న - గేలిజేసి । వినయమున వేడుకొన్నఁదా-వెగటుఁజెంది ?
సరసముగ మాటలాడిన - విరసమొంది । యంటఁబోయివఁబీ ! యని - యవలిగేగి. 60

గీ. కనికరముఁలేక వెతఁబెట్టె-మునివరుండు । నన్నటకుఁ జీరివనిత దు-ర్ణయముఁదెలిపి
వెలఁదిననుకూలవతినిఁ గా - వించుకొనఁగఁ । దగిన సదుపాయ మెట్లన్న-వగచి నేను. 61

చ. గురువరుఁడట్లుకష్టమున - కుంగురియైనుఖమింతలేకవం
దురుటఁదలంచియేమియునుఁ - దోఁచకయోజనఁజేసిచేసిపీ
రిరువురునుంబ్రియంబునయ - ధైర్యనుగూడిమెలంగుటింకనె
ప్పరుసుననోయటంచుఁదెలు - పందగుమాటఁదలంచియంతటన్. 62

వ ఎడఁగలుగఁబిలిచి యాశ్వాంతకువినఁబడక మెల్లననిట్లనిచెప్పితి. 63

గీ. అయ్య! నేనెంతవాఁడ? మీ - యంతవారి । కాత్మదోఁచనియుక్తిసే - నరసిపలుకఁ
గలనె? యైననునడిగిన - కారణమున । విన్నవించెదనొకమాట - వినుఁడుమీరు. 64

క. త్వరపడకమంచిమాటల । విరసంబగుబుద్ధిదొలఁచి - విరిబోణినిఁజా
తురిమీరనేలుకొనవలెఁ । బురుషుండని ఘనులుమిమ్ముఁ - బోంట్లనవిందున్. 65

చ. వలనగుపల్కులంగ్రియల - వాంఛితవస్తు సమర్పణంబునం
గలిమినిమించుమైత్రినొడి - కంబుననీవినిబాంధవంబునం
జెలువపసంబగుంబురుషుఁ - జేకొనివేడుకఁ గూడుఁజాలఁగా
వలపునసంచునేర్పుఁగల - వారలువల్కుదు రోమునీశ్వరా ! 66

ఆ. మీకుఁజెప్పనేల ? - మీరెఱుంగనివిష । యంబులేదుగాని - యతివచిత్త
మనుసరించిమెలఁగి - యనుకూలవతినిఁగాఁ జేసికొనుఁడటంచుఁ - జెప్పినేను. 67

క. అటనుండితొలఁగియప్పుడు । జటియుననీసతియుఁజేయు - సంభ్రమణమె
ప్పటిచోటనుండిచెవియిడి । దిటవుగవినుచుంటినంత - తెఱుకువమీఱిక. 68

క. మునిపతిసరసోక్తులచే । వనితనులాలించుచుండ - వైరస్యమునం
గనలొందికసరితిట్టుచు । ననాదరముగాహసించి - యపుడిట్లనియెన్. 69

క. ఓరి బికారీ! ననుమదిఁ । గోరినమాత్రమునఁగోర్కి - కొనసాగునే? నీ
కేరీతిలభించున్నృపు । ద్వారాసంగమనుఖంబు - దగుననికొన్నన్. 70

క. ఊరకిటన్బ్రేలకుచని । కారడవులలోనఁగాయ - కసరులుదిని మేల్
నీరానిపైదికవ్యా । పారంబుననుండుమదిశు - భంబగునీకున్. 71

క. చేపచెడయోగధారణఁ । గావింపుచుజీవయాత్రఁ - గడపకయాశా!
జీవచ్ఛవముంబోలిన । నీప్రుననుంగోరుటొప్పు - నే? యవివేకీ! 72

సీ. అధ్వరహోమార్చ - మైనపురోడాశ - ములభించుసేష్వాన - మునకుఁదినఁగ
నూనసతాపార - మంజులవీచికా - దోళనసుఖమునొం - దుసెబకరంబు

సన్నుతనిర్జర - స్త్రీరుహాప్రసవసా - రభ్యంబుఖలునకే - రహిఘటిల్లుఁ
బ్రవిమలోజ్వలతర - ఘణిశిరోరత్నంబు - దొరకునేభువిదరి - ద్రునకుఁదలఁప

ఆ. నిరుపమానభోగ - నిరతయుజ్వని । యైనృపతిపత్ని - నభిషించి
నంతనిన్ను బోలు - నగమునకివ్విధిఁ । గలయుపుణ్యఫలము - గలుగుఁజెపుమ. 73

క. కట్టా! నీకిఁకోరిక । పుట్టంగాఁదగునె? తపముఁ - బోవిడుచుటయూ
గిట్టనిపనికిందొడరుట । చెట్టకుమూలంబునీకుఁ - జెప్పితినుమ్మా ! 74

క. తగఁబరిహాసమునకునను । జగతీపతిమొనఁగెనీకు - సత్యమగునె? యే
మగవాఁడుభార్యనింకొక । మగవానినఁబుఁడేయు? - మహినిజమైనఁ. 75

క. పతిపరిహాసించిరమ్మని । కుతుకంబునఁబని చెనన్ను - గొబ్బునఁనీతో
రతికేళిఁజెనఁగఁగవ । చ్చితిననితలపోసిబుద్ధి - చెడిపలుకకుమా ! 76

క. ఏపాటివాఁడవనినే । నీపాదునకిచ్చయింతు? - నీచాత్మా ! చీ !
పో ! పొమ్మనినిరసించిన । దాపసపతివింతఁజెంది - తానిట్లనియెఁ. 77

క. ఎట్టెట్టూ? యింకొకపరి । గట్టిగపచియింపుమేమి - గాయెసఁగెనో? తా
నిట్టిదియా? కథ ; మంచిని । యొట్టునుమీ ! నిజముఁబలుక - కుండిననీకుఁ. 78

క. ఈనడవడినింతకుమును । నేనెఱుఁగనునమ్మియుంటి - నిక్కమెయని, య
ట్లేనిననుగేలిఁదేయఁగఁ । దానెవ్వఁడు? నేనెవండు? తటమటతగునే? 79

క. వాచంయమిననితలఁపక । నీచునిఁగానెంచియిట్లు - నిందించితివౌ
రా ! చేదుకాయనైతినె? । యాచెఱురాజునకునీకు - నంబుజవదనా ! 80

క. రాజింతటిపనిఁదేయఁగ । యోజించునె? నమ్మజాల - యెడబడితానే
లాజాయనొసఁగునొల్లని । నో, జిత్తులుగావె? నీవు - సెప్పెడిమాటల్. 81

ఆ. నికుమనునురాని - దేకారణముగాని । యొండుగాదునుమ్మ - యువిద ! నిన్ను
వేడుకొనెదనింక - విపరీతచర్యలు । విడిచికాఁగలిమ్మ - తడయవలదు. 82

క. తిట్టినఁగొట్టిననీవిపు । డెట్టాడినసోర్చియుందు - నిట్టట్టనఁజే
పట్టితమిదీర్ఘకివ్విధి । నట్టేటంబుట్టిముంచ - నాయమె? చెపుమా ! 83

ఆ. ఎపుడునిన్నుఁగొందు.. నెపుడబ్బునీపొంద । టంచుఁదలఁచుచుండి - నట్టినన్ను
నవనిశాల్మలీఫ - లాసక్తిఁగాచిన । చిలుకవంటివానిఁ - జేయదగునె? 84

క. అపుడిచ్చయించిపలికితి । విపుడిట్లనుజేమిమాట? - యిదిధర్మముగా
దపుడేయసమ్మతంబును । కపటంబునువీడిచెప్పఁ - గారాదె? ధృతిఁ. 85

ఆ. కానిపోనివట్టి - కలహంపుఁబల్కులే । కాని, యింకనేమి - గలదుఫలము ;
కోరికొంటినిన్ను - గుణవతివనియెంచి । యాకట ! యలఁచెదేల? - యబల ! యనిన. 86

క. కడుఁగనలిగిమిట్టిమీఁదై । పడిపటుపటఁబండ్లుగీటి - పడఁతుక, యోరీ !
జడదారీ! చెడుబుద్ధిక । విడువవుగద ; నుంతయును వి - వేకములేదే ? 87

సీ. నెఱసిజారినయట్టి - నిడుదలొజటలును - రోతఁగాఁదోఁచువి - భూతిపూఁత
శితిలంపుచిఱునార - చీరకోపీనంబు - సేహ్యంపుమోము మే - నెల్లపఱులు
లొట్టచెక్కిళ్లును - లోవంపుపెనుగోళ్లు - రోహిమంబునువోలె - రోమరాజి
పాలలేకకుష్కించి - పోయినదేహంబు - తలవడంకునుమించు - దగ్గునలఁత

గీ. పెనుశివాత్సరంబులుఁ - బీచుదాడి । కలిగిదుష్టపిశాచంబు - కరణినుండు
నిన్నుఁగూడిపెనంగువ - నితయుఁగలదె ? । చీ ! పలుకకుమివ్విధినింకఁ-సిగ్గుచేటు. 88

క. సరివాఁడవొసరనుఁడవో । పరువోప్రాయంబొలేక - శాంభవ్యంబో
పరికింపఁగనీపైనే । మరులొందఁగఁగారణంబు - మసలకఁజెపుమా ! 89

క. తెలివిచెడినిష్ఫలంబగు । తలఁపుఁదలంచితివి, యోరి ! - తరమా ? నాతోఁ
గలయుఁగ, నాకున్నీకును । గలయుంతరమెన్నఁబలదె ? - కైకొనువేళక. 90

క. పోపొమ్మిటనుండకుమని । కోపమునదిరస్కరించె - కోమలి, మునిసం
తాపంబునదీనుండై । యోపికచెడిడిల్లవోయి - యువిదంగనితాఁక. 91

క. ఇదిరాజునియోగమెయా । మదవతి కాకున్నయిటుల - మాటాడునె ? యం
చెదసెంచియువిద్వత్తేఁదన । మదిపలుపుంబాయలేక - మతియిట్లనియెఁక 92

చ. కుమతియుదుశ్చరిత్రుఁడును - గ్రూరుఁడునైనభవద్విభుండు స
త్యముగనొసంగెభక్తినిను - నంచుఁదలంచితి, మోసపుంబ్రయ
త్నమునునెఱుంగనైతిఁగల - దా ? యిటువంటిరూక్షతంబిలఁక
క్రమమునునక్రమంబును జ - గంబయెఱుంగునుగాకఁదప్పకఁ. 93

ఆ. ఉండనిమ్మరాజు - కండక్రొవ్వడఁగింతు । నింతలోనఁజెడిన - దేమికలదు ?
కాని, యైనదయ్యెఁ - గరుణఁజూడుమటంచు । మానికాఁగలింపఁ-బూనుటయును. 94

క. మించినకినుకంగని యిపె । మంచిదిగాదోరి ! నీకు - నుదమునతోఁ
పంచాస్త్రికేళిఁగలయఁగ । నెంచుటకర్హుఁడవె ? నీవు - హీనుఁడవుగడుఁక. 95

క. నాపతినినిందఁజేయుచుఁ । బాపాత్ముఁడ ! యింతపనికిఁ - బాల్పడితివిగా ?
తాపనుఁడవౌదువే ? నీ । కీపంతంబేల ? చెడక - యిఁకమనఁగలవే ? 96

క. పోతరమడఁగించెదనా । చేతంజిక్కితివిలోఁగఁ - జేసెదమరులుఁక
భీతిలకఁబట్టనచ్చెద । వీతతినీపాటుఁజూడు - మేమగునొక్కొ. 97

క. అనితానువెంటఁదెచ్చిన । నునిశితఖడ్గంబుఁగొని బ్ర - మూనాంగివచిం
చిననినుసేఖుండించెద । ననుటయుమునివరుని మోహ - మాగ్రహమయ్యెఁక. 98

క. ఆరీతిఁగినిసిరొద్రా । కారంబుననతివఁజూచి - కటములదరఁదాఁ
నీరీతిననియె, నోనీ ! । కూరిమిఁగైకొనవుమేము - కొఱయే ? నీకున్. 98

చ. వలచియనూనమోహమున - వాంఛనుఁదీర్పుమటన్నయివ్విధిన్
వలవనిమాటలాడెదవు - వాయికొలందినివారిపీరితోఁ
బలికినలాగునందగునె ? - భామినికింతటిగర్వమొప్పనే ?
తెలిపెదనాప్రభావమల - తిక్కవిడరాదికనిన్ననావుఁడుక్. 100

ఉ. అమదిరాక్షీభీతిలక - యంత మహత్వముఁగల్గియున్ననీ
వేమియొనర్పనేర్తువొము - నీంద్రుఁడవేనియొనర్పుమంచును
ద్దామగతిందటాలునవి - తాపితమానిగళంబుఁద్రుంచెనిం
కేమనిపల్కుదుక్ ? నృవర ! - యెవ్వరుదిక్కటమాకుఁగావఁగన్. 101

ఆ. వారివాదమెఱిఁగి - వారించుటకునేను । బోవునంతలోనఁ - బొలఁతియతని
జంపినన్నలోనఁజననీకవచ్చినఁ । జావుసిద్ధమనుచు - సాటిచెప్పె. 102

వ. తటాలునకవాటంబుబంధించె. కావునలోపలంజొచ్చుటకువలనుగాక ధైర్యంబు సాలక దుఃఖాక్రాంతుఁడనైయిటనుండి మొఱఁబెట్టదొడంగితి. కార్యంబుమించిపోయినపిమ్మట నేనరిగియుండేయునది యెద్దియునులేదుగదా! 103

క. ఇంతదయలేకయివ్విధి । నెంతటిదుష్టులనుజేయ - నెంచరుధరణీ
కాంత ! మముబోంట్లఁజంపుట । సంతసమోపుణ్యమోయ - శంబోమీకున్. 104

క. దాతవుధర్మజ్ఞుఁడవని । భూతలమునఁజాలఁజేరుఁ - బొందితివాపి
ఖ్యాతితొలంగదె ? నీకుం । బాతకముఘటిల్లదే ? నృ - పాలా ! యనినన్. 105

గీ. అధిపుఁడామాటలాలించి - యాత్మవెఱచి । హరిహరీ! శివశివ! యని - కరయుగమునఁ
గర్ణములు మూసికొని యెంత - కార్యమయ్యె । నెంతమాటను వింటిఁ ? నిం - కేమిగలదు.

క. ఇంతటిపనిఁ గావించుట । కింతటిదుర్బుద్ధియతివ - కేలఁగలిగెనో
వింతగఁదోఁచెడినార! యి । దెంతయు సాహసముచేతు - లెట్లాడెనొకో. 107

క. అనిపలికి మానసంబున । ఘనమగుదుఃఖంబుఁజెంది - కడుదైన్యమునో
మునఁదోపగవటుకునిఁదా । గనుఁగొనికోపంబుబొదలఁ - గానిట్లనియెన్. 108

చ. గుణవతియాశాటంచుమని - కుంజరుఁడింతినిఁ గోరెనాఁగదా!
గుణవతి యంచునెంచిమని - కుంజరువాంఛనుఁ దీర్పనిచ్చితిన్
ఘృణయనుధర్మముక్ విడిచి - కీడనియెంచక భక్తిమానినీ
రణమొనరించెఁదాపసుని - రాతిరివేళఁదెగించి, మాయుఁ డే! 109

శా. పాతివ్రత్యము వీడకెల్లపుడునా - పల్కల్విధానంబుగాఁ
బ్రీతిందావినిభక్తిమై మెలఁగుఁబ్ర - ఖ్యాతిక్ సాధ్వినాఁజెందెవి
ఖ్యాతిక్, నమ్మితి, నిట్టిదౌ బెఱుఁగన - న్యాయంబుగా విప్రుఁజే
జేతంజంపి మహోగ్రమిప్విధమునం - జేకూర్చెనేఁడక్కటా! 110

ఆ. అహహా! యెంతక్రూర - మతివలహృదయంబు । వారిసాహసంబు - వారితలఁపు
నెఱుఁగఁదరముకాదు - యెంతదుష్కార్యంబు । నైనఁజేయుదురుమ - హాప్రియమున.

ఉ. ఆళికు మేరలేదు, పను - లక్రమముల్ ధృతియెక్కుడశ్మసం
కాశమునానసంబుదయ - గల్గదుమందునకైన సత్యమో
లేశముగా నివారియెఁడ - లేదుతలంకను మాటనున్నయా
కాశముమీఁదఁ గూలినను - కాంతలుభీతినిఁ జెందరెప్పుడుక్. 112

క. నుతుఁగోయించెనొక ర్తుక । పతినింగికురించివేయ్కఁ - బరపురుషునితో
రతిఁకేళిఁగలిసెనొక్కఁ తె । మతినొల్లక విభునివిడిచె - మగువయొకతెతాక్. 113

గీ. ఇంతులిటువంటివారౌట - నెఱిఁగియునుము । నమునసాధ్వీయగుశాస - నంబుమాటి
నడువదనినేను మిక్కిలి - నమ్మియుంటి । లలనవిడదయ్యెఁ దనజాతి - లక్షణంబు.114

క. అనికొంత వడివిచారం । బునుఁజెందుచు నుండిపిదప - భూనురపుత్రుం
డునుఁదనలోరాఁజనియెఁ । య్యనదలుపునుఁ దీయుమని ల - తాంగిక్ బిలిచెక్. 115

క. పిలిచియటనిరుత్తరుఁడై । బలిమిఁగవాటంబునెడలఁ - బాపినకేంద్రుం
డలుకువమీఱఁగఁగేళీ । నిలయంబునుఁ జొచ్చియచట - నిబ్బరమొప్పక్. 116

సీ. ఎండివట్టులుగట్టి - యుండునెత్తురుచాఱి - లొప్పుళిడ్డముఁబూని - యున్నదాని
తానొనర్చినయకృ - త్యముసెంచి వెఱనొంది - నిలిచికన్నులనీరు - నించుదాని
సత్యంబెఱుంగక - జనులునన్నెంతనిం - దింతురోయనుచుఁజిం - తించుదాని
మునిసెప్పిననుధర్మ - మునుఁదలంపకఁబోతి - ననుచుఁబశ్చాత్తాప - మందుదాని

గీ. వెట్టిచందానమిక్కిలి - విభ్రమించి । సొంపుచెడి యట్టెదిక్కులు - సూచుదాని
నడలుమదిమించిగడగడ - వడఁకుదాని । దనుఁతిని ఖండితుండైన - తపసిఁగాంచె. 117

మ. కనికోపాతిశయాన్వితాత్ముఁడునును - ద్రాఢోగ్రభీతావహా
ననుఁడుక్ నిష్కరుణావలోకనుఁడునై - నారీమణిక్ డాయఁగాఁ
జనితద్వీకరలోకసంహరణ చి - చ్ఛక్తిస్వరూపంబుగ
న్గొనియాశ్చర్యముఁజెందియిట్లనుచు సం - కోచించియోజించెఁదాక్. 118

చ. విరియొకకేనియుక్ నలిగి - వీడఁగలేదు, ముఖంబునందుముం
గురులువికీర్ణతంబొరసి - కొండొకయైనసొంపుఁబాయలే

దరయఁజెమర్పలేదు, సొగ - టందఁగలేదు, వరాంగరాగముల్
గరఁగఁగలేదలంకృతినిఁ - గల్లదులోపమొకించుకేనియున్. 119

క. ఈలక్షణములుగాంచిన । చోలలనమునీంద్రుఁగూడి - సురతక్రీడం
దేలమి నిజమనితోఁచెడి । నాలంభముఁజేసెనెల్ల - దొనిదితపసిక్. 120

ఆ. ఇప్పమొదవకున్న - నిప్పంబులేదని । పలుకరాదె? చంపఁ - బాడియగునె?
తునిమినంతనతిని-తొడుసుపాయునటంచుఁ।దనకుశుభమటంచుఁ-దలఁచెనొక్కొ? 121

చ. పరమగుణాఢ్యుఁడీపటుపు - వల్కినదంతయుసత్యమయ్యెయీ
తరుణివిధంబుగన్న విశ - దంబగమూఢునకైనఁగాని, యం
ద్దిర! కయిలాటకత్తెయిది - దీనిముఖంబునుఁజూడరాదుయీ
గురణమెఱుంగనై తిఁదడి - గుడ్డలగొంతులుగోతురంగనల్. 122

క. దిట్టతనంబునఁదనచే । బట్టినకిష్కంబువిడుక - బట్టిమునికినై
పుట్టినరాక్షసియోయన । నిట్టనిలిచియున్న దెంత - నిశ్చలమహహా! 123

క. ఇంతటికార్యముఁజేసిన । కాంతనుమన్నించుఁటెట్లు? - కటకట! వినిసై
రింతురె? లోకులుదీనిం । గాంతయనందగదుశక్తి - కాఁబోలు బళీ! 124

చ. ఇలమలినాన్వితంబయిన - హేమముఁగైకొనిధర్మకారుఁడు
త్కలికబుటంబుఁబెట్టికడుఁ - గాంతినినొందఁగఁజేసినట్లుయీ
కలుషమతిక్ వధించితల - కొన్నయరిష్టమడంచియింకమ
త్కులమకలంకమైవెలయు - లోపుఁదలంచుటయుక్తమెన్నఁగక్. 125

క. అనివిజయాశ్వమహీపతి । యనుపమకోపోగ్రలక్ష - ణాననుఁడైయో
జనసేయుచుండుసమయం । బునమునివర్యుండలంచి - పొరిఁబోర్కొనితాక్. 126

క. మునిశిష్యుఁడుకడుదుఃఖిం । బునిల్వఁగలేకనేలఁ - బొరలుచునయయో
వనజాసనసన్నిభ! మీ । కొనరునె? దుర్మరణమిచట - నొకభామినిచేక్. 127

క. ఇవ్విధముననడుఁగేయిని । జవ్వనిచేఁజావుమనుచు - జతురాన్యుఁడుతా
నెవ్వగవ్రాసెనొజచ్చితి । వెవ్వరుసధర్మబంధర్మ - మెఱిఁగెడివారల్. 128

చ. పలుకరదేమి? సన్నిపుడు - బాయనిసత్కృపనాదరింపఁగాఁ
దలఁపరదేమి? మీనుడువుఁ - దప్పక జెప్పినయట్టికార్యముల్
సలుపఁగలేదొ? మీయెడలఁ - జాలఁగభక్తిఁజరింపలేదొ? హా!
తెలుపఁగరాదె? యట్లయిన - తేటపడంగమునీంద్రశేఖరా! 129

ఉ. భూమినులన్నచోవిరస - భావమునంగడుఁగంటగించుమీ
కీమదిరాక్షిపైనిలప - దేటికిఁగల్గెనో కానరాదుని

ప్కా-ములుమీరయనేఁడుపర - కాంతనుఁగోరినదోషమివ్విధిఁ
సోముదొలంచిచంపెనొయ - ఱుండిటుమీనుదుటఁ లిఖించెనో. 130

ఉ. వేడుకమీఱఁగా యనుభ - వింపఁగగోరినచైన యిట్లయీ
చేడియనిర్దయందొడరి - చెండునె? మిమ్మువధింపఁజేతులె
ట్లాడెనొకానినేఁదలఁచి - నంతనెగుండెలు తల్లడిల్లెడిఁ
బీడనిచింతనిట్లుపల - వింపఁగమాన్పగదయ్య! ధీమణీ! 131

శా. ఓనుజ్ఞానవిశారదా! గుణనిధీ! - యోసత్కృపాధార! యో
వ్యాసక్రవత! యోమునీశ్వరసమా - హాస్తుత్య! నేనుగ్రుడఁక
మీసేవాప్రియ మాసనుండనెపుడుఁక - మీశిష్యుఁడఁకసత్కృపఁక
నాసంతాపమడంపవే వలదుచై - న్యంబంచు నూరార్చవే. 132

క. ఎక్కఁడ మరణంబాశ్రమ । మెక్కఁడి? తపమెందుఁబోయెఁ? - నిపుడుమహాత్మా!
దిక్కెవ్వరింకనాకుఁక । మిక్కిలి మిమునమ్మియుంటి - మేరుపునుబలెఁక. 133

క. ననునుగ్రా! యిటురమ్మని । చనపునఁ జెంగటికిఁబిలిచి - సద్విషయంబుల్
గనికరమునబోధించెడి । ఘనులెవ్వారింకఁగలరు? - కలుషవిదూరా! 134

సీ. అరుణోదయంబయ్యె - నదెచూడుఁడా! స్నాన -మునకుఁబోదమురండు - మునివరేణ్య!
యాహ్నికంబున కర్వా - మైనట్టివస్తువు - ల్గలవొలేవో చూచి- తెలుపుఁడయ్య!
తేటగానిన్నబో - ధించినపాఠంబు - నప్పగింపుమటంచు - నడుగరేమి?
సతతంబుహరినామ - సంస్మరణంబుఁగా - వింపుదురిపుడేల - విడువవిలసె?

గీ. మీరుకావించుపూజలు - మీజపంబు । మీమహాభక్తినిష్ఠయు - మీతపంబు
నెటులమఱచితిరయ్య! యూ - హించినేను । చేయఁగావలసినపను - ల్జెప్పరాదె? 135

గీ. తరుణికిష్టంబులేకున్న - తగదుపొమ్మ్ర । టనుచువచియింపఁగూడదె? యనసుశీల!
తెంపునకుఁజొచ్చి మిమ్ముఁదాఁ - జంపనేల? । తలఁపదనకేమిలాభంబు - గలిగెనిపుడు

శా. ఏలావచ్చితి మీపురంబునకు మీ - రీకాంతనిమ్మంచునేఁ
డేలావేఁడితిరయ్య! మోహమునభూ - మీశుఁకటా! కిడటం
చాలోచింపక; హానివృద్ధులనుమ - న్నాత్మకవిచారింపరా
దే? లోకస్థితిమీరెఱుంగరె? మహా - ధీమంతులైయుండియుఁక. 137

క. మిమ్మొల్లననినయపుడే । పొమ్మనఁగారాదెలేని - పోనికువాదం
బమ్మొయినొనర్పదగునో? । కొమ్మలతోమించిపలుకఁ - గూడునె? తండ్రీ! 138

మ. పరులఁడిట్టుగలేదు లగ్గనియెన - ర్పుఁక లేదుదుపార్క్యముల్
పరిహాసంబుగఁ బల్కలేదొరులదు - ర్భాషంబుతోఁబూనియె

ప్పరిసొమ్ముక్ హరియింపలేదుగద; కో - పంబేల! చేకొన్నమీ
రరితిం జెంతకురమ్మటన్నయుపెత - ప్పయ్యెక్ పధిం జెక్ మిముక్. 139

క. మిముపిడిచియెచటికేగుదు? । బ్రమదంబున నిరువురమును - వచ్చితిమిపుడే
నుమరలియొక డంబోవుట । కుకుననురాదయ్యెమాని - కుంజర! లెండా ! 140

క. అనిపనవిపన వివనితం । గనిమసలెడి నూనెమీఁదఁ - గంకణములఁ జి
ల్కి-నధంగినై యతఁడు తగ । దని యెంచక దూఱిదొడఁగె - నతిశోపమునక్. 141

గీ. అతనిదుఃఖంబుఁగని - విజయాశ్వసృపతి । జాలివడినిజపత్నిపైఁ - జాలఁగినిసి
వుడ్లుగీటుచుఁ దారుణ - భాషణములఁ । దర్జనముఁజేసి యిట్లనుఁ - దలఁకుగదుర. 142

ఆ. ఓసి ! దుష్టరాల ! యీసంయ మిశ్వరుం । డేమికీ డొనర్చె - నిపుడునీకు
పాపభీతిమాని - పావనమాననుఁ । గరుణలేకఁ జంపఁ - గానదేల ? 143

క. నాయాజ్ఞమించి మెలఁగం । గా యోగ్యంబగునె ? యెంతఁ - గావించితివే
మాయలమారీ ! యెవ్విధిఁ । జేయూడెను ? నీకు మాని - శిగమును దునుమక్. 144

క. నినునితని కొసఁగుకాలం । బునసనాయెడ వోలెభావ - మునుదెలిసినయం
బున మెలఁగుచుండుమని చె । ప్పనె ? నామాటలను మఱవఁ-బాడియె ? నీకుక్. 145

క. పతికపయళముంగూర్చెడి । సతియుండిన నేమిఫలము ? - సర్వవిధములక్
సతిగాదది శత్రువుభో । పతికిందగదట్టిదాని - పైఁబ్రియమిడఁగక. 146

క. అనిగద్దించి విభుండడి । గినభయమునఁ జేతివాలుఁ - గ్రిందవయిచియా
పనితామణి యపుడెంతయు । వినయంబున నిట్టులనియె - వివరముగాఁగక. 147

ఉ. నేనుమునిక్ వధించినవి - నిక్కమువల్లభ ! యైన యొక్కనుం
తేనియులేదు నాయెడల - నిందునసేరము; యీవనాకృతిక్
బూనుదుఁజంపుమంచుననుఁ - బూన్చెమునీంద్రుఁడి దేటిమాటయి
ట్లేనొరింపలేనన్న - యేలభయంబు వధింపుమీననుక్. 148

గీ. నేపున్నర్థి వినగుఁగను - నిశ్చయంబు । మదిమితొలఁగును పిమ్మట - ముదముమీఁ
ననయమును నిన్నుఁగూడి పెం- పొనరననుభ । వింతుసౌఖ్యంబుననియె నే-వినకయున్న. 149

గీ. ఎంతసెప్పిన వినక యి-ట్లిపుడునీవు । సలుపకుండిన శపియింతుఁ - జత్తుఁబిదప
ననిశపింపక ఖండించు-కొనఁగఁబూనె । దనకుఁదానదిగనిదిగు - ల్గొనిమనముఖ. 150

క. ఈమునియాజ్ఞను మీఱిన । నేమగునో నేయటొప్పు - నెదిరైొననగుక్
భూమీశుడితని మాటల । కేమాత్రమునడ్డువలుక - కెపుడుననునియెక్. 151

వ. ఎట్లునునితఁడుఖండించుకొనుటకు సిద్ధపడియున్న వాఁడుచెప్పినభంగిఁబ్రవర్తింపనిసేరంబుఁ
బైఁదెచ్చుకొనేల ? యనిచింతించి పరమేశ్వరునిమనంబునధ్యానించియెట్టకేలకుధైర్యం
బునవలంబించి ఖండించిరి. 152

క. భూతుకురాలనటంచుం । బాతకురాలననుచు మది - భావించిమనఃప్రీతిగనిఁకవైమోఁకే । రీతినొనర్చినను సంహ - రించినవగవక్. 153

క. ఇదిసత్యమనిన యుగ్రుం । డవనివిని యదలించి, కల్ల - లాడకుమిదిన మ్ముడురా ? లోకులు తనకుక్ । ముదమితోలఁగుఁ జంపుమనెఁ - మూర్ఖుఁడున్నే ? 154

ఊ. నెప్పరివౌదువౌర ! యిది - నిక్కమె ? తన్నువధింపు మంచుఁదాఁ డెప్పెనె? బాసనేయుము ? కు - శీల ! మముంగికురింపఁబూనినీ విప్పటికివ్విధిం బలుక - నిచ్చదలంచితివొక్కొ ? నీవు నీ తప్పనదేలఁదెల్పుదుపు ? - నైవమెఱుంగు నిజంబుఁగల్లయుక్. 155

క ఇతఁడు నినువేఁడుటయునీ । వితనినినిరసించితెగడి - యెట్లాడినయు ద్ధృతియుఁడు బిమ్మటనడిచిన । గతియును నాకెఱుకలేదె ? - గట్టిగఁజెపుమా! 156

గీ. ఎంతవేడిననీవిచ్చ - యింపకున్న । మునిననుంజీరి మొరఁబెట్టు - కొనఁగలేదే? యబ్బయుండంగతిఁబెట్టె - నతనికనిన। భంగిఁబలికెద వెఱిఁగిన - వానియెదుట. 157

క. నీవిభునకిపుత్రునమ్మకఁ । గావింపఁగఁ దలఁచిపలుకఁ - గానెంచిననీ వేవిధముననినిసనుమన । మీవిపరీతంపుమాట - లేవిననొల్లక్. 158

గీ. ఆప్రలించినయంతనె - ప్రేవ్రలెంచు । వాఁడుభూపతియొఱుఁగని - వాఁడుగాఁడు నీవువేయినచించిన - నిజముకల్లఁ । దెలిసికొననేర్చుఁ జెప్పము - వలసినట్లు. 159

ఆ. కడఁగియింతనేర్పుగా బొంకలేనివా । రెటులసాహసింతు - రింతపనికి ధూర్తవీపునిన్నుఁ - దొడరిమాటాడరా । దనియె నతనిపలుకు - లాలకించి. 160

మ. జగతీనాథుఁడు వారిభాషణములుక్ - సందర్భముందామదిం దగయోజించి, కుశీలగాదతినయే - తత్పూర్వమీబ్రహ్మచా రిగురుండేరకుఁ దూఱినాఁడననిగు - ర్వ్యక్తాంతముం జెప్పెఁద ప్పగుమాటల్వచియించు నీతఁడెపుత్రుక్ - వ్యాజ్యెంబుఁబుట్టించెడిక్. 161

క. అపుడటువల్కినాటయిపు - డవ్విధినేవచియించుమంటకుం దపసివధింపఁగాఁబడియెఁ - దానువధించితినంచుఁజెప్పని క్కపుతెఱఁగిపెఁగాననిది - కల్లయనంజనదౌర ! కాంతతాఁ గృపవిడిచంపుమంచుమని - గేలికిఁజెప్పినఁజంపఁబాడియే. 162

క. మునియాజ్ఞనుమీఱఁగరా । దనిచెప్పిన, యంతెచాలు - ననివానింజం పెనుయోగ్యాయోగ్యక్రియ । లనుఁదెలిసియెనర్వఁగావ - లయుననకగృతిక్. 163

క. కావునపాపనుఁడగుభూ । దేవునిసావాసమతో వ - ధించిననేరం బీవెలఁదియెఱఁగలదిక । నేవిధిజంపిననుపాప - మేగద ; తలఁపక్. 164

వ. అనితలంచి యూచంచలాక్షీమొగరించిన దుష్కృత్యంబునకాగ్రహంబువహించియతండు.

ము. కుటిలభ్రూకుటిదుర్నిరీక్షణముహా - క్రూరాకుణాన్యుండును
త్కటకోపజ్వలనస్ఫులింగజనితో - ద్యద్భీకరాత్యుండునై
చటులాసేకపతుండపన్నిధికర - స్థస్వచ్ఛశాతాసివి
స్ఫుటరోచుల్ మిటుమిట్లుగొల్పనపుడ - స్తోకప్రతాపంబునక్. 166

ఆ. నీతిలేనిదాన! - నిర్భాగ్యురాల! హా! స్వమునకితఁడుజంపు - మనినఁబోడరి
చంపఁజనునె? నిన్నుఁ - జంపినఁగాని యీ! దోషమెండుపగిదిఁ-బోలఁగదిపుడు. 167

క. పెదవ్రలఁదడిపెదవేలా? | బెదరునఁబరువిడినెంత - వేఁడినవిడఁజం
పుదుననుటయునుగ్రుండా | మదవతిపైనలుకమించి - మహీపతిఁగనితాఁక్. 168

చ. విడువకుమయ్య! దీనిఁబల - వించినవేఁడినళంకమానిచ
క్కఁడపులోకమందుభవ - చన్వయమెంతెయునిర్మలంబగుక్
గడునిదిమాయలాఁడిదయ - గల్గువిధిక్రనటియించుచీనయై
యొడికమెతేంగివల్కనన్ - తోదరినామముచీనికిందగుక్. 169

ఆ. నిరపరాధియౌము - నిక్ వధించినయట్టి | దోషకారివిడించి - దూఱుఁజెందఁ
జనదుచనదునీకు - చంపితీక్ర్తినిఁ | గాచికొనుముభూప! - కరుణవలదు. 170

క. ఫణిపడఁచియగర్వంబగు | మణిఁగైకొనుభంగిఁగపట - మానసయునుచు
ద్గుణకలితయునగుదీనిం | దృణముంబలెనెంచితునిమి - తృప్తిఁగొనుమా. 171

క. అనిబోధించినకావని | మమజేకుఁడుపత్నిమీఁది - మమతనువిడిచ
య్యనచంద్రహాసమునియెడుఁ | తనకైదువునెత్తిప్రేయఁ - దమకించుటయుక్. 172

క. ప్రేయముప్రేయముభూవర! పోయెంబోయెంబోలంగి - పోయెంబోయెక్
జాయయనితలఁపకుమునీ | శ్రేయంబుంగోరియిటులఁ - జెప్పెదజుమ్మా! 173

చ. తటుకునఁనెందునేనిఁజని - దాఁగినయీనిసివేళనిట్టిచిఁ
కటితటిదీనిఁగన్గొనుట - కష్టముకార్యముఁదప్పిపోవునం
తట నెటునేయునోమిగుల - దందనకత్తియు, నేనువోయివా
కిటఁజననీకినిల్చియిరు - గేర్లనునడ్డెదనీవుద్రుంపుమా! 174

క. అనిపలికియుగ్రుఁడొయ్యనఁ | గనుమొఱఁగెక్ మానితనుప్రఁ - గరవాలంబుక్
గనిపింపదయ్యెవిడువకు | వనితనువధియింపుమనుర - వమువినఁబడియెక్. 175

ఆ. అటుఁమాయమైన - యాచిత్రమెఱుఁగక | ధర్మచరితుఁడైన - ధరణివిభుఁడు
నింతనొందియట్టె - కొంతసేపరసిశా | నితిడునుమమల - నెత్తివాలు. 176

క. ఎత్తియపుడించుకేనియుఁ । బిత్తంబునసంశయంబుఁ - జెంచకభర్మా
యత్తమతినైనధించెద । నిత్తరుణినటంచుఁబూని - నేయుటకంతన్. 177

క. వలదువలదుడుగుడుగుము । కలికియెడఁ లేదుతప్ప - ఖండింపంగాఁ
దలఁపకుమానవేశ్వర ! । చలమునజాయఁ బధింపఁ - జనునే? నీకున్. 178

క. అనియెత్తినజిసకరముఁ । ఘనబలుఁడొక్కండుగట్టి-గాఁబట్టినలా
గునఁదోఁచిననివ్వెఱపడి । జననాథుఁడునిలిచి నలుచె - శల్లనుచుండెన్. 179

క. దిగ్గజనొక్కమహాప్రభ । ద్యగ్గోచరమయ్యెనాస - తీపతులకుమా
నిగ్గేటులగలిగెననివా । రగ్గలముగసంభ్రమించి - రాసమయముచన్. 180

సీ. ఇంద్రనీలంబుల - కెనయైననెమ్మేని - కాంతులుమించిన - ల్లడలఁబర్వ
నుందరవదనార - విందంబుమందహా - సస్ఫూర్తినెంతయు - జానుమీఅ
జలదంబునందలి - చంచలాలతవోలె - డంబైనరుక్మచే - లంబుమెఱయ
సదమలమణిగణ - స్థగితవిభూషణ - స్తోమంబుమిక్కిలి - శోభిలుఁగ

గీ. శంకచక్రద్వయంబు హ - స్తములవెలయ । నమరఖగవాహనారూఢుఁ - డైరమాస
హితముగావారిరక్షింప - నెంచియపుడు । కంజనాభుండుశౌరిసా-క్షాత్కరించె. 181

క. శారదనీరదరాజ్ఞ । క్షీరమరాళోగ్రశుభ్ర - సితదేహుండౌ
నారదుఁడునుఁబొడసూపెఁ । శ్రీరమణుఁడనమనిఁ స్మ - రింపుచునచటన్. 182

వ. అటులజగధీశ్వరుండైన రమానాథుండుప్రత్యక్షంబగుటయు,నఖండమార్తాండకోటిప్రభా
మండితతనుండును, పుండరీకదళలోచనుండును, సుందరతరేందుధరళతానందపురం
దరాదిబృందారకబృందవందిత పాదారవిందయుగళుండును,దుష్టజననిగళుండును,నకలంక
నిరుపమమణిగణనికరసంఘటితా నర్ఘవిభూషణభూషితాంగుఁడును, సజ్జనసంగుండును,
భానురమందహాసకలితవిలాసపరిపూర్ణకోమలవదనుండును,సద్గుణసదనుండును,సకలభువన
సంరక్షణదీక్షాసత్సంకల్ప ప్రమోదనిరంతరహృదయుండును, నిత్యసదయుండును, భక్త
పోషుండును,ముక్తదోషుండును,దీనపాలుండును,గానలోలుండును, పరమశాంతుండును,
విరహితాంతుండును,నగునప్పరమేశ్వరు,వేదవేద్యు, నిందిరేశు,భుజంగతల్పు,నాదిమధ్యాం
తరహితుఁ, జిదానందస్వరూపుం, గాంచితదీయకళత్రలక్షణంబులవలన వైకుంఠుండని
యెఱింగి,పులకితగాత్రుండైవిజయాశ్వనరేశ్వరుండు భార్యాసహితుండై సాష్టాంగదండ
ప్రణామంబులాచరించి భయభక్తివినయంబులు ముప్పిరిగొన, కరంబులుముకుళించి
యిట్లనిస్తుతించె. 183

దండకము.

శ్రీమత్పయఃకంధిజాహృత్సరోజాతసంచారమత్తద్విరేఫం, లసత్సుస్వరూపం, సుర
జ్యేష్ఠముఖ్యామరశ్రేష్ఠసంస్తూయమానప్రసిద్ధప్రభావం,మహోనుస్వభావం,గిరిద్విట్‌ద్విషత్కుం

భీకుంభస్థలోద్ఘాటనాటోపగంభీరపంచాస్యవర్యం,మహాశౌర్యధుర్యం,సర్వసర్వంసహాభారనిర్వా
పణోద్యోగ సంకల్పసంసక్తచిత్తం, సుఖాధారవృత్తం, ముముక్షుప్రియస్వాంత సంయుక్త
యోగీంద్రసందోహవాంఛాప్తిమూలం, నవస్వర్ణచేలం, విపన్నవ్రజక్లేశదూరీకృతాయోగ
నిత్యాను విద్ధప్రమోదం-వినిర్మూలఖేదం-బలివ్యాసగాంగేయభీభత్సదాల్భ్యాదిసద్భక్తజాలా
ర్చిత శ్రీపదాబ్జద్వయం, భవ్యతేజోమయం, నిర్మలానర్ఘసద్రత్నసంకల్పితానూనశోభాభిరా
మోల్లసత్కంఠహారం, సుధీహృద్విహారం,జగత్సృష్టిసంరక్షణధ్వంసకార్యత్రయాఢ్యం పూర్ణ
స్వతంత్రాధికారం, యశోదాకుమారం,గదాశార్ఙ్గనిస్త్రింశచక్రాబ్జముఖ్యాయుధోపేతరక్తార
విందోపమానప్రభానవ్యహస్తం,త్రిలోకపరిష్కృతం,దయాసంయుతాపాంగసద్వీక్షణాసాదనా
త్యంతకాతూహలాయత్తసాధుపరిత్రాణం,పవిత్రాభిధానం, మునిస్తోమపోషం, సమస్తంసు
వేషం,చిదానందతత్వం, విదీర్ణారిసత్త్వం, శుభాధారవక్షం,విభుంధైర్యశిక్షం,గతాభీలతాపం
జితాహిపరితాపం,ప్రబుద్ధంప్రసిద్ధం,నిరీహం, నిరంతం, పరిశాంతం, మదీయేష్టసంధాయకం,
సర్వదాభావయామ్యచ్యుతంత్వంపరిభోపాహిమాంపాహిసర్వేశ్వరా నిర్వికారా నమస్తేన్న
మస్తేన్నమః. 184

సీ. జయజయ నగధీర - సకలలోకాధార - పాకారనుతమిత్ర - పద్మనేత్ర
జయజయబుధపాల - శత్రుదానవశాల - సన్నుతచరహాస - సత్యవాస
జయజయనిరోగ్రహ - జలదసన్నిభదేహ - హార్యశుగంభీర - హతవికార
జయజయశివభాణ - శరణాగతత్రాణ - రవికోటిభాసదు - ర్జననిరాస

గీ. జయజయహరీసదానంద - జయముకుంద । జయజయ రమామనఃకాంత - జయయనంత
జయజయపరేశయత్కర - జయసుచరిత । జయజయ జనార్దనామర - జనకధీర. 185

ఉ. పావనభక్తపోషమధు - భంజనపాపహరా నమోస్తుతే
భావభవారిమిత్రభవ - బంధవిదారసదానమోస్తుతే
దేవసమూహనేవ్యవను - దేవకుమారనుఖీనమోస్తుతే
స్థావరజంగమాదిసము - దాయభరావ దానమోస్తుతే. 186

క. వందేముచుకుందావన । మందగధరనుందరాంగ - మంజులభాషా
బృందారకసందోహ । నందప్రదరహితకోప - నయగుణరూపా. 87

ఉ. శ్రీరమణీయధామతుల - సీదళహారయుతేంద్రగోపికా
జారమురాదిదైత్యహర - సత్వరజస్తమరూపధోరసం
సారమహార్ణవోత్తరణ - సర్వసమానశుభప్రదానమ
స్కారమునీకునిందిరకుఁ - గామితదాయక లోకనాయకా. 188

రగడ.

వేదనముహారీ - వరదముకుందా । నుందరవేషా - నుజనాగందా
దామోదరగుణ - ధామనుశీలా । శ్యామంకరల - శ్మీహ్యల్లోలా
లోకార్చిత - లోకాతీతా । వైకుంఠాధిప - నైరివిజేతా
నీరజనాభము - నిన్నుతపాదా । కారవకులహర - కంసచ్ఛేదా
సింధుగభీరవి - జితషడ్వర్గా । సింధురయోషా - శ్రితసంసర్గా
మణిమకుటాస - న్మానితకుజ్జా । ఫణితల్పశుభ - ప్రదహస్తాబ్జా
మధురాపురచర - మారాకారా । విధుహరిలోచన - విశ్వాధారా
నిత్యధరాధర - నీళాకాంతా । సత్యాప్రియని - స్మామప్రశాంతా
పురుషోత్తమనర - హోషపవిత్రా । స్థిరవైభవనం - దితనుచరిత్రా
బలివిధ్వంసక - భాస్కరతేజా । బలభద్రానుజ భక్తసమాజా
ధర్మవివర్ధన - తత్వాధారా । నిర్మలకరుణా - న్వితసుకుమారా
గరుడధ్వజసం - కటహరశౌరీ । పురుషోత్తయజ - భూధరధారీ
అక్రూరాశ్రయ - యజ్ఞోద్ధారా । నకృవిఖండన - నందకుమారా
మంజులదేహా - మోయాతత్వా । కుంజరభంజన - గురుతరసత్వా
సృష్టిస్థితిలయ - చిత్తోర్కోగా । దుష్టభయంకర - దుఃఖత్యాగా
నినునెరనమ్మితి నిగమవిహారా - ననుఁగృపఁగనుమా - నందవిచారా
మొర్రిక్కదనీపద - ములకసమానా । దిక్కనినేవిను - తింతుననూనా
జయజయజయజయ - జయసద్భావా । జయజయజయజయ - జయజయ దేవా. 189

ఉ. క్షీరసముద్రివాసబుధ - జీవనజీవనజారిహస్తదే
వారికుమారపాల పర - మాత్మచరాచరవర్గరక్షకా
భూరివివేకధామసుర - భూసురపూజితపాదయోగిమం
దారయుదారభావనుకృ - తప్రదకావుమనన్నునాథవా ! 190

ఉ. దీనుఁడమూఢుఁడక్షలుఁడ - దేవగణాశ్రయయోగ్యమైసదా
మానులభక్తిమైనిగమ - మంత్రిములందగఁబూజనేయు నీ
జ్ఞానదభవ్యరూపమునుఁ - గాంచికృతార్థుఁడనైతిసత్కృపన్
భూనిసముద్ధరింపుమహీ - భుగ్వరవాహనలోకమోహనా ! 191

చ. సనకసనందనప్రముఖ - సంయములైననునాత్మయోగసా
ధనమలఁబూనినిత్యమును - తత్వవివేచనఁజేసికొనఁ జా
లనిభవదంఘ్రిలక్షగను ఫ - లంబుఘటిల్లెనునన్నువంటి యు
ల్బనకిదిపూర్వజన్మకృత - పుణ్యమటంచుఁదలంతునచ్యుతా ! 192

మ. తొలఁగెఁ దోషములెల్ల నేఁడు కడుసం - తోషంబు వాటిల్లెనా
కులముఁ బావనమయ్యెఁ జింతలడఁగెం - గోర్కెల్ఫలించెఁ శుభం
బులు జేకూఁ ఱొగొ యంతలేదిఁకభవ - త్పుణ్యస్వరూపంబుఁ గ
న్నులఁజూడంగ సేసర్వముం బొసఁగె ధ - న్యుండఁగడుఁ గీనిలఁ. 193

క. శరణాగతావనాని ను । శరణంటిం గావుమంటి - సమయంబంటీఁ
కరుణాకరభవసాగర । తరణానుజనా ర్తిహరణ - ధర్మాచరణా. 194

నిరోష్ఠ్యకందము.

క. సురరాజరక్తకాసా । గరతనయాహృదయఁజలజ - కంజహితాకం
ధరసీలదేహకరుణా । కరనారాయణయనంత - ఫలహరణహరీ ! 195

చతుర్విధకందము.

క. చింతావిదూరభవ్య । స్వాంతావరచేలదురిత - సాగరతరణా !
కాంతేయసౌఖ్యదాయక । శాంతాకరిపాలయోగి - సన్నుతచరణా ! 196

గోమూత్రికాబంధము.

క. భూనుతహరసఖియనిభా । జ్ఞానదధర్మజవిజయవ - రదకృష్ణా !
ధేనుకహరసదయశుభా । ఖ్యానగధరజయజయాన - హోవరకృత్యా ! 197

నాగబంధము.

చ. రవిసమతేజపావనగ - రాధరనిత్యశయంతవాహమా
నవనురజాలసేవితప - నాఘనవర్ణజయాంకమానివై
భవనుతకాశలావనజ - భంజన నిర్మలనామదేవకీ
భవసకలేశదేవకుల - పాలమహత్సభవీరధీనిధీ ! 198

ద్వ్యక్షరకందము.

కీ. నినుసేమ్మనముననమ్మిన । ననునోముముసెమ్మినీమ - నసమునుసేమా
ననుమాననమామిమనో । స్మనమన్ననినిమ్మనిమ్మ - నానానామా ! 199

మ. భవదీయపరికట ప్రభావనుగుణ - పరిజ్ఞావిశేషంబు లా
దివిజశ్రేష్ఠనకేనియుం దెలియఁగాఁ - దెల్వంగరాదండు మీ
నవమాతుండ నెఱుంగనాకుఁదరమే ? - నాలీకపతాత్మ ! సే
• నవివేకింగడుఁదోఁచినట్లిపుడు ని - న్నాస్తి క్తి వర్ణించితిక్. 200

ఉ. ధారుణిసెండవేఁడిమికిఁ - దాసయిరించి మహీరుహంబు వి
స్తారముదానహంబయిన - ఛాయనుమర్త్యుల కిచ్చునట్లు నీ

వారలు నొందుకష్టములు - వావిరి నీవవహించి వారి నొ
ప్పారఁగఁబోఁతు వెల్లపుడుఁ - నాదట సౌఖ్యములిచ్చిభూధరా ! 201

చ. అని విజయాశ్వభూపతి ర - థాంగధరుఁ భయభక్తులేర్పడఁ
వినుతియొనర్చుచున్నఁగని - విశ్వమయుండు ముదంబుఁజెంది యి
ట్లనియెఁగభీరభాషల; జ - నాధిపనీవసమాన ధర్మవ
ర్తనుఁడవు జాలమెచ్చితి ధ - రఁ మఱిలేరు నృపుల్భవాదృశుల్. 202

క. ఘనుఁడవు నీవివ్విధిఁ బ | ల్కినిజంపఁగఁ బూనఁజనునె ? - తెలుపుము ? మదియో
జనఁజేయకెట్టికార్య్యం | బు నొనర్పఁగరాదటంచు - బుధులనవినవే ? 203

గీ. అనుచు పల్కినిరు త్తరం - బొడయతండు | విన్నపైనిల్చి భక్తిమైఁ - దన్నుఁజూచు
చున్నఁగనినవ్వి, వెఱవకు - మోనృపాల | లేదు నీదోషమిందొక - లేశమేని. 204

ఉ. పూర్వభవంబునఁ వినుము - పుణ్యజనేశ్వరుపట్టి వీవుయీ
పర్వనుధాకరాస్యనినుఁ - బాయఁగఁ జాలనిరంభనుమ్ము ! మీ
రిర్వురు మానిశాపమున - నివ్విధి బుట్టితి రయ్యజుండుమి
మ్మిర్వినిఁగూర్చెఁ జూలబ్రియ - మొప్పసతీపతులై మెలంగఁగఁ. 205

వ. మున్నుమునీంద్రుండు మిమ్ముశపించుకాలంబునఁ ద్రిమూర్తులకుఁదక్కఁదక్కినవారికి మీచరిత్రంబొకింతయుం దెలియకుండఁగలదనియు, మీకుమదీయదర్శనంబుసంపార్జించుననియుం జెప్పియున్నకతంబునఁ బ్రత్యక్షంబయితి మీవృత్తాంతంబెఱుంగఁజూలమిచే నారదుండుసామాన్యమానవులనుగాఁదలంచి నాతోడ మిమ్ముర్వర్ణించియుగ్గడించె, నది నేనెఱింగియుండియుఁ దెలియనివానివలెయాకర్ణించి, యొకవినోదనాటకముంగల్పించి మీసత్యశీలంబులు లోకంబున నుస్థిరమైనిలుచునట్లు నేయనెంచి యిన్నివిచిత్రకార్యంబు లొనరించితిఁ. ఇంకమీకెట్టియాపదలునుఁ బొసంగనేరవు. అని పూర్వజన్మవృత్తాంతంబాదిగా సర్వవిషయములుం జెప్పిన వినియాశ్చర్యంబుఁ జెందుచున్న విజయాశ్వునకును, నారదునకునుఁ దక్కినవారికిని ముకుందుఁడు స్వకీయమాయంగవియించిన దక్షిణంబునవారలు పామరత్వంబువహించిరంతసర్వజ్ఞుండైన జనార్దనుండు విజయాశ్వునింజూచి మరల నిట్లనియె. 206

శా. నీసత్యంబును ధర్మబుద్ధిగుణముల్ - నీయాపినీస్థైర్యము
ల్లాసంబొప్పఁగఁగాంచిమేలొసఁగవా - లాయంబుభావించినే
నాసక్తిఁ భవదంగనఁ సిరులమా - యామానినైవేఁడినీ
చేసర్వంబునుఁ గొంటినారదుఁడునా - శిష్యుండుగానుండెతాఁ. 207

క. ధనదారాగేహాదులఁ | గనికరమును మానియడిగి - కైకొన్నమహా
మునివరుఁడనేనయుగ్రం | డనుమతఁడీనారదుఁడన - రాధిపవింటే ! 208

శా. ఆరీతిన్ సకలంబునీవలననే - నర్థించియార్జించియీ
సారంగాక్షినలంచి తద్గుణములన్ - శాంతంబుసంకల్పముల్
తీరున్ నీతియు సత్ప్రవర్తనముఁబా - తివ్రత్యముంగాంచఁగా
నారూఢిందలపోసి పోయిమృగుప - ర్యంకంబుపైఁజేరితిన్. 209

ఉ. మానినిభక్తిమీఅనను - మానమొకించుకయైనలేకస
మ్మానమెలర్పఁగాశయన - మందిరముల్ నడిజేరిశయ్యపై
దానుపవిష్టయైమదన - తంత్రీములం బొసరింపనెంచెనే
నానియమంబెఱింగినను - నంటకుమీ! యనియూనఁబెట్టితిన్. 210

గీ. అపుడు నాయానకీగజ - యానవెఱచి । యట్టెనిలిచినమాయాసి - నతివకొసఁగి
చంపుమీనన్నదీనితో - జగతిలంగు । యీపనమునొందిజీపింతు - నంతనుటి. 211

ఉ. తోమలియాదురు క్తివిని - కొంకుయుదత్తఁ పాటుమీఱఁగా
పేర్మినుఁదలంకిదుఃఖమునఁ - బెక్కువిధంబుల 'దుష్కృతంబునే
నేమనినేతు? మీయెడల - నెంతయుఁగూర్మి మెలంగెదన్ మహా
త్మా! మదిలోనమీముడిమి - మాటఁదలంపను సత్యమింతయున్. 212

క. ముదిసినవారైననునే । యుదయవయసునులేదునేబ్రి - యంబొందితియీ
కొదుకేల? మానుఁ, డనిమొక్ । పెదరించిశపింతునంటిఁ - బిమ్మటనతివన్. 213

గీ. ఎంతపెదరించిననుఁజంప - నిచ్చలేక । యున్నఁగనిసేను సౌఖ్యంబు - నొందుటరయఁ
జాలవైతివిననునేన - చంపుకొనెదఁ । గలుగునీకీడునీకని - ఖడ్గమెడిసి. 214

క. కొనిగొంతుకనేనేది । గ్గుననంగననూచుచుండఁ - గోసికొనంబూ
ననభీతిలిమానిచినా । యనుమతిఁదామీఅలేక - యడలుచుఁదునిమెన్. 215

వ. పిమ్మట యుగ్రుండువాపోవుటయు, నార్తధ్వనివిని నీవు సనుదెంచి విచారించుటయు, నతఁడీరమణీమణిమునీంద్రునింజంపెనని యసత్యంబైవనేరంబుంబూన్చినీతోడఁ బెప్పుటయు, నతనివాక్యంబులు సత్యంబులనిభావించియగర్మపర్వర్తనంబునకువెఱచినిర్దోషియైనయీసాధ్వీరత్నమును దోషింగానెంచినీవుసంహరింపఁబూనుటయు, నిత్యాదివిషయములునీవెఱింగినవియ, మీయిరువురిచిత్తశుద్ధియుంబరిశీలింపఁదలంచినేనిట్టికపటనాటకంబుఁబ్రదర్శింపందలంచి సాంతంబుగానిర్వహించితి. విజయాశ్వనృపాలా! నీవుధర్మస్వరూపుఁడవు సత్యసంధుండవు దయాశాలివి శాంతచిత్తుండవు నిన్ను సామాన్యునింగాఁదలంపరాదు. ఈపనితామణికిసమానమైన సాధ్వీమల్లోకములయందునుఁగలుగదు.సద్గుణగణమతల్లియు, జగద్వందితపరిశుద్ధచరిత్రయునైనయీమెయందెపుడునుసెట్టికళంకంబునుగలుగనేరదు, మిమ్మమెచ్చిసర్వవిధంబులను శుభంబులొందింపనెంచితిఁగావున. 216

క. నరపరమీకుక్ పలసిన । వరములొసంగెదమళంక - నలదమనుము
త్వరముగనటయువినితాఁ । బరమానందంబునొంది - భక్తిదలిర్పుక్. 217

ఉ. పాణియుగంబుమోడ్చినిజ - ఫాలతలంబునఁజేర్చిదీనపం
తాణినమోన్నమోసకల - తాపవిదారనమోన్నమోజగ
త్పాణినమోన్నమోపరమ - పావనరూపనమోన్నమోఖిల
క్షీణనమోస్వటించునుతిఁ - జేసినమక్కృతిపల్వరాజుతాక్. 218

ఉ. ఓగజరక్షకా! పరమ - యోగులకైననుఁదోఁచనట్టినీ
యాగమవేద్యమూర్తిగను - నంతటిభాగ్యము గల్గినంత నా
లోగుడి గొన్నకోరికలు - లోపములేక ఫలించెపద్మతిక్
వేగమొపంగవేరద - వేఁడితినన్యమునొల్లనెద్దియుక్. 219

క. ఈవరము దక్కవలఁదిక । యేవరమునటంచు మాన - వేందుర్వీడడిగినక్
దావినిహరియిట్లనియెద । యావిలసిత మతినిముద - హాసముదనరక్. 220

క. సంతోషించితినవనీ । కాంత ! భవద్వాంఛయిపుడు - గలుగదు నుమి ! నీ
శ్చింతనిఁకఁ గొన్నివారులు । కాంతిగరాజ్యంబునేలఁ - గావలయుభువిక్. 221

క. అటుపిమ్మటపద్మతిఁజెం । దుటకర్వ్యాడవగుమవింత - తొందరపడనే
మిటికదియిూవదటఁగలుగును । దిటవుగనీకీర్తిమించు - దిగ్దేశములక్. 222

క. ఛింకనువలసినవరములు । శంకింపకవేఁడుమనిన - సంభ్రమమునయా
పంకజదళలోదనుఁడగు । శంకరసుతుకరుణాకలరి - జనపతిమరలక్. 223

మ. అమితస్వాంతుననంతునింబొగడిసా - స్తాంగంబుగాఁదాఁబ్రణా
మముఁగావించిపశేళ ! యుట్లయిన స - న్మార్గంబునక్ బుద్ధిని
త్వమువర్తిల్లననుగ్రహించియొక పు - ణ్యాపక్తుఁడౌపుత్రువం
శమువర్ధిల్లఁజొసంగవేయనుచు వా - ఛం జెందిప్రార్థించినక్. 224

చ. అతనిమురానురాశిసద - యామృతదృష్టులఁగాంచిపల్కెనో
క్షీతపర ! నీకుపుత్త్రులనుఁ - జెందెడియోగములేదునమ్మియా
శతధృతినిర్ణయంబిది వి - చారముఁజెందకుమింకసద్గుణ
వ్రతతినిమించియొప్పునుతఁ - భవ్యచరిత్రనుతూతునిచ్చితిక్. 225

ఉ. అంకిలిలేకనత్క్షపథ - మూత్మదొలంగక ధర్మమొప్పఁగా
వింకనుఁగొన్నివాళ్లపని - నేలిజనంబులుమెచ్చుసత్క్రియల్
గొంకకొనర్చిసాధుబుధ - కోటులరక్షణఁజేసియంత్యపై
భొంకమొలర్పుమోక్షమునుఁ - బొందెదవీవుసతీయుతంబుగక్. 226

ఆ. పరమసాధ్వియైన - భవదీయపత్నినిఁ । గడుఁబవిత్రచరితఁ - గాఁదలంచి
మున్ను వోలెతప్పు - లెన్నకచేపట్టి । రాజ్యమేలుమయ్యా ! - రాజచందర్ ! 227

వ. మఱియొక్కవిశేషంబుఁ జెప్పెదనాకర్ణింపుము. 228

చ. ముదమొదవంగ నీచరిత - ముఁ బ్రియమొప్పఁగ నెవ్వరుర్విలోఁ
బదివినవిన్ననాయువును - శాశ్వతకీర్తియు పుత్రిపౌత్రీకం
పదయును భోగభాగ్యములుఁ - బన్నుగనొంది సుఖించియంత మ
త్సదనముఁ జేరనేర్తురిది - సత్యముసత్యము మానవేశ్వరా ! 229

క. అనుచుమహారమణీపతి । జనపతికానతి యొసంగెఁ - జల్లునవర్షిం
చెనుపుష్పవర్ష మంబర । మునననుండి సుపర్వసమితి - మునమొఁచెఁగఱుక్. 230

ఉ. చల్లఁగవీచె మారుతము - శాంతివహించిరి సజ్జనుల్ల స
త్పల్లవితంబులుంగు సుమి - తంబులునయ్యెను భూజమల్విరా
జిల్లెను దిక్కులన్నియును - సింధువులెంతయుఁబొంగె జీవకో
ట్లెల్లముదంబుఁజెందెనుతి - యించిరి సిద్ధులుపారికాంక్షులుక్. 231

ఆ. ఆడిరప్సరసలు - పాడిరిగంధర్వ । లమఁగకోటిజయ జ - యధ్వనులు సె
లంగె నాదదుండు - పొంగిగంతులువైచెఁ । బొగడెఁజాలహరిని - భూవిభుండు. 232

క. తనరయశోవతిభక్తిం । దనకిరీటంబిడెఁగదె - డామరసాక్షుక్
వినుతమహాశుభవక్షుక్ । కనకాంబరునుజనపక్షు - గజసంరక్షుక్. 233

వ. తెల్లనమయంబునక్రొక్కా-ఱుమెఱుంగునుంబోలెదిగ్గుననొకయద్భుతకాంతితోఁదెనంతట.

సీ. దిశలెల్ల వెలిఁగించు - దివ్యతేజముతోడ - రమణీయభార్యాంబ - రంబుతోడ
శంఖచక్రగదాది - సాధనంబులతోడ - డంబైనమణికిరీ-టంబుతోడ
వాహనంబైనట్టి - వైనతేయునితోడ - రాజిల్లుభార్గవీ - రమణితోడ
చెంగటఁగల సుర - జ్యేష్ఠాత్మజునితోడ - పరివారపరిషవ - ప్రీతితోడ

గీ. యప్పెవిజయాశ్వ సృపతియు-సతనిసతియు । వింతపడిచూచుచుండఁ బృ-థ్వీధరుండు
వేదవేద్యుండు వైకుంఠ-విభుడజుండు । దిచ్చుమొగమయ్యెమోదంబు-దీటుకొనఁగ. 235

క. కలహోళనుఁడురమేళుని । విలసితకరుణా సమృద్ధి - వీక్షించిమదిక్
దలఁచినతియించి భక్తిక్ । వెలయఁగసేవించిచాల - వేడకమీఱిక్. 236

వ. అయుజ్ఞుఁగాని నిజేచ్ఛంజనుచుండి యాత్మగతంబున. 237

చ. తొడరి మురానురాంతకుని - తో విజయాశ్వనరేందు సత్కథక్
నుడివితినాలకించెను వి - నోదముగానతఁడంతె కాదుతా

జీడిముడిపెట్టి భూవిభుని - శీలమెఱుంగఁడలంచి యప్పుడే
వెడలెను మాయావేషమున - వెంటనెవోయితినేను నుంగనక్. 238

ఆ. తలఁచుకొనననగవు - దప్పెడునటుపోయి | చేయవలసినంతఁ - జేసినారఁ
మిరుప్రమనుతుతను - నగపతిగుణములు | మెచ్చినరములిచ్చె - లచ్చిమగఁడు. 239

క. ఇదినానేరుపుకాదా? | పసిబలంబుగనెప్పుమనిట్టి - పనులకునెపముల్
వెదకుమునావిశ్రమిట్టిద | కద; కడఁకఫలించెదృష్టి - గలిగెఁమకిక్. 240

ఈ. మూఁడుజగంబులందును - మున్ను వినంబడినట్టిదై నయీ
వేడుకమించుశక్తి - ధను - విన్నజనుల్ నను మెచ్చిచాలఁగాఁ
బోర్లిడఁడునారదుండనఁగ? - భోగిశయానునుతింపకుందురే?
యూహింపఁదప్పనట్టివిమ - లాత్ముఁడుగాంచుఁమస్తసౌఖ్యముల్ 241

క. అనిపలుపోయుచుగానం | బునుఁజేయుచుహరినిమనిని - బొగడుచుసృష్యాం
బొనరించుచుమీఁదటియో | జనఁగావింపుచునతండు - సనియెనిజేచ్ఛన్. 242

క. అంతటధాత్రీపతినిజ | కాంతాయుతుఁడైరమేశుఁ - గరుణాకరు స
ర్వాంతర్యామినిఁబొగడుచు | చింతిలుమతివిడిచి తుష్టిఁ - జెందివెలయఁగన్. 243

క. హరియానతి లాగునఁదాఁ | బగమానందమునరాజ్య - భారముఁబూనెన్
నగపతులువొగడఁదొల్లిటి | కంటెఁ బ్రభోగంబులెల్లఁ - గడలుకొనంగన్. 244

క. జనులకుమిక్కిలిసుఖము | వినుతికర్మవిధులుదెలిసి - విజయాశ్వుఁడు రా
మునివలెనధర్మంబుగమిం | చినకడిమినిరాజ్యమేలె - జిరవాసరముల్. 245

క. గురుదేవతాధరిత్రీ | సురులందాభక్తిఁగొలుచు - చుందొడరిమహా
ధ్వరములుపెక్కులొనరించె | స్థిరముగనిజకీర్తిసకల - దిక్కులనెరయన్. 246

క. అనుపమమగునీసత్కృ | తినినంగదివినిననిత్య - విభవములొదవ్రక్
దనరినకష్టములడగుం | గనకాంబరుఁడిమ్మచెల్ల - కామ్యార్థంబుల్. 247

క. అనివిజయాశ్వచరిత్రం | బునుసూతుఁడుశౌనకాది - మునులకువినిపిం
చినవినివాగలుముదమున | వినుతించిరి | మొనసిపెక్కు - విధములనతనిన్. 248

క. విశ్వంధరాంబుధిశశిహరి | దశ్వులుఁదారకములుండు - నంతటిదనుకన్
శాశ్వతమై యీకృతి | విశ్వంబులనెలయుఁగాత - వినుతంబగుచున్. 249

శా. లోకారాధ్య! యభేద్యశక్తియుత! నిశ్లోపపరిజ్ఞావాన్వితా!
పాకారిప్రముఖామరప్రియకరా! - పద్మాసమానోనాథ! నుల్
శ్లోకా! వేంకటశైలవాస! సుజన - స్తోత్రావనా! పావనా
స్తోకానందమయస్వరూప! గుణసం - దోహోర్వీయా! సుస్థిరా! 250

క. గాంగేయాంశుకశోభిత ! । గాంగేయాకూర్మనరశు - కపర్మిముఖనుతా !
సంగీతప్రియ ! మాయా । సంగీ ! తప్రపర్మిధాన ! సత్యనిధానా ! 251

కృతికర్తృనామగర్భితగద్యబంధము.

క. శ్రీగోపికావియచ్చర । యోగీంద్రాశ్రయ ! సగోరు - హోదగ ! రవితే
జా ! గజరాజవినుత ! పు । ణ్యా ! గతతాపా ! యనూన - నామ ! నమస్తే ! 252

మంగళమహాశ్రీవృత్తము.

నుందగశుభాంగ ! పరి - శుద్ధ ! సనకాదిముని - శోధితచరిత్ర ! సురలోకా
నంద! ముచుకుందనుత - నామ! కరుణాకర! స - నాతన! శుభస్ఫుర । వివేకా
మందగుణబృందనుత! మందగనగోద్ధరణ! - మంజులకలాప! వగదా! శ్రీ
మంనిగ! జనార్దన! సమస్తసుఖపూర్ణ! పర - మప్రపణ! మంగళమహాశ్రీ.

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీన్నసింహార్యపుత్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబున నుత్తర
భాగంబున తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

Printed at The India Printing Works, Madras.